

THE LARGEST CIRCULATED TELUGU WEEKLY
స్వాతి
ESTABLISHED 1984
₹20
19.1.2018
సపరివార పత్రిక
సామ్రాట్ సముద్రగుప్త
కొత్త సీరియల్ ప్రారంభం


GRT
JEWELLERS
Since 1964
ఈ పండుగ కాలంలో
సౌభాగ్యాన్ని ఇంటికి
తీసుకు వెళ్ళండి.
స్వర్ణ
ఉత్సవం
ఆఫర్
బంగారు నగల తరుగుపై (VA)
20% తగ్గింపు*
రూబి, ఎమరాల్డ్ మరియు అమూల్యమైన రాళ్ళ విలువపై
15% తగ్గింపు*
వజ్రాలపై
15-25% తగ్గింపు*
*7%కు తగ్గిన తరుగు (VA) గల బంగారు ఆభరణాలకు ఈ ఆఫర్ వర్తించదు. బంగారు నాణేలు లేదా బార్‌లపై ఆఫర్ వర్తించదు.
ఈ ఆఫర్ ఏ ఇతర ఆఫర్‌తో జత పరచి పొందేందుకు అవకాశం ఉండదు. పరిమిత కాలపు ఆఫర్. నిబంధనలు వర్తిస్తాయి.
అద్భుతమైన డిజైన్.
ఆశ్చర్యకరమైన ధరలో.
10% off*
అమూల్యమైన
వజ్రాల
నెక్లెస్ ధర కేవలం
₹99,900*
*నియమ నిబంధనలు వర్తిస్తాయి.
పరిమిత గడువు ఆఫర్.
GUNTUR
BRODIPET
Ph: 0863-221 1515
TIRUPATHI
PRAKASAM ROAD
Ph: 0877-228 1515
VISAKHAPATNAM
SAMPATH VINAYAGA TEMPLE ROAD
Ph: 0891-253 1515
GAJUWAKA
Ph: 0891-257 1515
HYDERABAD
CHANDA NAGAR
Ph: 040-4020 1515
KUKATPALLY
Ph: 040-4025 1515
SOMAJIGUDA
Ph: 040-2333 1515
Tamil Nadu | Puducherry | Karnataka
Dubai | Malaysia | Singapore
Shop online at: www.oriana.com | mail@grtjewels.com

THE LARGEST CIRCULATED TELUGU WEEKLY


# స్వాతి

సపరివార పత్రిక

FOUNDER PROPRIETOR EDITOR : VEMURI BALARAM

ESTABLISHED 1984 | సంపుటి 34 | 19.1.2018 | సంచిక 29

అనిల్ బిల్డింగ్స్ సూర్యారావుపేట పోస్ట్ బాక్స్ 339 విజయవాడ 520 002



మా పాఠకదేవుళ్ళకు, రచయిత(త్రు)లకు, చిత్రకారులకు,
ప్రకటనకర్తలకు, రథసారథులకు, శ్రేయోభిలాషులకు,
ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా
దధి, క్షీర, భూ, జల, హిరణ్య, గో, వస్త్ర, కూష్మాండ దాన
ఫలం సిద్ధింపజేయవలసిందిగా
ఆ శ్రీ మహావిష్ణువును ప్రార్థిస్తూ
సర్వులకు శుభాకాంక్షలతో

మీ

ముఖచిత్రం : సాయి పల్లవి

Courtesy : JFW JUST FOR WOMEN


చందాను www.swatipublications.com వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చు

E-mail: advtswati@gmail.com swativja@eth.net

విడిప్రతి ₹20 12 నెలలకు ₹1076

విదేశాలకు సంవత్సరచందా (ఎయిర్ మెయిల్) ₹6666 (100 డాలర్లు)


Editor : VEMURI BALARAM Swati Publications Anil Buildings Suryaraopet Vijayawada 520 002 Printed and Published by the owner VEMURI BALARAM

Printed at Anil Swati Press Autonagar Vijayawada Cover at Kala Jyothi Process Pvt.Ltd., Hyderabad

Tel.: (0866) 243 1862 243 4017 Advt. 243 1233 Mktg. 243 3938 Fax: 0866-243 0433

## వచ్చేవారం స్పెషల్

## హీలింగ్ టచ్



### 5.1.2018

బాల్యంలోని చందమామ ఊహలు, అనిల్ పేజీల్లోని విజ్ఞానాలు, కొంటె ప్రశ్నల్లో చిలిపి జవాబులూ, అందమైన ఆడపిల్లల్లోని కొత్తందాలు, ఆత్రేయ పాటల్లోని ఆపాతమధురాలు యవ్వనపు సరసోత్సాహ సమరాలతో... రంగవల్లులలోని సప్తవర్ణాలన్నింటినీ అక్షరాలుగా చేసి

వారంవారం మమ్మల్ని
నూతనోల్లాసంల్లో అలరిస్తున్న
స్వాతికీ,
స్వాతి సపరివారమునకూ,
స్వాతి గోవర్ధనగిరిని మోస్తూ
ఎందరికో ఆశ్రయం కల్పిస్తూ
అహర్నిశలూ శ్రమించే
స్వాతి ఎడిటర్ గారికీ...
2018లోకి అడుగిడుతున్న
శుభ సందర్భంలో
నూతన సంవత్సర శుభాకాంక్షలు

బి.గీతిక పోడూరు

నాటి కొత్త సంవత్సరపు తొలి సంచిక స్వాతి... కనులు కనులు కలిసే వేళ... బి.కె.ఎస్.వర్మ కుంచెనుంచి ఊపిరిపోసుకున్నముఖచిత్రంతో రూపు రేఖలు మారిన 'అనిల్' పేజీ సింపుల్ ఇంగ్లీష్ పదాలతో సచిత్రసహితంగా ఆబాల గోపాలాన్ని ఆకట్టుకుంది.

జి.సుశాంత్ చక్రి వేటపాలెం

'సత్యాన్వేషణ' ప్రబోధించినట్లు అహంకారాన్ని త్యాగంచేసి, ఆత్మీయ తను ధారణచేయండనే ఉవాచ అందరికీ ఆమోదయోగ్యం, శిరోధార్యం.

'ఫర్ U' శీర్షికద్వారా కోడిగుడ్డు ఉడకబెట్టిన వెంటనే తినేయాలని, తాజాగా ఉంటేనే రోగనిరోధకశక్తికి దోహదంచేస్తుందని అర్థమయింది.

బి.ఎ.ఎస్.ప్రసాద్ చాగల్లు

'ఈ చలిలో నెచ్చెలి స్టైల్స్' వెచ్చని అనుభూతులను చవిచూపాయి.

'చివరిరోజుల్లో...' తన పేరుపెట్టిన ఆసుపత్రిలోనే అనారోగ్యంతో తన పేరు చూసుకుంటూ తిరిగి రాని లోకాలకు రొనాల్డ్ రాస్ వెళ్ళిపోవడం చాలా బాధాకరంగా ఉంది.

ఎస్.ఎస్.చంద్రబోస్ విశాఖపట్నం

'మనిషిలో మనిషి' సీరియల్ పరిశోధనాంశాలతో కలిసి విభిన్న కథా శైలితో రసవత్తరంగా వుంది.

'జైభారత్' సీరియల్ దేశభక్తికి సంబంధించిన కథ చాలా బాగుంది. 'అఆఇఈ' సీరియల్ మంచి హాస్యంతో కూడిన సస్పెన్స్‌తో సాగుతున్నది.

డా॥ శివభూషణం కర్నూలు

బిడ్డకు జన్మని ఇచ్చిన తల్లిదండ్రులకు తొలి అడుగు జ్ఞాపకాలు హృదయంలో పదిలంగా ఉంటాయి అనే విషయాన్ని 'మొదటి అడుగులు' ఫీచర్‌లో చదివి తెలుసుకున్నాం.

'ఆనందానికి హద్దు' కథ బాగుంది.

ఉత్తరద్వారా దర్శన విశిష్ఠతను ఉత్తర+ద్వి+అర+దర్శనంలో మంచి వివరణ ఇచ్చినందుకు ధన్యవాదాలు.

ఎస్.శ్రీనివాసరావు వనస్థలిపురం

# ఇది మంచి సమయం



**11.1.2018 నుండి 17.1.2018 వరకు శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, పుష్యమాసం, కృష్ణపక్షం.**

**11.1.2018 గురువారం**
తిథి: దశమి సా. 7.11 వరకు
నక్షత్రం: విశాఖ పూర్తి
వర్జ్యం: ప.11.11నుండి12.57వరకు
దుర్ముహూర్తం : ప. 10.17-11.01 వరకు. మ. 2.43-3.27 వరకు
రాహుకాలం: మ.1.30-2.53 వరకు
మంచి సమయం: ప. 8.50 నుండి 10.10 వరకు
సూర్యోదయం: 6.36కి
సూర్యాస్తమయం: 5.44కి

**12.1.2018 శుక్రవారం**
తిథి: ఏకాదశి రా. 9.23 వరకు
నక్షత్రం: విశాఖ ఉ. 7.27 వరకు
వర్జ్యం: ప. 11.55-1.42 వరకు
దుర్ముహూర్తం: ప.8.48 నుండి 9.32 వరకు. మ. 12.30-1.14 వరకు
రాహుకాలం: ప.10.46-12.08 వరకు
మంచి సమయం: ప. 1.45 నుండి 3.00 వరకు
సూర్యోదయం: 6.37కి
సూర్యాస్తమయం: 5.45కి

**13.1.2018 శనివారం**
తిథి: ద్వాదశి రా. 11.52 వరకు
నక్షత్రం: అనూరాధ ప. 10.14 వరకు
వర్జ్యం: సా. 4.32-6.20 వరకు
దుర్ముహూర్తం: ఉ. 6.35-8.04 వరకు
రాహుకాలం: ప. 9.23-10.46వరకు
మంచి సమయం: ప. 8.40 నుండి 10.00 వరకు
సూర్యోదయం: 6.37కి
సూర్యాస్తమయం: 5.45కి
భోగి

**14.1.2018 ఆదివారం**
తిథి: త్రయోదశి రా. 2.31 వరకు
నక్షత్రం: జ్యేష్ఠ మ. 1.14 వరకు
వర్జ్యం: రా. 10.15-12.03 వరకు
దుర్ముహూర్తం : సా.4.14-4.58 వరకు
రాహుకాలం: సా. 4.19-5.42 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 6.37కి
సూర్యాస్తమయం: 5.46కి
మకరసంక్రమణం మ. 1.48

**15.1.2018 సోమవారం**
తిథి: చతుర్దశి తె. 5.11 వరకు
నక్షత్రం: మూల సా. 4.19 వరకు
వర్జ్యం: మ. 2.31 నుండి 4.19 వరకు. రా. 3.08 నుండి 4.56 వరకు
దుర్ముహూర్తం : మ. 12.28 నుండి 1.12 వరకు. మ. 2.41-3.25 వరకు
రాహుకాలం: ఉ. 7.59-9.21 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 6.37కి
సూర్యాస్తమయం: 5.45కి
మాసశివరాత్రి

**16.1.2018 మంగళవారం**
తిథి: అమావాస్య పూర్తి
నక్షత్రం: పూర్వాషాఢ సా.7.22 వరకు
వర్జ్యం : తె. 4.21-6.09 వరకు
దుర్ముహూర్తం: ప. 8.48 నుండి 9.32 వరకు. రా. 10.49-11.33 వరకు
రాహుకాలం: మ.2.52-4.15 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 6.38కి
సూర్యాస్తమయం: 5.48కి

**17.1.2018 బుధవారం**
తిథి : అమావాస్య ఉ. 7.47 వరకు
నక్షత్రం: ఉత్తరాషాఢ రా. 10.18 వరకు
వర్జ్యం : రా. 2.45-4.32 వరకు
దుర్ముహూర్తం: ప. 11.45-12.29 వరకు
రాహుకాలం: మ.12.07-1.30 వరకు
మంచి సమయం: మ. 2.00 నుండి 3.20 వరకు
సూర్యోదయం: 6.38కి
సూర్యాస్తమయం: 5.48కి

* మీకు కావలసిందల్లా కేవలం ప్రేమ మాత్రమే.

# రానున్న రాజకీయ పోరాటాలు

రాజకీయ ఆధిపత్య పోరాటం 2017వ సంవత్సరంలో గుజరాత్ ఎన్నికలతో ముగిసింది. ఆ రాష్ట్ర ప్రజల తీర్పు గెలిచినందుకు బి.జె.పి.లో సంతృప్తిని మిగల్చలేదు. ఓడినందుకు కాంగ్రెస్‌కి అసంతృప్తి ఏర్పడే తీరులో ఉంది. ఈ నేపథ్యంలో 2018 ఎన్నికల పోరాటం మొదలవుతున్నది.

వరస గెలుపుల ఉత్సాహంలో ఉన్న బి.జె.పి. ఈ సంవత్సరం తన చేతిలోని రాష్ట్రాలు జారిపోకుండా చూసుకుంటూ, కాంగ్రెస్ చేతిలోని రాష్ట్రాలను తన ఖాతాలో వేసుకునే యత్నం చేయాల్సివుంటుంది.

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఒకే ఒక్క పెద్ద రాష్ట్రం కర్ణాటక. ఆ రాష్ట్రంలో అధికారం నిలబెట్టుకోవాల్సివుంటుంది.

నిన్నమొన్నటివరకు ఈశాన్య భారత రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం లేదు. కాని అటువంటి రాష్ట్రాలలోకి బిజెపి చొచ్చుకుని వెళ్ళింది. ప్రస్తుతానికి ఈశాన్య భారత రాష్ట్రాల్లో ఉన్న కాంగ్రెస్ పట్టును సడలించేయాలన్నది బిజెపి పట్టుదల.

వచ్చే లోక్‌సభ ఎన్నికలకు ఈ ప్రాంతం నుండి ఎమ్.పి.లను గెలిపించుకోవాలన్నది బిజెపి ఆలోచన. ఈ నేపథ్యంలో 2018 పోరాటం మొదలవనుంది.

జాతీయ పార్టీలు రెండింటికి కర్ణాటక కీలకం. 2008లో తొలిసారిగా బి.జె.పి. కర్ణాటకను గెలుచుకుంది. దక్షిణాదిన ప్రవేశానికి కర్ణాటక ప్రవేశద్వారం తెరవబడింది అని బిజెపి నాడు గర్వంగా ప్రకటించుకుంది. అయితే ఐదేళ్ళు తిరిగేసరికి కర్ణాటకలో బిజెపి ఓడిపోయింది.

2008లో వచ్చిన 100 సీట్లలో 50 సీట్లు కోల్పోయింది బి.జె.పి. 2013 ఎన్నికల్లో 122 సీట్లు గెలుచుకుని ప్రభుత్వం ఏర్పాటుచేయగలిగింది కాంగ్రెస్.

2013 కాంగ్రెస్ గెలుపు సిద్ధరామయ్య చేరికవల్ల సాధ్యపడింది. ప్రస్తుతం కర్ణాటకకు సి.ఎమ్.గా ఉన్న సిద్ధరామయ్య ఒకప్పుడు జనతాదళ్ (ఎస్) పార్టీలో సీనియర్ నేత. జనతాదళ్ (ఎస్) అధ్యక్షుడు, మాజీ ప్రధాని దేవగౌడకు కుడిభుజం.

దేవగౌడ తర్వాత ఆ స్థానం తనకు దక్కుతుందని సిద్ధరామయ్య భావించాడు. కాని పార్టీ పగ్గాలను దేవగౌడ తన కొడుకు కుమారస్వామికి అప్పగించటంతో తిరుగుబాటు చేసి జనతాదళ్‌ని వదిలి కాంగ్రెస్‌లో చేరాడు. తనకున్న పాప్యులారిటీని కాదనలేక సిద్ధరామయ్యను ముఖ్యమంత్రిని చేసింది కాంగ్రెస్ అధిష్ఠానం.

సిద్ధరామయ్య తమకు దక్కాల్సిన స్థానం తన్నుకుపోయాడన్న బాధ సీనియర్ కాంగ్రెస్ నేతల మనసుల్లో ఉంది. సిద్ధరామయ్యను ఆ పదవినుండి తప్పించాలనే ప్రయత్నం, తిరుగుబాటు రాష్ట్రస్థాయి నేతలు చేసినా అధిష్ఠాన మద్దతు సిద్ధరామయ్యవైపే ఉంది.

ఇప్పుడు ఎన్నికల వేళ, టికెట్ల పంపిణీ సమయంలో కాంగ్రెస్ నేతలు ఏంచేస్తారనేది ప్రశ్న. కర్ణాటకలో ఎన్నికల ప్రచార సరళి గుజరాత్ ఎన్నికసరళిలోనే ఉండబోతున్నది. గుజరాత్ జనాభాలో 15 శాతం ఉన్న పటేళ్ళు అడిగినట్టే కర్ణాటక జనాభాలో 15 శాతం ఉన్న లింగాయత్‌లు రిజర్వేషన్లు అడుగుతున్నారు.

లింగాయత్‌లకు రిజర్వేషన్ ఇవ్వలేని కాంగ్రెస్ వీరశైవులు, లింగాయత్‌లను చీల్చి లబ్ధిపొందాలన్నది ఎత్తుగడ. ఆ ఎత్తుగడ ఎదురుగొట్టేలా ఉందని గ్రహించిన కాంగ్రెస్ కర్ణాటకలో హిందూత్వను సుతిమెత్తగా వాడబోతున్నది. కర్ణాటకలోని శృంగేరి మఠాన్ని రాహుల్ గాంధీ దర్శించి అక్కడి శంకరాచార్య దీవెనలు తీసుకుని దానికి ఒక ప్రచారం ఇవ్వనున్నారు.

కర్ణాటకలోని అన్ని శైవక్షేత్రాలను రాహుల్‌గాంధీ దర్శించే కార్యక్రమాన్ని కాంగ్రెస్ రూపొందించింది. రెండు జాతీయ పార్టీలు కూడా అవినీతిని ఎన్నికల ప్రచారంలో వాడలేని స్థితిలో ఉన్నాయి.

పలువురు కాంగ్రెస్ మంత్రులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆరోపణలవల్ల తొలగించిన మంత్రులను మళ్ళీ తిరిగి తీసుకున్నారు. అది కూడా విచారణ పూర్తిగా జరగకుండానే. అయితే ఆ విషయం గట్టిగా ప్రజలముందు పెట్టలేని నాయకత్వ బలహీనత బి.జె.పి.ది. వారి ముఖ్యమంత్రి అభ్యర్థి యడ్యూరప్ప అవినీతి ఆరోపణలతో జైలు కెళ్ళివచ్చాడు. ఆ తర్వాత కోర్టు ఆయనమీద కేసులను కొట్టివేయటం వేరే సంగతి.

వెరసి ఒకరి లొసుగులు మరొకరు బయటపెట్టుకొనని రహస్య ఒప్పందంలో ఉన్నారు. ఇక ఇప్పుడు జరగబోయే ప్రచారం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఉచితాలు, సంక్షేమ కార్యక్రమాలకు, నరేంద్రమోడీ వాదించే అభివృద్ధి ఎజెండాకి మధ్య ఉంటుంది.

కాని సామాజికంగా బి.జె.పి. హిందూ సంఘటన కోసం కృషి చేస్తుండగా, ముస్లిమ్ ఓటు బ్యాంక్‌ను పటిష్ఠం చేసుకుని, హిందువులను కులపరంగా విడగొట్టి లబ్ధిపొందాలని కాంగ్రెస్ భావిస్తున్నది.

తాజాగా మహారాష్ట్రలో చెలరేగిన మరాఠా, దళితవర్గాల పోరును కాంగ్రెస్ తమకుఅనుకూలంగా మలచుకుని, దళిత ఓటును తమవైపు తిప్పుకునే యత్నం చేస్తుంది. అయితే దళిత ఓటు మీద అమిత ప్రేమ ప్రదర్శించిన ప్రతిచోట మిగిలిన వర్గాలూ రెండోవైపుకు మొగ్గటం జరిగింది.

అటువంటి భిన్న సామాజిక సమీకరణలు కర్ణాటక ఎన్నికల ఫలితాలను తారుమారు చేసే అవకాశం లేకపోలేదు. కర్ణాటకలో కాంగ్రెస్‌కి కలిసివచ్చే అంశం దేవగౌడ నేతృత్వంలోని జనతాదళ్ (ఎస్) రంగంలో ఉండటం. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బి.జె.పి., జనతాదళ్ (ఎస్)ల మధ్య చీలుతుందన్న కాంగ్రెస్ అంచనాల్ని అంత గుడ్డిగా తోసిపుచ్చలేం.

జాతీయ పార్టీలు రెండుమాత్రమే రంగంలో ఉండి మరో పార్టీకి స్థానం లేని రాష్ట్రాలలో ప్రతి ఎన్నికలో ప్రభుత్వాలు మారుతున్నాయి. ఒక ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే మరుసటి ఎన్నికల్లో కాంగ్రెస్‌కి పట్టంకడుతున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో కనిపించిన ఆ పద్ధతే రాజస్థాన్‌లో కూడా క్రమంగా ఏర్పడుతున్నది.

2008 ఎన్నికల్లో అధికారం కాంగ్రెస్ పార్టీదికాగా 2013 నాటికి ఆ రాష్ట్రంలోని 200 సీట్లలో 163 సీట్లను బిజెపి గెలుచుకుంది. అది ఒక సంచలన విజయం.

ఆ తర్వాత 2014 లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్‌లోని మొత్తం 25 స్థానాలు బి.జె.పి.నే గెలుచుకుంది. నాటినుండి తమ ప్రతిష్ఠను తిరిగి పొందటానికి కాంగ్రెస్ పార్టీ తీవ్రంగానే కృషిచేస్తున్నది. ప్రతిపక్షంలో ఉండగా బి.జె.పి. నేత వసుంధర రాజే తీవ్ర కృషి ఫలితంగానే 2013, 2014 ఫలితాలు వచ్చాయి.

ప్రపంచంలో ఉన్న మంచిపై నమ్మకం పెడితే మనకు బలము, మానసిక ప్రశాంతత వస్తాయి. -శ్రీశ్రీ రవిశంకర్
ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురు



అయితే ప్రతిపక్షంలో ఉండగా ప్రభుత్వంమీద విసుర్లు విసిరి ప్రజలను ఆకట్టుకోవటం సులభం. కాని అధికారంలోకి వచ్చినతరువాత అన్ని వర్గాల వారిని మెప్పించటం కష్టమని అర్థమవుతుంది. పైగా ఈలోగా అసాంఘిక శక్తులు విజృంభించి సృష్టించే సమస్యలు అధికారపక్షానికి తగులుతాయి.

ఇప్పుడు బి.జె.పి. ఎదుర్కొంటున్న సమస్య అదే. 'గో సంరక్షణ' పేరుతో కొందరు చేసిన దాడులు, ఆ దాడులలో సంభవించిన మరణాలు వర్గద్వేషాలు సృష్టించాయి. సామాజిక ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఈలోగా వసుంధర రాజే తీసుకున్న తొందరపాటు నిర్ణయాలు ప్రజలకు నచ్చలేదు.

అవినీతిపరులమీద ఫిర్యాదులు చేసేందుకు వీలులేని చట్టం, సి.ఎమ్.గా శాశ్వతంగా బంగ్లాని తనకుతాను ఉచితంగా కేటాయించుకునే ప్రయత్నం హర్షించలేని ఓటర్లు వ్యతిరేక తీర్పుని ఇచ్చినా ఆశ్చర్యంలేదు. పైగా కాంగ్రెస్‌కి రాష్ట్రస్థాయిలో నాయకత్వం వహిస్తున్న సచిన్ పైలెట్ చాలా చురుకుగా వ్యవహరిస్తున్నాడు.

ఎన్నికల్లో నడిపించేందుకు సచిన్‌కి సహకరిస్తే కాంగ్రెస్ గెలిచినా ఆశ్చర్యం లేదు. అయితే రాజస్థాన్‌లో కాంగ్రెస్‌లో ఉన్న అంతర్గత పోరాటాలే అసలు సమస్య. కొత్త తరానికి నాయకత్వం అందించేందుకు పెద్దలు గెహ్లాట్ వంటివారు సిద్ధంగా లేరు.

నాయకత్వం అంశం పరిష్కారం జరగకపోతే బి.జె.పి.ని ఎదుర్కొనటం కష్టమవుతుంది. గుజరాత్‌లో ఎదురయిన వ్యతిరేక ఫలితాలు అమిత్‌షాకి పెద్దసవాలుగా మారాయి. తన నాయకత్వాన్ని తాను మరోమారు నిరూపించుకోవాల్సివుంది.

కర్ణాటకలో గెలుపు, రాజస్థాన్‌లో ప్రభుత్వం నిలబెట్టుకుంటే తప్పించి అమిత్‌షాకి 2019 లోక్‌సభ ఎన్నికల నాటికి పార్టీమీద పట్టు మిగలదు. 2019 ఎన్నికల గెలుపు బి.జె.పి.కి అత్యంత కీలకం. కాబట్టి ఎటువంటి ఎత్తుగడలతో అయినా రాజస్థాన్‌ని నిలబెట్టుకునే యత్నం చేస్తారు.

ఆ ఎత్తుగడలను తట్టుకునే స్థాయిలో కాంగ్రెస్ ఉంటుందా! బి.జె.పి. నిలబెట్టుకోవాల్సిన మరో రెండు రాష్ట్రాలు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్‌లు. ఈ రెండు రాష్ట్రాలలో గత 15 సంవత్సరాలుగా బి.జె.పి. అధికారంలో ఉంది. గుజరాత్ తర్వాత అంత కాలం అధికారం నిలబెట్టుకున్న రాష్ట్రాలు అవి రెండు.

కాబట్టి వీటిని నాలుగోసారి గెలుచుకుని రికార్డు సృష్టించాలన్నది బి.జె.పి. పట్టుదల. మధ్యప్రదేశ్,ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో బి.జె.పి. ముఖ్యమంత్రులు అత్యధిక సమయం ఆ పదవిలో ఉన్నారు.

మధ్యప్రదేశ్ సి.ఎమ్. శివరాజ్‌సింగ్ చౌహాన్ పదమూడు సంవత్సరాలుగా అధికారంలో ఉండగా, ఛత్తీస్‌ఘడ్ సి.ఎమ్ రమణ్‌సింగ్ 15 సంవత్సరాలుగా బి.జె.పి.ని ఆ రాష్ట్రంలో నడిపిస్తున్నాడు.

మధ్యప్రదేశ్‌లో వ్యాపమ్‌వంటి పెద్ద కుంభకోణం వెలుగులోకి వచ్చినా, దానితో ముఖ్యమంత్రి బంధువులకు ప్రత్యక్షంగా పాత్ర ఉందని వార్తలు వచ్చినా దాని ప్రభావంనుండి బయటపడగలిగాడు సి.ఎమ్. చౌహాన్. ఐతే ఇటీవల జరిగిన రెండు లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి మంచి ఊపుమీదున్నది.

దేశంలో వ్యవసాయరంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించిన రాష్ట్రం మధ్యప్రదేశ్. వ్యవసాయ ఉత్పత్తిని పెంచగలిగారు. కాని అదే సమయంలో రైతులు ఉద్యమబాట పట్టింది మధ్యప్రదేశ్‌లో.

మహాసమంద్ ప్రాంతంలో జరిగిన రైతు ఉద్యమాలు పోలీసు కాల్పులకు, రైతు మరణాలకు దారి తీసింది. ఈ వ్యతిరేక ఉద్యమాన్ని తట్టుకుని నిలబడగలిగాడు సి.ఎమ్. చౌహాన్. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ సమస్య నాయకులమధ్య లోపించిన సమన్వయం.

మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్, మరో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ అర్జున్‌సింగ్ వర్గం,కమలనాథ్ వర్గం, జ్యోతిరాదిత్య సింధియా వర్గంగా పార్టీ విడివుంది. వారివారి నియోజకవర్గాల్లో వారికి తిరుగులేదు. బి.జె.పి.కి ఉన్న నిబద్ధత కల్గిన కార్యకర్తలు కాంగ్రెస్‌కి లేరు. పోలింగ్‌బూత్ స్థాయిలో గెలుపుకోసం అన్ని రకాల ఏర్పాట్లతో బి.జె.పి ముందుగానే సిద్ధమైంది.

> ⇨ 2018లో కీలక రాష్ట్రాల ఎన్నికలు
> ⇨ రాజస్థాన్‌లో గట్టి పోటీ ఇవ్వనున్న కాంగ్రెస్
> ⇨ త్రిపుర సి.పి.ఎమ్. చేజారుతుందా!
> ⇨ ఎమ్.పి., ఛత్తీస్‌ఘడ్‌లు కీలకం

ఆ రాష్ట్రంలోని 235 సీట్లలో 165 సీట్లు బి.జె.పి చేతిలో ఉన్నాయి. 200 సీట్ల గెలుపు లక్ష్యంగా రంగంలోకి వెళుతున్నది. ఛత్తీస్‌ఘడ్‌లో బి.జె.పి., కాంగ్రెస్‌ల మధ్య పోటీ తీవ్రస్థాయిలో ఉంది.

ఆ రెండు పార్టీలమధ్య ఓట్ల తేడా ఒక్క శాతం మాత్రమే. అయినా ప్రతిసారి ఆ తేడాను అలాగే కాపాడుకుంటూ బి.జె.పి. గెలుస్తున్నది. మావోయిస్టుల దాడిలో ఒక్కసారిగా ఇరవైమందిని మించి స్థానిక నేతలను కాంగ్రెస్ కోల్పోయింది. గిరిజన నేత అమిత్ జోగి కాంగ్రెస్‌కి దూరమయ్యాడు.

అతడి గిరిజన పుట్టుక ప్రశ్నార్థకంగా ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ బి.జె.పి.ని ఎదుర్కోవాల్సివుంది. ఈ రెండు రాష్ట్రాలలో అమిత్‌షా, నరేంద్రమోడీల కన్నా స్థానికనేతలే బాగా పాప్యులర్. తమ స్వశక్తితోనే పార్టీని గెలిపించగలిగినవారు. ఈశాన్య భారత రాష్ట్రాల్లోనూ 2018లో ఎన్నికలు జరగనున్నాయి.

అస్సాం, మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్‌ల్లో బి.జె.పి ఇప్పటికే పాగావేసింది. ఇక ఇప్పుడు ధైర్యంగా త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్‌లను సవాలుగా తీసుకుంది. వీటిలో త్రిపురమీద పూర్తి ఆశలా ఉంది బి.జె.పి. వామపక్షాలకు ఉన్న మూడు కంచుకోటల్లో చిన్నకోట త్రిపుర. ఆ రాష్ట్రంలో సి.పి.ఎమ్ చాలాకాలంగా అధికారంలో ఉంది.అక్కడి 60 సీట్లలో 51 సీట్లు సిపిఎమ్ చేతిలో ఉన్నాయి. ముఖ్యమంత్రిగా ఉన్న మణిక్ సర్కార్‌కి ప్రజల్లో మంచి పేరు, పలుకుబడి ఉంది.

ఆ రాష్ట్రంలో సి.పి.ఎమ్.కి సవాలు విసరటం అంత సులభం కాదు. అయితే క్రమంగా కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలను రంగంలో నుండి తప్పించి, వారందరినీ బి.జె.పి.లో కలుపుకుని ప్రధాన ప్రతిపక్షంగా బి.జె.పి. అవతరించింది.

ఇటీవల త్రిపురలో వెలుగుచూసిన అధ్యాపకుల నియామకం కుంభకోణం, పెరిగిన నిరుద్యోగం, కనిపించని అభివృద్ధి అంశాలు సి.పి.ఎమ్‌ని ఇబ్బంది పెడుతున్నాయి. పైగా మణిక్ సర్కార్ ఎన్నికల రాజకీయాలకు దూరమవ్వాలన్న ఆలోచనలో ఉన్నాడు.

కేంద్రం నిధుల కేటాయింపులోనూ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారన్న ఆరోపణ ఉంది.

బెంగాల్‌లో మమతా బెనర్జీని ఢీకొనాలంటే ముందుగా త్రిపురను తమ గుప్పిట్లోకి తెచ్చుకోవాలనేది బిజెపి ఆలోచన. ఎర్రకోటలను బద్దలుకొట్టగల్గినది తామేనన్న అభిప్రాయాన్ని ప్రజలలో కల్పించగల్గితే, బెంగాల్‌లోని కమ్యూనిస్టు వ్యతిరేక ఓటు కాషాయజండా కిందికి వస్తుందన్నది వారి ఆశ. ఎర్రదండు పాలనతో విసిగివున్న త్రిపుర ఓటర్లు సి.పి.ఎమ్‌కి షాక్‌ఇస్తే అది 2018 లోని భారీ సంచలనమవుతుంది.

నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాలు రెండింటిలో క్రైస్తవులు అధిక సంఖ్యలో ఉన్నారు. అటువంటి రాష్ట్రాలలోకి బి.జె.పి. అడుగుపెట్టటం కష్టమే. అయితే కేరళలోని కొన్ని క్రైస్తవ వర్గాలకు దగ్గరైన బి.జె.పి. వారిద్వారా నాగాలాండ్, మేఘాలయలో సీట్లు సంపాదించగలమనుకుంటున్నది.

ప్రాంతీయ పార్టీలు అధికంగా ఉన్న ఆ రాష్ట్రాలలో జాతీయ పార్టీలుగా బి.జె.పి., కాంగ్రెస్‌లు రెండింటిది ద్వితీయ పాత్రమాత్రమే. ఆ ద్వితీయ పాత్రను తెలివిగా ఎవరు వినియోగించుకుంటారో వారి చేతిలోకి ఆ రెండు రాష్ట్రాలు వస్తాయి.

రాష్ట్రాలు చిన్నవే అయినా దేశం మొత్తంమీద అధిక రాష్ట్రాలు మావే అని చెప్పుకునేందుకు, మానసిక విజయం సాధించేందుకు పనికొస్తాయి. అదీ ఈశాన్య భారత రాష్ట్రాలలో బి.జె.పి. ఎత్తుగడ.

ఆ రాష్ట్రాలలో కాంగ్రెస్ ముక్త్ భారత్ నినాదాన్ని నిరూపించగల్గితే చివరికి ఆ పార్టీకి మిగిలేది పంజాబ్ మాత్రమే.మరి అమిత్‌షా కాంగ్రెస్ ముక్త్ భారత్‌కల 2018లో వికసిస్తుందా లేక 2019 ఎన్నికల ముందు వ్యతిరేక పవనాలు ప్రారంభమవుతాయా అనేది ప్రశ్న.

నేడు వచ్చే పవనాలే ముందు ముందు వర్షాలను తెస్తాయి. అందుకే ఆ శుభ పవనాలకోసమే రెండు జాతీయ పార్టీల పోరాటం తీవ్రతరం.

**డా॥ దుగ్గరాజు శ్రీనివాసరావు**

# నిర్భయులై వుండండి

హిమాలయాలు భారతదేశానికి పెట్టిన కోట గోడలుగా వర్ణిస్తారు. ఇప్పుడు ఆ హిమాలయాలంతటి ఉన్నతమైనవి, హిమాలయాలతో సమంగా జాతికి సేవ చేయగలిగిన భారతదేశ యువశక్తి. దాదాపు 65% యువ జనాభా కలిగిన ప్రత్యేక దేశం మనది. ఆ ప్రత్యేకత వచ్చే రెండు దశాబ్దాల వరకు మనకుంటుంది.

ఈ రెండు దశాబ్దాల కాలంలో యువత తలచుకుంటే సాధ్యంకానిది ఏదిలేదు.భారత దేశాన్ని అగ్రరాజ్యంగా నిలపాలన్న అబ్దుల్ కలామ్ కలను నిజంచేయగలిగిన అవకాశం దేశ యువత చేతిలో వుంది.

యువతలోని నిరాశ నిస్పృహలను తమ వైపుకు తిప్పుకునేయత్నం జాతి వ్యతిరేక శక్తులు చేస్తుంటాయి. 1970ల కాలంలో నక్సల్ ఉద్యమాలవైపు యువత ఆకర్షింపబడింది. అటువంటి నినాదాలవల్లనే జమ్మూ-కాశ్మర్ రాష్ట్రంలో ఉగ్రవాదులుగా మళ్ళుతున్నది నిరాశతో నిండిన యువతే.

జాతీయ ప్రయోజనాలకు కాక సంకుచిత కుల, మత ప్రాంతీయతా అంశాలమీద రెచ్చిపోయి విధ్వంసానికి దిగుతున్న యువత ఒక్కసారిగా తమ లక్ష్యం ఏమిటో, దేశానికి తాము అందించాలనుకుంటున్నదేమిటో ఆలోచించాల్సిన అవసరం వుంది.

దారీ తెన్ను లేకుండా గాలికి కొట్టుకుపోతూ, ఆవేశకావేశాలకు లోనవుతున్న యువతకు తగిన మార్గం చూపించగలిగినవాడు వివేకానందుడు. భారతీయ యువతా నువ్వు మేలుకో, నీగురించి నీవు తెలుసుకో అంటూ కర్తవ్య బోధన చేసిన వివేకానందునికన్నా ఆదర్శపురుషుడు మరెవరుంటారు.

అందుకే **వివేకానందుని జన్మదినమైన జనవరి 12ను జాతీయ యువజనోత్సవంగా** భారతదేశం జరుపుకుంటున్నది. 1985 నుండి ఈ ఉత్సవాలు జాతీయస్థాయిలో జరుగుతున్నవి.

1984వ సంవత్సరంలో ఆ నిర్ణయం తీసుకున్న సమయానికి దేశం వున్న పరిస్థితిని అర్థంచేసుకోవాలి. పంజాబీ యువత పెడదారిని పట్టారు. ఖలిస్తాన్ ఉద్యమం తీవ్రస్థాయిలో వుంది. ఆ ఉద్యమం ఇందిరా గాంధీని బలికొన్నది.

దేశమంతా అట్టుడికిపోయింది. ఆవేశకావేశాలతో యువత ఆందోళనలు చేస్తున్నారు. అటువంటి యువత తమ శక్తియుక్తులను దేశ సమైక్యత, సమగ్రతలవైపుకు మళ్ళించాల్సిన అవసరముంది. యువతను ప్రభావితం చెయ్యటానికి వివేకానందునిమించిన మహాపురుషుడు ఎవరుంటారు. ప్రతి ఏటా ఎంతో ఘనంగా యువజనోత్సవాలను జరుపుతుంది దేశం.



వివేకానందుని బోధనల గురించి, ఆయన సందేశాల గురించి విస్తృత ప్రచారంచెయ్యటం అవసరం.

వివేకానందుడు జీవించింది 40 ఏళ్ళలోపే. అయినా ఒక జాతిని ఉత్తేజపరచగలిగాడు. ప్రపంచానికి భారతదేశ గొప్పతనం తెలియచెప్పగలిగాడు. అదికూడా పరాయి పాలనలో భారతదేశం మగ్గుతున్న సమయంలో వివేకానందుడు చేసిన గొప్ప విషయం ఇది. తన ముందున్న ఇబ్బందులు, అడ్డంకులు లేని సౌకర్యాలగురించి ఆయన పట్టించుకోలేదు.

అవకాశాలను వెతుక్కున్నాడు. సవాళ్ళను ఎదుర్కొన్నాడు. ఎవరు ఏమి అనుకున్నా తన మార్గం సక్రమమైనదని నిరూపించాడు.

తెల్లదొరలకు కళ్ళు తెరిపించాడు. జాత్యహంకారపు జాతులకు మానవత్వ మార్గమేమిటో చూపించాడు. వివేకానందుని వెతుక్కుంటూ విదేశీ శిష్యులు భారత్‌కి వచ్చారంటే ఆయన గొప్పతనం ఏమిటో అర్థమవుతుంది.

ఆ వివేకానందుని స్ఫూర్తితో యువత తమ జీవితాలను మలచుకోవాలన్నది యువజనోత్సవ లక్ష్యం. ప్రతి ఒక్కరు సాటి భారతీయుడి గురించి ఆలోచించాలి. తనవంతు సహకారం అందించి మరొకరిని ఆదుకుని, ముందుకు తీసుకువెళ్ళాలి.

అందుకోసం ఏమేం చెయ్యాలో వాటిని చిన్న వయసునుండే అలవరచుకోవాలి.

అందుకే యువజనోత్సవంలో భాగంగా రక్తదాన శిబిరాలనునిర్వహించి, రక్తదాన ఆలోచనను పదిమందికి పంచుతారు. అవగాహన పెరిగి నేడు రక్తదాతలు ముందుకు వస్తున్నారంటే అందుకుకారణం యువజన సంఘాలు చేసిన ప్రచారం వుంది.

వివేకానందుని బోధనలమీద పాఠశాలలు, కాలేజీలలో చర్చలు నిర్వహించటంకూడా యువజనోత్సవ సంబ రాలలో భాగం ఒక లక్ష్యంవైపు నడిపించగలిగిన స్ఫూర్తిదాతలు కావాలి.

వివిధరంగాల ఉన్నత శిఖరాలను చేరిన వారిని యువజనోత్సవాలలో ముఖ్య అతిథులుగా పిలిచి వారి సందేశాలను విని, తమ జీవితాలను మలచుకునే అవకాశం ఇస్తాయి ఈ ఉద్యమాలు. అందుకోసం రేడియో, టెలివిజన్‌లలో యువజనోత్సవ, వివేకానంద జీవితంపై చర్చలు, భిన్నకార్యక్రమాలు నిర్వహిస్తారు. జాతీయ ప్రయోజన అంశాలమీదికి యువత దృష్టిని మళ్ళించాలి.

దేశ ప్రయోజనాలగురించి ఆలోచించే శక్తివంతమైన బృందాలు అవసరం. కొత్త ఆలోచనలు చెయ్యగలిగినవారుండాలి.

వివేకానందుని సందేశాలను అందరికీ చేర్చగలిగిన విధంగా ఉద్యమించేవారు కావాలి. అందుకోసం ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాలను ఉపయోగించి వివేకానందుని మార్గంలో తాము నడిచేందుకు, వ్యక్తిగత లక్ష్యాలను అందుకునేందుకు కృషి సాగించాలి.

దేశంకోసం, సమాజంకోసం తమ జీవితాలను పణంగాపెట్టిన భగత్‌సింగ్, చంద్రశేఖర్ అజాద్, సుఖదేవ్, రాజగురు వంటి విప్లవవీరులు, వివేకానందుడు వంటి సేవాతత్పరులను గుర్తుచేసుకోవాల్సిన అవసరం యువతకు ఎంతైనా వుందన్న విషయం గుర్తుచేస్తాయి యువజనోత్సవాలు.

యువజనోత్సవాలు యువతలోని అన్ని రకాల నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశమిస్తుంది. పలు రంగాలలో పోటీలను నిర్వహిస్తారు విద్యాసంస్థలలో.

సంగీతం,నృత్యం, చిత్రలేఖనం,నటన, వ్యక్తిత్వ పోటీలు నిర్వహించి, తమ టాలెంట్‌ని ప్రదర్శించేలా ప్రోత్సహిస్తాయి. ఇవన్నీ బహుమతిని గెలుచుకోవటం మీదకన్నా బృందంగా కలిసిమెలిసి పనిచేయటం నేర్పించేవిగా వుంటాయి, వుండాలికూడా.

యువత కలిసికట్టుగా పనిచేసినప్పుడే ఏదైనా సాధించగలుగుతారు. జట్టు కట్టటం, జట్టును తయారుచేయటం, ఆ జట్టుకు నాయకత్వం చేపట్టి దానిని ఒక నూతన ఆవిష్కరణలవైపు నడిపించటం ఎలా అన్నదే వివేకానందుడు నేర్పిన విషయం.

నాడు ఆయన ప్రారంభించిన రామకృష్ణ మిషన్ నేడు దేశానికి అందిస్తున్న సేవలు, అందులో పని చేస్తున్న నిస్వార్థ సేవకులగురించి మనందరికీ తెలిసినదే. వారి త్యాగం, వారి పనితీరు, వారి సేవలను అలవరచుకుని దేశ ప్రగతిలో భాగస్వాముల్యలవుతామన్న వాగ్దానం చెయ్యటం యువత చెయ్యాలి.

అందుకు తగిన రోజు వివేకానందుని జన్మదినమైన జాతీయ యువజనోత్సవాలు.

# క్రానిక్ పాంక్రియాటిటిస్ అంటే ఏమిటి?

క్రానిక్ పాంక్రియాటిటిస్ అనేది నయం చేసేందుకు లేదా మెరుగుపరిచేందుకు వీలు కాని పాంక్రియాస్ మంట (నొప్పి) - కాలం గడస్తున్న కొద్దీ పరిస్థితి మరింతగా క్షీణిస్తూ శాశ్వత నష్టానికి దారి తీస్తుంది.

అక్యూట్ పాంక్రియాటిటిస్ మాదిరిగానే క్రానిక్ పాంక్రియాటిటిస్ కూడా జీర్ణ రసాలు పాంక్రియాస్ మరియు సమీప కణజాలాలపై దాడి చేయడంతో జరిగి, అది తీవ్రమైన నొప్పికి దారి తీస్తుంది. క్రానిక్ పాంక్రియాటిటిస్ ఎక్కువగా 30 నుంచి 40 ఏళ్ల లోపు వయస్సు వ్యక్తులకు వస్తుంటుంది.

క్రానిక్ పాంక్రియాటిటిస్ అత్యంత సాధారణ కారణం ఎన్నో ఏళ్ళుగా మద్యపానం చేయడం. దీని తీవ్ర రూపం పాంక్రియాటిక్ డక్ట్ (వాహిక / నాళం)ను నష్టపరిచే అక్యూట్ అటాక్‌తో మరింత అధికం కావచ్చు. దెబ్బతిన్న వాహిక / నాళం, పాంక్రియాస్ (క్లోమగ్రంథి) మంటకు కారణమవుతుంది. మచ్చల కణజాలం వృద్ధి చెందుతుంది. పాంక్రియాస్‌ను నెమ్మదిగా ధ్వంసం చేస్తుంది.

క్రానిక్ పాంక్రియాటిటిస్‌కు ఇతర కారణాలు

- వారసత్వపరమైన పాంక్రియాస్ లోపాలు
- సిస్టిక్ ఫైబ్రాసిస్ అనేది క్రానిక్ పాంక్రియాటిటిస్‌కు దారి తీసే అత్యంత సాధారణ వారసత్వపరమైన రుగ్మత
- హైపర్‌కాల్సీమియా లేదా రక్తంలో కాల్షియం యొక్క అధిక స్థాయిలు
- హైపర్‌లిపిడెమియా లేదా హైపర్‌ట్రైగ్లిసెరిడెమియా లేదా బ్లడ్ ఫ్యాట్స్ యొక్క అధిక స్థాయిలు
- కొన్ని ఔషధాలు
- నిర్దిష్ట ఆటోఇమ్యూన్ పరిస్థితులు
- అంతుచిక్కని కారణాలు

వంశపారంపర్య పాంక్రియాటిటిస్ అనేది 30 ఏళ్ళలోపు యువతలో కూడా ఉన్నప్పటికీ, ఏళ్ళ తరబడి అది బయటపడకపోవచ్చు. పొత్తికడుపు నొప్పి మరియు డయేరియా చాలా రోజుల పాటు ఉండి తగ్గుతుంటాయి. ఇది క్రానిక్ పాంక్రియాటిటిస్‌కు దారి తీసే అవకాశం ఉంది. ఒక వ్యక్తి గనుక ఒక తరంలోనే ఈ వ్యాధి కలిగిన ఇద్దరు లేదా ముగ్గురు కుటుంబసభ్యులను కలిగి ఉంటే వంశపారంపర్య పాంక్రియాటిటిస్ నిర్ధారణ చేయించాల్సిన అవసరం ఉంటుంది.

### క్రానిక్ పాంక్రియాటిటిస్ యొక్క లక్షణాలేవి ?

క్రానిక్ పాంక్రియాటిటిస్‌తో బాధపడేవారు చాలా మంది పొత్తికడుపు పై భాగంలో నొప్పికి గురవ తుంటారు. కొంతమందికి మాత్రం అసలేమాత్రం నొప్పి ఉండకపోవచ్చు. ఈ నొప్పి వెన్ను వైపు కూడా విస్తరించే అవకాశం ఉంటుంది. తినడం, తాగడం అధ్వాన్నం కావచ్చు. కొందరి విషయంలో, పరిస్థితి క్షీణిస్తున్న కొద్దీ, పొత్తికడుపు నొప్పి ఇక ఉండకపోవచ్చు. బహుశా ఇందుకు పాంక్రియాస్ ఇక క్లోమ రసాలను ఉత్పత్తి చేయకపోవడం కారణం కావచ్చు.

దిగువ లక్షణాలు ఉంటాయి:

- వికారం
- వాంతులు
- బరువు తగ్గడం
- డయేరియా
- జిడ్డు విరోచనాలు


క్రానిక్ పాంక్రియాటిటిస్‌తో బాధపడేవారు తరచూ ఆకలి, తినే తిండి బాగానే ఉన్నప్పటికీ, బరువు మాత్రం తగ్గుతుంటారు. ఈ విధంగా బరువు తగ్గడానికి ప్రధాన కారణం ఆహారం జీర్ణమయ్యేందుకు అవసరమైనంతగా క్లోమరసాలు ఉత్పత్తి కాకపోవడం. దీంతో పోషకాలు సాధారణ రీతిలో జీర్ణం కాకుండా పోతాయి. సరిగా జీర్ణం కాకపోవడం అనేది కొవ్వు మలవిసర్జనలో బయటకుపోవడానికి తద్వారా పోషకలోపానికి దారి తీస్తుంది.

### క్రానిక్ పాంక్రియాటిటిస్‌ను ఏ విధంగా నిర్ధారించవచ్చు ?

రోగ లక్షణాలు ఒకే విధంగా ఉండడంతో, క్రానిక్ పాంక్రియాటిటిస్ అనేది తరచూ అక్యూట్ పాంక్రియాటిటిస్‌గా పొరబడ్డేందుకు అవకాశం ఉంటుంది.

అక్యూట్ పాంక్రియాటిటిస్‌లో, డాక్టర్ పూర్తి మెడికల్ హిస్టరీని పరిశీలిస్తారు మరియు శారీరక పరీక్ష చేస్తారు. క్లోమగ్రంథి ఇప్పటికీ తగినంతగా జీర్ణ రసాలను ఉత్పత్తి చేస్తుందా లేదా అనే విషయాన్ని వై ద్యులు తెలుసుకునేందుకు రక్తపరీక్షలు తోడ్పడే అవకాశం ఉంది.

పాంక్రియాటిటిస్ బాగా ముదిరిపోయిన దశల్లో, మాల్ అబ్‌సార్‌ప్షన్, మధుమేహం చోటు చేసుకోవచ్చు. క్రానిక్ పాంక్రియాటిటిస్‌ను నిర్ధారించడం మరియు అది ఏస్థాయిలో ఉందో తెలుసుకునేందుకురక్త, మూత్ర, మలపరీక్షలు చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచిస్తారు.




పొత్తికడుపు ఎక్స్-రేలు తీయించుకున్న తరువాత వైద్యులు, అక్యూట్ పాంక్రియాటిటిస్‌ను నిర్ధారించేందుకు గాను పొత్తికడుపు అల్ట్రాసౌండ్, సిటి స్కాన్, ఈయూఎస్, ఎంఆర్‌సీపీ - లాంటి ఒకటి లేదా అంతకు మించిన పరీక్షలు చేయించే అవకాశం ఉంది.

### క్రానిక్ పాంక్రియాటిటిస్‌కు ఏవిధంగా చికిత్స చేస్తారు?

క్రానిక్ పాంక్రియాటిటిస్‌కు చికిత్స పొందడంలో భాగంగా నొప్పి నిర్వహణ,IV హైడ్రేషన్ మరియు పోషక మద్దతు కోసం ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం కూడా రావచ్చు. రోగి గనుక బరువు తగ్గడం మొదలైతే పలు వారాల పాటు నాసోగాస్ట్రిక్ ఫీడింగ్స్ అవసరం కావచ్చు.

సాధారణ ఆహారం తీసుకోవడం పునరుద్ధరించబడిన తరువాత, క్లోమగ్రంథి గనుక సొంతంగా అవసరమైన పరిమాణంలో పాంక్రియాటిక్ ఎంజైమ్‌ల (జీర్ణరసాలు)ను విడుదల చేయకపోతే, సింథటిక్ పాంక్రియాటిక్ ఎంజైమ్‌లను వైద్యులు సిఫారసు చేయవచ్చు. ఆహారం తీసుకున్న ప్రతిసారి కూడా ఈ ఎంజైమ్‌లను తీసుకోవాలి. ఆ వ్యక్తి ఆహారాన్ని అరిగించుకునేందుకు మరియు కొంత బరువును తిరిగి పొందేందుకు అవి తోడ్పడుతాయి. ఇక తరువాత తీసుకోవాల్సిన చర్య, కొవ్వు తక్కువగా ఉండే పోష కాహారాన్ని తీసుకోవడం. ఈ ఆహారాన్ని చిన్న చిన్న పరిమాణాల్లో ఎక్కువ సార్లు తీసుకోవాలి. ఆహార ప్రణాళికను రూపొందించుకోవడం డైటీషియన్ తోడ్పడగలరు. ద్రవపదార్థాలు బాగా తీసుకోవడం మరియు కెఫైన్ ఉండే పానీయాలను తక్కువగా తీసుకోవడం కూడా ముఖ్యమే.

క్రానిక్ పాంక్రియాటిటిస్ కలిగిన వారు, అది కొద్దిగా లేదా ఆరంభదశలోనే ఉన్నప్పటికీ, పొగ తాగడం, ఆల్కహాల్ పానీయాలు తీసుకోవడం మానివేయాల్సిందిగా ఎంతగానో సూచించడమైంది.



డా॥ ఆనందకుమార్
MS, FRCS,DLS (France), FSGE (NIMS)
MD (Liver Transplant, SNUH Korea)
Consultant Surgical Gastroenterologist,
Laparoscopic, Hepato-Biliary,
Pancreatic & liver transplant surgeon

స్టార్ హాస్పిటల్స్, రోడ్ నెం.10,
బంజారహిల్స్, హైదరాబాద్.

### సర్జరీ

మెడికల్ మరియు ఎండోస్కోపిక్ థెరపీలు ఆశించిన ఫలితాలు ఇవ్వడంలో విఫలమై రోగికి రిఫ్రాక్టరీ నొప్పి రావడం అనేది సర్జికల్ అవసరాన్ని సూచిస్తుంది. రిఫ్రాక్టరీ నొప్పి సందర్భంలో ఇతర సాంకేతిక అంశాలకు తోడుగా పాంక్రియాటిక్ వాహికను 6 మి.మీ. లోపు పెద్దగా చేయడం ద్వారా సర్జికల్ డికంప్రెషన్‌ను పరిశీలిస్తారు.

పొత్తికడుపు నొప్పి ఉండి, క్రానిక్ పాంక్రియాటిటిస్‌గా ఆధారాలుంటే, పాంక్రియాటిక్ వాహికను వెడల్పు చేయడాన్ని సూడోసిస్ట్ డికంప్రెషన్ లేదా డక్టల్ డికంప్రెషన్ (ప్యూస్టో పాంక్రియాటికొజెజునొస్టొమి ప్రొసీజర్) ద్వారా చక్కగా నిర్వహించుకోవచ్చు. వాహిక వెడల్పు అవసరం లేని రోగులకు రిసెక్షన్ (తొలగింపు) ద్వారా చికిత్స అందించవచ్చు.

క్రానిక్ పాంక్రియాటిటిస్ మరియు బైల్ డక్ట్ అబ్‌స్ట్రక్షన్ ఉన్న రోగులకు బైలియరీ-ఎంటెరిక్ డికంప్రెసన్ కూడా అవసరం కావచ్చు.

ఎక్సోక్రిన్ మరియు ఎండోక్రిన్ విధుల నిర్వహణకు పాంక్రియాటిక్ కణజాలం సంరక్షణ అవసరమే అయినప్పటికీ, కొన్ని సందర్భాల్లో పాక్షిక పాంక్రియాటిక్ రిసెక్షన్ (డిస్టల్ పాంక్రియాటెక్టొమీ, పాంక్రియాటికొడ్యుడెనెక్టమీ లేదా డ్యుయోడెనల్ ప్రిజర్వింగ్ పాంక్రియాటిక్ హెడ్ రిసెక్షన్ / డికంప్రెసన్ (బెగర్ లేదా ఫ్రె ప్రొసీజర్) లాంటివి)ను ఎంచుకోవాల్సి రావచ్చు.

ఎండోస్కోపిక్ స్ఫిన్‌క్టెరొటొమీ, ప్రధాన పాంక్రియాటిక్ వాహికలో షార్ట్ - టర్మ్ స్టెంట్ ప్లేస్‌మెంట్ లేదా పాంక్రియాటిక్ స్యూడోసిస్ట్ లాంటివి ఆయా వ్యాధిలక్షణాలకు తాత్కాలిక ఉపశమనం అందించినప్పటికీ, దీర్ఘకాలిక ఫలితాలు ఎలా ఉంటాయన్నది మాత్రం తెలియదు.



# సంక్రాంతి సంప్రదాయం

**కాలపురుషుడియొక్క రాశి చక్రంలో మకరరాశి పదవది. అంటే మనిషికి శిరస్సువంటిది. ఈ బ్రహ్మాండానికి అటునుండి శిరస్సు ఈ మకరరాశి.**

అలాంటి మకరరాశిలో సహస్ర కిరణుడయిన సూర్యభగవానుడు ప్రవేశించే మహత్తర పుణ్యదినం కాబట్టి ఇది ప్రతి వ్యక్తికీ బ్రహ్మజ్ఞానం కలగటానికి,తన 'సహస్రారం'లోకి (ఆధ్యాత్మిక) సూర్యుడు ప్రకాశించటానికి అనువైన సమయం.

దీనికి కావలసిన గురూపదేశం, గురుపూజ, వేద పారాయణ వంటి కార్యక్రమాలను ఈ సమయంలోనే వేదకాలంనుంచీ శ్రద్ధాభక్తులతో ఆచారాలుగా పాటిస్తున్నారు. గురు అన్వేషణ-పూర్వకాలం బ్రహ్మజ్ఞానం కావలసిన శిష్యుడు చేతిలో దర్భలు, సమిధలు, పుష్పాలు తీసుకుని, శుచియై, సమ్రతతో, వినయ విధేయతలతో "నాకు సరియైన భగవత్స్వరూపుడైన గురువెక్కడ దొరుకుతాడాని అన్వేషణ చేసేవారు.

జ్ఞానసముపార్జనకోసం గురువుని దర్శించిన శిష్యుడు తనకు బ్రహ్మజ్ఞానం ప్రసాదించమని వేడుకుని, ప్రార్థించే సమయమే ఈ 'సంక్రాంతి'. అందుకే అనాదిగా, పుణ్యకాలంగా అంటే ఆధ్యాత్మిక పర్వదినంగా పరిగణింపబడుతూ వస్తున్నది.

## ఆదివరాహోవతారం

అగ్రహాయణ- ఇష్టి అని యజ్ఞములలో అగ్రమైనటువంటిది, యజ్ఞం ప్రారంభించే కాలం. ఈ కల్పం ప్రారంభంలో ప్రళయం వచ్చి ఈ ప్రపంచమంతా జలమయమైనప్పుడు ఈ భూమి సముద్రంలో మునిగిపోయి కొన్ని కోట్ల సంవత్సరాలు అలాగే నీళ్ళలో ప్రళయ స్థితిలో ఉన్నప్పుడు విష్ణుమూర్తి ఆదివరాహోవతారంలో ఈ భూమిని ఉద్ధరించినదీ ఈ మకర సంక్రాంతి రోజునే.

శ్వేత వరాహ కల్పం ఆరంభంలో యజ్ఞ వరాహమూర్తి భూమిని ఉద్ధరించినందుకు సంకేతంగా ఈ పండుగరోజున కూష్మాండ దానం చేస్తారు. ఈ రోజు గుమ్మడిపండును దానం చేస్తే సకల బ్రహ్మాండం విష్ణుమూర్తికి దానం చేసినట్టవుతుంది.

విష్ణురాశి మకరం. ఈ పవిత్రమైన మకరరాశిలోనే విష్ణు నక్షత్రమైన శ్రవణము ఉంది. సృష్ట్యారంభంలో శ్రీమన్నారాయణుడు అనంతపద్మనాభస్వామిగా బ్రహ్మకు సాక్షాత్కరించినది శ్రవణ నక్షత్రంలోనే. ఈ కారణంచేత మకరరాశి విష్ణురాశి. అదే ఈ ధ్యాన శ్లోకంలో కూడా వర్ణింపబడుతుంది.

"ధ్యాయేత్సదా సవితృమండల మధ్యవర్తీ
నారాయణ
స్సరసిజాసన సన్నివిష్టః కేయూరవాన్ మకర
కుండలవాన్ కిరీటీ" ॥



మకరరాశియే తనకు కుండలములుగా కలిగినవారు, మకర సూర్యుడే తన కిరీటముగా గలిగినవాడు అయి సూర్యాంతరవర్తియే,ఆదిత్యుని మధ్యలో ఉన్న శ్రీమన్నారాయణమూర్తి. మనకి ప్రత్యక్షంగా సాక్షాత్కరించేది మకర సంక్రమణ పర్వకాలంలోనే.

**మకర సంక్రాంతి : 14.1.2018**

ఈ మకరరాశిలో ఆత్మస్వరూపుడైన సూర్యుడు ప్రవేశించే రోజు కాబట్టి విష్ణుమూర్తియొక్క ధ్యానానికి, విష్ణు ఆరాధనకూ ఒక మహత్తర పర్వదినం.

## వామనావతారం

వామనావతార ఘట్టంలో వామనుడికి బలిచక్రవర్తి మూడడుగుల నేలను దానంచేసినదీ ఈ పర్వదినం నాడే. రెండడుగులతో భూలోకం, భువర్లోకం, సువర్లోకం వ్యాపించి బ్రహ్మాండమంతా కొలిచి, తన మూడవ పాదాన్ని బలిచక్రవర్తి శిరస్సున మోపి అతనిని పాతాళానికి పంపినది ఈ రోజే.

ఈ సంక్రాంతి పండుగను మూడురోజులపాటు చేసుకోవటం అనాదిగా మనకు వస్తున్న ఆచారం. అవి భోగి, సంక్రాంతి, కనుమ, భోగి పండుగ అనగానే మనకు స్ఫురించేవి భోగిపళ్ళు, భోగి మంటలు.

ఆవు పేడ పిడకలను వేసి యజ్ఞ దేవతలను తలుస్తూ, యజ్ఞకుండముగా భావిస్తూ, మా పాపములను పరిహరించి ప్రక్షాళనగావించి మాజీవితాలను ధర్మమార్గంలో నడిపించమని వేడుకుంటూ, హారతి కర్పూరం వేసి వెలిగించి మంట వేస్తారు.

ఈ నెగడు వేదకాలము ఋషులు తాము సంవత్సరారంభంలో వ్రేల్చిన ఆగ్రాహాయణి-హోమాగ్నికి ఇతి ప్రతిరూపమే.ఎందువల్లనంటే యజ్ఞం పూర్తయింతరువాత యజ్ఞవిభూదిని సమిధనుంచి తీసి నుదుట, గుండెలమీద భక్తితో రాసుకుంటూ సకల దోషాలు నివారించటానికి, అలానే ఈ భోగి మంటల మసి పిల్లలకూ, పెద్దలకు కూడా దైవ ప్రసాదంగా భావించి నుదుట ఉంచుతారు.

అంతేకాకుండా ఈ 'భోగి' అన్న పేరుకు అర్థం ఏమిటి అని ఆలోచిస్తే సకల భోగములను ఇచ్చే యజ్ఞాగ్నియే ఈ భోగిమంట అని తెలుస్తుంది. భోగములను కోరువారు అగ్నిని పూజించాలని సూచించే ఈ శ్లోకం గమనించదగినది.

ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్
శ్రీయమిచ్ఛేత్ హుతాశనాత్

'శ్రియం' అంటే సిరిని, సంపదనూ, భోగమును ఇచ్చే అగ్ని భోగిమంటగా వ్రేల్చి అందులో అన్నీ వేసి సర్వ సమర్పణ హోమం. యజ్ఞార్పణంగా చేసి తిరిగి అన్నింటినీ పొందే విశ్వజిత్ (ప్రపంచాన్ని గెలుచుకునే) యాగంగా బలిచక్రవర్తి చేసిన ప్రాచీన ఇతిహాసాన్ని

ఇది గుర్తుకుతెస్తుంది ఈ భోగిమంట వేడుక.

ఇక భోగిపళ్ళ వేడుక.ఇవి చిన్నారులను పెద్దలంతా దీవిస్తూ శిరస్సుపై పోసే రేగిపళ్ళ వేడుక.

## వేదవచనం

రెండవ రోజయిన సంక్రాంతినాటి ముఖ్యమైన ఆధ్యాత్మికమైన విధులు మూడు. స్నానము, పూజ, దానము. స్నానానికి ప్రత్యేకమైన ప్రాముఖ్యత చెప్పబడినది. సంక్రాంతి పర్వదినాన సూర్యోదయానికి ముందే నల్లనువ్వుల పిండితో శరీరానికి నలుగుపెట్టి, నువ్వులనూనె తలకుపట్టించి తలస్నానం చేయాలి.

నువ్వుల దానం, నల్ల నువ్వులతో హోమము చేయుట, తెల్లనువ్వులు పంచదారతో, పాలతో కలిపి సేవించటంవల్ల శనిదోషనివృత్తి, ఆయుర్వృద్ధి, అకాల మృత్యుదోషం నివారింపబడతాయని శాస్త్ర వచనం.

నువ్వులతో శాంతి హోమం, మృత్యుంజయ హోమం, నారసింహ సుదర్శన మంత్రాలతో సంక్రాంతినాడు హోమము చేయవలెను.

తెల్ల నువ్వులతో దేవతలకు, నల్లనువ్వులతో పితృదేవతలకు తర్పణం చేయాలి. ఈ సంక్రాంతి పుణ్య దినమును శివునకు ఘృతాభిషేకం చేయుటవలన మాఘ పుణ్యం కలుగుతుంది. దీనికి గట్టిగా పేరిన నెయ్యిని ముద్దచేసి శివలింగముపైన ఉంచవలెను. దీనిపై కరిగిన నేతితో పంచసూక్తముల సహితంగా నేతి అభిషేకం చేయవలెను.

పౌష్య, మాఘ మాసముల సంధిలో వచ్చే అమావాస్యనాడు సూర్యుడు మకరరాశిలో ప్రవేశం చేస్తే అట్టి సంక్రమణ కాలమే అర్ధోదయ కాలము.

పగటి పూట వస్తే ప్రశస్తము. మధ్యాహ్నమునకు పూర్వమే సంభవించే అర్ధోదయ కాలమే పూర్తి ఫలితాన్ని ఇస్తుంది. ఆ సమయంలో ఏ కొంచెం దానం ఇచ్చినా మేరుపర్వతమంత పుణ్యమిస్తుంది.

అర్ధోదయ కాలంలో 'ఏ బ్రాహ్మణుడైనా బ్రహ్మతో సమానం' 'ఏ పుణ్య జలమయినా గంగతో సమానం'



అని శాస్త్రవచనం, వేదవచనం. ఈ సంక్రాంతి పుణ్య కాలంలో పాయస దానము, కాంస్య పాత్ర దానము, సువర్ణలింగ దానము ప్రశస్తమైనవి.

బ్రహ్మ, విష్ణు, శివ ప్రతిమలను బంగారం లేదా వెండి లేదా కంచుతోగాని చేసినవి దానము చేయుట వలన సమస్త పృథ్విని దానంచేసిన ఫలితం కలుగుతుంది. పెరుగును దానంచేయుటవలన సంతాన సౌఖ్యముకలిగి వంశము సక్రమ మార్గంలో పయనించి కీర్తి గడింతురు.

వస్త్రదానం, మజ్జిగ, కంబళ్ళ దానం చేయుటవలన విశేష ఫలితాలు సమకూరుతాయి.

ఈ దానములు చేసినతరువాత సజ్జ రొట్టెలు తినటం, పేరిన నేతితో చేసిన వంటకాలు తినటం, పెద్దలకు మ్రొక్కి వారి ఆశీర్వాదాలు పొందుట శ్రేయస్కరం. ఇక స్త్రీలకు విశేష సౌభాగ్యాన్ని ఇచ్చే పుణ్య వ్రత ఆచరణ విశేషం. అఖండ సౌభాగ్యాన్ని ఇచ్చే పసుపుకుంకుమల దానం ప్రశస్తం.

ఉదయమే గౌరీదేవికి, లక్ష్మీదేవికి, సరస్వతికి విధిపూర్వకంగా పూజచేసుకుని, పసుపు, కుంకుమ, పండు తాంబూలములతో మంత్రపూర్వకంగా ధార పోసి, వాటిని సౌభాగ్యవతులకు పంచిపెడతారు.



## భూగోళానికి ప్రతీకగా

సంధ్యాసమయంలో ఆవుపేడతో కలిపిన జలముతో వాకిలిలో కల్లాపి జల్లి రంగవల్లులు తీర్చిదిద్ది, వాటి మధ్యభాగంలో ఆవుపేడతో వృత్తాకారంలో 3, 5, 7, 9 క్రమంలో తయారుచేసి బంగారు, వెండి, రాగిపళ్ళెములో లేదా తమలపాకులోపెట్టి పసుపు, కుంకుమలతో, గుమ్మడిపువ్వులతో అలంకరిస్తారు.

మామిడితోరణాలు గుమ్మానికి కడతారు. కన్యలు అందరూ ఆ గొబ్బిళ్ళ వాకిటిలో చేరి భూదేవికి పూజ చేస్తారు. భూగోళానికి ప్రతీకగా గొబ్బిళ్ళు పేర్చి పంటలతో, పూవులతో సస్యలక్ష్మిగా ఉన్న ఋతువును సూచించే విధంగా గుమ్మడి పూవును, బీరపూవును అలంకరిస్తారు. గుమ్మడికాయలో శ్రీరామతత్త్వము గోచరిస్తుంది. కనుక ఎర్ర గుమ్మడిని శ్రీరామునితో పోల్చి విశేషంగా గొబ్బిళ్ళను అలంకరిస్తారు.

సంక్రాంతి రోజున బలిచక్రవర్తికి కూష్మాండాన్ని దానం చెయ్యవలసినదిగా శాస్త్రం చెబుతోంది.

మన ఋషులు ఈ ప్రక్రియను లక్ష్మీఅనుగ్రహంగా భావించి మనకు ఈ సంప్రదాయాన్ని అందించారు. ఇదే తత్త్వాన్ని శ్రీ సూక్తంలో 'నిత్య పుష్టాం కరీషిణీం' అని చెప్పబడింది. భావితరాలకు మన సంప్రదాయ సంపదను వారసత్వంగా అందిస్తున్నారు.

పంట చేతికి వచ్చిన సందర్భంలో కనుమ పండుగనాడు అల్లుళ్ళు అత్తవారింట తిష్టవేస్తారని ఛలోక్తి.

వ్యవసాయ ప్రక్రియలో పశువులు ప్రధానం కనుక వాటిని అలంకరించి ఊరి పొలిమేరలచుట్టూతిప్పటం జరుగుతుంది. ఈ విధంగా మూడురోజులు నూతన వస్త్రాలు ధరించి, యథాశక్తి పిండివంటలు భుజించి అత్యంత ఆనందంగా గడుపుకుని, సంవత్సరమంతా పండుగలా గడవాలని కోరుకుంటారు.

డా॥ దేవులపల్లి పద్మజ

# అంతా రాజకీయమే

## 'సంఘ్' శరణం గచ్ఛామి

కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేపట్టినతరువాత రాహుల్ ఎదుర్కొన్న రెండు రాష్ట్రాల ఎన్నికల్లో ఓటమి ఎదురైంది. గుజరాత్‌లో ఓడినా గెలిచినంత సంబరం చేసుకుంది ఆ పార్టీ.అందువల్ల ఆ రాష్ట్ర ఫలితంమీద సమీక్షే అనవసరం అనుకున్నారు.

హిమాచల్‌ప్రదేశ్ ఓటమిమీదే సమీక్ష జరిగింది. బిజెపి గెలుపులకు, కాంగ్రెస్ ఓటములకు మధ్య ఉన్న కారణం రాహుల్‌గాంధీ కనుగొన్నాడు. బిజెపి గెలుపుకు కారణం రాష్ట్రీయ స్వయంసేవక్ 'సంఘ్' అనుసరించే విధానమేనని, అది తనకు చాలా బాగా నచ్చిందని రాహుల్‌గాంధీ అంటున్నాడు.

'సంఘ్' సిద్ధాంతాలతో ఏకీభవించలేకపోయినా, వారి వ్యవస్థాగత నిర్మాణాన్ని అభినందించాల్సిందే నని రాహుల్ చెప్పాడు. పార్టీలోని ప్రతి రాష్ట్రశాఖకి 'సంఘ్'నుండి ప్రధాన కార్యదర్శి ఉండటం, పార్టీని క్రమశిక్షణతోనడిపించటంవల్ల బిజెపి గెలుస్తున్నది.

కాబట్టి మనం కూడా 'సంఘ్' క్రమశిక్షణను అనుసరించాలని రాహుల్‌గాంధీ కొత్త ఫార్ములా చెపుతుంటే సీనియర్ కాంగ్రెస్ నేతలకు ఏం మాట్లాడాలో అర్థంకాలేదు. ◆

## రిలీజైంది

సినిమారంగం నుండి రాజకీయ రంగంవైపు అడుగు వేయాలని రజనీకాంత్ నిర్ణయించుకున్న తర్వాత ఫాలో అయింది మొత్తం సినిమా ఫార్ములానే. 'ముహూర్తం' షాట్‌గా అభిమానుల్తో ఫోటోలు దిగి, ఇక అప్పటినుండి తన రాజకీయ రిలీజ్ వాయిదా వేస్తూ, తన అభిమాన సంఘాలవారికి 'గ్రిప్పింగ్' కథనాలు వినిపిస్తూ చివరికి తాను అనుకున్న 2018 వరకు నెట్టుకువచ్చి ఇప్పుడు రాజకీయ అరంగ్రేటమ్ ఖాయంచేశాడు రజనీకాంత్.

ఎట్టకేలకు రిలీజ్‌మాత్రం జరిగింది. ఇంకా పార్టీ పేరు, దాని సిద్ధాంతం, పోటీకి అవసరమైన గుర్తు, మిత్రులు వగైరాలన్నీ ఇంకా సస్పెన్స్‌లోనే ఉన్నాయి. కమల్‌హాసన్ తన సస్పెన్స్ కామెడీ బ్రాండ్ రాజకీయం నడుపుతుంటే రజనీ కథ, స్క్రీన్‌ప్లే వంటివేమీ అక్కరలేదు,నా పేరుతోనే ఏదైనా హిట్ అనే ఫార్ములానే రాజకీయంలోకి తీసుకొచ్చాడు. ◆

## కొత్త గోల

అస్సాంలో మరో ఉద్యమం మొదలయ్యే అవకాశం కనిపిస్తోంది. 1947లో దేశ విభజనతర్వాత నాడు తూర్పు పాకిస్తాన్‌గా ఉన్న ప్రాంతం నుండి అక్రమంగా భారతదేశంలో ప్రవేశించినవారిసంఖ్య లక్షల్లో ఉంది.అలా అక్రమ వలసదారులవల్ల స్థానికులు భారీగా నష్టపోయారు. ఇప్పుడు అస్సాంలో అసలు పౌరులెవరో తేల్చే యత్నం మొదలైంది.

ఆ రాష్ట్రంలోని ప్రజల వివరాలు, వారిదగ్గరున్న డాక్యుమెంట్స్ పరిశీలించి నేషనల్ సిటిజన్ రిజిస్ట్రీలో చేర్చేందుకు తగినవారిని గుర్తించే పనిమొదలైంది. 2018 జనవరి 1న తొలి జాబితాను విడుదల చేశారు. అందులో చాలామంది పేర్లు లేవు.

అటువంటివారందరు ఇప్పుడు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. జాతి ప్రయోజనంకోసం చేపట్టిన ఆ యత్నానికి మతం రంగు పులుముతున్నాయి కొన్ని సంస్థలు.

బంగ్లాదేశ్ నుండి వచ్చిన హిందువులకు భారతీయ పౌరసత్వం ఇచ్చి, ముస్లిమ్‌లను తిరిగి బంగ్లాదేశ్‌కి పంపే యత్నం చేస్తున్నారంటూ అస్సాం ప్రభుత్వంమీద ఆరోపణలు చేస్తున్నారు. ◆

## అదే బాట

ఒక్కొక్క సి.ఎమ్.కి ఒక పెట్‌ప్రాజెక్ట్‌ఉంటుంది. చంద్రబాబు పెట్ ప్రాజెక్ట్ జన్మభూమి.

ప్రజలతో అధికార యంత్రాంగం ముఖాముఖీ ఈ కార్యక్రమ లక్ష్యం. ప్రజలు తమ సమస్యలు ఏకరువుపెడతారు. అనవసరంగా ప్రజల సమస్యలను బయటకు చెప్పించటం తప్పించి వాటిని పరిష్కరించేందుకు అవసరమైన నిధులు, అధికార యంత్రాంగం లేదు.

పైగా జన్మభూమి కార్యక్రమం తమమీద అదనపు భారం అనే భావన అధికార యంత్రాంగంలో ఉంది. రేప్పొద్దుటి నుండి మా పిటీషన్ ఏమైందని ప్రజలు నిలదీస్తుంటే ఏంసమాధానం చెప్పాలో తెలియక నీళ్ల నమలాల్సివస్తుంటుంది అధికారులకు.

జన్మభూమి కార్యక్రమ హడావుడితో ప్రచారం మంత్రివర్గానికి, కష్టాలు మాకు అన్నది ఉద్యోగుల భావన. ఇటువంటి ఒత్తిడి వాతావరణంలో పని చేయలేక ఉద్యోగులు నెమ్మదిగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని రూపొందిస్తారు. ప్రతి ఉద్యోగి కనీసం ఐదు ఓట్లు వ్యతిరేకంగా వేయిస్తే తగిలే దెబ్బ ఎటువంటిదో తెలిసినా పద్ధతి మార్చటంలేదు నాయకులు. ◆

## మెజారిటీ లేక కష్టాలు

గుజరాత్ శాసనసభలో చావుతప్పి కన్నులొట్టబోయి గెల్చిన బిజెపికి ప్రభుత్వం ఏర్పాటుచెయ్యటంతోటే కష్టాలు మొదలయ్యాయి.

ఆ పార్టీకి శాసనసభలో ఉన్న బలం 99 మాత్రమే. అందులో ఒక ఆరుగురు ఎమ్.ఎల్.ఎ.లు అటు ఇటు అయితే బిజెపి ప్రభుత్వం పడిపోతుంది.అటువంటి భయం పార్టీలో ఉన్నప్పుడే తనకు కావాల్సినవి చక్కబెట్టుకోవాలనుకున్నాడు బి.జె.పి. నేత నితిన్ పటేల్.

ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చినా తాను కోరుకున్న మంత్రిత్వశాఖలివ్వలేదు కాబట్టి తాను పదవీబాధ్యతలు స్వీకరించలేనంటూ భీష్మించాడు. ఇదే అదును... నువ్వు బయటకు రా... ఏకంగా ముఖ్యమంత్రినే చేస్తుంది కాంగ్రెస్ అంటూ సందేశం పంపించారు.

నితిన్ పటేల్ పదిమంది ఎమ్.ఎల్.ఎ.లతో బి.జె.పి.ని వదిలి బయటకొస్తే షా-మోడీలకు జీవితంలో అతిపెద్ద షాక్ తగులుతుంది. అందుకని అమిత్‌షా వెనువెంటనే జోక్యం చేసుకుని నితిన్ పటేల్‌కి ఆర్థికశాఖను ఇప్పించటమేకాక మరుక్షణం పదవి చేపట్టవలసిందిగా ఆదేశించాడు.

అదంతా బాగానే ఉందికాని అటు సి.ఎమ్. విజయరూపానీ, ఇటు డిప్యూటీ సి.ఎమ్. నితిన్ పటేల్ మధ్య విభేదాలున్నాయని స్పష్టమైంది. ◆

## గాలి మళ్లింది

జనసేన నేత పవన్‌కళ్యాణ్ ఎవరికీ అంతుపట్టడు. కొత్త సంవత్సరంనాడు హఠాత్తుగా కె.సి.ఆర్. కొలువులో ప్రత్యక్షమయి కొత్త ఊహాగానాలకు తెర లేపాడు.

నేటివరకు ఆంధ్రప్రదేశ్ రాజకీయ అంశాల మీదే తన దృష్టి పెట్టిన పవన్‌కళ్యాణ్ తెలంగాణ సి.ఎమ్. ఇంటికి వెళ్ళి వేచివుండటం నూతన సంవత్సర సంచలనం. తెలంగాణ ఉద్యమ సమయంలో పవన్‌కళ్యాణ్‌ది సమైక్య బాట.

'కోన్‌కిస్కాగాడు' అని నాడు మాట్లాడిన వ్యక్తిని భోజనంచేసివెళ్ళమని కె.సి.ఆర్ మర్యాద చేశాడంటే దానివెనుక ఏదో ఒక 'కథ' ఉండేవుంటుంది.

24 గంటల ఉచిత వ్యవసాయదారుల విద్యుత్ పథకం ప్రకటనకే పవన్ అంతగా పొంగిపోయి తన గాలిని మళ్ళించుకున్నాడంటే నమ్మలేం.ఎన్ని పథకాలు ఎంత గ్రాండ్‌గా మొదలవుతాయో.

అవి చివరికి ఎలా అంతమవుతాయో తెలియనంత అమాయకుడు పవన్‌కళ్యాణ్ అని అనుకోలేం. పవన్‌కళ్యాణ్‌కి తెలంగాణలోనూ మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది మరి.

# కీళ్ళ మార్పిడి చేసిన రోజే నడక

ప్రస్తుత జీవన విధానం వల్లనో, ఆహార అలవాట్ల వల్లనో, కాల్షియం లోపాల వలనో కీళ్ళ అరుగుదలతో చాలా మంది బాధపడటం మనం చూస్తున్నాం. అయితే వీటిని నయం చేయడానికి ఎన్నో అధునాతన పద్ధతులు వెలుగులోనికి వచ్చాయి. వాటిలో భాగమే కీలు మార్పిడి శస్త్రచికిత్స.

గడుస్తున్న కాలంతోపాటు ఈ మోకీలు మార్పిడి శస్త్రచికిత్సలో ఎన్నో అధునీకతలు చోటు చేసుకున్నాయి. ఈ మోకీలు మార్పిడి శస్త్రచికిత్సా విధానంలో అనస్థీషియా పద్ధతి ముఖ్య పాత్ర వహిస్తుంది. ఈ అనస్థీషియా పద్ధతిలో వచ్చిన సరికొత్త విధానం అడక్టార్ కెనాల్ బ్లాక్.

**ఫాస్ట్‌ట్రాక్ అనస్థీషియా:-**

ఇదివరకు ఇచ్చే అనస్థీషియా పద్ధతిలో ఆపరేషన్ తరువాత నొప్పులు ఎక్కువగా ఉండటం వలన పేషెంట్స్ రెండు రోజులు తరువాత గాని నడక మొదలు పెట్టేవాళ్ళు కాదు. కాని ఈ నూతన పద్ధతిలో అనస్థీషియా ఇచ్చి సర్జరి చేసిన వారిలో నొప్పి చాలా తక్కువగా ఉండటం, చాలామంది సర్జరి చేసిన రోజు సాయంత్రం నుండే నడక ఆరంభించడం మరియు రెండు రోజులలోనే డిస్చార్జ్ అయ్యి ఇంటికి వెళ్ళటం జరుగుతుంది ఇలా మొదటి రోజు నుండే నడవడం వలన వారి ఆత్మవిశ్వాసం పెరిగి చాలా తొందరగా కోలుకోవడం గమనించదగ్గ విషయం. అంతేకాక వారు కొద్దికాలంలోనే వారి నిత్యావసర పనులు చేసుకోవడమేకాక, మెట్లు ఎక్కడం, వాహనాలు నడపటం ఆనందకరమైన విషయం.



**డా॥ అఖిల్ దాడి**
ప్రముఖ మోకీలు మరియు తుంటి
శస్త్రచికిత్స నిపుణులు - శ్రీకర హాస్పిటల్స్
**Ph: 90 1000 3000**



**డా॥ జయక్రిష్ణ కడియాల**
ప్రముఖ మోకీలు మరియు తుంటి
శస్త్రచికిత్స నిపుణులు - శ్రీకర హాస్పిటల్స్
**Ph: 955 311 6555**



ఆపరేషన్ చేసిన రోజే నడుస్తున్న పేషెంట్స్

ఈ పద్ధతి ద్వారా, ఆపరేషన్ తరువాత నొప్పి తక్కువగా ఉండటం వలన ఇంతకు ముందులా నొప్పి తగ్గడానికి వాడే మాత్రలు (పెయిన్ కిల్లర్స్) కూడా చాలవరకు తగ్గుతాయి, తద్వారా వాటివల్ల సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశం కూడా తగ్గినట్లే. అంతేకాకుండా పేషెంట్ ఆపరేషన్ చేసిన రోజు నుండే నడవడం ద్వారా రక్తనాళాలలో రక్తం గడ్డకట్టే సమస్య (DVT) వచ్చే అవకాశం కూడా తగ్గుతుంది.

**ఇంప్లాంట్‌లో వచ్చిన ఆధునికతలు:-**



శస్త్రచికిత్సలో వాడే ఇంప్లాంట్స్‌లో విప్లవాత్మకమైన మార్పులు ఎన్నో వచ్చాయి. ఇంతకు ముందు వాడే ఇంప్లాంట్స్ వల్ల మెటల్ ఎలర్జిలు వచ్చే అవకాశం ఉండేది, అంతే కాకుండా వాటికి మన్నిక కూడా తక్కువే, కాని ఇప్పుడు వచ్చే ఇంపోర్టెడ్ ఇంప్లాంట్స్‌లో చాలా మార్పులు వచ్చాయి. ఇవి 30 ఏళ్ళు మన్నగలవని ల్యాబ్‌లో ధృవీకరించబడినది.

**వెరిలాస్ట్ ఆక్సీనియం:-**

మోకీలు మరియు తుంటి మార్పిడిలో వాడే ఆక్సీనియం (ఆక్సిడైజ్‌డ్ జిర్కోనియం) ను XLPE తో జతచేసి వాడేదే ఈ వేరిలాస్ట్ ఆక్సీనియం.

- ఇది అమెరికా ఎఫ్.డి.ఏ లో 30 ఏళ్ళు మన్నుతుందని ల్యాబ్‌లో ధృవీకరించబడినది.
- ఇది బరువులో ఇది వరకు ఇంప్లాంట్స్ కంటే 20% తక్కువగా ఉండి, సన్నగా ఉండటం వలన మన్నిక రెండింతలు ఎక్కువ.
- ఇది వరకు ఉన్న ఇంప్లాంట్స్ కంటే ఇది మరింత ధృఢమైనది.

12 వేలకు పైగా మోకీలు మార్పిడి శస్త్రచికిత్సలు చేసి అందులో 2,000కు పైగా ఆక్సీనియంతో చేసిన నా అనుభవంలో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కాని, ఇనఫెక్షన్లు కాని ఈ ఆక్సీనియంతో అరుదయ్యిందని చెప్పవచ్చు.

# ప్లీజ్ ఓ.కె. చెప్పు

"మనం ఎంత తొందరపెట్టినాసరేఅమ్మాయి మాత్రం పెళ్ళికి మొగ్గటం లేదండీ! ఇప్పటికే ఇరవై ఒకటి నిండాయి. నాకేమో ఒక అయ్య చేతిలోపెట్టి బాధ్యతతీర్చుకోవాలనుంది"

బెంగంతా అరుణమ్మ మొహంలో ద్యోతకమవుతోంది. భార్య వదనంలో తారట్లాడుతున్న ఆవేదనను అర్థంచేసుకున్న కౌసల్యమూర్తిఒకసారిభ్రుకుటి ముడిచి తీవ్రంగా ఆలోచిస్తున్నవాడిలాగ "పోనీ అమ్మాయి మదిలో ఎవరైనా ఉన్నారేమోనని కనుక్కో లేకపోయావా?" అన్నాడు.

"ఆ ప్రయత్నమూ అయింది స్వామీ! ఆ సంగతి కక్కుతుందేమోనని ఎదురుచూశాను. ప్చ్! తనేం చేస్తుందో తనకే తెలీదు. పనివాళ్ళున్నా తనే మొక్కలకి నీళ్ళుపెడుతుంది. వంటపని చేస్తాననంటుంది.

గంటలకొద్దీ పుస్తకాలు పట్టుకుని చదువుతుంది. కాని, ఆ విషయం ఎత్తితే మాత్రం కస్సుమంటుంది" అంటుండగానే "ఔను! ఇప్పటికీ నాది అదే మాట! మీరెందుకంత గంగవెర్రులెత్తిపోతున్నారో నాకైతే అర్థంకావడంలేదు. పెళ్ళి చేసుకోవాల్సింది నేనూ!" అప్పటికే అక్కడ దూరంగా నిల్చుని తల్లిదండ్రుల మాటలన్నీ విన్న సురూప కరాఖండిగా అన్నది.

"చూశారా! నే చెప్పలేదుటండీ! దాని వైఖరి!" కూతురు ముఖంలోకి కోపంగా చూస్తూ పలికింది అరుణమ్మ.

సరిగ్గా అదే సమయంలో ఆడబోయిన తీర్థం ఎదురైనట్లుగా సుందరమ్మ బామ్మ ఫోన్ చేసింది తానొస్తున్నట్లుగా!! నెల్లాళ్ళపాటుంటుందిట! సుందరమ్మ కౌసల్యమూర్తికి దూరపుచుట్టం.

తమ కుటుంబాల్లో ఏ శుభకార్యాలున్నాసరే ఉన్న పళంగా వాలిపోతుంది. అంతేకాదు మంచి సలహాలిస్తుంది. చిన్నాచితకా పనులన్నీ చేసుకొస్తుంది.చెప్పినట్లుగానే ఒకరోజు మధ్యాహ్నానికి దిగబడిందామె.

వస్తూనే తనకు తలుపు తీసిన సురూపను చూసిన సుందరమ్మ "జున్నుముక్కలాగున్నావే! నన్నే నీ ఒంపుసొంపులతో ఊరిస్తున్నావంటే వచ్చే కుర్రాడు మరింత ఖుషీ అయిపోతాడు.

నువ్వు పప్పన్నం పెట్టిస్తావని గంపెడాశతో ఎప్పటినుంచో ఎదురుచూస్తుంటే ఎంతకూ పిలుపు రాలేదని నేనే తలుపుతట్టుకుని వచ్చేశా! ఇంతకీ ఎప్పుడేంటి



కె.కె.రఘునందన



నీ పెళ్ళి?"అని చనువు తీసుకుని బుగ్గలు పుణుకుతూ మరీ అన్నది సుందరమ్మ.

"అబ్బ నువ్వూ అదే పాటపాడుతూ అడుగెట్టావా బామ్మా!" తలపట్టుకుంది సురూప."లేకపోతే ఏంటే! మా రోజుల్లో అయితే ఇలా పమిట వేయడమేంటీ అలా ముడేయించేసి మూడు నిద్దర్లు జరిపించేసేవారు! అలా ఎందుకు చేసేవాళ్ళో తెలుసా?

ఆడపిల్లల్లో కోరికలు రగిలి పరాయి మగాళ్ళవైపు పక్కచూపులు చూస్తే ప్రమాదమని!" అని ఏదో ఉద్బోధ చేసుకుంటూనే లోపలికి అడుగెట్టింది సుందరమ్మ."నేనా ప్రమాదంలో ఎప్పటికీ పడనులే బామ్మా! నాదీ భరోసా!" అంది నవ్వేస్తూ.

"ఓ వెర్రిదానా! నువ్వు మంచిదానివే కావచ్చు కాని వెధవ మగబుద్ధి ఉండే కుక్కల్లాగ వెంటబడి మరీ వేధించి రెచ్చగొడతారు. అందుకే పెళ్ళి వయసు రాగానే ఆడదాని మెళ్ళో తాళిబొట్టు పడేయాలి. తెలిసిందా?" అని చెప్పి స్నానపానాల్లో పడ్డది సుందరమ్మ.

ఆ రాత్రి సుందరమ్మను కూర్చోబెట్టుకుని తమ మనసులో ఆవేదనంతా వెళ్ళగ్రక్కారు కౌసల్యమూర్తి, అరుణమ్మలు.

"నా అనుభవంలో ఇలా మడికట్టుక్కూర్చున్నవాళ్ళంతా తర్వాత పెళ్ళిళ్ళు చేసుకొని భర్తను గదిలో కట్టిపడేసిగొళ్ళేలు బిగించుకుని గంటలకొద్దీ గడిపినవాళ్ళే! దీని తిక్క కుదిర్చే పూచీ నామీదపెట్టండి!" అలా ఆమె ధైర్యమిచ్చేసరికి తేరుకున్నారా దంపతులు.

ఒకరోజు సురూప ఫేస్‌బుక్‌లో ఉన్నప్పుడు అదేపనిగా సెల్ మ్రోగుతుంటే ఎత్తింది. "హలో! సురూపేనా...." అంటూ పలకరించాడు అవతలివ్యక్తి. "ఎవడ్రా! చనువున్నట్లుగా పలకరిస్తున్నావ్! ఇంతకీ ఎవరు? నాతో పనేంటిట... నాకోసం ఎదురుచూస్తున్నావా!నాకు పెళ్ళంటేనే ఆసక్తి లేదు... నీలాంటి వాళ్ళెందరినో కాదన్నాను...

బోడి నువ్వో లెక్కా? ఫోన్ పెట్టెయ్!" అని ఠక్కున ఆపేసింది. ఐతే మళ్ళా ఫోన్ రింగైంది. ఎత్తకూడదనుకుంటూనే ఎత్తింది. ఈసారి అతను చెప్పిన విషయం విని నిర్విణ్ణురాలైంది.

"ఏంటీ!బెదిరిస్తున్నావా? నో నేన్నమ్మను. నన్నేదో బ్లాక్‌మెయిల్‌చేయడానికి ప్రయత్నిస్తున్నావేమో!దెబ్బ తింటావు జాగ్రత్త! ఇదిగో... నిన్నే... మళ్ళా అదేమాట. ఒప్పుకోకపోతే నెట్‌లో పెడతావా! ఐనా అది నీ దగ్గర ఉండే ఛాన్సే లేదు.నీ మీద పోలీస్‌రిపోర్ట్ ఇస్తా జాగ్రత్త" అని స్విచ్ ఆపేసింది.

"ఏమిటే పిల్లా! పోలీసు రిపోర్టంటున్నావ్? ఏంటి సంగతి?ఏ ఆకతాయైనా నిన్ను అల్లరి పెడుతున్నాడా?" అని ప్రశ్నించింది సుందరమ్మ కోపంలో కనిపిస్తున్న సురూపను చూసి.

"బాగా పసిగట్టావు బామ్మా! ఎప్పుడో పెళ్ళిళ్ళ పేరయ్య అతని ఫోటో మాకు పంపాడట! అది చూసి నేనేమీ బదులియ్యలేదని తనకు ఒళ్ళు మండిందట! దాంతో కసి తీర్చుకోవడానికి తన దగ్గర నా న్యూడ్ ఫోటో ఉందని దాన్ని నెట్‌లో పెట్టి అందరికీ చూపిస్తానని బెదిరిస్తున్నాడు రోగ్! పోలీస్ రిపోర్ట్ ఇస్తానని వార్నింగ్ ఇచ్చాను"

"న్యూడ్ ఫోటో అంటే ఏంటి? నాకర్థమై తగలడదు" సంశయంగా అడిగింది.

"ఛ! చెప్పడానికి అసహ్యమనిపిస్తోందే... నేను నగ్నంగా స్నానం చేస్తుంటే తీసిన ఫోటో వాడి దగ్గర ఉందట!"అంది రోతగా మొహంపెట్టి.

"అదేంటే! నువ్వు బట్టలిప్పుకుని జలకాలాడుతుంటే వాడు ఏ మూలన్నా నక్కాడేమో? నువ్వు ఆ మాత్రం చూసుకోలేదా? మీ బాత్రూమ్‌కి ఎక్కడైనా కంతలున్నాయేమో!?దాన్లోంచి కెమెరాపెట్టి తీశాడేమో హవ్వ!" నోరు నొక్కుకుంది సుందరమ్మ.

"ఏదవనీగాక వాడ్ని జైలుకి పంపకపోతే నాపేరు కాదు.పోలీసులకి రిపోర్టిస్తా!"క్రోధంగా అందిసురూప.

"ఆవేశం అనర్థదాయకమే పిల్లా! వాడి పిలక పట్టుకోవడం అలా కాదు. మెల్లగా మొగ్గులోకి దించి ఇక్కడికి రప్పించి లాక్కోవాలి. కథ నేను నడిపిస్తాలే... ఏదీ ఆ ఫోన్ ఇలాగివ్వు... ఆ నెంబరేదో నొక్కి ఇలా గియ్యి. నేను మాట్లాడతా!" అని చొరవగా అన్నది సుందరమ్మ.

"జున్నుముక్కలాగున్నావే! నన్నే నీ ఒంపుసొంపులతో ఊరిస్తున్నావంటే వచ్చే కుర్రాడు మరింత ఖుషీ అయిపోతాడు. నువ్వు పప్పన్నం పెట్టిస్తావని గంపెడాశతో ఎప్పటినుంచో ఎదురుచూస్తుంటే ఎంతకూ పిలుపు రాలేదని నేనే తలుపుతట్టుకుని వచ్చేశా!" అని బుగ్గలు పుణుకుతూ మరీ అంది ఆమె. ఇంతలో...

సురూప సెల్ బామ్మ చేతిలో పెట్టింది. "ఏయ్! ఎవర్నువ్వు? ఐనా మా మనవరాలి ఫోటో ఎప్పుడు లాగావట? ఇదిగో నా మాట విను!... ఏంటీ వినవా? ఐతే నీకేంకావాలిట? అమ్మాయి కావాలా?

లేకపోతే అందరికీ చూపిస్తావా? ఏమిటయ్యా ఆ బెదిరింపులు? అసలు పెళ్ళే వద్దని భీష్మించుక్కూచున్న అమ్మాయితో ఎలాగయ్యా?ఏంటీ ఒప్పించాలా?నేనా? ఏంటీ కనీసం పెళ్ళిచూపులైనా చూస్తావా? అప్పుడు అప్పగిస్తావా?బాబూ నీమీద పోలీసులకి చెప్పలేకకాదు. ఒక ఆడపిల్ల జీవితం అభాసు పాలౌతుందనే భయం. ఏయ్... నిన్నే... హలో హలో... ఫోన్ పెట్టేశాడమ్మా!" అని సురూపకు ఫోన్ తిరిగిస్తూ అన్నది.

"వాడికి బెదిరేదేంటి బామ్మా! పద రిపోర్టిద్దాం" ఆవేశంగా ముందుకు నడుస్తూ అన్నది సురూప పళ్ళు కొరుకుతూ... "తనకోపమె తనశత్రువు...తన శాంతమె తనకు రక్ష' అన్నాడో కవి. ఐనా మీ నాన్న ఒప్పుకోడే...అయినా అడిగి చూద్దాంలే...ఏరా కొసూ...

## హెబ్బా కాదు హిబ్బా

స్థిరంగా ఒక్కో మెట్టూ ఎక్కుతూ ముందుకు సాగుతున్న హెబ్బాపటేల్ చేతిలో ప్రస్తుతం నాలుగు సినిమాలున్నాయి. ఇంతకూ ఈ పిల్ల అసలు పేరు హెబ్బాపటేల్ కాదట. తన అసలు పేరు 'హిబ్బా' అని చెప్పింది. "హిబ్బా అనేది మా పెదనాన్నగారి పేరు. స్కూల్లో సిబ్బంది పొరపాటున నా పేరును హెబ్బాగా పేర్కొన్నారు.

అలా హిబ్బా కాస్తా హెబ్బాగా మారిపోయింది. ఇక, అందరికీ అదే అలవాటైపోయింది" అంటూ తన పేరు తాలూకు కబుర్లు చెప్పింది.



కౌసూ... ఇలా రా" అని పిలవడమే తడవుగా ఎదుట నిలిచాడు కౌసల్యమూర్తి.

విషయం వివరించింది సుందరమ్మ. "అయితే వాడుకోరిందిముందు పెళ్ళిచూపులు జరిపించమని!! ఎప్పుడో మీకు తన వివరాలు పెళ్ళిళ్ళ పేరయ్య చేత పంపాడట! కనీసం తనకు ఏ విషయం చెప్ప లేదని అక్కసు. మరి ఆ ఫోటో ఎలా సంపాదించాడో గాని ఇలా సాధించడం మొదలెట్టాడు.

"నాన్నా!నాకసలు పెళ్ళే వద్దంటూంటే మధ్యలో ఈ గోలేమిటి?" చిటపటలాడుతూ అన్నది సురూప.

"చిన్నదానివి నీకు తెలీదు... ముందు పెళ్ళిచూపులకి రానిద్దాం... తర్వాత... అసలు సంగతి తేల్చుకుందాం. అంతకీ కాకపోతే ఆ కుర్రాడిని చూశాక నీకిష్టంలేదని చెప్పెయ్! ఏమంటావ్?" అని కూతురి ముఖంవైపు పరిశీలనగా చూశాడు.

"ఏమే తింగరీ! ఏమంటావ్? నువ్వు ఊ అంటే నేనురంగంలోకిదిగి పరిష్కరిస్తా. లేకుంటే తప్పుకుంటా!"అని అడిగింది సుందరమ్మ.కాదనలేక ఔనన్నట్లుగా ముఖకవళికలు మార్చింది సురూప.

"పిల్లతో నీకేంటి బామ్మా! నువ్వే ఇలాంటివాటికి తగినదానివి. అదేదో నువ్వే కానివ్వు" అన్నది అరుణమ్మ. అలా అనగానే "ఐతే సరే! ఇక నే చూసుకుంటా లెండి. మీరంతా నాకు సహకరిస్తే చాలు!" అన్నది వ్యవహార కర్తలాగ. అందరూ ఔనన్నట్లుగా బుర్రలూపారు. ముందు కౌసల్య మూర్తితో ఆ కుర్రాడి వివరాలు తీయించి ఫోన్ చేయించింది.

ఆ కుర్రాడి పేరు విమల్ అని తెలిసింది.ఫోటోలో కంటే భలేగా ఉన్నాడు. అతని తరపున ఒక పటాలం మాదిరిగా వచ్చారంతా!

"ఏమర్రా! అలా తలలు వంచుకు కూర్చోవడమేగాని చూపులు కలుపుతారా? లేదా?" సుందరమ్మ.

"చూసుకోడమొక్కటేకాదు!ఇద్దరినీ వేరే పంపించి మాట్లాడిద్దాం.

ఒకరి అభిప్రాయాలు ఒకరికి తెలిస్తే అప్పుడు వాళ్ళిద్దరికీ ఇష్టమో కాదో తేలిపోతోంది" అన్నాడు పెళ్ళికొడుకు విమల్ తండ్రి భాస్కరం.

అందుకు ఒప్పుకున్నారంతా...! అదే క్షణంలో హమ్మయ్య అనుకుని హాయిగా నిట్టూర్చిందిసురూప. నిజానికి ఈ పెళ్ళిచూపుల తంతు కేవలం తన నగ్న చిత్రం తన దగ్గర ఉందంటూ తనని బెదిరించినవాడిని సవ్యంగా కలిసే అవకాశం కోసమే! బామ్మ సలహా సహకారాలతోనే ఇదంతా!

ఎదురుపడితే నాలుగు దులుపులు దులిపి ఆ ఫోటో లాక్కోవాలని ఉంది. అయినా తను స్నానం చేస్తున్న సమయంలో ఫోటో తీయడం ఎలా సాధ్యమైందో ఇప్పటికీ అగమ్యమే!అలా జరగడానికి నూటికి నూరు పాళ్ళు కుదరని పనిగా తను భావిస్తోంది.

ఏదేమైనా ఈ రహస్యాన్ని ఛేధించాలనే తనతపన అనుకుంది సురూప! "ఏమిటే... పరాగ్గా ఉన్నావ్? కుర్రాడు లోపలికెళ్ళి పావుగంటైంది.

గుమ్మందగ్గరే నిలబడతావేంటి? కదులు" అని సుందరమ్మ దగ్గరగా వచ్చి చెవిలోనెమ్మదిగా "ఇదే మంచి అవకాశం! అమీతుమీ తేల్చుకో! మెల్లగా ఆ ఫోటోలాక్కో! ఐతే ఓ మాట! ఇక్కడెవరికీ విషయం పొక్కనీకు. రట్టయిపోతే ముందుముందు నీకేదెబ్బ! వెళ్ళు" అని తొందరించింది.

సురూప లోపలికి అడుగుపెట్టడమే తడవు అతనివైపు దృష్టిసారించింది. నిజానికి మంచి పొడగరి, విశాలనేత్రాలు, దృఢకాయం, స్ఫురద్రూపి... ఇన్ని లక్షణాలతో ఆకర్షిస్తున్నాసరే సురూప ఆలోచన అంతా అతని దగ్గర అట్టేపెట్టుకున్న న్యూడ్‌ఫోటో పైనే! చేతిలో ఏదో కవర్ లాగుంది. అన్నమాటప్రకారం తనకివ్వడానికి తెచ్చినట్లున్నాడు.

"మీరెవరో తెలీదు. కాని.. నా... ఛ! ఆ మాటనడానికే సిగ్గేస్తోంది. అన్న ప్రకారం దయచేసి అది నాకిచ్చేయండి. అసలెలా అది మీకు దొరికిందో... అబ్బ! తల పోటెత్తిపోతోంది వారంరోజులై.... ఒకటే టెన్షన్... ప్లీజ్! నాకిచ్చేయండి...." తగవుపెట్టుకుంటే పనవదని మంచిగానే అడిగింది సురూప.

"అది మీకెందుకులెండి...కాబోయే భర్తదగ్గర ఆ ఫోటో ఉంటే తప్పేంటిలెండి?" అన్నాడు విమల్.

"వ్వాట్! అప్పుడే నేను మిమ్మల్ని చేసుకోవడానికి ఒప్పేసుకున్నట్లు ఫీలైపోతున్నారే! బాగుంది వరస! అసలు నేనీ పెళ్ళిచూపులకొప్పుకున్నది ఈ సంగతి తేల్చుకోవడానికే మహాశయా!మర్యాదగా ఇచ్చేయండి" అని చొరవగా వెళ్ళి చేతిలో కవర్‌ను లాక్కోవాలని ప్రయత్నించి ఠక్కున అతని ఒళ్ళోపడింది.

అంతే! విమల్ నవ్వుతూ "ఆహా! ఏమదృష్టం? కుసుమకోమలి నా శరీరాన్ని పావనం చేసింది కదా!" అని పొదివిపట్టుకుని కౌగిల్లోకి తీసుకున్నాడు. అతన్ని విడిపించుకుని "షిట్! వదులు... వదులు... ముందు నాకా ఫోటో ఇస్తావా! లేదా?" అని అడిగింది.

"చూడు! ఇది ఉత్తి కవర్ మాత్రమే! నువ్వు స్నానం చేస్తున్నప్పుడు తీసిన న్యూడ్ ఫోటోకావాలంటే మాత్రం నేను నచ్చానని మీ వాళ్ళందరితోచెప్పడమే! నాకెలాగూనువ్వు భలేగా నచేశావు! అయినా తెలీకడుగుతాను.

ఇంత ఆజానుబాహువులాంటి అందగాడిని పెట్టుకుని ఇష్టమని చెప్పడానికేమైంది? నీ ఫోటో రహస్యం తెలుసుకోవాలంటే ఇదొక్కటే మార్గం! ఆలోచించుకో! నువ్వు ఓకే అంటే నీ ఫోటో రహస్యం గుట్టుగా మన మధ్యనే ఉండిపోతుంది.

లేకపోతే... ఇంతే సంగతులు! మరి నీ ఇష్టం!" అనగానే మీమాంసలో పడిపోయింది సురూప.

బయటకొచ్చిన విమల్ తండ్రిని చాటుగా తీసుకెళ్ళి నచ్చినట్లు చెప్పేశాడు. ఐతే సురూప మాత్రం తల్లి అరుణమ్మను పక్కకు పిలిచి ఒకరోజు గడువు పెట్టింది.మగపెళ్ళి వాళ్ళు వింతపోయారు.

"ఏమే! నీకేమైందే? మొదటికొచ్చావ్? ఆ కుర్రాడేమన్నాడని?" వాళ్ళంతా వెళ్ళిపోయాక బామ్మ గదిలోకి తీసుకెళ్ళి సురూపను అడిగింది.

"మొండోడిలాగున్నాడు బామ్మా! తనని చేసుకుంటానంటేనే ఫోటో తనకెలాగొచ్చింది చెపుతాడట!" ఏడుపు మొహం పెడుతూ అన్నది.

"నేనంటున్నానని మరోలాగనుకోవద్దు! అరిటాకు ముల్లుమీద పడ్డా ముల్లు అరిటాకు మీదపడ్డా అరిటాకుకే నష్టం! కుర్రాడా... ఎంచక్కా ఉన్నాడు. తానే కోరి చేసుకుంటానంటున్నాడు.... పైగా మంచి కుటుంబమని తెలిసింది.

ఇంతకంటె ఏం కావాలి ఆడపిల్లకు?



నన్ను పదే పదే రెచ్చగొడితే రాజకీయాల్లోకి వచ్చేందుకు వెనకాడను. -ప్రకాష్‌రాజ్, నటుడు

నువ్వు పెళ్ళికి ఒప్పేసుకుంటే ఆ ఫోటో సంగతి ఎప్పుడైనా తేల్చుకోవచ్చు.


అది పెద్ద విషయమే కాదు! బాగా ఆలోచించి ఏ సంగతి చెబితే వాళ్ళకి చెప్పొచ్చు!" అని ఒంటరిగా విడిచిపెట్టి వెళ్ళిపోయింది సుందరమ్మ.

విమల్‌ఫోన్లో జడిపించటం, బామ్మ తనపై ఒత్తిడి తేవడం, పెళ్ళిచూపులకోసం ఏర్పాట్లు... గదిలో తాను అతనిపై అనుకోకుండా జారిపడ్డం... ఒక్కసారిగా తనకు తొలిసారిగా పురుషస్పర్శ... అది పెద్దపెట్టున ఆమెలో నూతన చైతన్యాన్ని ప్రోదిచేసింది.

ఎందుకో వెంటనే సుందరమ్మను పిలిచి "బామ్మా! నేను... అతన్ని..." మరింక చెప్పలేనట్లుగా సిగ్గులు కురిపించింది సురూప.

మొత్తానికి సురూప, విమల్‌ల పెళ్ళి పచ్చని పందిరిలో పెద్దల సమక్షంలో వైభవోపేతంగా జరిగిపోయింది. ఇక శోభనం ఏర్పాట్లు కూడా సుందరమ్మ నేతృత్వంలోనే సాగాయి. "ఇదిగో! ఇప్పుడైనాసరే ఆ జలకాలాడుతున్న ఫోటో ఎలా అతగాడికి చిక్కిందో తెలుసుకో..." అని గదిలోకి వెళ్ళేముందుగా చెప్పింది.

గదిలోకి వెళ్ళీవెళ్ళగానే "నేను మీకు గోరువెచ్చని పాలను అందించే ముందు ఓ షరతు. పెళ్ళిచూపులకు ముందు నన్ను బెదిరించారే... ఏదో నా నగ్నచిత్రం మీదగ్గరుందని, ముందు అదేదో నాకు చూపించాల్సిందే... ఏదీ" అని చేయి చాపింది సురూప.



## శతమానంభవతి

కథా రచయితగా, నటుడిగా,
అటు సినిమాలలోనూ, టీ.వీ.
మాధ్యమంలోనూ, ఇటు రంగస్థలం
మీద ఎన్నో అవార్డులను, ఉత్తమ
ప్రదర్శనలకు బహుమతులందుకున్న
సహస్రపూర్ణ చంద్రోదయవేళ
విరిసిన వెన్నెల నగవులతో
శ్రీ సి.ఎస్.రావుగారు

ఆమె అడిగిందే తడవుగా "కళ్ళు మూసుకో! నీ చేతిలో పెడతా!" అనగానే అతని మాటను మన్నించి కళ్ళు మూసుకుంది.

"ఇప్పుడు తెరచి కనులారాగాంచు. నీ నగ్న చిత్రం!" అనేసరికి కళ్ళు తెరిచి ఆదుర్దాగా చేతిలో ఫోటోవైపు చూసింది.

"ఇదా! ఇది... నా చిన్నప్పుడు స్నానం చేస్తుంటే మా నాన్న ముద్దుగా తీసిన ఫోటో.. నేనపురూపంగా నా ఆల్బంలో దాచుకున్నది.


అది మీకెలాగ..." అన్నది సిగ్గుగా. అప్పటికే పకపకలాడుతున్న విమల్ "ఏమో మీ బామ్మనడుగు చెబుతుంది. ఒక అరగంట క్రితమే నా చేతిలో పెట్టింది. అంతే!" అన్నాడు విమల్.

"బామ్మా! ఇదంతా నీ నిర్వాకమా!? నన్నెంత టెన్షన్ పెట్టావే?! ఆల్బం అంతా కిందా మీదా తిరగేసి కెలికేసి చివరికి నువ్వువేసిన ప్లాన్ ఇదా?!" అని రుసరుసలాడింది.

"యా! ఔను! నీ తిక్క కట్టించింది ఆవిడే! మీ బామ్మ దయవల్ల... ఏదవనీ! నువ్వు నీ చిన్నప్పటి మాదిరి మారిపోయి..నన్ను ఈ క్షణంలో...

" మోహాన్ని చిలిపితనంతో జోడించి అనగానే-

"ఏయ్! మిమ్మల్ని..." అంటూ అతని మీద పడి, గుండెలమీద మృదువుగా గుద్దుతుంటే ఆమెనుగభాలున లాక్కుని మరింతగా కరుచుకుపోయి శృంగారానికి శ్రీకారం చుట్టాడు.



Courtesy : SAVVY

# ఫుట్ మసాజ్

పాదాలను నెమ్మదిగా, మృదువుగా మసాజ్ చేస్తుంటే హాయిగా, విశ్రాంతిగా ఉంటుంది. శరీరం అంతా దూదిపింజ మాదిరి అవుతుంది. ముఖ్యంగా రోజంతా పనిచేసి అలసిపోయినప్పుడు పాదాల మసాజ్ ఎంతో విశ్రాంతిని ఇస్తుంది. ఆరోగ్య ప్రయోజనాలు అందించగల అనేక మసాజ్ టెక్నిక్‌లు వున్నాయి. సంప్రదాయ థెరపటిక్ టెక్నిక్‌లు కండరాలు, జాయింట్లు రిలాక్సవడంపై ఫోకస్‌చేసి వుంటాయి. ఆక్యుప్రెజర్ సాధారణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

కొన్ని ప్రత్యేక ప్రెజర్ పాయింట్లపై చురుగ్గా పని చేయడంద్వారా శక్తిని ప్రవహింపజేస్తుంది. అరోమా థెరపీలో వాడే పరిమళభరితమైన నూనెలు అదనపు రిలాక్సేషన్‌కు దోహదపడతాయి.

రిఫ్లెక్సాలజీలో పాదాలలోని కొన్ని ప్రత్యేక ప్రదేశాల్లో మసాజ్ చేయడం ద్వారా అంతర్గత శారీరక భాగాల పనితీరును మెరుగుపరుచుకోవచ్చు.

పాదాల మసాజ్‌లు శరీరాన్ని బాగా రిలాక్స్‌చేస్తాయి. నెమ్మదింపజేస్తాయి. ఎన్నో శతాబ్దాలుగా సంప్రదాయ థాయ్‌ఫుట్ మసాజ్‌లు చేస్తున్నారు. ఈ ప్రాచీన థెరపీ అనేక ప్రధాన ఆక్యుప్రెజర్ పాయింట్లను అనుసంధానం చేసేదిగా, అనేక ప్రధాన శరీరభాగాలను ప్రభావితం చేసేదిగా గుర్తింపు పొందింది.

ఫుట్ స్పాలలో ఎవరి అవసరాన్నిబట్టి వారు మసాజ్‌లు చేయించుకునే సౌలభ్యం ఉంది. వీటిని త్వరితంగా, ఇబ్బందిలేకుండా చేయించుకోవచ్చు.

## ఆరోగ్య ప్రయోజనాలు

వారంలో ఒకటి రెండుసార్లు గంటన్నర చొప్పున పాదాల మసాజ్ చేయించుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు దక్కుతాయి. జీవక్రియ మెరుగవుతుంది. శారీరక వ్యవస్థ నుంచి కొవ్వును తగ్గించడంలో సహకరిస్తుంది.

- శరీరాన్ని నెమ్మదింపజేస్తుంది.
- మెటబాలిజాన్ని మెరుగుపరుస్తుంది.
- రక్త సరఫరాకు ఉపకరిస్తుంది.
- మనస్సును సాంత్వన పరుస్తుంది.
- శారీరక నొప్పుల నుంచి వెంటనే ఉపశమనం కలిగిస్తుంది.
- డిప్రెషన్, యాంగ్జయిటీలను తగ్గిస్తుంది.
- పాదాలు, మడమల సమస్యలనుండి వెంటనే పరిరక్షిస్తుంది.

స్పా దుస్తులు ధరించాల్సిన అవసరమో, నూనెతో స్నానం చేయాల్సిన అవసరమో లేదు.

సౌకర్యవంతమయిన దుస్తులతో, గంటా లేదా గంటన్నర సేపు ఫుట్ మసాజ్‌తో ఎంజాయ్‌చేస్తూ రిలాక్సవవచ్చు. హాయిగా పునరుత్తేజంతో బయట కాలుపెట్టవచ్చు.

ఫుట్‌స్పాలలో ఉత్తమ సర్వీసులు లభిస్తాయి. పరిశుభ్రత వుంటుంది. నాణ్యమైన ఉత్పత్తులు, పదార్థాలు వాడతారు. చాలా స్పాలలో థాయ్‌ల్యాండ్‌నుండి థెరపీ ఉత్పత్తుల్ని దిగుమతి చేసుకుంటుంటారు.

## స్క్రబ్‌తో మసాజ్

స్క్రబ్ వాడుతూ పాదాల మసాజ్‌చేయడం వల్ల మృతకణాలు తొలగిపోతాయి.అలసిన పాదాలు పునరుత్తేజాన్ని పొందుతాయి.

**వెన్ను, తల, భుజాలు :**

పర్‌ఫెక్ట్ మసాజ్ అంటే తలకు, పాదానికి అత్యుత్తమంగా జాగ్రత్తను అందివ్వడం. తలను, భుజాలను వేళ్ళతోమృదువుగా మసాజ్ చేయడంవల్ల రిలాక్సింగ్ అనుభూతి కలుగుతుంది.

**హాట్‌స్టోన్స్‌తో :**

వాల్కనో రాతిని వేడిచేసి, దాంతో నెమ్మదిగా మసాజ్ చేయడంవల్ల కండరాల టెన్షన్ నుంచి ఉపశమనం కలుగుతుంది.

**హెర్బ్‌బన్‌తో :**

ఇరవైమూడు రకాల అరోమాటిక్, థెరపటిక్ ఔషధాలతో కలిగి వుంటుంది హెర్బ్‌బన్. అన్ని సెన్సులనూ ఉద్దీప్తం చేస్తుంది.

ఇలా ఎన్నో తెలియని ఫుట్ మసాజ్‌ల సౌలభ్యం ఫుట్ స్పాలలో వుంటుంది. దేని ప్రాధాన్యం దానిదే. దేని ప్రయోజనం దానిదే. స్పాలలో శిక్షితులైన నిపుణుల సలహా, సంప్రదింపులతో ఎవరికి నచ్చిన మసాజ్‌ను వారు చేయించుకోవచ్చు.

# ఊపిరితిత్తులకు పొగబెట్టే "లంగ్ క్యాన్సర్"

ఆహారం తీసుకోకుండా కొన్ని రోజులు, నీరు త్రాగకుండా రెండు లేదా మూడు రోజులు ఉండగలము కాని శ్వాసించకుండా కొన్ని నిమిషాలు కూడా ఉండలేము. ప్రాణం ఉన్న ప్రతి జీవికి అత్యంత అవసరమైనది ఆక్సిజన్. అందుకనే ఆక్సిజన్ ఎక్కడ ఉంటుందో అక్కడ జీవం ఉంటుంది. మన శరీరంలో నిరంతరం, మనం నిద్రపోతున్నా విశ్రాంతి తీసుకోకుండా ఆక్సిజన్‌ను గాలి నుండి తీసుకుంటూ, కార్బన్ డై ఆక్సైడ్‌ను బయటకు పంపుతూ ఉంటాయి మన ఊపిరితిత్తులు. 2.3 కి.గ్రా. దాకా ఉండే మన ఊపిరితిత్తులతో ఎడమ వైపు రెండు లోబ్స్ (గదులుగా) కుడివైపు మూడు లోబ్స్‌గా విభజించబడి ఉంటాయి. ఎలాస్టిక్ సంచుల్లాగా ఉండే లంగ్స్‌లో చిన్న చిన్న బుడగల్లాంటివి 300 మిలియన్లకు పైగా ఉంటాయి. మన శరీరంలో అవయవాలన్నింటిలో నీటిలో తేలే ఒకే ఒక్క అవయవం మన ఊపిరితిత్తులే. అందుకే నీటిలో ఈదేవారు ఊపిరితిత్తులనిండా గాలి తీసుకుని ఈదుతుంటారు.

ఇన్ని ప్రత్యేకతలున్న, ఇంత కీలకమైన లంగ్స్‌లో కణాలు అపరిమితంగా పెరిగి లంగ్ క్యాన్సర్‌కు దారితీస్తుంటాయి. ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ సంబంధిత మరణాలలో ఊపిరితిత్తుల క్యాన్సర్ మరణాలే అధికం. అభివృద్ధి చెందుతున్న దేశాలకంటే అభివృద్ధి చెందిన దేశాలలో ఈ క్యాన్సర్ బాధితులు ఎక్కువ. సూర్యరశ్మి, విటమిన్-డి ఈ క్యాన్సర్‌ను కొంతవరకు నివారించవచ్చు. ఈ క్యాన్సర్ పురుషులలో ఎక్కువే అయినా గత కొన్ని సంవత్సరాలుగా స్త్రీలలోను పెరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. దీనికి ప్రధాన కారణం స్త్రీలలో పెరుగుతున్న స్మోకింగ్, టొబాకో వాడకం. సెకండ్ హ్యాండ్ లేదా పాసివ్ (త్రాగేవారి ప్రక్కన ఉన్నా) స్మోకింగ్ కూడా హాని కలుగ చేస్తుంది.

ఒక్కసారి స్మోకింగ్ చేసినా ఊపిరితిత్తుల రంగు మార్చే సిగరెట్లలో 4,000 పైగా కెమికల్స్, 60పైగా క్యాన్సర్ కారకాలు ఉన్నాయి. ఒకప్పుడు విపరీతంగా పొగత్రాగి మానేసిన వారిలో కూడా ఈ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంటుంది. వారి కుటుంబ సభ్యులకు అంతే ముప్పు పొంచి ఉన్నట్లే. టొబాకో ఉత్పత్తులను, సిగరెట్, బీడి లేదా పొగాకు నమలడం పల్లెటూర్లలో నోటిలో లోపలి వైపుకు పెట్టుకుని కాల్చడం ఇలా ఏ రూపంలో వాడినా క్యాన్సర్ వచ్చే రిస్క్ దాదాపు 20% ఎక్కువ. పొగత్రాగేవారే లంగ్ క్యాన్సర్ బాధితుల్లో అత్యధికం. అంతేకాకుండా ఈ క్యాన్సర్‌కు త్వరగా మిగతా శరీర భాగాలకు వ్యాపించే గుణం ఎక్కువగా ఉంటుంది. అందుకే సాధారణంగా ఈ క్యాన్సర్‌కు గురయినవారు ఐదు ఏళ్ళు వరకు మాత్రమే బ్రతికే అవకాశం ఉంటుంది.

పొగత్రాగటం ఒక ముఖ్య కారణమైతే, రేడాన్ గ్యాస్, ఆస్‌బెస్టాస్, వాతావరణ కాలుష్యం కూడా లంగ్ క్యాన్సర్‌కు దారి తీయవచ్చు. లక్షణాలు క్యాన్సర్ తీవ్రతను బట్టి మరీ ఎక్కువగా ఉంటాయి.

**సాధారణంగా లక్షణాలు ఎలా ఉంటాయి?**

1. ఊపిరి తీసుకోవటం కష్టంగా ఉండటం
2. బాగా దగ్గు, దగ్గుతో పాటు రక్తం
3. ఆకలి, బరువు తగ్గటం, అలసట
4. ఛాతిలో, పొట్టలో నొప్పి
5. మ్రింగటం కష్టంగా ఉండటం

**లంగ్ క్యాన్సర్‌లో రకాలు :**


1. ఎస్.సి.ఎల్.సి. స్మాల్ సెల్ లంగ్ క్యాన్సర్
2. ఎన్.ఎస్.సి.ఎల్.సి. నాన్ స్మాల్ సెల్ లంగ్ క్యాన్సర్
3. క్యాన్సర్ వచ్చిన ఇతర అవయవం నుండి వ్యాప్తి చెందేవి.

45 ఏళ్ళు పైబడిన స్త్రీలలో, పురుషులలో స్మోకింగ్ అలవాటు ఉన్నట్లైతే ఈ క్యాన్సర్‌కు గురయ్యే ప్రమాదం ఎక్కువ. త్రాగే నీటిలో ఆర్సెనిక్ ఎక్కువగా ఉన్నా కొంతవరకు కారణం కావచ్చు.

లక్షణాలు ఉన్నవారికి ముందుగా ఛెస్ట్ ఎక్స్‌రేతో పాటు బయాప్సి, సిటి స్కాన్, పెట్ సిటి స్కాన్ వంటి పరీక్షలు చేస్తారు. కఫాన్ని పరీక్షించటంతో పాటు ఊపిరితిత్తులపనితీరును తెలిపే స్పైరోమెట్రి, లంగ్స్‌ను ఎండోస్కోపి పద్ధతిలో పరీక్షించే బ్రాంకోస్కోపి, రక్తపరీక్షలు వంటివి చేసి క్యాన్సర్ లంగ్స్‌లో ఏ ప్రాంతంలో వచ్చింది, స్టేజ్ ఏంటి, గ్రేడ్ ఎలా ఉంది అని నిర్ధారించి ట్రీట్‌మెంట్స్ మొదలుపెడతారు.

ముందుగా క్యాన్సర్‌ను గుర్తిస్తే లోబెక్టమి చేసి లంగ్‌లో క్యాన్సర్ వచ్చిన భాగాన్ని తీసివేస్తారు. నాన్ స్మాల్ సెల్ క్యాన్సర్‌కు సర్జరీ చేస్తారు కాని స్మాల్ సెల్ లంగ్ క్యాన్సర్ ఎక్కువగా వ్యాప్తి చెందే గుణం ఉండటం వలన ఎక్కువగా రేడియోథెరపి, కీమోథెరపిని ఇస్తారు. సర్జరీ తర్వాత రేడియోథెరపి, కీమో ఎంత కాలం తీసుకోవాలో నిర్ధారిస్తారు. వయస్సు పెద్దదై, క్యాన్సర్‌ను లేట్ స్టేజ్‌లో గుర్తిస్తే తీవ్రతను తగ్గించి, క్యాన్సర్ బాధితులకు ఉన్నంతకాలం కొంత వరకు ఉపశమనం కలుగటానికి పాలియేటివ్ కేర్ అందిస్తారు.

పొగ త్రాగడమే ఈ క్యాన్సర్‌కు ప్రధాన కారణం కాబట్టి నివారణ మన చేతుల్లోనే ఉంది. స్మోకింగ్‌ను స్మోకింగ్ చేసే వారిని దూరంగా ఉంచటంతో పాటు, వాతావరణ కాలుష్యాన్ని, నీటి కాలుష్యాన్ని తగ్గించగలిగితే చాలా వరకు మన ఊపిరితిత్తులు పదిలంగా ఉన్నట్లే. పొగ త్రాగటానికి బానిసగా మారిన వారు వదిలివేయాలన్న కృత నిశ్చయంతో పాటు డాక్టరు సలహాలు, సూచనలు పా-





Dr. Ch. Mohana Vamsy
Chief Surgical Oncologist
Omega Hospitals, Hyderabad.
Ph : 98480 11421
Kurnool : 08518 273001


టించటం, దూరం చేసే చూయింగ్ గమ్ నమలటం వంటివి చేస్తే మంచిది.

అయితే ఊపిరితిత్తుల క్యాన్సర్, ఊపిరితిత్తులకు వచ్చే క్షయ వ్యాధి లక్షణాలు దాదాపు ఒకే రకంగా ఉంటాయి. అందుకనే చాలా మందికి ఒకదానికొకటిగా పొరబడటమేకాక ఒక్కొక్కసారి తప్పుడు ట్రీట్‌మెంట్స్ జరిగే ప్రమాదం కూడా ఉంటుంది. క్షయ వ్యాధి శరీరంలో ఏ భాగంలో వచ్చే అవకాశం ఉన్నా ఎక్కువగా ఊపిరితిత్తులకే వస్తుంది. ఎందుకంటే మైక్రో బ్యాక్టీరియమ్ ట్యూబర్ క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వలన వచ్చే ఊపిరితిత్తుల టి.బి. దగ్గు ద్వారా ఒకరి నుండి మరొకరికి వ్యాపించే ప్రమాదం చాలా రెట్లు ఎక్కువ. క్షయ వ్యాధి ఉన్నవారికి చాలా దగ్గరగా ఉన్నప్పుడు ఆ బ్యాక్టీరియా ప్రక్కన ఉన్న వారి శరీరంలో కూడా ప్రవేశించి చాలా సంవత్సరాల తరువాత వారిలో రోగనిరోధక శక్తి తగ్గినప్పుడు లక్షణాలతో బయట పడవచ్చు. క్యాన్సర్ ఉన్నవారికి ఇచ్చే థెరపీలతో రోగనిరోధక శక్తి తగ్గే అవకాశం ఉంటుంది. కాబట్టి టి.బి.కి ఇంతకు ముందు గురయినా, టి.బి. వచ్చినవారు వారికి దగ్గరలో ఉన్నా, టి.బి., ఇతర ఇన్‌ఫెక్షన్స్ వచ్చే ప్రమాదం చాలా ఎక్కువ. అందుకనే పై లక్షణాలు కన్పించినప్పుడు ముందుగా సరిగ్గా నిర్ధారించుకుని, సరియైన పరీక్షలు చేయించుకుని టి.బి. అయినా, క్యాన్సర్ అయినా డాక్టర్ సలహా మేరకు నిర్ణీతకాలం పాటు ట్రీట్‌మెంట్‌ను అస్సలు నిర్లక్ష్యం చేయకుండా, మధ్యలో ఆపివేయకుండా తీసుకుంటే మంచిది. క్యాన్సర్ అయితే ట్రీట్‌మెంట్స్ అయిపోయినా వైద్యులసలహా మేరకు కొన్ని సంవత్సరాల వరకు ఫాలో అప్ తప్పనిసరి.

(సశేషం)





# రైతుల పండుగ

ఏ దేవుడైనా ఊరేగడానికొస్తుంటే ముందుగా వేదబ్రాహ్మణులూ, ఆ తర్వాత మంగళ వాద్యాలూ, ఆ తర్వాత భజన సంఘాలూ, ఆ మీదట కోలాటాలూ...ఇలా క్రమంగా వచ్చాక ఆ దైవదర్శనం మనకి కల్గుతుంది. ఎందుకని? ఆ దైవం అంతంత గొప్పవాడు కాబట్టి.

అలాగే సంక్రాంతికూడా ఎంతెంతో గొప్పపండుగ కాబట్టీ, ఎన్నో రహస్యాల ముద్ద కాబట్టీ సంక్రాంతికి నెలరోజుల ముందునుండే ముగ్గులూ, హరిదాసూ, గంగిరెద్దూ, గాలిపటాలూ, జంగమదేవరలూ, పిట్టలదొరల రాకలూ ప్రారంభమవుతాయి.

## హరిదాసు

బ్రాహ్మీముహూర్తంలో మనం దేన్ని వింటామో, ఆ గీతం లేదా కీర్తన మనకి ఆ రోజు రోజంతా విన్పిస్తూనే ఉంటుంది చెవిలో మార్మోగుతూ.

ఈ రహస్యం తెలిసినవారు ప్రాచీనులు కాబట్టే ప్రాతఃకాలంలో ఓ పదిమంది ఓ చోటికి చేరి కలిసి కట్టుగా మార్గాల వెంట వెళుతూ నగర సంకీర్తనం చేస్తూండేవారు. ఈ పద్ధతికి నాంది సంక్రాంతి హరి దాసే. హరిదాసు వేషం శ్రీహరికి సంకేతం.

ఆయన తలమీద ఉండే మంచి గుమ్మడి ఆకా రపు గిన్నె భూమికి సంకేతం. శ్రీహరి భూభారాన్ని మోస్తూంటాడనడానికి సంకేతం కూడా.


ఆయన విన్పించే చక్కని కీర్తన మనకి ధాన్యం రావాలంటే, భూమి పండాలంటే శ్రీహరిని సేవించడం తప్పనిసరి అని చెప్పేందుకు సంకేతం. మనం కృష్ణా ర్పణమంటూ వేసే ఆ బియ్యం భూమిలో కొత్తపంటని ఆశిస్తూ వేసే ధాన్యపు విత్తనాలకి సంకేతం.

బియ్యాన్ని వేసేప్పుడు-కృష్ణార్పణం-అనడం, ఈ వేయబడే బియ్యం యాచకునికి వేసే బిచ్చం వంటిది కాదనీ, మా బతుకుకోసం సమర్పించుకునే నీవిచ్చిన ధాన్యమే తిరిగి నీకిస్తున్నామనీ, నీకు దోసెడిస్తే నువ్వు

## ముగ్గులు

ఆవుపేడతో కలాపి చల్లి శుభ్రపరిచిన నేల ఆ ఆకాశానికి సంకేతం. తెల్లనిరంగు ముగ్గుతో పెట్టే ప్రతి చుక్కా (చుక్క అనే మాటకి నక్షత్రం అని కూడా అర్థం కదా!) ఆకాశంలోని నక్షత్రాలకి సంకేతం.కొన్ని కొన్ని చుక్కల సమూహంతో వేయ బడిన ఒక్కో ముగ్గూ ఆ యా గ్రహమండలానికి సంకేతం. చుక్కల్ని కలుపుతూ గడులుగా వేయ బడే ఆ తీరు, గ్రహాల (గ్రహమంటే 'కదిలేది' అని అర్థం) ఆ యా తీరు నడకలకి సంకేతం.

ప్రతి ముగ్గు చుట్టూ నాలుగువైపులా గీయబడే రెండ్రెండు సరళరేఖలూ ఆ యా గ్రహాల పరిధిని సూచించేందుకు సంకేతం. ప్రతి ముగ్గులోనూ అన్నిటికీ మధ్యలోఉండే గడి, గ్రహాలన్నిటికీ నాయ కుడు సూర్యుడని చెప్పేందుకు సంకేతం. అందుకే ఆ మధ్యలో ఉండే గడిని కుంకుమతో నింపుతారు.



ఏమాత్రపు చదువూ లేకపోయినా భారతదేశ గృహిణి ఖగోళశాస్త్ర పండితు రాలిలాగా ఆకాశ రహస్యాన్ని అందరికీ అర్థమయ్యేలా ఆ నాళ్ళలో చెప్తోందంటే స్త్రీకి ఎంత గొప్ప స్థానాన్ని ప్రాచీనులిచ్చారో అర్థం చేసుకోగలగాలి మనం! హేమంత ఋతువులో చలీ, దానితో పాటు మంచూ ఉండేవేళలో గృహిణి నడుం వంచి మోకాళ్ళ మీద శరీరపు బరువుని బలంగా ఆన్చి నడుముని అటూ ఇటూ తిప్పుతూ, చేతి రెండు వేళ్ళనీ బలంగా కలిపి నొక్కుతూ, ముగ్గుని వేస్తూ వచ్చింది కాబట్టే, మోకాళ్ళ నొప్పులూ, చేతివేళ్ళకి తిమ్మిర్లూ, నడుం పట్టేయ డాలూ వంటివి నాటివారికి లేవు సరి కదా చలీ, మంచూ అనే రెంటికీ శరీరం అలవాటుపడిపోయి అనారోగ్యాలు ఉండేవి కావు.

మూడు నిలువుగా మూడు అడ్డంగా పెట్టబడే 9 చుక్కల ముగ్గు నవగ్రహాలకీ సంకేతం. అంతేకాదు. ముగ్గుని పెట్టే తీరులో ఆ గ్రహాలు ఏ దిక్కులోఎలా పరిభ్రమిస్తాయో కూడా తెలుసుకో గలం. ఇలా ముగ్గువేశాక శివాలయంలో నవగ్రహ మండపాన్ని దర్శిస్తే ఏ గ్రహం ఏ దిక్కుని చూస్తూ

ఈ గాదెనిండుగా ఇస్తావనీ తెలియజేసుకోడానికి సంకేతం. ఎంత కృతజ్ఞతాభావాన్ని చెప్పారు ప్రాచీనులు ఈ ప్రక్రియద్వారా!

## గంగిరెద్దు

**గం**గమ్మని తన తలమీద భరిస్తున్నవాడు శివుడు. గుర్రాన్ని శరీరశ్రమకి సంకేతంగానూ, ఎద్దుని ధర్మానికి సంకేతంగానూ చెప్పింది శాస్త్రం.

ఇప్పుడే గంగిరెద్దుని ఈ దృష్టితో పరిశీలిస్తే గంగ (జ్ఞాన గంగని అంటే సంపూర్ణ జ్ఞానాన్ని), ఇర (తన తలమీద భరిస్తూ అంటే బుద్ధిలో ఉంచుకుని), ఎద్దు (ధర్మబద్ధంగా మాత్రమే ఉండాలని చెప్పేది) అనేది ధర్మబుద్ధితో ఉండాలని చెప్పేందుకు సంకేతంగా వచ్చేదన్నమాట.

యజమానికి దుక్కిదున్నడం దగ్గర్నుండి ధాన్యాన్ని గాదెలకి చేర్చేంతవరకూ శ్రమించి, అంతటి గొప్ప కార్యాన్ని తాను నిర్వహించినప్పటికీ, యజమాని కుటుంబానికి సంవత్సరానికి సరిపడా తిండి గింజల్ని ఏర్పాటుచేసినప్పటికీ నిరాడంబరంగా ఇంటిముందు కొచ్చి నిలబడడమే కాకుండా,

ఇంట్లో వాడేసిన పాత బట్టని తనమీద కప్పినా పండితునికి కాశ్మీరు శాలువా కప్పినంతగా ఆనందపడి 'అంబా' అని తృప్తిగా రంకెవేసి వెళ్ళే ఎద్దు-ప్రతి వ్యక్తీ తన శాయశక్తులా సహాయాన్ని ఇతరులకిచేసినా నిరాడంబరంగా, తనని తాను పొగుడుకోకుండా ఉండాలనీ చెప్పేందుకు సంకేతం.

గంగమ్మని తలమీద ధరించి ఉండేవాడు శంకరుడు కాబట్టి ఇంతకు ముందొచ్చిన హరిదాసు శ్రీ మహావిష్ణు అనుగ్రహాన్ని మనకి అందించేవాడవుతూంటే, ఈ గంగిరెద్దు శివానుగ్రహాన్ని మనకి అందించేదవుతోందన్నమాట. శివవిష్ణు భేదం లేదని చెప్పే పండుగ ఇదన్నమాట!

## గొబ్బెమ్మలు

**కృ**ష్ణ భక్తురాండ్రకి సంకేతం గొబ్బెమ్మలు. (గోపి+బొమ్మలు). ఇన్నిటికీ మధ్యలో కన్పించే పెద్ద గొబ్బెమ్మ గోదాదేవికి సంకేతం. గొబ్బెమ్మలకి అలంకరించబడిన పూలరేకులూ, పసుపుకుంకుమ బొట్లూ వారంతా ముత్తయిదువులూ కన్నెలూ అని తెలపడానికి సంకేతం. వాటిమీద కన్పించే చందనపు పొడి ముత్తైదువులు మాత్రమే కాదు-

భర్త లేని స్త్రీలు కూడా ఈ వ్రతాన్ని పాటించవచ్చునని చెప్పడానికి సంకేతం. ఈ గొబ్బెమ్మలు (ఆవు పేడతో చేయబడినవి) ఎండిపోయాక చివరికి రథసప్తమినాడు పాలనిపొంగించి సూర్యునికి నైవేద్యంపెట్టడానికి ఉపయోగిస్తారు. కృష్ణభక్తులు నిర్యాణంచెందాక సూర్యలోకానికి వెళతారనడానికి ఇది సంకేతం.

## పెద్దలకి...

**ఈ** పండుగతో ఉత్తరాయణం ప్రారంభమవుతుంది కాబట్టీ, ఇక్కడినుండి జూలై 16 వరకూ ఇదే అయనం కొనసాగుతుంది కాబట్టీ, ఈ ముఖ్య పర్వదినంనాడు మన శ్రేయస్సుని కాంక్షించిన గతించిన తల్లిదండ్రులతోపాటు ఇంకా ఎవరెవరు పితృలోకాల్లో ఉన్నారో వారిని ఉద్దేశించి భోజనాలని పిండివంటలతో సహా ఏర్పాటుచేసి నైవేద్యంగా సమర్పిస్తారు.

వారి పేర్లని తలుచుకుంటూ, వారిని స్మరిస్తూ ఎదుటివారు ఖచ్చితంగా ఉపయోగించుకునే వస్తువులనీ, వస్త్రాలనీ... దానం చేస్తారు. ఇలా పెద్దల్ని తలుచుకునే పండుగ కాబట్టే దీన్ని పెద్దల పండుగ అనీ, నెలరోజులపాటు జరిగే పండుగ కాబట్టి పెద్ద పండుగ అనీ వ్యవహరిస్తారు.

## మూడురోజుల పండుగ

**మొ**దటిరోజు భోగి. చలీ, మంచూ బాగా ఉండే ఈ రోజున పెద్దపెద్ద మంటల్ని నాలుగు మార్గాల కూడళ్ళలోనూ వేస్తారు. హానికారక క్రిములన్నీ తమంతతాముగా ఈ మంటలకి ఆకర్షింపబడి ఆ మంటలో దగ్ధమైపోతాయి.

పర్యావరణ శుభ్రత కల్గుతుంది దీనివల్ల. ఇక సంక్రాంతి రోజున తీపి గుమ్మడిపండుని దానంచేస్తే సాక్షాత్తు భూమిని దానంచేసినంత ఫలితం. పితృదేవతలకి నైవేద్యాలని గురించి అనుకున్నాంకదా!

ఇక గోదానం, భూదానం, తిలదానం, బంగారు దానం, నేతి దానం, బెల్లం, వస్త్రాలు, గోధుమలు, వెండి, ఉప్పులని ఇయ్యడాన్ని దశదానాలన్నారు. శక్తికిమించకుండానూ, ఋణంచేసి ఇయ్యడంకాకుండానూ వీటిలో కొన్నింటినిగానీ, కనీసం ఒక్కటైనాగాని దానం చేయడం సరైన పని ఈ సంక్రాంతి రోజున.

మూడవరోజు కనుము. కనుము అంటే పశువు అని అర్థం. కేవలం వ్యక్తులేకాదు, ఆవూ, ఎద్దు అనేవి పాలనీ, ధాన్యాన్నీ మనకి అందిస్తున్న కారణంగా వీటిని చక్కగా కడిగి బొట్లుపెట్టి, మేత పెట్టి, కడుపు నిండుగా నీరు తాగించి వీధుల వెంట ఊరేగిస్తారు కృతజ్ఞతాపూర్వకంగా. కనుము రోజున వేసే రథం ముగ్గు శరీరానికి సంకేతం.

ఎంతటి హోదా పలుకుబడీ, సంపదా... అన్నీ ఉన్నా చివరిరోజున వెళ్ళేది శ్మశానానికే అనేవిశేషాన్ని తెలియజేయడానికి సంకేతమే ఈ ముగ్గుకి ఓ తాడులాగా గీతగీసి శ్మశానంవరకూ ఆ గీతని పొడిగించడం.

ఇక హెచ్చులుచెప్పే పిట్టలదొరలు-లోకంలో బడాయికి హెచ్చులు చెప్పేవారుంటారు జాగ్రత్త! అని చెప్పడానికి సంకేతం! పాములనాడించడమనేది ఈ చల్లని ప్రకృతికి పాములు సంచరిస్తాయనీ, వాటి జోలికి పోకుండా ఉంటే అవి మిత్రుల మాదిరే ఉంటాయనీ చెప్పడానికి సంకేతం! ఇన్ని రహస్యాలని తెచ్చే గొప్ప పండుగ ఈ పెద్ద పండుగ.

డా॥ మైలవరపు శ్రీనివాసరావు



Courtesy : VANITHA

ఉంటుందోకూడా సులభంగా గ్రహించగలం-ఏ గడి ఏ గ్రహానికి స్థానమో కూడా తెలుసుకోగలం.

ఏ గ్రహదోషానికి, ఏ ధాన్యాన్ని దానమియ్యాలో తెలియజేసేవిధంగా నాటి గృహిణులు ఆ యా గడులని, ఆ యా ధాన్యాలతో

(సూర్యుని గడిని గోధుమలతో, చంద్రుని గడిని బియ్యంతో... ఇలా) నింపేవారు. ఇదే తీరుగా అన్ని ముగ్గులూ అర్థవంతాలే.

నిలువుగా ఐదు చుక్కలూ, ఆ పక్కన మూడు చుక్కలూ, వాటి పక్కన ఒకే ఒక్క చుక్క పెట్టి వేసే 5:3:1 ముగ్గు-పంచభూతాలూ(5), త్రిమూర్తుల (3) అధీనంలో ఉంటాయనీ ఈ త్రిమూర్తుల్నీ నడిపేది ఆదిశక్తి (1) అనీ తెలియజేస్తుంది. ◆

# ఒక చిన్నమాట






ముందర మైకు, ఏదో ఒక వేదిక దొరికినా, పదుగురిలో మాట్లాడే అవకాశం దొరికినా కొందరు విపరీతమైన ప్రకటనలుచేసి వార్తల్లోకి వస్తారు. ఇది పబ్లిసిటీకి దగ్గరి దారేమో తెలియదు.

ప్రముఖులుచేసే ఈ వ్యాఖ్యల తీరునుబట్టి రెండు, మూడు రోజులు అన్ని మాధ్యమాలలో వీరి చర్చలే జరుగుతాయి.

అనంత్‌కుమార్ హెగ్డేలాంటి పార్లమెంటు మెంబరైతే (ఐదు సార్లు ఉత్తర కన్నడనుండి లోక్ సభకు ఎన్నికైన సభ్యుడు) చర్చ పార్లమెంటుదాకాపోతుంది. సభ వివాదాలతో, నినాదాలతో, ఉద్రిక్తలతో స్తంభించిపోతుంది.

చివరికి ఈ ప్రముఖులందరికీ ఒక ఆయుధం ఉండనే ఉంటుంది. అది అపాలజీ, క్షమాపణ. "నా ఉద్దేశం అది కాదు. నా మాటలు వక్రీకరించటమయింది. అపరాధం జరిగి ఉంటే క్షమాపణ అర్థిస్తున్నాను" రాజేసిన నిప్పురవ్వ ఒకవైపు రగులుకుంటూనే ఉంటుంది. అవకాశాన్నిబట్టి ఎప్పుడో మళ్ళీ తెరమీదకు వస్తుంది.

అనంత్‌కుమార్ హెగ్డే 'ద్వేషపూరితమైన' మాటలకు ఇదివరకు కూడా కొన్ని కేసుల్లో చిక్కుకున్నారు. ప్రస్తుతం రాజ్యాంగంలోని 'సెక్యూలర్' అనే పదం గురించి వివాదాన్ని సృష్టించారు. "అది రాజ్యాంగంలో ఉందని మాకు తెలుసు. మేము రాజ్యాంగాన్ని గౌరవిస్తాము. అది ఎన్నోసార్లు మారింది. మేమిక్కడ రాజ్యాంగాన్ని మార్చటానికి వచ్చాము"

అంతే కాదు తమదైన కులము,మతము చెప్పుకునేవారంటే తనకు చాలా గౌరవమని ప్రణమిల్లుతానని అన్నారు. "మీరు సెక్యూలర్ అంటే మాత్రం అనుమాన మొస్తుంది" తక్కినవాళ్ళకు తమ రక్తమేమిటో తెలుసట. సెక్యూలర్‌వారు తల్లిదండ్రులెవరో తెలియని వంటివారట.

ఒక ప్రజాప్రతినిధి, అత్యున్నత ప్రజాస్వామ్య సభలో సభ్యుడు, నైపుణ్యాలు పెంపొందించి, వ్యాపారాభివృద్ధికి సాయంగా నిలిచే మంత్రిత్వశాఖకు మంత్రి ఆలోచనలు, భాష ఈ విధంగా ఉంటే మన విలువలు ఎంత దిగజారాయో అర్థమవుతుంది.

హెగ్డే మాటలకు,పార్టీకి సంబంధంలేదన్నా రాజ్యసభలో వివాదం తగ్గలేదు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి "రాజ్యాంగానికి కట్టుబడి ఉన్నాం.

హెగ్డే అభిప్రాయాన్ని ప్రభుత్వం అంగీకరించదు" అని ప్రకటనకూడా చేశారు. అయినా సభ శాంతించటానికి చాలా సమయం పట్టింది.



డాక్టర్ జె.భాగ్యలక్ష్మి
E-mail: jbhagyalakshmi43@yahoo.in

సెక్యూలర్ అనే మాట తరచూ వినవస్తుంది. సెక్యూలర్ శక్తులన్నీ ఒకటై మతతత్త్వ శక్తులతో పోరాడాలి అని అంటుంటారు. సెక్యూలర్ భావాలు ఉండాలని పదేపదే చెప్పేవారిని మేధావి వర్గంగా భావిస్తూ ఉంటారు.

రాజకీయాలలో ఈ మాట ఊత పదంగా మారిపోతూ ఉంటుంది. ఆధ్యాత్మిక, పవిత్ర విషయాలతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యవహారాలతో, లౌకిక వ్యవహారాలతో వ్యవహరించటమే సెక్యూలర్ అనే పదానికి వివరణ అనుకోవచ్చు.

మన దేశ రాజ్యాంగం రూపొందుతున్నప్పుడు, మన దేశ చరిత్రను, సంస్కృతిని, భిన్న మతాలను, విశ్వాసాలను మనసులో పెట్టుకుని, ఎన్నో విధాల వెనుకబడిన దేశం ఆర్థికంగా, సాంకేతికంగా, బౌద్ధికంగా, విద్యాపరంగా అభివృద్ధి సాధించాలంటే, ప్రజలు శాంతి సామరస్యాలతో జీవించాలంటే (పీస్ ఫుల్ కో ఎగ్జిస్టెన్స్) ప్రపంచంలోని ఉత్తమ రాజ్యాంగాలలోని ఉత్తమ అంశాలను తీసుకుని మనల్ని ఆదర్శ రాజ్యంగా రూపొందించుకోవాలనే ఆకాంక్ష మన నాయకులకు, రాజ్యాంగ నిర్మాతలకు ఉండేది.

దాని ఫలితంగానే సమానత్వానికి, స్వేచ్ఛకు అత్యున్నత స్థానం కల్పించారు. దేశ విభజనలోని అరాచకత్వం, మతకల్లోలాలు, విద్వేషం, హింస, మారణకాండలు శోకతప్తులను చేసి, మాయని గాయాలు సృష్టించిన తర్వాత రాజ్యాంగంలో ఏదో ఒక మతానికి పట్టంకట్టే ప్రశ్నే ఉత్పన్నం కాదు.

అన్ని మతాలను సమభావంతో చూస్తూ, తమ తమ విశ్వాసాన్ని అనుసరించే స్వేచ్ఛనిస్తూ ప్రభుత్వం మాత్రం మత ప్రమేయం లేనిదానిగా ఆవిర్భవించింది. సెక్యూలర్ స్టేట్ అంటే మత ప్రమేయంలేని రాజ్యంగా మనల్ని మనం ప్రకటించుకున్నాం కాని రాజ్యాంగంలో అప్పుడు 'సెక్యులర్' అనే మాట చేర్చుకోలేదు.

సమాజవాద స్వరూపము, సంక్షేమ రాజ్యము, సర్వసత్తాక ప్రభుత్వము అన్నీ అవగాహనలో ఉన్నాయి. ఎమర్జెన్సీ సమయంలో రాజ్యాంగ సవరణద్వారా సోషియలిస్టు, సెక్యూలర్ (సామ్యవాదము, లౌకికవాదం) అనే పదాలను చేర్చటమైంది. అది సర్వసమ్మతమే.

ఈమధ్యగుజరాత్ ఎన్నికలలో సోమ్‌నాథ్ మందిరం పునరుద్ధరించటానికి నెహ్రూ సుముఖంగా లేరని, ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ ఆ సందర్భంగా వెళ్ళటం ఆయన ఆమోదయోగ్యం కాదని విపరీతమైన ప్రచారం జరిగింది. నెహ్రూ ఆదర్శవాది.

రాజ్యానికి మత ప్రమేయం లేదంటే లేదు. నదులపై ఆనకట్టలను ఆధునిక మందిరాలుగా వర్ణించారు.

ప్రజల్లో మూఢ విశ్వాసాల స్థానంలో వైజ్ఞానిక దృష్టి (సైంటిఫిక్ టెంపర్) ఏర్పడాలని వాంఛించారు.

ఆ దృష్ట్యా ఆయన ఏ గుడినీ, ఏ పుణ్యక్షేత్రాన్నీ దర్శించిన సందర్భాలు, పూజల్లో పాల్గొన్న విశేషాలుగాని లేవు.

ప్రభుత్వం వీటికి దూరంగా ఉండాలి అనేది ఆయన అభిమతం. ఇందిరాగాంధీ సమయంనుండి పరిస్థితులు మారాయి.

ఇప్పుడు ప్రభుత్వాలే డబ్బులు ఖర్చులుపెట్టి పూజలు, మరెన్నో మత సంబంధమైన విషయాలు ప్రోత్సహిస్తున్నాయి. అధినేతలే పూజల్లో పాల్గొంటూ, ముడుపులు చెల్లిస్తూ, మొక్కులు తీర్చుకుంటున్నారు. అయినా మన దేశ మనుగడకు, సుస్థిరత్వానికి పరస్పర గౌరవంతో ప్రజలు సుహృద్భావంతో జీవించటానికి మత ప్రమేయంలేని లౌకికవాదం అవసరం అవుతుంది.

ఒక పిల్ల ఒంటె తల్లిని అడుగుతుంది "అమ్మా, మనకింత పెద్దగిట్టలున్న పాదాలెందుకు?"

"ఎడారి ఇసుకలో నడవటానికి వీలుగా" అని తల్లి సమాధానమిస్తుంది.

"కంటిరెప్పలు పొడవుగా ఎందుకున్నాయి?"

"ఇసుక కళ్ళలో పడకుండా రక్షించుకోవచ్చు"

"మరి వీపుమీద పెద్ద మూపురాలెందుకమ్మా?"

"ఎడారిలో పయనించేటప్పుడు వీటిలో నిల్వఉన్న నీళ్ళు అవసరమవుతాయి" అని చెప్పింది అమ్మ.

"ఇవన్నీ మనం ఎడారిలో ఉండటానికే అమిరాయి కదమ్మా?" "అవును తల్లీ"

"మరి మనం జంతు ప్రదర్శనశాలలో ఎందుకున్నామమ్మా?"

మతాలు వ్యక్తిగతంగా అవలంబించు కుంటూ మత ప్రమేయం లేని లౌకికవాదం రాజ్యపాలనకు కాదన్నామంటే ఒంటెలు 'జూ'కు పరిమితమయినట్లు అవుతుంది.

## భోగి (తేదీ: 13.1.2018)

సంక్రాంతి పండుగలో మొదటి రోజు పండుగ ఇది. భూదేవి ఈ లోకం లోని జనులు అందరికీ చక్కని పంటని పండేలా చేసి అందరూ భోగం (ఆనందం)తో ఉండేలా చేస్తోంది భోగి.

యజమానులు అందరికీ ధాన్యం గాదెలనిండుగా ఉండి ఆ అందరికీ భోగం (ఆనందం) కలిగిస్తోంది కాబట్టి ఇది భోగి. ధాన్యాలు ఇంటికొచ్చాయి కాబట్టి కూతురి వివాహం కోసము ముందుచూపుతో నగలూ, వస్త్రాలూ కొందామనే ఆశా, ఊహ్ కుటుంబా లకి కల్గుతుంది కాబట్టి ఇది భోగి.

పాత కర్రలూ, చెక్కలూ భోగి మంటలో పడిన కారణంగా ఇల్లు శుభ్ర పడినా భోగం (ఆనందం)తో గృహిణు లుంటారు కాబట్టి భోగి.

సూర్యుడు కొత్త వెలుగుతో రేపటి నుండి రాబోతున్నాడనే భోగం (ఆనం దం)తో జనులుంటారు కాబట్టి భోగి. ఇలా అన్నిటా కొత్తదనం, ఆనందం ఉండే కారణంగా ఇది భోగి. ❐

## మకర సంక్రాంతి 14.1.2018

## సంక్రాంతినాటి దానాలు

సంక్రాంతి పండుగనాడు అర్హు లైనవారికి దానాలనియ్యడం సరైన కర్తవ్యం. నిజానికి


గో- భూ- తిల- హిరణ్య- ఆజ్య-
గుడ- వస్త్రాణి- గోధుమాః।
రౌప్యం- లవణ మిత్యాహుః దశ
దానాని కీర్తితాః॥

గోదానం- భూ- నువ్వులు- బంగారం- ఆవు నేయి-బెల్లం-నూతన వస్త్రాలు- గోధుమలు-వెండి-ఉప్పు అనేవి దశ దానాల్లో కన్పించే వస్తువులు.

గోదానమిస్తున్నానంటూ ప్రత్యామ్నా యంగా ఓ పదకొండురూపాయలు నియ్యడం, భూదానమిస్తున్నానంటూ ప్రత్యామ్నాయంగా తీపి గుమ్మడి పండుని దానమీయడంవల్ల గోదాన, భూదాన ఫలితాలు రావు.

ఎంత ఇచ్చారో, ఏమిచ్చారో అంత ఫలితమే వస్తుంది. ఇయ్యగలిగినది ఏదుందో వాటిని ప్రతిఫలం ఆశించ కుండా ఈయడాన్ని దానమంటారు.

దీయతే అనుపకారిణే-ఎవరికి దాన మిచ్చామో వారినుండి ఫలితాన్ని ఆశించకుండా ప్రతిఫలంగా దేన్నీ తీసు కోకుండా ఇయ్యడం దానం. ❐



# సత్యాన్వేషణ

### శ్రీ ఆదిత్య స్తుతి

ఆదిదేవ నమస్తుభ్యం ప్రసీద మమ భాస్కర
దివాకర నమస్తుభ్యం ప్రభాకర నమోస్తుతే
సప్తాశ్వ రథమారూఢమ్ ప్రచండం కశ్యపాత్మజమ్
శ్వేతపద్మధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్

ఏడుగుర్రాల రథాన్నెక్కినవాడు, ప్రచండుడు, కశ్యప ప్రజాపతి పుత్రుడు, తెల్లని పద్మాన్ని ధరించినవాడు అయిన ఆ సూర్యభగవానుణ్ణి నమస్కరిస్తున్నాను. ప్రాతఃకాలంలో శ్రీ సూర్యనారాయణుడిని ప్రార్థిస్తే, ఆరోగ్యభాగ్యాలు చేకూరుతాయి. ❐

## శ్రీమద్రమారమణ గోవిందో హార్...కాదు

హరిదాసు తన నెత్తిమీద భూమి ఆకారంలో గుండ్రంగా ఉండే గిన్నెని తలమీద పెట్టుకుని ఈ సంక్రాంతి నెలరోజులూ ఉదయకాలంలో మనింటి కొస్తే మనం బియ్యాన్ని వేస్తూ-'కృష్ణా ర్పణం' అంటాం.

హరిదాసు ఆ బియ్యానికి తన తల మీది గిన్నె మనకి అందేలా మోకాళ్ళమీద కూర్చుని, బియ్యాన్ని మనం వేశాక 'శ్రీమద్రమారమణ! గోవింద! హరే!' అని అంటారు.

'ఓ! శ్రీహరీ! నీకు ప్రతినిధిగా హరి దాసుగానేను రాగా నువ్విచ్చినధాన్యాన్ని బియ్యంగా చేసి ఈమె నాకు ఇచ్చిం దనేందుకు సాక్ష్యంగా ఆయనకి ఈ మాటని చెప్తూ-

ఓ! లక్ష్మీ భర్తా! వంశాన్ని రక్షించే వాడా! శ్రీహరీ!- అని సంబోధిస్తూ పైమాటని అంటాడు.

మనకి విన్పించే 'శ్రీమద్రమారమణ గోవిందో హార్' అనడం తప్పు. ❐

{ మనిషియొక్క వ్యక్తిత్వమే అతని సంపద. }

## గాలిపటాలు

పటమంటే వస్త్రం.ఒకప్పటి రోజుల్లో సూర్యుని దిశగా నేటి గాలిపటాల తీరులో వస్త్రాన్ని (కాగితం స్థానంలో) ఉంచి ఎగురవేస్తూ ఉండేవారు.

ఉత్తరాయణం ప్రారంభం కావడా నికి ముందు గాలి ఎటునుండి ఎటుకి ఎంత వేగంగా వీచేదో, అదే మరి ఉత్త రాయణ ప్రారంభంనుండీ గాలి ఎంత వేగంగా ఎటునుండి ఏవైపుగా వీస్తోందో తెలుసుకునే గొప్ప శాస్త్ర పరికరం వంటిది గాలిపటం.

గొప్ప వ్యక్తి వస్తూంటే ఎదురేగి స్వాగతం చెప్పి తీసుకువచ్చినట్లు సూర్యుని రాకని ఆహ్వానిస్తూ ఆయన యెడల భక్తిప్రపత్తులతో ఆకాశంలోకి గాలిపటాలని పంపడం ఈ భావాన్నే తెలియజేస్తుంది. ❐

## బుడబుక్కలు

'అంబ పలుకు జగదంబ పలుకు-
కంచిలోని కామాక్షి పలుకు
మధురలోని మీనాక్షి పలుకు-
కాశీ విశాలాక్షి పలుకు
నా పలుకులోన పలుకు'-అంటాడు.

ఆ పార్వతీదేవి మాటా, ఆదిశక్తి మాటా, కంచి కామాక్షి మాటా, మధుర మీనాక్షి మాటా, కాశీ విశాలాక్షి మాటా... ఇలా ఇందరి మాటా. ఈ యజమానికి జాతకాన్ని చెప్తున్న నా మాటలోకి ప్రవే శించి నేను చెప్పబోయేది నిజమగుగాక! అని ప్రార్థిస్తాడనేది దీని భావం.

తన మాటని ఈ గృహస్తుడు నమ్మ బోతున్నాడు కాబట్టి తనవలన ఈ వ్యక్తికి అపకారం కలుగకుండుగాక! అని బుడబుక్కలు కోరుకోవడంలో ఎంత గొప్పదనం దాగుందో. ❐

## మనుష్యుల పండుగే

ద్విపదే శం చతుష్పదే! అంటుంది వేదం. ఏ పండుగైనా రెండు కాళ్ళున్న మనకీ, పక్షులకీ మాత్రమే కాక 4 అంతకుమించి కాళ్ళు ఉన్న అన్ని జీవ జంతువులకీ (ఆవు, ఎద్దు, కప్ప,పీత...) మేలుచేసేదే కావాలని దీనర్థం.

సంక్రాంతి రోజున పక్షులకి నవ ధాన్యాలూ,కాకులకినువ్వులతోఅన్నపు పిడచలూ, కుక్కలకి గారెలూ, ఎద్దు లకీ, ఆవులకీ మేతా... ఇలా పెట్టి భగ వంతుని సంతానమే మనమంతా అనే అభిప్రాయాన్ని తెలియజేస్తారు.






99490 22793
E-mail: sivarammurthyc@gmail.com

ఎవరు వారసుడు??? ఈ సువిశాల మహా సామ్రాజ్యాన్ని పరిపాలించబోయే వారసుడెవరు? సామ్రాట్ ఏ నిర్ణయం చేయబోతున్నాడు?

ఈ అఖండ భారతావని భవిష్యత్ గమనం ఏ దిశ వైపుకు పయనించబోతోంది? సుమారు పదహారువందల సంవత్సరాల క్రితం... రాజధాని పాటలీపుత్రంలో ఎక్కడ చూసినా ఇవే చర్చలు... గుంపులుగుంపులుగా చేరి చర్చించుకుంటున్నారు ప్రజలు.

సామ్రాట్ చంద్రగుప్తుడి రాకకు, అతడు ప్రకటించబోయే నిర్ణయం కోసం ఉత్కంఠభరితంగా ఎదురు చూస్తున్న సమస్త ప్రజానీకం. ఉన్నట్టుండి ఒక్కసారిగా అనేక వేల కంఠ స్వరాలు మిన్నుముట్టాయి.

సామ్రాట్ చంద్రగుప్తకీ జై!

చంద్రగుప్త సామ్రాట్‌కీ జై!

అప్పుడే ప్రవేశించిన సామ్రాట్‌ను స్వాగతిస్తూ అంబరాల అంచుని తాకుతున్న వేల కంఠధ్వనులు.సామ్రాట్ చంద్రగుప్తుడు తన రాజపరివారంతో ఆలయ ప్రాంగణాన్ని చేరాడు.

అది భద్రకాళీ ఆలయం - పాటలీపుత్ర నగర దేవత, సమస్త మగధ సామ్రాజ్య ఆరాధ్యదేవత.

ఆలయంలో కోలాహలం సద్దుమణగటానికి కొన్ని ఘడియల కాలాన్ని వెచ్చించవలసింది రాజభటులకు.

సామ్రాట్ చంద్రగుప్తుడికి, మహారాణి కుమారదేవీలకు స్వాగతం చెబుతూ రాజపురోహిత, మంత్రి సామంత దండనాయకులు అంతఃపుర ముఖ్యపరివారం ఎదురువెళ్ళారు.

ఆలయానికి లోపల, ఆవల విచ్చుకత్తుల పహరాలో రాజభటులు, సేనానాయకులు ఆలయ ప్రధాన పురోహితుడు ముందుకువచ్చి శిరస్సును సవినయంగా ముందుకు వంచి "సామ్రాట్! సుముహూర్తం ఆసన్నమయింది" గుర్తుచేశాడు.

ఆ మాటలకు కొన్నిక్షణాలు ఆలోచనాముద్రలో పడి ఆ తర్వాత తలెత్తి సామ్రాట్ ఆకాశంవైపుచూశాడు.

ఆకాశంలో మబ్బు అంచులను తాకుతూ అనేకవందల అడుగుల ఎత్తులో స్వేచ్ఛా విహంగంచేస్తూ పగటి చుక్కలా కదులుతున్న ఒక డేగ.

ఆ డేగను అలా చూస్తుంటే సామ్రాట్ మనసులో ఆలోచనా కెరటాలు "ఇది యుద్ధానికి, విజయానికిసంకేతం.కాని ఇపుడేమీ యుద్ధ ప్రయత్నాలులేవే! మరి ఈ సమయంలో ఈ డేగ విహంగంలో తాత్పర్యం...పరమేశ్వర అంతర్యం ఏమిటో?" సామ్రాట్ అలా ఆకాశంవైపు చూస్తుంటే అక్కడున్న వారందరూ కూడా ఆకాశం వైపు చూడడం మొదలుపెట్టారు.

'సామ్రాట్‌ను ఆకర్షించిన ఆ విషయం ఏమిటో!' ఉన్నట్టుండి ఆశ్చర్య సంఘటన జరిగింది. డేగ ఒక్క సారిగా వినువీధిలోంచి కిందకు దిగుతూ ఆ ఆలయ ప్రాంగణాన్నిచేరి అక్కడ ఉన్న ఆలయ ధ్వజస్తంభం, రాజదంపతుల చుట్టూమూడుగిరికీలు కొట్టి, చూస్తుం

డగా మళ్ళీ ఆకాశమండలంలోకి ఎగిసి మాయమయిపోయింది, చూపులకందనంత దూరంగా. ఆ దృశ్యాన్ని చూసిన వారందరూ అవాక్కయ్యారు.

అనేకమంది మనసులో రకరకాల భావాలు ద్యోతకమయ్యాయి. ఏమైతేనేం అక్కడున్న వారందరికీ శుభసూచకమని అన్పించింది.

రాజపురోహితుడు మళ్ళీ ముందుకు వచ్చి "సామ్రాట్! సుముహూర్తానికి శుభసూచకమిది. ప్రభువుల ఆజ్ఞ కోసంఎదురుచూస్తున్నాం.పూజకు వేళయింది" మరోసారి గుర్తుచేశాడు.



## ఏమో! ఏం జరుగుతుందో!?

కెరీర్‌లో పరుగులందుకున్న కీర్తి సురేష్‌ను ప్రేమ, పెళ్ళిగురించి కదిలిస్తే కబుర్లు చాలా చెప్పింది.

నుదుటిరాతబట్టే ఏదైనా అంటూ వేదాంతాన్ని వెల్లడించింది. "ప్రేమ, పెళ్ళిపట్ల నాకు విశ్వాసం ఉంది. గౌరవిస్తాను. మా అమ్మానాన్నలు ప్రేమించి పెళ్ళిచేసుకున్నారు. మా అక్కదీ ప్రేమ వివాహమే. ఏమో, ఇదే దారిలో నేనూ ప్రేమ పెళ్ళిచేసుకుంటానేమో. ప్రస్తుతానికైతే దృష్టంతా కెరీర్‌పైనే.

వృత్తితోతప్ప ఎవరితోనూ ప్రేమలో పడనేలేదు. పెళ్ళి ఆలోచన అసలే లేదు. అయినా దైవనిర్ణయం ప్రకారం జరుగుతుంది కాని మన చేతుల్లో ఏముంది" అంటూ తేల్చేసింది.



## కొత్త సీరియల్ ప్రారంభం

సామ్రాట్ తలపంకించాడు. తల తిప్పి మహారాణి కుమారదేవి వైపు చూశాడు. ఆమె కళ్ళలో కూడా అంగీకార సందేశం.

సామ్రాట్ ముందుకు అడుగులు వేశాడు. ఆయనను అనుసరిస్తూ మహారాణి సహితంగా సమస్త పరివారం.

ఉన్నట్టుండి ఆలయ సింహద్వారం వైపు అడుగులువేస్తోన్న సామ్రాట్ హఠాత్తుగా ఆగిపోయాడు. సామ్రాట్‌తో పాటుగా అందరిపాదాలు ఆగిపోయాయి! సామ్రాట్ చూపులు ఆ మూలకు ప్రసరించాయ్!

సింహద్వారానికిఆనుకుని ఒక జటాధారి ఒళ్ళంతా విభూదితోసాక్షాత్తు పిచ్చివాడి వాలకంతో ఒడలంతా కంపించిపోతూ మెలికలు తిరుగుతున్నాడు. ఒంటిమీద జానెడు గోచీ, ఒడలంతా బక్కచిక్కిపోయి మరో లోకంలో మరల్చిన చూపులతో తనలో తాను గొణుక్కుంటున్నాడు.

సామ్రాట్ భ్రుకుటి పైకి లేచింది. ఆయన కళ్ళలో చిరు ఎరుపు!

ఆ ఎరుపును చూసి పూజారి వణికిపోయాడు. "సామ్రాట్‌కు ఆగ్రహం వచ్చినట్టుంది"

ప్రభువులఆంతర్యాన్ని అర్థం చేసుకున్న మహామంత్రి ఆలయ ప్రముఖ పురోహితుడ్ని నిలదీశాడు "ఏమిటీ దృశ్యం! ఎవరీ పిచ్చివాడు"

పురోహితుడు ముందుకు వంగి సవినయంగా రెండు చేతులుజోడించి "ప్రభువులు మన్నించగలరు. అతడు కాపాలికుడు. మహాకాళి భక్తుడని ప్రతీతి. సాక్షాత్ భద్రకాళి అతని మనోమయ ప్రపంచంలో నిత్య జ్యోతిర్మయంగా వెలుగొందుతుందని ఇక్కడ వారి విశ్వాసం" అన్నాడు. సామ్రాట్ మహామంత్రివైపు చూశాడు.

మహామంత్రి : అవును ఈ వింత మనిషి వర్తమానం మాకూ చేరింది. అతడేనా ఇతడు!

పురోహితుడు: అవును మహామంత్రి!

మహామంత్రి : ఎంతకాలమయింది ఇతడొచ్చి.

పురోహితుడు : మూడు రోజులు.

మహామంత్రి నవ్వి "అదే నా ప్రశ్న? ఈ మూడు రోజుల్లోనే ఈ వింతవ్యక్తి గురించి ఇన్ని వివరాలు తెలిశాయా?" అడిగాడు.

ఈసారి రాజపురోహితుడు మైత్రేయుడు కల్పించుకున్నాడు "కాపాలికుడికి అద్భుత అలౌకిక శక్తులు ఉన్నాయని కూడా విన్నాము"

పురోహితుడు "అవును. నిన్నరాత్రి ప్రజ్వరిల్లుతున్న హోమాగ్నికుండలంలో కూర్చొని కాపాలికుడు మూడు ఘడియలు తపస్సు చేశాడు. ఈ విషయాన్ని స్వయంగా మా కళ్ళతో చూశాము మహాప్రభూ! ఈ విషయాన్ని బయటకు పొక్కనీయకుండా ఆలయం నలువైపులా ద్వారాలు మూసివేశాము"

మహామంత్రిఅడిగాడు"కారణం?"

"కాపాలికుడు అలా కోరాడు"

"ఇంకేమైనా కోరాడా?"

"అవును మహామంత్రి!"

"ఏమిటది?"

"ప్రభువుల సందర్శనాలాభిషియై వచ్చాడుట" ఈసారి అన్ని కళ్ళు సామ్రాట్‌వైపు తిరిగాయ్!

సామ్రాట్ కొంతసేపు దీర్ఘాలోచనలో మునిగిపోయి, ఆ తర్వాత ముందుకు అడుగులువేశాడు. సామ్రాట్ అంతరంగం ఎవరికీ అర్థంకాలేదు. అలాగని ఎవ్వరికీ ప్రశ్నించే సాహసం లేదు. "మహారాణి! సమయం మించి పోతున్నట్టుంది"

"అవును ప్రభూ!" కుమారదేవి సమాధానం "మరికొద్దిసేపటిలో అగ్ని నక్షత్రం ప్రవేశిస్తుంది" సామ్రాట్ వడివడిగా గర్భగుడిలోకి అడుగులు వేశాడు. ఉన్నట్టుండి కాపాలికుడు గుమ్మానికి అడ్డంగా నిల్చున్నాడు.

"చంద్రగుప్తా! ఇది సమయంకాదు" అతడి గొంతు సముద్రం గర్జిస్తున్నట్టుగా ఉంది. ఆ మాటలకు అక్కడున్న వారందరూ అప్రతిభులయ్యారు. సామ్రాట్‌ను ఏకవచన ప్రయోగం చేయటమే కాకుండా, ఆయన దానిని అడ్డుకోవడం - అక్కడున్న వారందరికి నెత్తిమీద పిడుగుపడ్డట్టుగా అయింది. 'సామ్రాట్ ఏం చేయబోతున్నాడు?'

మహామంత్రి "కాపాలికా! ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసా! తల ఎగిరిపోగలదు"


ఆ మాటలకు కాపాలికుడు పిచ్చివాడిలా విరగబడి వికటాట్టహాసం చేశాడు."అలాగా!" హఠాత్తుగా కాపాలికుడు గుడిలోకి పరుగెత్తి భద్రకాళిఉన్న గర్భగుడితలుపులు మూసివేశాడు.

కాపాలికుడి చర్యకు అందరికి మతిపోయినట్లయింది. సామ్రాట్ కళ్ళలో చిమ్మిన అగ్గిరవ్వలు. పురోహితుడ్ని కాల్చివేసే కళ్ళతో చూశాడు.

ప్రధాన పురోహితుడికి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నట్టయింది.

మహామంత్రి "అలా చూస్తారేం! వెళ్ళి ఆ తలుపులు తెరచి కాపాలికుడ్ని బయటకు ఈడ్వండి" రౌద్రంగా అన్నాడు. ఆలయ పురోహితులందరూ మూకుమ్మడిగా గర్భగుడి వైపు పరిగెత్తారు. ఆశ్చర్యంగా ఆ తలుపులు లోపల గడియపెట్టిలేవు.

గట్లు తెంచుకున్న ప్రవాహంలా తలుపులు భళ్ళుమని తెరచుకుని మూకుమ్మడిగా గర్భగుడిలోకి చొచ్చుకొనిపోయారు. ఎంత వేగంతోవెళ్ళారో



**పార్టీ ఏదైనా ప్రభుత్వం అందరిది... వివక్షకు చోటివ్వకుండా అర్హులందరికీ సమన్యాయం చేస్తాం.**

-చంద్రబాబునాయుడు, సి.ఎమ్., ఎ.పి.

అంతవేగంతో అందరూ బయటకు వచ్చారు మరికొద్ది క్షణాల్లో! అందరి మొహాల్లో భయంతో కూడిన సంభ్రమాశ్చర్యాలు! "మహాప్రభూ! లోపల కాపాలికుడు లేడు"

ఈసారి సామ్రాట్ కళ్ళలో అంతులేని ఆశ్చర్యం!నమ్మలేనట్లుగా మహామంత్రివైపుచూశాడు.

ఈసారి మహామంత్రి, రాజపురోహితుడు మైత్రేయుడు వడివడిగా అడుగులు వేసుకుంటూ వెళ్ళి ఆలయ పురోహితుల్ని ప్రక్కకు నెట్టి గర్భగుడిలోకి ప్రవేశించారు.లోపల ఎంత గాలించినా కాపాలికుడు జాడేలేదు.

"పురోహితులు చెప్పింది సత్యమే! కాపాలికుడు అదృశ్యమయ్యాడు! ఎలా!" రాజపురోహితుడికి, మహామంత్రులకు చూస్తున్నది కలో, నిజమో

> ప్రతి నగరానికి జనాభాని ఏదో ఒక సంఖ్యదగ్గర పరిమితం చెయ్యాల్సిన అవసరముంది.
> -హేమమాలిని, నటి, బిజెపి ఎమ్.పి.

అర్థంకావటం లేదు. గర్భగుడికి ఉన్నది ఒకే ఒక్కద్వారం.

అందరూ చూస్తుండగా ఈ ద్వారం లోంచి గర్భగుడిలోకి వెళ్ళిన కాపాలికుడు, మరే దారీలేని గర్భగుడిలోంచి కాపాలికుడు ఎక్కడకు తప్పించుకున్నాడు?

ఎలా మాయమయ్యాడు? అందరికీ అంతుపట్టని ప్రశ్న! సామ్రాట్, మహారాణిలిరువురు ఒకరివైపు ఒకరు చూసుకున్నారు భావగర్భితంగా.

నిరుత్తరులయ్యి నించున్న పురోహితులు. రాజపురోహితుడు, మహామంత్రుల్ని చూసి సామ్రాట్ మరోసారి ఆలోచించాడు మరింత నింపాదిగా.

ఆలయ పురోహితుడు మాత్రం మనసులో కాపాలికుడికి ధన్యవాదాలు చెప్పుకున్నాడు "కాపాలికా! నీ అద్భుతానికి రాజు నిరుత్తరుడయ్యాడు. మా అందరి ప్రాణాల్ని కాపాడావు!"

సామ్రాట్ కళ్ళు ఈసారి నిశ్చలమయ్యాయి. "మహారాణీ! పూజకు వేళ ఆసన్నమయింది"

ఆ మాటలకు అక్కడున్న వారందరూ మొహాలు చూసుకున్నారు.

"మహామంత్రి! ఇక మీరందరూ నిష్క్రమించవచ్చు. లోపల గర్భగుడిలో

**కొత్త సీరియల్ ప్రారంభం**

భద్రకాళికి ఏకాంత సేవ చేయాలని మా సంకల్పం"

మహామంత్రి తడబాటుతో "ప్రభూ! లోపల కాపాలికుడు..." మాటలు రాలేదు ఆపైన.

చంద్రగుప్తుడు రాజఖడ్గం ఒరమీద చేయిపెట్టి "భయంలేదు మీరు వెళ్ళవచ్చు" అన్నాడు. అయినా ఎవ్వరూ కదలలేదు. ఈసారి సామ్రాట్ గంభీరంగా "మీ ప్రభువు పిరికివాడనా?"

ఈ మాటలకు ఈసారి అందరూ



మౌనంగా నిష్క్రమించవలసినఅగత్యం ఏర్పడింది. బయట ఆలయం తలుపులు మూసివేయబడ్డాయి.

ఈసారి గుడిలో రాజదంపతులు ఇద్దరే మిగిలిపోయారు.

మహారాణికుమారదేవిలో సంచలనం బహిర్గతమయింది. "మహాప్రభూ! లోపల కాపాలికుడు"

సామ్రాట్ నవ్వి "హాని చేయడు మహారాణీ! అతడికా ఉద్దేశ్యం ఉన్నట్టు తోచడం లేదు"

"మరి"

"ఏదోప్రయోజనాన్ని ఆశించి ఉండవచ్చు!"

"అయితే ప్రభువుల ఆగ్రహంలో ఆంతర్యం"

"కాపాలికుడి అలౌకిక శక్తులగురించి నేనూవిన్నాను మహారాణీ! అది నిజమైందని తేటతెల్లమయింది. నా ఆగ్రహం నుంచి కాపాలికుడు ఎలా సంరక్షించుకుంటాడో తెలుసుకోవాలన్పించింది. అదే నా ఆగ్రహంలోని ఆంతర్యం" మహారాణి బరువుతీరినట్టుగా నవ్వింది.

"మరి ఏమయినట్టు? ఎలా అదృశ్యమయినట్టు?"

"మరీ తర్కించవద్దు మహారాణీ! అవసరమయితే అతడే దర్శనమిస్తాడు.

ఆలస్యంచేస్తే సుముహూర్తం దాటిపో గలదు" కుమారదేవి రాజువైపు చూసి తలపంకించింది.

సమ్మతిగా చంద్రగుప్తుడు తన రాజ ఖడ్గాన్ని తీసి గర్భగుడిలోకి వెళ్ళి భద్ర కాళి పాదాలముందు పెట్టాడు. సామ్రాట్‌ను అనుసరిస్తూ మహారాణి.

చంద్రగుప్తుడు తలవంచి నమస్కరిస్తూ "మహామాయీ మహాశక్తీ! ఈ సంక్లిష్ట సమయంలో ఏం నిర్ణయించాలో పాలుపోవటం లేదు. కర్తవ్యాన్ని విస్తరించు కుంటున్నాయ్! విదేశీయులైన హూణ యవన శక్తుల్ని దేశంనుంచి తరిమివేసే ప్రయత్నాలు సాఫల్యదశలో పయనిస్తున్నాయ్! కాని తనలో ఇంకా తీరని కోరికలు. ఇంకా రాజ్యవిస్తరణ ఆకాంక్ష.

ధర్మ సామ్రాజ్య ప్రతిష్ట అంతేకాదు భారతదేశంలో ఇంతకుమున్నెన్నడూ చరిత్ర దాఖలాపరచని అద్వితీయ ప్రాభవవైభవాల్ని తన పాలనలో సాధించాలని పరితపించిపోయాడు.

వైభవ గుప్తసామ్రాజ్యవారసులు. ఇందులోఎవరునిజమైనఅర్హులు?

సామ్రాట్ ఇరువురు తనయులు గురించి బేరీజువేయడం మొదలుపెట్టాడు. కచుడు పలు యుద్ధాల్లో ఆరితేరి కాకలు తీరిన సుక్షత్రియవీరుడు. తీరని రాజ్యవిస్తరణ ఆకాంక్ష ఉన్నవాడు.


అంతేకాదు వజ్రసమానమైనకఠిన హృదయం కలవాడు. దండనీతిని నిర్దాక్షిణ్యంగా అమలుపరచగల రాజార్హత

# కొత్త సీరియల్ ప్రారంభం

చంద్రగుప్తుడు సముద్రగుప్తుడ్ని ఎంతగానో ప్రేమిస్తాడు. తల్లిదండ్రుల ప్రేమలకు ఒక్కోసారి కారణాలు ఉండవు. పైగా ప్రేమ గుడ్డిది.

అలాగే సామ్రాట్‌కు కనిష్టుడైన సముద్రగుప్తుడంటే వల్లమాలిన ప్రేమ. అంతేకాదు జేష్టుడైన కచగుప్తుడు రాజు అయితే అతడి పాలనా విధానంపై

# చిలిపి



కాళ్ళు కడిగి కన్యాదానం చేస్తారు అంటారు. మరి చేతులు కడిగి ఏం చేస్తారండి?
వాగ్దానం.

కాలేజీల్లో చదివే అమ్మాయిలు పుస్తకాలను గుండెలమీదే పెట్టుకొంటారెందుకు?
ఆ పుస్తకాలమధ్య భద్రంగా దాచుకున్న తమహృదయాన్ని ఏకొంటె కోణంగీ దోచుకోకుండాఉండేందుకు.

మొక్కై వంగనిది మానై వంగునా?
వంగదు, విరుగుతుంది.

నగరాల్లో గాంధీ విగ్రహాలు ఎందుకు?
గాంధీనగర్, గాంధీ రోడ్, గాంధీ పార్క్ అని పేర్లు పెట్టుకోవడానికి.

మాతృభాష, మాతృభాష అంటారేగాని పితృభాష అని అనరెందుచేత?
సాధారణంగా తండ్రికి మాట్లాడే అవకాశం లభించదు కాబట్టి.

ఈ సిన్మాలో హీరోయిన్ ఆత్మహత్య చేసుకుంటుందని అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలిగావ్?
మ్యాట్నీలో కూడా అలాగే చేసిందికనక!

మనిషి ఇంతవరకూ కనుక్కోలేనిది?
ఆడవాళ్ళ మనసు.

బోధించు తల్లీ!" తలుపులు మూసిన ఆ మహాదేవి గర్భగుడి ఆలయంలో కాళికాదేవికి అభిముఖంగా కూర్చొని శిరస్సువంచింది. మరోసారి అభివాదనం చేశారు రాజదంపతులు.

ఆ తర్వాత కొద్దిసేపటిలో సామ్రాట్‌కు ఎడమవైపు కూర్చొన్న మహారాణికుమారదేవి తమకు తెలియకుండానే ధ్యానముద్రలో జారిపోయారు. అర్ధనిమిలితమయిన ఆమె కళ్ళు. సామ్రాట్‌కు ఎంత ప్రయత్నించినా ఏకాగ్రత కుదరటం లేదు.

మరోసారి కళ్ళు మూసుకున్నాడు సామ్రాట్. ఆయన మనోపథంలో ఆసేతు హిమాచల అఖండ భారత ఖండం మెరిసింది.

"ఇన్ని సంవత్సరాలు ధర్మపరిరక్షణతోనే ఈ సామ్రాజ్యాన్ని విస్తరింపజేశాడతడు. ఇప్పుడిప్పుడే దేశంలో సుస్థిరత, శాంతిభద్రతలు

తన కోరికలు తీరకుండానే వయసు పొద్దుమళ్ళిపోయింది. తన ఇద్దరి కొడుకుల్లో ఒకరికి పట్టంకట్టవలసిన సమయం ఆసన్నమయింది.

తనలో మిగిలిపోయిన ఈ ధర్మ సంకల్పాలను సాధించగల అర్హత ఏ పుత్రుడికి ఉంది?" సామ్రాట్ చంద్రగుప్తుడికి ఈ ప్రశ్న ఇటీవలి కాలంలో వేధించడం మొదలుపెట్టింది.

పెద్దవాడు కచగుప్తుడు.

చిన్నవాడు సముద్రగుప్తుడు.



చలి దేశమైన అమెరికాకు భూతాపం మంచిచేస్తుంది. మిగిలిన దేశాలు చలిగాలులుఎదుర్కోటానికి వేలకోట్లు ఖర్చు చేస్తున్నాయి.

-డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు

ఉన్న రాకుమారుడు.

మరి సముద్రగుప్తుడో! అద్వితీయ సౌందర్యుడు. నిరంతరమూ ఆనందమయ ప్రపంచాన్ని అభిలషించే సుకుమార హృదయుడు. రాజ్యపాలన, దండనీతి, యుద్ధాలు అంటే ఏవగింపు ఉన్నవాడు.అనుక్షణం సాహిత్య సంగీత ప్రపంచంలో విహరిస్తూ వీణాగానాన్ని ఆలపిస్తూ సుందరాంగులమధ్య శృంగార సామ్రాజ్యాన్ని ఏలే యువరాజు.

నిజాన్ని నిర్ణయించడానికి సమస్య లేదని అన్పించవచ్చు గాని, లోతైన సామ్రాట్‌అంతరంగంలో ఏదోకల్లోలం, సామ్రాట్‌కు సందేహాలు. తీరని రాజ్య విస్తరణ ఆకాంక్షతో అనునిత్యమూ ఊగిపోయే కచగుప్తుడు హయాంలో రక్తాలు ఏరులై పారవుకదా! మళ్ళీ అశోకుడిచరిత్ర పునరావృతం కాదుకదా!

సామ్రాట్‌లో అంతుచిక్కని ఆలోచనలు - తనకు రాజ్యాన్ని విస్తరింపచేయాలనికోరికఉన్నా దానివెనుకవున్న మూల కారణం ధర్మానుష్టానమే! విదేశీయుల్ని ఈ దేశం నుంచి తరిమివేయాలి.

ఈ దేశంలో గాలి పీలుస్తూ, ఈ నేలలో పండిన పంటను తింటూ ఈదేశ వినాశనాన్ని కోరే క్షుద్రులైన ఈ విదేశీయుల్ని అణగదొక్కాలి.

ఈ క్షుద్రులలో పారే రక్తం దారి దోపిడీలు చేసుకునే బందిపోట్ల రక్తం. మానవత్వం కాకుండా అమాయక ప్రజానీకాన్ని మారణహోమం చేస్తున్న ఈ నరరూప రాక్షసుల్ని ఈ దేశం నుంచి తరిమివేయాలి.

**ఇంకా ఉంది**

పర్సనల్ ఎజెండా

# ఇహానా థిల్లాన్

పంజాబీ చిత్రసీమలో నాలుగు సినిమాలు చేశాక ఇహానా థిల్లాన్ బాలీవుడ్‌లోకి ప్రవేశించింది. 'హేట్ స్టోరి 4' బోల్డ్ చిత్రం అయినప్పటికీ తన ప్రతిభను చూపగలనన్న విశ్వాసం ఆమెకు ఏర్పడిందని చెప్తుంది. తన అంచనాలు, పనితీరుల గురించి ఎంతో సంతోషం వివరించింది.

► ***'హేట్ స్టోరి'పై తొలి అంచనాలు :*** తొలి బాలీవుడ్ ఛాన్స్ బోల్డ్ చిత్రం తీసుకున్నానని చాలామంది అడిగారు. నాకైతే ఇదంతా పర్‌ఫార్మెన్స్

► ***ఆఫర్ రాగానే :*** నో చెప్పాను. మొదటిసారే ఇటువంటి బోల్డ్ సినిమా చేస్తే, ఎంచుకున్న సినిమా ఆధారంగా ప్రజలు జడ్జి చేస్తారు.కాని, కథంతా పూర్తిగా విన్నాక బాగా నచ్చింది, మనస్సు మార్చుకున్నాను

► ***సినిమాలో నా పాత్ర :*** కార్పోరేట్ గాళ్. పాత్రలో చాలా విభిన్నతలున్నాయి కాబట్టి, నటనా ప్రతిభను చూపగల అవకాశం ఎంతైనా వుంది. అది కాకుండా ఈ చిత్రం వాస్తవిక సంఘటనల ఆధారంగలది

► ***బాలీవుడ్, పంజాబీ పరిశ్రమల నడుమ వ్యత్యాసం :*** పంజాబీలో నాలుగు సినిమాలు చేశా. బాలీవుడ్ స్థాయికి ఎదగకపోయినప్పటికీ మంచి వృత్తి. రెండింటి నడుమ ఎక్కువ వ్యత్యాసం కనిపించ లేదు. పంజాబీ పరిశ్రమలో సైతం ప్రొఫెషనల్‌గా వుంటారు. బడ్జెట్ కొంచెం ఎక్కువ

► ***ఏదైనా క్లాసిక్ రీమేక్‌చేస్తే :*** సంజయ్ లీలా భన్సాలీ వీరాభిమానిని. 'దేవదాస్' నా ఆల్‌టైమ్ ఫేవరెట్.దీనిని కనుక రీమేక్‌చేస్తే పనిచేయాలని వుంది

► ***కలిసి పనిచేయాలనుకునేవారు :*** సంజయ్ లీలా భన్సాలీతో పనిచేయాలన్నది నా కల. నటుల విషయానికి వస్తే ఏ ఒక్కరో ఫేవరెట్ అని చెప్పలేను.

అమితాబ్ బచ్చన్, ఇర్ఫాన్‌ఖాన్‌లంటే చాలా అభిమానం. నేను పరిశ్రమకు కొత్త.

ఇక్కడ ప్రతి ఒక్కరూ గొప్పవారే. వారిలో ఎవరితో చాన్స్ వచ్చినా ఎంతగానో థ్రిల్లవుతాను

► ***ఖాళీ సమయాల్లో :*** ప్రయాణాలు చెయ్యడం ఇష్టం. నేను ఫ్యామిలీ పర్సన్‌ను. ఖాళీ దొరికితే కుటుంబసభ్యులతో గడపడాన్ని ఇష్టపడతాను.

వారితో వెకేషన్‌కు వెళ్తా. ఇంట్లో వుంటే ఏమీ చెయ్యను.తినడం,కుటుంబంతో సరదాగా గడపడం-అంతే. అలా ప్రయాణాల్లో ఏదైనా చదువుకోవడం కూడా చాలా ఇష్టం

► ***నటిని కాకపోయి వుంటే:*** ఏమో ఇంకో ఆలోచన లేదు. నేను చేసే పని నాకు నచ్చుతున్నది.

ఒకవేళ నటిని కాకపోయి వుంటే ఇంటీరియర్ డిజైనర్‌ని అయ్యేదాన్నేమో



Courtesy : YOU & I

► ***నటన ఎలా ఆరంభించానంటే :*** అలా అనుకోకుండా జరిగిపోయింది. చిన్నతనంనుంచి నటీనటుల్ని అనుకరిస్తూండేదాన్ని. నా చిన్నతనంలో మాధురీదీక్షిత్ అంటే చాలా చాలా ఇష్టం

తననెప్పుడూ అనుకరించేదాన్ని. కాని, ఇదే కెరీర్ ఎంచుకోగలనని అనుకోలేదు. కాలేజీలో ఉన్నప్పుడు చాలామంది మోడలింగ్ చెయ్యమనేవారు. ఎత్తుగా, తెల్లగా వుండేదాన్ని. అలా మోడలింగ్ మొదలు పెట్టాను. అటునుంచీ నటన

► ***నా తత్వం :*** పార్టీ పర్సన్‌ను కాదు. ఎక్కువమంది జనం వుండేచోటకు వెళ్ళను

► ***సౌకర్యంగా ఉండే దుస్తులు :*** జీన్స్, టీ-షర్ట్స్. వస్త్రధారణలో సౌకర్యానికే ప్రాధాన్యం ఇస్తుంటా

► ***నా వ్యక్తిగత స్టయిల్ :*** నాకేది సూటయితే అది ధరిస్తాను. ఫ్యాషన్‌ను అనుసరించను.

శరీరాకృతికి అనువైనవి ధరిస్తే, అదే ఫ్యాషన్ అవుతుందని భావిస్తాను

► ***తదుపరి చిత్రాలు :*** ఈ సంవత్సరం మార్చి నాలుగున 'హేట్ స్టోరీ' విడుదలవుతుంది. 'నాస్తికొ'లో ఓ పాట చేస్తున్నాను. అది మేలో విడుదలవుతుంది. ఒక పంజాబీ ప్రాజెక్టుచేస్తున్నా, మరొకటి త్వరలోనే మొదలవుతుంది

# అనిల్





# Philippines

Did you know? A Spanish explorer named the Philippines after King Philip II of Spain.



tarsier



When it doesn't rain for a long time, the Chocolate Hills turn brown, like chocolate. Shy little creatures called tarsiers live here. Aren't the tarsier's eyes huge? A tarsier's eye is bigger than its brain!

Chocolate Hills



rice terraces

These rice terraces were built 2000 years ago by tribes people. People call them "stairs to heaven" because they look like gaint steps!



halo halo

Halo halo has jackfruit, coconut, beans, yam, custard, coconut milk and crushed ice in it, with ice-cream on top. It's a great dessert to have on a hot day!



Moriones Festival

Most Filipinos are Christians. During the Moriones Festival, people wear masks and pretend to be Roman soldiers. They search for Longinus, who was cured of blindness when Christ's blood fell on his eye.



lanzones

Lanzones are sweet, small, brown fruit. You can use the fruit peel to chase mosquitoes away!

## చిన్నితల్లికి పెద్దబుర్ర



రెండో తరగతి చదివే ఏడేళ్ళ మున్నంగి హాసిని బుర్రనిండా అంకెల లెక్కలు పాదరసంలా కదిలిపోతుంటాయి. ఇక, నోరు విప్పితే విజ్ఞానగని. జ్ఞాపకశక్తిలో జ్ఞానజ్యోతి. మూడో ఏట నుంచి వీటి తాలూకూ ఛాయలు ఈ పిల్లలో ప్రస్ఫుటంగా కనపడ్డాయి. ప్రతిదీ అభ్యసించాలని తపన.

అమ్మాయిలో జనరల్ నాలెడ్జ్‌ని పెంచడానికి అమ్మ జ్యోతి శిక్షణ ఇస్తే, నాన్న ఉమాశంకర్ ఇరవై సంవత్సరాల క్యాలెండర్, జ్ఞాపకశక్తి, మ్యాజిక్ స్క్వేర్ లలో తర్ఫీదు ఇచ్చారు. అంతే-హాసిని పరుగులెత్తింది.

ప్రపంచంలోని అన్ని దేశాలపేర్లు, వాటి రాజధానులు, రాష్ట్రాలు- రాజధానుల పేర్లను ఎక్కడ ఎప్పుడు అడిగినా తడుముకోకుండా సమాధానాలు చెప్పేస్తుంది. ఇక, గణితంలో ఆమె చూపే ప్రతిభ అబ్బురపరుస్తుంది.

అడ్డగడులు, నిలువుగడులు ఎన్ని ఉన్నా అన్నింటినీ అన్నివైపులా లెక్కకట్టి ఎటు కూడినా ఒకే నెంబరు వచ్చేలా మ్యాజిక్ స్క్వేర్‌ను సెకన్లలో సునాయాసంగా చెప్పేస్తుంది.

2001 నుంచి 2020 దాకా ఏ తేదీ అడిగినా లెక్కలు కట్టేసి ఏ వారమో చెప్పేయగలదు. దాదాపు 65 వస్తువుల పేర్లు చెప్తే, గుర్తుంచుకుని మళ్ళీ అదే క్రమంలో అప్పచెప్పేస్తుంది. పీరియాడికల్ టేబుల్‌లో 118 మూలకాలను, వాటి సూత్రాలను తడుముకోకుండా చెప్పేయగలదు. భారత రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు, గవర్నర్లు, జిల్లాలు, జిల్లాకేంద్రాలు, మంత్రుల పేర్లు - ఒకటేమిటి అన్నీ చక్కగా గుర్తుపెట్టుకుని చెప్పేసే ఈ గడుగ్గాయి విజయవాడ నగరంలోని ఐకాన్ పబ్లిక్ స్కూల్‌లో రెండో తరగతి చదువుతున్నది.

తండ్రి విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్. అమ్మ హోమ్ మేకర్. అన్న మురళీధర్ ఏడో తరగతి.

ఇంత చిన్న వయసులోనే ఇంతటి అసమాన ప్రతిభ చూపుతున్న హాసిని మరింతగా ఎదిగి ఉన్నతశిఖరాలు అందుకోగలదని ఆశిద్దాం. ✤



This is the world's only bamboo organ. 1000 bamboos were used to make it!

**bamboo organ**



**Jose Rizal**

Jose Rizal was a talented doctor, scientist, architect, poet and artist. He is the national hero because he always spoke out against injustice.

**Gabriela Silang**




When Gabriela Silang's husband was killed in fierce fighting, she took over his horse and continued leading his soldiers in the revolution. What a brave woman!

A bahay kubo is a traditional Filipno house made from coconut leaves, nipah leaves and bamboo. Do you see the star-shaped parol lanterns? At Christmas, people make parols to decorate their houses.


Marshall Cavendish Education






In the Philippines, there is singing and dancing at every celebration. Watch the couple performing the tinikling bamboo dance. You have to be fast, so that your feet don't get caught between the bamboo poles!

# అసూయ మంచిదే! కానీ



**భా**ర్యాభర్తల మధ్య ఎడం పెంచటంలో ముఖ్యమయిన పాత్రపోషించేది అసూయ. అయితే ఆ విషయం దంపతులు అంగీకరించరు. భాగస్వామ్యులు ప్రదర్శిస్తుండే కోపం, భయం, ఆదుర్దా, చిరాకు, అభద్రతాభావాలన్నీ ఆ అసూయలో నుండి పుట్టుకువచ్చేవే. తమ జీవితంలో ఏదో తీరని లోపం వుందన్న భావన అసూయతో కలిగేవే.

అసూయ అనేది అందరిలో ఒకేస్థాయిలో ఉండదు. దాని తీవ్రత కూడా ఒక్కొక్కరిలో ఒకలా వుంటుంది. ఏ అంశంమీద అసూయ మొదలవుతుందనేది ఆ దంపతులకు ఉన్న నమ్మకాలు, వారి జీవితంలోని అనుభవాలు ఆధారంగా మారుతుంటాయి.

కుటుంబ వాతావరణం, దంపతులు ఇద్దరు పెరిగిన విభిన్న వాతావరణముల ప్రభావం కూడా ప్రభావం చూపుతాయి. అసూయమీద ప్రపంచవ్యాప్తంగా జరిగిన పరిశోధనల్లో అసూయకు మూలం వంశపారంపర్యంగా రావటం కూడా ఒకటి అని తేలింది.

సామాజిక, కుటుంబ వాతావరణ పరిణామంలో కూడా అసూయ అనేది రూపుదిద్దుకుంది. కొంతమేర అసూయ అవసరమే. అసూయ నుండి పోటీతత్వం వస్తుంది. మంచికి ఎంతగా ఉపయోగపడుతుందో అసూయ అంతగా ప్రమాదం సృష్టించగలదు.

ప్రేమవంటిదే అసూయ కూడా అనేవారున్నారు. అవతలివారిమీదున్న తీవ్ర ఇష్టత, మరెవరన్నా తన మనసు పడినవారిని తన్నుకుపోతారేమోనన్న భయం అసూయగా బయటపడుతుంది.

భార్యాభర్తల మధ్య ఒక మోస్తరు అసూయ అవసరమే. ఒకరు అసూయ పడుతూవుంటే రెండవవారు తమ ప్రాముఖ్యతను గుర్తిస్తున్నారనుకుంటారు.

ఆమె ఇతరులతో మాట్లాడుతున్నా, అతను మరెవరితో చనువుగా వ్యవహరిస్తున్నా గొడవ పడటం అనేది తన వారికి మరెవరో దగ్గర అవుతున్నారన్న అసూయ నుండి కోపం వస్తుంది.

ఒక స్థాయివరకు అసూయ సమర్థించదగినదే. అసూయకు హేతువు అవసరం. హేతువుదాటి అసూయను పెంచుకుంటే అదోరకమయిన మానసిక ఇబ్బందిగా మారుతుంది.

ఆ అసూయ నుండి ఇతర వ్యతిరేక ప్రభావాలు వాటంతట అవే వస్తాయి. అసూయ నుండి అనుమానం. అనుమానంతో అవతలివారిని దెబ్బతీయాలన్న కసి... అది భౌతిక దాడికి దిగి గాయపరచటం... ఫలితంగా నేరానికి దారితీయటం జరుగుతుంది.

దాంపత్యంలో ఎటువంటి ఒడుదుడుకుల్లేకుండా, ఘర్షణ వాతావరణం ఏర్పడకుండా దాంపత్యం సాగాలంటే అసూయను అదుపులో వుంచాలి. అసూయను అదుపులో వుంచుకోవటానికి ముందుగా అసూయ వెనకున్న కారణాలను అర్థంచేసుకోవాలి.



Courtesy : BETTER HOMES & GARDENS

## అసలు విషయం వదిలి

అసూయ అనేది మనిషి ఎదుర్కొంటున్న ఒత్తిడి నుండి వస్తుందంటారు. వృత్తిపరంగా ఒత్తిడి పెరిగితే ఆ ఒత్తిడిని తట్టుకోలేక, ఆ ఒత్తిడి ప్రభావం అసూయ రూపంలో బయటపడవచ్చు.

అసలు విషయం వదిలి కొసరు విషయాలలో గిల్లిగజ్జాలు పెట్టుకునే ఈతరం దంపతుల అసలు విషయం ఆ ఒత్తిడే. ఒత్తిడి ఎదుర్కొంటున్నవారిలో విచక్షణ తగ్గుతుంది.

భాగస్వామిలోని మంచి వదిలి చెడుమాత్రమే చూస్తూవుంటారు. చెడు అనిపించిన ఆ అంశంమీద అనవసరపు మాటలను పెంచుతారు.

భాగస్వామి సాధించిన విజయాలను తక్కువచేసి మాట్లాడగలరు. ప్రోత్సాహకరమయిన మాటలు నోటినుంచి వెలువడవు. భాగస్వామి వివరంగా చెప్పే ప్రయత్నం చేసినా దానిని అంగీకరించరు.

పెత్తనం సాధించాలన్నా, పైచేయి అనిపించుకోవాలన్నా అసూయను ప్రదర్శించటమే సరైన మార్గమనే భావన స్థిరపరచుకుని జీవితం క్రమంగా నరకంగా మార్చుకుంటారు. ఏదోక సందర్భంలో ఏదోక అంశం మీద కొద్దిగా అసూయ కలగటం చాలా సహజం. దానిని ఎవరైనా కూడా భరించగలరు.


కాని అసూయ జబ్బులాగా మారి, వదలక వేధిస్తుంటే అది దాంపత్యాన్ని దెబ్బతీస్తుంది. ఏ విషయమైనా, ఎవరైనా ఎలా తీసుకుంటారనేది చాలా కీలకంగా మారుతుంది. తమ బలహీనతను అవతలివారి లోపంగా పరిగణించటం మొదలుపెట్టకూడదు.

పరిస్థితి అదుపు తప్పి అసూయ అంశం తీవ్ర స్థాయికి చేరకముందే, దానిని గురించి దంపతులిరువురు కలిసి నిజాయితీగా చర్చించుకోవటం అవసరం. ఏ సందర్భాలలో అసూయ కలుగుతున్నది చెప్పటంలో ఏమాత్రం తప్పులేదు.

మీ ప్రవర్తనను సమర్థించుకుని, అసూయలోనే వుంటానని రెచ్చగొట్టే మాటలు మాట్లాడకూడదు. ఎదుటివారి వాదనకు, అభిప్రాయాన్ని వివరంగా విశ్లేషించుకుంటే అసూయవలన వచ్చే ఇబ్బందుల నుండి బయటపడగలుగుతారు.

భార్యాభర్తల మధ్య విశ్వాసం వుండాలి.ఆ విశ్వాసం సడలని వాగ్దానం ఒకరికొకరు చేసుకోవటం ఎప్పటికప్పుడు అవసరం. నీమీద నాకు పూర్తి నమ్మకమున్నది కలిగించాలి. భాగస్వామికి స్వేచ్ఛనివ్వాలి.

ప్రతి క్షణం వెంటాడినట్టుగానూ వుండకూడదు. ఒకరి వ్యక్తిత్వాన్ని మరొకరు గౌరవించుకుంటూ, స్వతంత్రంగా వ్యవహరించగలిగిన స్వేచ్ఛను ఇస్తేనే ఆ దాంపత్యంలో ఎడబాట్లు రావు.



## చెప్పలేని పరిస్థితులవల్ల

ప్రతిక్షణం ఒక కన్నేసి వుంచటం లేదా అనుమానపు ప్రశ్నలు వెయ్యటం భాగస్వాముల్లో ఏ ఒక్కరు చేసినా ఇబ్బందే.

దాంపత్యంలో కూడా కొన్ని చెప్పుకోలేని రహస్యాలు ఉంటాయన్న విషయం ఇద్దరు అంగీకరించాలి. అస్సలు చెప్పకూడదని కాదు. కాని ఆ సమయంలో చెప్పలేని పరిస్థితులవలన చెప్పలేకపోవటం జరుగుతుంది. అటువంటి పరిస్థితిని అర్థంచేసుకోవాలేకాని అనుమానించి అసూయ పెంచుకోకూడదు.

భాగస్వామి భావాలకు, వ్యక్తిగత స్వతంత్రానికి విలువ ఇవ్వటం అవసరం. అసూయ అనేది స్థాయిని దాటితే ప్రవర్తనలో మార్పు వస్తుంది. తాము భాగస్వాములన్న విషయం మరిచిపోయి ఒకరిమీద మరొకరి నిఘా మొదలవుతుంది.

అవతలివారి ఫోన్‌కాల్స్, మెసేజ్‌లు చెక్ చేయటం, తెలియకుండా వెంట నడిచి ఎక్కడికెళ్ళింది ఆరాతీయటంవంటి లక్షణాలొస్తాయి.

ప్రతి చిన్నదానిని అనుమానించి అలిగి సాధించాలనుకోవటం ద్వారా తమ ప్రవర్తనను తామే మార్చుకున్నవారవుతారు.

ఈ దశకు చేరినతరువాత భాగస్వామిని భూతద్దంలో చూడటం మొదలవుతుంది. ప్రతి తప్పూ పెద్దదిగా వుంటుంది.

ప్రతి మాట వ్యతిరేకపు మాటగానే అనిపిస్తుంది. వారి భావాలను, ఆలోచనలను, చేతలను అన్నింటిని పూర్తిగా వ్యతిరేకంగా అర్థం చేసుకుంటారు. తనను మోసం చేస్తున్నారనే అనుమానపు పెనుభూతం ఆవరిస్తుంది. అనుమానం తెచ్చే వ్యతిరేకభావాల్లో ఆదుర్దా, కంగారు, చిరాకు, ఏడుపు, జీవితాన్ని ఆనందించలేని పరిస్థితివంటివి వుంటాయి. అసూయ అనేది తారాస్థాయికి చేరినపుడు వ్యక్తిగత జీవితం ఆనందించటం ఆగిపోతుంది.

ప్రతిరోజా కయ్యానికి కాలు దువ్వుతారు. ఏవేవో ఆలోచనలు మొదలవుతాయి. వ్యతిరేక ఊహలతో మనసు నిండిపోతుంది. ఇటువంటి పరిస్థితి వచ్చిన మగవారి మనసు మత్తుపానీయాలవైపు పోతుంది.ఆడవారిలో చుట్టూ వున్న పరిసరాలు మరచి గొంతుపెంచి మాట్లాడి, సంసారాన్ని రట్టుచేయటం వస్తుంది.

## స్వయం సమీక్ష అవసరం

ఇటువంటి పరిస్థితుల్లో వున్న దంపతుల మధ్యకు మూడో వ్యక్తి వచ్చి పరిష్కారం చూపటం చాలా కష్టమైన విషయం. కాని స్వయం సమీక్ష అవసరం.

దంపతులిద్దరు తమ తమ ప్రవర్తనను సమీక్షించుకోవాలి. ఎవరిది తప్పు అనేది తెలుసుకునేందుకు ఆత్మీయులలో ఎవరో ఒకరిని ఎంపికచేసుకోండి.

మీ బలహీన స్థితిని తమకు అనుకూలంగా మలచుకునే స్నేహితులు, బంధువులకు దూరంగా వుండండి. మీ దాంపత్య సమస్యను వారికి వివరించవద్దు.

సమస్యలో నుండి బయటకు రావాలన్న కోరిక అవసరం. హేతువు లేని ఆలోచనలను అదుపులో పెట్టే ప్రయత్నం వుండాలి.

స్వయంగా సమస్యను పరిష్కరించుకునే యత్నం ఫలించదు అనుకున్నప్పుడు వైవాహిక అంశాలమీద సూచనలు చేసే నిపుణులను సంప్రదించండి.

సంసార బంధంలో రాజీ అవసరమే. అది ఎవరితో అయినా తప్పదు.

*బి.రాజశేఖర్*

# వారఫలం

జనవరి 11 నుండి 17, 2018 వరకు

పిడపర్తి వీరేశ్వరశాస్త్రి, పిడపర్తి భాస్కర సుబ్రహ్మణ్యశాస్త్రి
సెల్ : 94921 56064



**మేషం:** అశ్విని, భరణి, కృత్తిక 1వ పా. మీ ప్రయత్నకార్యాలను అనుకూలింపచేసుకొనేందుకు పట్టుదలలతో సాగుతారు. బంధుమిత్రులచే కొన్ని ఒత్తిడులు ఉండగలవు. ఖర్చులందు నియంత్రణలు పాటించుకోవాలి. కొన్ని అదనపు ఖర్చులను తప్పించుకోలేకపోతారు. పూర్తయ్యిందనుకున్న పనులు కొన్ని చికాకుపరచగలవు. ఆత్మీయుల రాకపోకలుంటాయి.తాహతకు, అర్హతకుమించి కొన్ని వ్యవహారాలను చేపట్టవలసి రావచ్చును.వాగ్దానాలందు ఆలోచనలవసరం.గురు,శుక్ర,బుధవారాలు అనువైనవి.




**వృషభం:** కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా. నిత్యకృత్యములకు పట్టుదలలు అవసరం. పోస్టుపోనుమెంటు విధానాలచే పనిఒత్తిడులుపెంచుకొను సూచనలున్నాయి.బంధుమిత్రులతో మితిమీరిన హుషారుతనాలు చూపి మీ లోటుపాటులను నోరుజారకుండా జాగ్రత్తలు అవసరం. ఆర్థికంగా బాగుంటుంది. ఆరోగ్యమునకై స్వల్ప జాగ్రత్తలు పాటించుకోవాలి. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలందు ఏకాగ్రతలు చూపుకోవాలి. మొహమాటాలకు తావివ్వక సాధ్యాసాధ్యాలను గుర్తెరిగి క్రమశిక్షణలకు ప్రాధాన్యతనీయండి. సోమ, మంగళవారలందు అన్నిటా జాగ్రత్తలు అవసరం.



**మిథునం:** మృగశిర 3,4పా, ఆరుద్ర, పునర్వసు 1,2,3పా. మీ పనులను ఇతరులకు అప్పగించక స్వయంగా చేపట్టుకోండి. వ్యక్తిగతంగా ఎదగడానికి అవకాశాలు ఏర్పడతాయి. ఒత్తిడులందు ఇబ్బందులందు కూడా చిరునవ్వుతో వ్యవహరించుకోండి. ఋణ బాధలు ఇబ్బందులకు ఏర్పరచు సూచనలున్నాయి. చిన్నతరహా వృత్తి, ఉద్యోగాలు ఏర్పరచుకోగలరు. తెలిసినవారిచే సహకారాలు ఉత్సాహపరచగలవు. కృతజ్ఞతాభావాలచే మేలు పొందుతారు.ఆదిత్యారాధనకు ప్రాధాన్యతనీయండి. ఈ రాశివారు ముఖ్యమైన పనులు చేపట్టుటకు శని, ఆది, సోమవారాలు అనువైనవి.



**కర్కాటకం:** పునర్వసు 4వ పా, పుష్యమి, ఆశ్లేష. ఈ వారమంతా మిశ్రమంగా సాగుతుంది. ప్రయత్నకార్యాలు మందంగా సాగుతాయి.స్వల్ప అనారోగ్య భావనలు,అన్‌ఈజీనెస్‌లతో చికాకులు పొందు సూచనలున్నాయి.మిత్రులు,తోటి ఉద్యోగుల సహకారాలు ఉత్సాహపరచగలవు. ఆర్థిక ఇబ్బందులుండవు-ఖర్చులందు ఏకాగ్రతలు ఉపకరించగలవు.కుటుంబ వ్యక్తుల ఉత్సాహాలందు పాలుపంచుకోలేకపోతారు. విద్యార్థులు వ్యాసంగాలకు పట్టుదలలు చూపాలి. భవిష్యత్ ప్రయోజనాలను ఏర్పరచు పనులను కొంతకాలం వాయిదా వేసుకోవాలి. సోమ, బుధవారాలు అనువైనవి.



**సింహం:** మఘ, పూర్వఫల్గుని,ఉత్తరఫల్గుని 1వ పా. ఉత్సాహంతో మీ పనులను పూర్తిచేసుకోగల్గుతారు. బంధుమిత్రుల తాకిడిచే అసౌకర్యాలకు గురికాగల సూచనలున్నాయి. నూన్యతాభావాలకు గురికాకుండా, మనోధైర్యాలను సడలనివ్వకుండా సాగాలి. ఆర్థికంగా సామాన్య ఫలితాలుంటాయి.వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలందు పని ఒత్తిడులుండి, వ్యక్తిగతాలందు, కొన్ని సందర్భాలందు ఉదాసీనతలతో సాగు సూచనలున్నాయి. స్థిరాస్తుల మూల్యాంకనాలు ఉత్సాహపరుస్తాయి. ఈ రాశివారికి గురు, శుక్ర, ఆదివారాలు అన్ని పనులు చేపట్టుటకు చాలా అనువైనవి.



**కన్య:** ఉత్తరఫల్గుని 2, 3, 4పా, హస్త, చిత్త 1, 2పా.పట్టుదలలతో పనిచేసి మీ పనులను పూర్తిచేసుకోగలరు. ఎదురైన ఆటంకాలను తెలివిగా అధిగమించగల్గుతారు. స్థిరమైన నిర్ణయాలతో సాగగలరు. నూతన వస్త్ర, అలంకరణలకు ప్రాధాన్యతనీయగలరు. పెద్దతరహా పాత్రలతో ఇతరులకు ఉపకరించగల్గుతారు. కొన్ని మీ నిర్ణయాలు భవిష్యత్‌కు పునాదులవ్వగలవు. కొందరికి ప్రతిభా పురస్కారాలు సిద్ధించగలవు.ఆస్తి వ్యవహారాలందు ఒకింత చికాకులను ఎదుర్కోవలసి రావచ్చును. ఈ రాశివారు ముఖ్యమైన పనులు చేపట్టుటకు శని, ఆది, సోమవారాలు చాలా అనువైనవి.



**తుల:** చిత్త 3, 4పా, స్వాతి, విశాఖ 1, 2, 3పా. ఆలోచించి నిర్ణయాలు తీసుకోండి.మీ సహాయాలచే ఇతరులకు ఉపకారాలు జరుగుతాయి. ఉద్యోగమునందు ఒత్తిడిని ఎదుర్కొంటారు. ఆర్థికంగా మిశ్రమ స్థితులుంటాయి. నిండుమనస్సుతో పనిచేయగల్గుతారు. మనోధైర్యాలతో సాగగలరు. అధికారులపట్ల వినయవిధేయతలతో సాగగలరు. బంధువులనుండి ప్రోత్సాహం లభించగలదు. మీమీ టార్గెట్‌లను నిశ్చయింపచేసుకోగల్గుతారు. స్వల్ప అనారోగ్యాలను ఎదుర్కోవలసి రావచ్చును. ఈ రాశివారికి గురు, శుక్ర,సోమవారాలు ముఖ్యమైన పనులు చేపట్టుటకు అనువైనవి.



**వృశ్చికం:** విశాఖ 4వ పా, అనూరాధ, జ్యేష్ఠ. ఆశించినదానికి పట్టుదలలు చూపి యత్నించుకోగలరు. గతమునందు ఆపిన పనులు పునఃప్రారంభం అవ్వగలవు. కుటుంబ నిర్ణయాలందు సమిష్టినిర్ణయాలతో సాగగలరు. ఖర్చులు, ఆదాయాలు మీ ఊహలకు తగినట్లుగా ఉంటాయి. ప్రయాణాలందు రూల్స్‌కు ప్రాధాన్యతనిచ్చుకోవాలి. నూతన వ్యక్తులతో పరిచయాలు, మిత్రత్వములకు దారితీయగలవు. వ్యాపారాలందు నిరాశలున్నా ఓరిమి చూపాలి. శనివారపు నియమాలకు ప్రాధాన్యతనీయండి. ఈ రాశివారికి శని, ఆది, బుధవారాలు ముఖ్యమైన పనులుచేయుటకుఅనువైనవి.



**ధనుస్సు:** మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పా. చంచలత్వమునకు దూరంగా ఉంటూ సాగాలి. ముఖ్యం అనుకున్న పనులను పూర్తిచేసుకోగలుగుతారు. చెడు ఊహలకు దూరంగా ఉండాలి. మాతాపితరుల ఆరోగ్యమందు స్వల్ప జాగ్రత్తలు అవసరం. పెట్టుబడులకు, ఋణములిచ్చుటకు ఆలోచనలు అవసరం. క్రయ-విక్రయాలందు సొంత నిర్ణయాలకు దూరంగా ఉండాలి. అధికార్లతో విబేధాలు ఏర్పడకుండా జాగ్రత్తలు అవసరం. ఆర్థిక సామాన్యతలు కొనసాగుతాయి. ఈ రాశివారికి గురు, శుక్ర, సోమవారాలు ముఖ్యమైన పనులకు అనువైనవి.



**మకరం:** ఉత్తరాషాఢ 2, 3, 4పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2పా. గృహమునందు చిన్నతరహా విందులు నిర్వహించగలుగుతారు. ఖర్చులు మానసిక ఒత్తిడులు ఏర్పరచగలవు. కుటుంబవ్యక్తుల సహకారాలతో మీ బాధ్యతలను పూర్తిచేసుకోగల్గుతారు. చిరకాల వాంఛలను తీర్చుకోగలుగుతారు. చెల్లింపులను పూర్తిచేసుకోగల్గుతారు. ప్రయాణాలు శ్రమకరంగా సాగుతాయి. ఉద్యోగార్థులకు ప్రయోజనాలు సిద్ధించగలవు. ఆరోగ్యం బాగుంటుంది. విద్యార్థులు కాలదుర్వినియోగాలుండకుండా సాగాలి. ఈ రాశివారికి గురు, శుక్ర, శని, ఆదివారాలు చాలా అనువైనవి.



**కుంభం:** ధనిష్ఠ 3, 4పా, శతతార, పూర్వాభాద్ర 1, 2, 3పా. ఈ వారం అంతా ఉత్సాహంగా సాగుతుంది. యత్నీకృత కార్యలాభాలుంటాయి. ఆదాయాలు, ఖర్చులకు సరిపడేటట్లు ఉంటాయి. గత ఇబ్బందులు జ్ఞప్తికి రాగలవు. ఉపాధి మార్గాలను ఏర్పరచుకోగలరు. ఉద్యోగాలందు మిశ్రమఫలితాలు ఉంటాయి. బంధుమిత్రులచే సలహాలు, సూచనలువంటివి శృతిమించగలవు. వాహన మార్పులకు ప్రాధాన్యతనీయగలరు. విదేశీయానాలకు చేపట్టుకున్న పనులు అనుకూలించగలవు. ఈ రాశివారికి శని, ఆది, సోమవారాలు ముఖ్యమైన పనులు చేపట్టుటకు అనువైనవి.



**మీనం:** పూర్వాభాద్ర 4వ పా, ఉత్తరాభాద్ర, రేవతి. ప్రణాళికా విధంగా సాగాలి. ముఖ్యం, అవసరమైన పనులను చేపట్టుకోవాలి. కుటుంబసభ్యుల సలహాలకు ప్రాధాన్యత విలువనీయవలసి ఉంటుంది. ఎదుటివారితో వ్యవహారాలందు మెలకువలు అవసరం. బంధుమిత్రుల రాకపోకలు అదనపు ఖర్చులను మిగుల్చుతాయి. భాతృవర్గంనుండి కొన్ని చేదువార్తలు వినవలసి రావచ్చును. శుభకార్య యత్నాలను కొంతకాలం వాయిదావేసుకోండి. గురు, శుక్రవారాలందు మెలకువలు అవసరం.



# సుకుమారి

విదర్భ మహారాజులుంగారి కుమారుడు చాలా అందగాడు. ఒక్క అందగాడు మాత్రమేకాదు, మాంచి బలశాలి, పరాక్రమవంతుడూ కూడా.

అనేకమంది రాజులు తమ తమ కుమార్తెల ఛాయాచిత్రాలు పంపుతూ తనకు నచ్చిందీ లేనిదీ వ్రాయమని కోరుతూ ఉండేవారు. కుమారుడికి ఏ పెళ్ళికూతురూ నచ్చకపోవటం చూసేసరికి విదర్భ మహారాణిగారికి ఆందోళన కలిగింది.

ఒకనాడు జయంతుడికి కబురుచేసి "కుమారా, జయంతా! ఏ రాజకుమార్తెనో ఒక రాజకుమార్తెను ఎంచుకొని పెండ్లి చేసుకోవాలి.

నువ్వు వివాహం చేసుకొని బిడ్డల్నికంటే, మను మల్నీ మనుమరాళ్ళనీ చూసుకుని మురిసిపోవాలని ఉంది నాకు. నా కోర్కె తీర్చవా?" అన్నది.

అందుకు జయంతుడు, "నేనేం చెయ్యను? నాకు



ఎవరూ నచ్చటంలేదు. ఈ రాజకుమార్తెలంతా అసలైన రాజకుమార్తెలు కారేమో!" అని అన్నాడు.

ఆ మాటవిని, మహారాణి "అసలైన రాజ కుమార్తె లంటే ఎలా ఉంటారు నాయనా? నీ ఉద్దేశమేమిటో నాకు చెపితే అలాంటి వాళ్ళను ఎలా అయినా వెతికి తెప్పించి పెళ్ళి చేయిస్తాను" అని చెప్పింది.

జయంతుడు, "అసలైన రాజకుమార్తె అంటే అతి సుకుమారి అన్నమాట. నేను చూచిన వాళ్ళంతా మోటువాళ్ళేకాని నాజూకైనవాళ్ళుకాదు!" అనేశాడు.

ఇలా కొంతకాలం గడిచాక మహారాణీ కాశీయాత్ర కని సపరివారంగా బయల్దేరింది.

తల్లికి సహాయంగా ఉంటాడని మహారాజావారు జయంతుణ్ణి కూడా వెళ్ళమన్నారు. విదర్భ మహారాణి గారూ, యువరాజుగారూ తమ దేశానికి వేంచేస్తున్నా రనితెలిసి కాశీరాణివారికి స్వాగతంఇచ్చి, తన అంతః పురంలోనేవారికి బస ఏర్పాటుచేసింది. కాశీరాణికి ఒక చక్కని చుక్కలాంటి కుమార్తె ఉంది.

అతడు ఆ పిల్ల అందాన్ని మెచ్చుకున్నాడు కాని, "అసలైన రాజకుమార్తె ఔనో కాదో మరి!" అన్నాడు.

"కాకపోవడమేమిటి? ఇలాంటి పిల్ల మనం వెయ్యి సంవత్సరాలు తపస్సు చేసినా లభించదు. ఇక సంశ యించక ఈ పిల్లను వరించు" అని విదర్భ మహా రాణి కుమారునికి నూరిపోసింది.

అతడేదో చెప్పబోతుంటే ఆ మాట వినిపించు కోకుండానే కాశీరాణీ వద్దకు వెళ్ళి, "వదినా, మీతో నాకు వియ్యం అందాలని ఉన్నది మరి ఏమిటి మీ ఉద్దేశ్యం!" అన్నది దాపరికం లేకుండా.

అందుకు కాశీరాణి, "అంతకంటే కావాల్సిందే మిటి?కాని మా పిల్లచాలా సుకుమారి.ఆ సంగతి కని పెట్టి కంటికి రెప్పలాగ కాపాడుకోగల వరుడికేగాని పెళ్ళిచెయ్యటం ఇష్టంలేక పిల్లకు పెళ్ళి ఈడు వచ్చినా మావారు స్వయంవరం చాటింపించారుకారు.

అటువంటి వరుడెక్కడున్నాడో చారులద్వారా వాకబు చేయించి అలాంటి అల్లుడు లభిస్తేనే పెళ్ళి చేద్దామన్నారు" అంది.

విదర్భరాణీ వెంటనే కుమారునితో "నాయనా, నీవు ఎటువంటి భార్య కావాలని ఇన్నాళ్ళనుంచీ కోరు కుంటూ ఉన్నావో సరిగా అటువంటి పెళ్ళికూతురే ఇప్పుడు లభించిందోయ్! ఈమె చాలా సుకుమా రిట" అంది.

అప్పుడు జయంతుడు,"మాటలకేమమ్మా,అంతా అలాగే చెబుతారు. ఆమె సుకుమారి ఔనో కాదో పరీక్ష చేసిగాని ఒక నిశ్చయానికి రావటానికి వీలు లేదు" అన్నాడు. "సరే" అని రాణీ పరీక్ష చెయ్యటం ఎలాగ అని ఆలోచించటం మొదలెట్టింది. ఇంతట్లో సాయంత్రమైంది.ఇరవైమంది పరిచారికలు తలకొక పరుపూ పట్టుకుని రాజకుమార్తె శయన మందిరం వైపు వెడుతూ కంటపడ్డారు.

విదర్భరాణి, "ఏమర్రా, ఏకంగా ఇన్నిపరుపులు పట్టుకెడుతున్నారెందుకు?"అని వాళ్ళని అడిగింది.

"మా రాజకుమార్తె అతి సుకుమారి. ఇరవై పరు పులూ ఒకదానిపైన ఒకటి వేసి పడుకోపెడతాము. లేకపోతే ఆమెకు నిద్రపట్టదు" అన్నారు.

విదర్భరాణి ఈ విడ్డూరమేమిటో చూడాలని వాళ్ళవెంటే వెళ్ళింది. ఆ పరుపులు తీసుకు వెళ్ళే పరిచారికల్లో ఒకర్తె బటానీలు నములుతూ నడు స్తోంది. వాటిల్లో ఒక గింజ జారి క్రింద





పడింది. ఆ గింజను చూసేసరికి విదర్భరాణికి మెరుపు లాంటి ఆలోచన ఒకటి తట్టింది.

ఎవరూ చూడకుండా ఆమె దానిని తీసుకుంది. పరిచారికలందరూ పట్టు మంచంమీద ఒకదాని మీద ఒకటి ఇరవై పరుపులూ వేసి వెళ్ళిపోయారు. రాణీ తాను తెచ్చిన ఆ బటాణీ గింజను అట్టడుగు పరుపు క్రింద పెట్టి, ఏమీ ఎరగనట్లు బయటకు చక్కా వచ్చింది. తెల్లవారింది. విదర్భరాణి కాశీరాజ కుమా ర్తెను చూడటానికని వెళ్ళింది. రాజకుమార్తె రాత్రి నిద్రలేని దానికిమల్లే బద్ధకంగా కనిపించింది.

"ఏవమ్మా అలా వున్నావు?" అని అడిగింది విదర్భ రాణి.


"రాత్రి సరిగ్గా నిద్ర పట్టలేదండీ!" అంది ఆ అమ్మాయి.

"ఇరవై పరుపుల దొంతరమీద పడుకున్నా నిద్ర పట్టలేదా?" అని మళ్ళీ అడిగింది విదర్భరాణి.

ఇంతలో కాశీరాణి ప్రవేశించి, "నౌకర్లు ఏ పనీ సరిగ్గా చెయ్యరు. మంచంమీద బటానీగింజ ఉంటే చూసుకోకుండానే పరుపులు వేసిపోయారు సోమరి వాళ్ళు! పాపం దీనిమూలాన నా చిట్టితల్లికి రాత్రి నిద్ర పట్టిందిగాదు" అంటూ ఆ బటాణీ గింజ తీసి చూపించింది.

విదర్భరాణి జయంతునివద్దకు పరుగెత్తి వెళ్ళి సంగతంతా చెప్పేసరికి, అతడు ఎగిరి గంతేసి సంబంధం నిశ్చయం చెయ్యమన్నాడు.మర్నాడేమంచి ముహూర్తం ఉండటం వల్ల ఆ సుకుమారికీ జయంతు నికీ అతి వైభవంగా వివాహం జరిగిపోయింది.

ఎస్.మంగతాయారు



Courtesy: MAXIM

# సెక్స్ &

## Any other specific regions that you find sexy

**జీ**వితం ఆనందంగా, ఉత్సాహంగా తృప్తికరంగా సాగాలన్నదే అందరి కోరిక. అనుకున్నా అవన్నీ పొందాలంటే డబ్బు, సంపద, సౌకర్యాలు వుండాలి. ఆ సౌకర్యాలు అందుకునేందుకే జీవితంలో ఎంతో కష్టపడతారు. కొత్తకొత్త సంపాదనా మార్గాలను వెతుక్కుంటారు. అలా కొత్త మార్గాలను తెలుసుకున్నప్పుడు పొందే ఆనందం వెలకట్టలేనిది.

అవన్నీ వున్నప్పటికీ జీవితం సంపూర్ణంకాదు. వాటితో పాటుగా లైంగికఆనందం, తృప్తికూడా జీవితంలో కీలకం. మిగిలినవన్నీ వున్నప్పటికీ సెక్స్ సుఖం లేకుంటే జీవితం నిస్సత్తువుగా సాగుతుంది. సెక్స్ సుఖంసరిగా పొందలేకపోవటానికిమూలం సరైన పరిజ్ఞానంలేకపోవటమే. సెక్స్‌గురించి ఎంతగా తెలుసుకుంటే అంతగా సుఖించగలరు.

చాలామంది మహిళలకు తమ శరీరం గురించే సరిగా తెలియదు. ఏ భాగం ఎలా స్పందిస్తుంది, దేనికున్న ప్రాముఖ్యత ఏమిటో తెలియనందునే వారు సెక్స్‌ని అనుభవించలేకపోతున్నారు.

ఆర్. చిత్తూరు

*నా వయస్సు 34 సంవత్సరాలు. వివాహమైంది. ముగ్గురు పిల్లలు ఉన్నారు.కాని గత 2 సంవత్సరాలుగా అంగం సరిగ్గా స్తంభించడం లేదు.*

*ఒకవేళ కాస్త స్తంభించినప్పటికీ క్షణాల్లో వీర్య స్ఖలనం అయిపోతున్నది. దానివల్ల మాకు శృంగారంలో ఎటువంటి ఆనందం లేదు. ఇద్దరి మధ్య మనస్పర్ధలు వస్తున్నాయి. నేను తనని సుఖపెట్టలేనని నా భార్య తన దగ్గరకి రావద్దని ముఖం మీదే చెప్పేసింది. నాకు చచ్చిపోవాలని ఉంది. చావే నా గతా?*

కొందరికి కొంత వయస్సు వచ్చిన తర్వాత హార్మోన్స్ తగ్గిపోవడంతో సెక్స్ సామర్థ్యం కూడా తగ్గుతుంది. తగ్గిపోయిన హార్మోన్లని పరీక్షల ద్వారా నిర్ధారించుకుని సరిదిద్దితే అంతా చక్కబడుతుంది. అంతేగాని బ్రతుకంతా అయిపోయిందని దిగులు చెందనవసరం లేదు. మీరు డాక్టరుకి చూపించుకుని మందులు వాడండి. మామూలు అయిపోతారు.

హెచ్.ఆర్.కె. జగిత్యాల

*నాకు మెన్సస్ సమయంలో విపరీతంగా కడుపు నొప్పి వస్తే సంతానం కలగదని నా స్నేహితురాలు అంది. నిజమేనా? మెన్సస్‌లో కడుపునొప్పి ఉన్నప్పటికీ పిల్లలు కలగాలంటే ఏం చేయాలి?*

మెన్సస్ సమయంలో కడుపునొప్పి వచ్చినప్పటికీ సంతానం మామూలుగానే కలుగుతుంది. పిల్లల కోసమని ప్రత్యేకంగా మందులేవీ వాడనవసరంలేదు. మెన్సస్ సమయంలో కడుపునొప్పి ఉన్నప్పుడు తగ్గడానికి తాత్కాలికంగా బిళ్ళలు వాడవచ్చు.

ఎమ్.ఆర్. కాళహస్తి

*నా వయస్సు 23 సంవత్సరాలు. గత 8 సంవత్సరాలుగా శిశ్నం వెనుక భాగంలో అనేక వందల చిన్న చిన్న పొక్కులు ఉండటం గమనించాను.*

*వీటివల్ల ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేవు. ఇంతవరకు నేనే అమ్మాయితోనూ సెక్స్‌లో పాల్గొనలేదు. హస్తప్రయోగం మాత్రం చేస్తున్నాను. ఈ పొక్కులు ఎందువల్ల వచ్చినట్టు? ఇవి ఏవైనా ప్రమాదం చేస్తాయా? క్యాన్సరు కింద మారుతాయా?*

ప్రతి మగవానికి శిశ్నం వెనుకభాగంలో అనేక వందల పొక్కులు వంటివి ఏర్పడతాయి. ఇవి వ్యాధికి సంబంధించినవి కాదు.

చెమటలు పొక్కులులాగా కనిపించే ఈ పొక్కులు నుండి ద్రవం స్రవిస్తుంది.

ఈ ద్రవమే శిశ్నం ఎండిపోకుండా కాపాడుతుంది. వీటి గురించి భయపడటం అనవసరం. ఇవి మేలు చేసేయే తప్ప నష్టం చేయవు.

# సైకాలజీ



డా॥జి. సమరం

ఎస్.ఎస్.ఎమ్. పిఠాపురం

*నా వయస్సు 68 సంవత్సరాలు. హార్ట్ పేషెంట్‌ని. 10 సంవత్సరాల క్రితం గుండె ఆపరేషను అయింది. రెగ్యులర్‌గా గుండె మందులు వాడుతున్నాను. ఈ మధ్య యూరినరీ ఇన్‌ఫెక్షన్ వచ్చింది.*

*డాక్టరు పరీక్ష చేసి ప్రొస్టేటు గ్రంథి పరిమాణం పెరిగిందని చెప్పారు. ఎందుకనో తెలియదు కాని నాకు సెక్స్‌తగ్గిపోయింది. సెక్స్ చేయలేకపోయినప్పటికీ నాలో శృంగార భావనలు తగ్గలేదు.*

*ఇటీల అంగస్తంభనలు మరీ తగ్గిపోయాయి. 15-20 రోజులకి ఒకసారి మూడు వస్తోంది గాని సంభోగం చేయలేకపోతున్నాను.*

*ప్రొస్టేటు గ్రంథి సమస్య ఉన్నవాళ్ళు ఆ ధ్యాస పూర్తిగా వదులుకోవాలని నా స్నేహితుడు ఒకడు చెప్పాడు. డాక్టరుతో సెక్స్ విషయాలు చెప్పాలంటే మొహమాటంగా ఉంది. మీరే నన్ను ఆదుకోవాలి.*

ప్రొస్టేటు గ్రంథి పెరిగినప్పటికీ సెక్స్ మామూలుగానే ఉటుంది. ప్రొస్టేటు గ్రంథి పెరిగినవాళ్ళల్లో మూత్రకోశ సంబంధిత వ్యాధులు రావడం ఎక్కువ. అందువల్లే మీకు యూరినరి ఇన్‌ఫెక్షన్ వచ్చింది.

కొంత వయస్సు వచ్చిన తర్వాత సెక్స్ హార్మోన్లలో అస్తవ్యస్తత ఏర్పడుతుంది. మీకు సెక్స్ తగ్గడానికి హార్మోన్ల అస్తవ్యస్తత కారణం కావచ్చు.

మీకు తగిన పరీక్షలుచేయించుకుని మందులు వాడితే మీలోతిరిగి సెక్స్ సామర్థ్యం పెంపొందే అవకాశం ఉంది. డాక్టరుని సంప్రదించండి.

హెచ్.కె. రాజమండ్రి

*నా వయస్సు 18 సంవత్సరాలు. 12 సంవత్సరాల వయస్సు అప్పుడే హస్తప్రయోగం అలవాటైంది. కొంతకాలానికి బీర్జాలు గుంజడం, పిక్కలు,మోకాళ్ళు, పాదాలు నొప్పి అనిపించడం మొదలయ్యాయి. ఈ బాధలు హస్తప్రయోగం వల్లే అని భావించాను. కాని హస్తప్రయోగం మానలేకపోయాను. ఇప్పుడు నాకు బీర్జాలు బాగా సాగిపోయి ఉన్నాయి.*

*అంగం కూడా సన్నగా, పొడుగ్గా మారింది. హస్తప్రయోగం వల్లనే అంగం కృశించిపోయిందా? నా స్నేహితుడు ఒకడు నా అంగచూషణచేసేవాడు.*

*నా బీర్జాలు సాగిపోవడానికి, అంగం సన్నబడటానికి అంగచూణం చేయడం కారణమా? హస్తప్రయోగం చేయడం కారణమా? నేను పెళ్ళికి పనికిరానా? మీ ఆన్సరు మీద నా బ్రతుకు ఆధారపడి ఉంది.*

హస్తప్రయోగం వల్ల ఎటువంటి నొప్పులు రావు. బీర్జాలు సాగిపోవు. అంగం సన్నబడదు. అంగచూషణ వల్ల కూడా ఈ బాధలేవీ రావు. సాధారణంగా పిల్లలు ఎదుగుతున్న వయస్సులో కండరాల నొప్పులు, కీళ్ళ నొప్పులు, కాళ్ళనొప్పులు అనిపిస్తాయి.

వీటినే 'గ్రోయింగ్ పెయిన్స్' అంటారు. టీనేజ్‌లో ఎదుగుదల సమయంలో ఇటువంటి నొప్పులు అనిపించడం అతి సహజం. అంతేగాని హస్తప్రయోగం వల్ల కాదు. 18-19 సంవత్సరాల వరకు పురుషాంగం, బీర్జాలు పొడుగు ఎదుగుతాయి.

తర్వాత అవి కాస్త బలంగా మారతాయి. అంతేగాని హస్తప్రయోగం వల్ల, అంగచూషణ వల్ల అంగం సన్నబడటం, బీర్జాలు సాగడం ఉండదు.

మీకు అసలు విషయం తెలియక భయం ఏర్పడింది. నిర్భయంగా ఉండండి. మీకు ఎటువంటి వైద్యపరమైన చికిత్స అవసరం లేదు.

ఎమ్.పి. బెంగుళూరు

*నా వయస్సు 50 సంవత్సరాలు. కొన్ని కారణాల వల్ల పెళ్ళి చేసుకోలేదు. ఇటీవల ఒకామెతో చనువు పెరిగింది. ఆమె కూడా ఒంటరిగానే ఉంది. ఆమె భర్త చనిపోయాడు. నేను ఆమెను పెళ్ళి చేసుకుంటే దాంపత్యం సుఖం పొందగలనా?*

ఇద్దరికీ ఇష్టమయితే నిరభ్యంతరంగా పెళ్ళి చేసుకోవచ్చు. అందులో సందేహమెందుకు, మీరు దాంపత్యసుఖం తప్పకుండా పొందుతారు.

## తెలుసుకుంటేనే సుఖించగలరు

సెక్స్ అనేది కేవలం పిల్లలను కనటంకోసమే అనే భావనవున్నా, వారిలో సెక్స్ యాంత్రికంగా తయారవుతుంది. శరీరాన్ని అప్పగించి, ఆయన ఎప్పుడు ముగిస్తాడా,ఆ బంధనంనుండి విడిపోయి బట్టలు కట్టుకుందామా అనే ఆలోచనవల్ల తమకుతాము సుఖం పొందరు, భాగస్వామికి సుఖం అందించలేరు.

తమ శరీరంలోని భాగాలను తడిమి చూసుకోవటం తప్పుకానే కాదు. ఒక వయసు వచ్చేసరికి 90 శాతం మందిలో కోరికలు వస్తాయి. శరీర భాగాలు స్పందించటంమొదలుపెడతాయి.కాని వాటినిసరిగా గుర్తించరు. తమ శరీరాన్ని సక్రమంగా అర్థంచేసుకున్న వారికి ఆత్మస్థైర్యం పెరుగుతుంది.

అన్నిభాగాలు అందంగా కనిపిస్తూ సక్రమంగా స్పందిస్తుంటే కలిగే ధైర్యంవేరు. నగ్నంగా శరీర భాగాలను చూసుకోవటం, వాటిని వేళ్ళతో తాకినపుడు కలిగే స్పందనను అర్థంచేసుకోవటం అవసరం.

శరీర భాగాలను అర్థంచేసుకునే ప్రయత్నంలో భాగంగా తన లోపలి జిస్పాట్ ఎక్కడున్నది తెలుసుకోవాలి. దాని పాత్రగురించి అర్థంచేసుకోవాలి. సెక్స్ అంటే కేవలం అంగప్రవేశమన్న భావన స్త్రీ, పురుషులలో ఏ ఒక్కరిలో వున్నా ఆ జంట లైంగిక ఆనందం సంపూర్ణం అయినట్టు కాదు.

శరీరంలోని ఇతరభాగాలు స్పర్శను వేళ్ళతో,పెదవులతో కోరుకుంటాయన్న విషయం తెలుసుకుని, వాటిని అర్థంచేసుకుని, వాటి పరిస్థితి పట్టించుకోమని భాగస్వామికి చెప్పటం అవసరం.

అత్యధిక గందరగోళం భావప్రాప్తిలో వుంది. భావప్రాప్తి ఆయనకేగాని తనకుండదని, వుండాల్సిన అవసరంలేదని కొందరు భావిస్తే, సెక్స్‌లో తృప్తిప్రాధాన్యత పురుషుడికి ఇవ్వాలని మరికొందరు అనుకుంటారు. భావప్రాప్తికి ఇద్దరు ఒకేసారి చేరాలని పుస్తకాలలో చెప్పేది ఆశించదగినదేకాని జరిగేది కాదు.

తమ భావప్రాప్తికి తాము చేరాల్సిన అవసరం వుంది. దానిని సంపూర్ణంగా అనుభవించటానికి ఎటువంటి సంకోచంఅనవసరం. తనకుకావాల్సింది తాను తీసుకుని, ఎదుటి వారికి కావాల్సింది వారికి ఇవ్వటమే సెక్స్ పరమార్థం. అందుకు సహకారం జంటల్లో అవసరం. మీ ఆనందానికి అతడికి దారిచూపటం, అతను కోరేదానికి సహకరించేవారు ఆనందకర సెక్స్‌జీవితం పొందగలుగుతారు.

ఎటువంటి భంగిమలో ఇద్దరికి సుఖం, తృప్తి లభిస్తుందో ఆ రెండింటిని అనుసరించా లన్న విషయం అర్థంచేసుకోవాలి. అందుకోసం నోరు తెరచి అడగటం లేదా చెప్పటంలో తప్పులేదు.

పడకగదిలో అంతా మౌనంగానే జరగాలన్నది సరైనది కాదు. ఎటువంటి శబ్దాలైనా చెయ్యవచ్చు. ఎలా శబ్దంచేస్తే తృప్తివస్తుందో వాటిమీద ఎటువంటి ఆంక్షలువుండవు. ఎవరికి వారు తమ ఆంక్షలను ఛేదించుకుని ముందుకు వెళ్ళాలి.

అందుకే స్త్రీ, పురుషులిరువురు యుక్తవయసులోకి చేరిన వెంటనే కాకున్నా, వివాహానికి ముందు, అప్పుడుకాకున్నా వివాహం తర్వాత అయినా ఇద్దరు సెక్స్ గురించి ఎంతబాగా తెలుసుకుంటే అంత బాగా సుఖించగలుగుతారు. ◆

డా॥ జి. సమరం వాసవ్య నర్సింగ్‌హోమ్ బెంజిసర్కిల్ విజయవాడ 520 010 ఫోన్ 0866-2472370 E-mail drsamaram@hotmail.com www.gsamaram.com

# మనిషిలో మనిషి



పురోహితుడి ఎదురుగా వున్న మేక పోతును రాటకు దగ్గరగా లాగి బంధించి వరుడి స్థానంలో నిలబెట్టారు. అయితే అందరూ ఊహించినట్టు వధువు ఆడమేక కాదు.వధువు స్థానంలో ఒక ఖడ్గాన్ని నేలకు గుచ్చి దానికి చీర చుట్టారు.

ఖడ్గం పిడికి బాసికం కట్టారు. మైక్‌సెట్ ఏర్పాట్లు చేయలేదుగాబట్టి సరిపోయింది. లేదంటే పురోహితుడు చదివే పెళ్ళిమంత్రాలననుసరించి వధువు యువరాణియని,వరుడు మేకరాజని జనాలకు తెలిసి పోయివుండేది. అంటే యువరాణికి బదులుగా ఖడ్గాన్నుంచి పెళ్ళిచేయిస్తున్నాడు స్వామి సత్యానంద.

ఆ విధంగా యువరాణికి ప్రథమ వివాహం ఒక మేకపోతుతో జరిగినట్టన్నమాట.

ఇది విచిత్రమే.

ఒకనాడు ఇలాగే గాంధారీదేవికి దోషనివారణార్థం ఒక మేకపోతుతో జరిపించిన వివాహం కారణంగా తర్వాతికాలంలో దుర్యోధనసార్వభౌముడిక్రోధాగ్నికి బలైంది గాంధార దేశం. ఒక్క శకునితప్ప మిగిలిన వంశమే నాశనమైంది. మరి ఇప్పుడీ వివాహం ఏ విపరీతాలకు దారితీస్తోందో వేచి చూడాల్సిందే.

మొత్తానికి ఆ విచిత్ర వివాహం చాలా సింపుల్ గాను త్వరగాను ముగిసింది. బాజాభజంత్రీలు మారు మ్రోగుతూండగా వరుడు మేకపోతు తరుపున పురోహితుడే యువరాణి తరపు వధువు ఖడ్గానికి తాళివేశాడు. ఆ వివాహంతో కార్యక్రమం ప్రథమ ఘట్టం ముగిసింది.

ఇక రెండో ఘట్టం ఆరంభమయింది.



E-mail: Suryadevaranovelist@gmail.com

సూర్యదేవర రామ్మోహనరావు



## జరిగిన కథ (9)

రెండేళ్ళుగా పర్లాకిమిడిలో నాతోపాటేల్యాబ్‌లో ఉంటున్నావు, లండన్‌లోని మీ తల్లిదండ్రుల వద్దకు వెళ్ళవా అని సంజనాని అడుగుతాడు కార్తికేయ. నేను ఎక్కడికీ వెళ్ళను. నీతోపాటే ఉంటానని జవాబిస్తుంది సంజనా.

ల్యాబ్‌కి మూతపెట్టేపనుల్ని నాలుగు రోజులు చేపిస్తాడు కార్తికేయ. పనులన్నీ పూర్తైనతర్వాత సారంగమార్గం ద్వారా నలభైనిమిషాలు ప్రయాణించి పర్లాకిమిడి దారిలోకి వచ్చేస్తారు. సారంగ మార్గం ఎవరికీ తెలియకుండా మూసేస్తారు.

ఆ దారి ఎవరికీ తెలియకుండా జాగ్రత్తలు తీసుకుంటాడు కార్తికేయ. ప్యాలెస్‌లో రాజా వారిని కలుస్తాడు కార్తికేయ. తన ఏకైక కుమార్తె సహనాదేవికి ప్రాణగండం వుందని, అందు నిమిత్తం మృత్యుంజయ హోమం చేపిస్తున్నానని కార్తికేయతో చెబుతాడు రాజావారు.

అలాంటి మూఢనమ్మకాలని నేను నమ్మనని రాజావారితో చెబుతాడు కార్తికేయ.

యాగం నిర్వహణ రోజు దగ్గరపడుతుండడంతో పళనినుండి ఆరుగురు శిష్యులతో పర్లాకిమిడి చేరుకుంటాడు స్వామి సత్యానంద.

ప్యాలెస్‌లో జరిగే యాగానికి సంజనానికూడా రమ్మంటాడు కార్తికేయ. నేను రాను నువ్వెళ్ళు అని చెబుతుంది సంజన. ఇక చదవండి.

స్వామి సత్యానంద ఛైర్‌లోంచి లేచి సైగ చేయగానే తిరిగి మేళతాళాలు ఆటపాటలు మొదలయ్యాయి. ఆ వాద్యఘోష మధ్యశిష్యుడు ఒకడు వరుడు మేక పోతు కట్టుతాడు విప్పి ముగ్గురు నౌకర్లకు వప్పగించాడు. ఈ గోల ఏమిటో అర్థంగాని అమాయకపు మేక భయంతో అరుస్తోంది. దాన్ని చందనపు కట్టెల చితివద్దకు వాళ్ళు లాక్కెళ్ళారు.

ముమ్మారు చితిచుట్టూ ప్రదక్షణ చేయించారు. పిమ్మట దాన్ని ఎత్తి చితిమధ్య గోతిలోదించి నిలబెట్టారు. అక్కడ పొడవాటి వేట కత్తితో తలారి ఒకడు సిద్ధంగా నిలబడున్నాడు.

ఒకే వేటు- మేక తల తెగిపడింది.

చివ్వున పొంగింది నెత్తురు. విలవిలాతన్నుకొంటూ చందనకట్టెల మధ్య కుప్పకూలి ప్రాణాలు వదిలింది మేక.అలా మేకను వధించగానే మరోసారి వాద్యఘోష ఆటపాట ఎక్కడివక్కడ ఆగిపోయాయి.

అంతవరకు చిందులు వేస్తున్న నపుంసక స్త్రీల బృందం ఒక్కపెట్టున గుండెలు బాదుకొని రోదిస్తూ వచ్చి చితిముందు కూలబడి శోకాలారంభించారు. వారి శోకాలెంత సహజంగా ఉన్నాయంటే నిజంగానే తమ ఆప్తులెవరో మరణించినంత సహజంగా ఉండి చూపరుల కంటతడి పెట్టించేలా ఉన్నాయి.

ఏడ్వటంకోసమే నియమింపబడినవాళ్ళు ఈ నపుంసకులు. తమ డ్యూటీ చేస్తున్నారు.పనివాళ్ళుమేక పోతు శవంమీద కట్టెలుపేర్చి చితిని కంప్లీట్ చేశారు. దానిమీద వరుసగా పొడవాటి ఏడు కత్తుల్ని పరచి వాటిమీద ఒక కంబళి కప్పారు. ఆ పని పూర్తికాగానే వెళ్ళి చీర జాకెట్‌లతో సహజంగా కనిపిస్తున్న రెండు డమ్మీ యువతులను శవాలుగా తీసుకుని వచ్చారు.

చందన కట్టెల చితికి ఇటు వున్న చితిమీద ఒకటి అవతల వున్న రెండో చితిమీదఒకటి ఉంచి వాటిమీద కూడా కట్టెలను పేర్చారు. అంటే మూడు చితులు సిద్ధమయ్యాయి.

ముందువరస ఛైర్‌లో కూర్చున్న కార్తికేయ జరుగుతున్నదంతా సంభ్రమంగా చూస్తున్నాడు. రాజా విష్ణు చంద్ర గజపతిమహాదేవ్‌గారి బావమరిది సూర్యప్రకాశ వర్మ వీల్‌ఛైర్‌లో ఆవరణలో అటుగా వస్తూకన్పించాడు. అతను కార్తికేయను గమనించి దగ్గరకు వచ్చాడు. గౌరవంగా లేచి నమస్కరించాడు కార్తికేయ.


"ఏంటయ్యా కార్తికేయా! మాటమాత్రమయినా నాతో చెప్పలేదు నువ్వు..." అని నవ్వుతూ అడిగాడు సూర్యప్రకాశవర్మ.

"ఏ మాట సర్? ఓ... ఈ క్రతువు గురించా. దీన్ని క్రతువు అనాలో ఏమనాలో నాకేమీ అర్థంగావటం లేదు సార్. అయినా జరిపిస్తోంది మీరు. నాకన్నామీకు ఎక్కువ తెలిసుండాలి" బదులిచ్చాడు కార్తికేయ.

"అవున్లే... సరి సరి... కూర్చో" అంటూ నవ్వుతూ ముందుకెళ్ళిపోయాడు సూర్యప్రకాశవర్మ. క్షణంతరువాత ఉలిక్కిపడి అటేచూస్తూ ఆలోచనల్లో కూరుకుపోయాడు కార్తికేయ. అవును. అసలు ఆయనేమడిగాడు తనేం చెప్పాడు? మాటమాత్రమైనా చెప్పలేదని ఎందుకడిగాడు? దేనిగురించి ఆ మాట?

బహుశా క్రతువుగురించి గాకపోవచ్చు. గాకున్న వేరేమిటి? కార్తికేయ మేథస్సుకు అదేమిటో అర్థం కాలేదు. ఈలోపల జరగాల్సిన పనులు అక్కడ చకచకా జరిగిపోతున్నాయి. అంతలో వందిమాగదులు హెచ్చరిక విన వచ్చింది... తల తిప్పి ప్యాలెస్‌వైపు

ఆరోగ్యం, విద్యపై పెట్టే పెట్టుబడులను మానవ వనరుపై పెడుతున్న పెట్టుబడులుగా భావించాలి.
-రామనాథ్ కోవింద్, రాష్ట్రపతి



చూశాడు కార్తికేయ. ప్యాలెస్ పశ్చిమకొన మధ్యనుంచి దిగువ లాన్‌లోకి ఏటవాలుగా చాలా మెట్లున్నాయి. విచిత్ర వేషధారులయిన ఇద్దరు వ్యక్తులు హెచ్చరిక విన్పిస్తూ మెట్లు దిగివస్తున్నారు.

(రాచరికపు రోజుల్లో వీళ్ళని వందిమాగదులనే వాళ్ళు. చాలా ఎక్కువమంది ఉండేవారు. ఎక్కడికి వెళ్ళినా ప్రభువు రాకను ముందుగా అనౌన్స్‌చేసి ప్రజల్ని హెచ్చరికచేసేది వీళ్ళే. ప్రస్తుతం ఆ ఆచారానికి గుర్తుగా ఇద్దరే వస్తున్నారు).

"రాజకుల తిలక, రాజగంభీర, గజపతులవంశోద్ధారక, కవిపండిత పోషక, దయాహృదయ శ్రీశ్రీశ్రీ విష్ణుచంద్రగజపతిమహదేవ్ ప్రభువులు, తమ ప్రియ పుత్రిక యువరాణి మేఘనాసౌందర్యానంద సహనాదేవి వారితో వేంచేస్తున్నారహో..."

ముక్తకంఠంతో చేస్తున్న వందిమాగదుల హెచ్చరిక జనంలో కలకలం రేపింది. ఇంతసేపూ తాము ఎదురుచూసింది ఈ క్షణాలకోసమే.యువరాణిని దర్శించాలన్న ఆరాటం ఆతృత జనంలో కన్పించింది. తోపులాట కూడా ఆరంభమైంది.

జనం ముందుకు రాకుండా తోపులాట జరక్కుండా పోలీసులు లాఠీలూపుతూ అదుపు చేస్తున్నారు. అందరిలాగే కార్తికేయ కూడా చాలా ఆసక్తిగా ప్యాలెస్‌వైపు చూస్తున్నాడు.

అనౌన్స్‌మెంట్ జరిగిన అయిదునిమిషాలతర్వాత ముందుగా అందంగా అలంకరించుకున్న పరిచారికలు కొందరు మెట్లమీదకొస్తూ కన్పించారు.వారంతా రెండువరుసలు తీరి మెట్లవెంట పుష్పాలు చల్లుతున్నారు. ఆ వెనుకే ముందుగా రాజా విష్ణు చంద్ర గజపతి తమ రాచరికపు దుస్తుల్లో నడుంకి ఖడ్గంధరించి కనిపించాడు.

**బ్యాంక్‌లపై ప్రభుత్వ అజమాయిషీ పెరిగి స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితికి బ్యాంక్‌లు చేరాయి.**
-సి.రంగరాజన్, ఆర్.బి.ఐ మాజీ గవర్నర్



క్షణం తరువాత యువరాణి మేఘనా సౌందర్యానంద సహనాదేవి ఆయన సరసకు వచ్చి నిలబడింది. ఇద్దరూ పురజనుల్ని చూస్తూ చేతులు గాల్లో ఊపారు. దాంతో ఒక్కసారిగా హర్షాతిశయాలు వెల్లివిరిసాయక్కడ. కోటపైనుండి భేరీనాదం విన్పిస్తూనే ఉంది. రాజ కుటుంబాన్ని ఆహ్వానిస్తూ మంగళ వాద్యఘోష ఆరంభమైంది.

"యువరాణీ వారికి జై... యువరాణి సహనాదేవి వర్ధిల్లాలి" అంటూ ఉత్సాహభరితులయి కొందరు నినాదాలు చేస్తున్నారు. రాజావారు తమ కుమార్తెతో ఒక్కో మెట్టుదిగి లాన్‌వైపు వస్తున్నారు.

అటు పురజనులే కాదు, ఇటు షామియానాల కింద కుర్చీల్లోని పురప్రముఖులు కూడా రాజావారి మీది గౌరవంతో వినయంగా లేచి నిలబడ్డారు.

కార్తికేయ కూడా నిలబడ్డాడు. అందరిలాగే తనూ రాకుమారివంక చూస్తున్నాడు. అద్భుతం... ఆశ్చర్యం అన్పిస్తోంది.రాకుమారి దుస్తుల్లో మెరుస్తున్న వజ్రంలా ఉంది యువరాణి మేఘనా సౌందర్యానంద సహనా దేవి. నడిచివస్తున్న ధనలక్ష్మిలా ఉంది.

ఆమె తలమీది యువరాణి కిరీటమే కొన్ని కోట్ల విలువ చేస్తుంది. ముక్కున ముక్కెర, పాపిటపిందె, చెవిలోలకులు, చేతిగాజులు, భుజాలకు అరవంకీలు, నడుంకి కుచ్చుల బంగారుతాడు, మెడలో చంద్రహారాలు అన్నీ వజ్రవైఢూర్యాది నవరత్నాలు పొదిగి అత్యంత సుందరంగా మలిచిన, సంస్థానానికి సొంతమైన బంగారు ఆభరణాలు.

గజపతుల వారసీకంగా లభించిన ఏడువారాల నగల్లో ఒక భాగం. నగల కాంతులతో ఆ సుందరాంగి మేని పసిమిఛాయ పోటీ పడుతోంది.

ఆ క్షణంలో సహనాదేవిని చూస్తూంటే ఆహా ఆ కాలంలో యువ రాణీలు ఇంత వైభోగంతో ఉండేవారా ఇంత ఠీవిగా ఉండేవారా అన్పిస్తోంది. అయితే సాంప్రదాయం ప్రకారం యువరాణీ జలతారు ముసుగు ధరించటంవలన ఆమె సుందర ముఖారవిందం స్పష్టంగా కన్పించటంలేదు.

మెట్లు దిగి లాన్‌మీద తండ్రిపక్కనే మందగమనంతో నడచివస్తోంది రాకుమారి. దారిపొడవునా పుష్పాలు చల్లుతున్నారు చెలికత్తెలు.

వారు ప్రజలకు నమస్కరిస్తూ చేతులు ఊపుతూ నేరుగా చితులు పేర్చినచోట స్వామి సత్యానందవైపు సాగుతున్నారు. అంతలో -

కార్తికేయకు ఏదో రాకూడని అనుమానం ఒకటి తట్టి ఉలిక్కిపడేలా చేసింది. ఏమిటిది? తను పొరబాటు పడుతున్నాడా! యువరాణివంకే పరిశీలనగా చూస్తున్నాడు. రాజోచిత దుస్తుల్లో ఇంతవరకు ఆమెను గమనించలేకపోయాడు గాని ఇప్పుడు అనుమానం వస్తోంది. ఆ నడక తనకు పరిచయమున్న నడకలా ఉంది. తల విదిలించి మళ్ళీ చూశాడు.

యువరాణి వాలుజడ మోకాళ్ళను తాకుతోంది. అంత నిడుపాటి కురులు తన సంజనాకే ఉన్నాయనుకునేవాడు. రాకుమారిక్కూడానా... మేనిఛాయకూడా అదే. ముఖ్యంగా నడిచేప్పుడు మాటిమాటికీ కుడి చేతిని ఎడమచేతిమీద ఉంచుకోటం సంజనాకు అలవాటు. ఈ యువరాణి కూడా అలాగే చేస్తోంది.

సంజనలాగే ఈమెకూడా కాలుబారు యువతి. ఏమిటీ వింత? లోకంలో మనుషుల్ని పోలిన మనుషులుంటారంటే ఇదేనా. ముఖం సరిగా తెలీటంలేదుగాని సంజనా పోలికలు చాలా కన్పిస్తున్నాయేమిటి?

మనిషికి అనుమానంరానేకూడదు. వచ్చిందంటే అది తీరేవరకు మనశ్శాంతి ఉండదు. కార్తికేయ పరిపరివిధాలా ఆలోచిస్తూవుండగా.... అప్పుడు సరిగ్గా అప్పుడు గుర్తొచ్చింది. కొద్దిసేపటిక్రితం రాజావారి బావమరిది సూర్యప్రకాశవర్మ అడిగిన ప్రశ్న. అది కార్తికేయను ఉలిక్కిపడేలా చేసింది.

'ఏంటయ్యా కార్తికేయా! మాటమాత్రమైనా నాతో చెప్పలేదు' ఈ మాటల్ని తను మరోలా అర్థం చేసుకున్నాడు. కానిచూస్తుంటే సంజనాను దృష్టిలో ఉంచుకొనే ఈ ప్రశ్న అడిగి ఉండాలి.

అంటే... సంజనా వేరు... యువరాణి వేరుకాదా? ఇద్దరూ ఒక్కరేనా? సంజనా తనతో ప్యాలెస్‌కు రాకపోడానికి కారణం ఇదేనా? ఈ ఊహకే నిశ్చేష్టుడై అలా నిలబడిపోయాడు కార్తికేయ.



## ఇంటి పదార్థాలే

అందాల మెరుపుతీగ మెహరీన్‌కు బయటి వంటకాలకంటే ఇంటి పదార్థాలంటేనే అమిత ఇష్టం అట. హోటల్‌లో ఉన్నా, షూటింగ్‌లో ఉన్నా అన్నం, పప్పు, కూర, చికెన్ ఎలా చేయాలో వాళ్ళమ్మతో ఫోన్‌లో మాట్లాడి మరీ చేసేస్తుందట.

"దీనివల్ల ఎక్కడ ఉన్నా నేను ఇంటి వంటను మిస్సయిన ఫీలింగ్ రాదు. హైదరాబాద్ వచ్చేశాక తెలుగు పదార్థాలకు బాగా అలవాటయ్యాను. రాగి సంగటి, నాటుకోడి పులుసు బాగా నచ్చేశాయి. సాంబారన్నం అంటే మరీ మరీ ఇష్టం" అంటూ తన ఫేవరెట్ పదార్థాలను ఏకరువుపెట్టింది.

తన అంచనా తప్పైతే సంజనా ఇప్పుడు ఇంట్లోనే ఉండాలి. లేదూ అంటే అంచనా కరక్టని అర్థం. ఇక ఆలోచించకుండా సెల్‌ఫోన్ అందుకుని సంజనా సెల్‌కి ఫోన్ చేశాడు. అది రింగవుతోందిగాని లిఫ్ట్‌చేయటంలేదు. ఈసారి ఇంట్లో ల్యాండ్ లైన్‌కి ఫోన్ చేశాడు. పనిమనిషి జయమ్మ ఫోన్ లిఫ్ట్ చేసింది.

"జయమ్మా! ఓసారి సంజనాను పిలు" అన్నాడు.

"అమ్మాయిగారు లేరు బాబూ" అందామె.

"లేరా!"

"అవును లేరండి. మీరు వెళ్ళిన కాసేపటికే రెడీ అయి వ్యాన్‌లో బయటికెళ్ళారండి. ఇంకా రాలేదు"

లైన్ కట్‌చేసి అలాగే ఛైర్‌లో కూలబడిపోయాడు కార్తికేయ. అతడిచూపులు యువరాణిమీదే ఉన్నాయి. ఇదే సమయంలో - పెద్ద గాలితెర వీచింది.

యువరాణి జలతారు ముసుగు తొలగిపోయింది. ఆమె ముఖబింబాన్ని స్పష్టంగా చూడగానే కార్తికేయ సందేహం తీరిపోయింది. ఆమె తన సంజనాయే. ఇప్పుడేంచేయాలి? కార్తికేయ చాలా నెర్వస్‌గాఫీలవుతున్నాడు.కాళ్ళకింద భూమి చీలిపోతున్నట్టు ఆకాశం ముక్కలు చెక్కలై విరిగిపడుతున్నట్టుగా ఉంది.

ఎస్... తనో ఫూల్. ఎంత ఫూల్‌గాకపోతే చివరి క్షణంవరకు సంజనా ఎవరో తెల్సుకోలేకపోయాడా? రాజావారితోనే తమ ప్రేమగురించి మాట్లాడతాడా. గాడ్‌ఫాదర్‌గా తను భావించే రాజావారికి ఇక తన ముఖం ఎలా చూపించగలడు.

సహనాదేవి సంజనాగా తన జీవితంలో ఎందుకు ప్రవేశించింది? ఆమెను మర్చిపోగలడా. మరో సంస్థానాధీశునికివ్వాల్సిన తన అనుంగు పట్టిని తనవంటి ఒక ఒంటరికి, అనాధకు ఇచ్చి పెండ్లి చేస్తారా.

ఓ మైగాడ్! సంజనాయేనా... రాజావారు కూడా తెలిసీతెలీనట్టు ఇంత నాటకమాడి తనను అపహాస్యం చేశారే. ఒక లక్ష్యంకోసం బతుకుతున్నతన జీవితాన్ని కర్కశంగా అగ్నిగుండంలోకి తోసేశారే.

కార్తికేయ అంతరంగం సుడితిరుగుతున్న ఆలోచనలతో నిప్పులకుంపటిలా రగులుకుంటోంది. ఇక అక్కడ ఉండలేకపోయాడు. క్షణం కూడా ఆగకుండా లేచి ఇంటికి బయలుదేరాడు.

ఆ విధంగా వికలమయిన మనసుతో కార్తికేయ పార్కింగ్‌లోకి చేరుకుని తన బైక్ తీశాడు. అంతలో ప్యాలెస్‌గార్డు ఒకడు పరుగుపరుగున అక్కడికొచ్చాడు "సార్! మీరిప్పుడు వెళ్ళటానికి వీల్లేదు. వచ్చి కూర్చోమని రాజావారి ఆజ్ఞ" అంటూ వినయంగా చెప్పాడు.

"సారీ. నాకు పనివుంది. వెళ్ళిపోయానని చెప్పు" అంటూ మరోమాటకి అవకాశం కూడా ఇవ్వకుండా బైక్ స్టార్ట్ చేసుకుని వెళ్ళిపోయాడు కార్తికేయ. ఆ తర్వాత అక్కడేమి జరిగిందీ అతనికి తెలీదు.

తండ్రివెంట తన పరివారంతో ముందుకు సాగుతుండేగాని యువరాణి మేఘనా సౌందర్యానంద సహనాదేవి చూపులు కార్తికేయమీదే ఉన్నాయి. యాంత్రికంగా నడుస్తోందిగాని మనసులో ఆందోళన పడుతూనే ఉంది. సెక్రటరీ సంజనాగా తను కార్తికేయకు దగ్గరైంది. ఇప్పుడు ముసుగు తొలగి నిజం తెలిసిపోయింది. ఎలా రియాక్టవుతాడో తెలీదు.

ఇంతకాలం నిజంచెప్పకపోవటం తన తప్పే.కాని చెప్తే తనను ప్రేమించేవాడా... ఆరాధించేవాడా. పరిపరి విధాలా ఆలోచిస్తోంది.

చివరికి ఆమె భయపడినట్టే జరిగింది. వాడిన ముఖంతో లేచి కార్తికేయ వెళ్ళిపోతుండటం చూసి కంగారుపడి తండ్రివంక చూసింది.

"కంగారుపడకమ్మా. ఎక్కడికి వెళ్తాడు?" అంటూ రాజావారు ఒక గార్డ్‌ని పిలిచి కార్తికేయకోసం పురమాయించాడు. కాని కార్తికేయ వెనక్కి రానేలేదు.

రాజావారుమాత్రం పరివారంతో స్వామి సత్యానందవద్దకు చేరుకున్నారు. యువరాణి సవినయంగా స్వామి సత్యానందకు పాదాభివందనం చేసింది.

"సుఖీభవ ల్లేతల్లీ" అని ఆశీర్వదించి పైకి లేపాడు స్వామీజీ.

"ఏమ్మా...! లండన్ నుంచి నీ ప్రయాణం క్షేమంగా సాగిందా?"పరామర్శించాడు.

"ఊఁ" అంది ముక్తసరిగా యువరాణి.

తను అన్యమనస్కంగానే ఉంది. తనువు అక్కడ ఉందిగానీ మనసు కార్తికేయవెనకే పరుగులు తీస్తోంది. తనగురించి ఏమనుకొంటున్నాడో ఏమిటో అని భయంగా ఉంది. ఈ ఆస్తులు ఐశ్వర్యాలు రాచరికపు పటాటోపాలు ఇవేమీ తనకు అక్కర్లేదు.

అలిగి వెళ్ళిపోతున్న కార్తికేయవద్దకు పారిపోవాలనుంది. కాని సాధ్యంగాని పరిస్థితి. స్వామి సత్యానంద పిలుపుతో ఆలోచనల నుంచి బయటపడింది యువరాణి మేఘనా సౌందర్యానంద సహనాదేవి.

నిజానికి తన తండ్రి విష్ణుచంద్ర గజపతి మహాదేవ్‌తప్ప ప్యాలెస్‌లో ఇంకెవరూ ఆమెకు తెలీదు.తన తల్లికి తమ్ముడు తనకు మేనమామ అయిన సూర్యప్రకాశవర్మ కూడా ఇప్పటివరకు తెలీదు.

ఇక ఈ స్వామీజీకిగాని,రాజగురువు మున్నలూరు కృష్ణశాస్త్రికిగాని అస్సలు తెలీదు.

"చూడమ్మా!" పిలిచారు స్వామీజీ.

"ఇంతకాలానికి నీ సంస్థానంలోకి నీవు అడుగు పెట్టావు. మేమేకాదు ప్రజలంతా కూడ మీ దర్శనం కోసం ఎదురుచూస్తున్నవాళ్ళమే. ఈ మేలిముసుగు ఇంకా అవసరమా... ఒక్కసారి తొలగిస్తే మీ ముఖారవిందాన్నిగాంచి సంతోషిస్తాము" అనడిగాడు.

స్వామీజీ అభ్యర్థనమేరకు మేలిముసుగు తొలగించింది యువరాణి. అందరికీ నమస్కరించింది.

మబ్బు తొలగి తొంగిచూస్తున్న చంద్రుడిలా మేలిముసుగు తొలగిన అద్భుతమయిన ఆసౌందర్యరాశిని ఆమె ముఖవర్ఛస్సును గాంచి ఆశ్చర్యచకితులయ్యారంతా.

దివినుంచి ఒక తారక ఇలకు దిగి వచ్చిందా అనిపించింది. మరోసారి ఉత్సాహముతో జనం యువరాణికి చేస్తున్న జయఘోషతో ఆ ప్రాంతం మారుమ్రోగిపోయింది.

"జయము జయము యువరాణీ. ఇక రండు. జరగాల్సిన పనులు ఇంకా చాలా మిగిలివున్నాయి..." అని వెను



## సగం నిండిపోయింది

కొత్త పెళ్ళికూతురు సమంతకు కొత్త ఏడాదంతా బిజీయే. ఏకంగా ఐదు సినిమాలు ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతున్నాయి.

'రంగస్థలం', 'మహా నటి' సినిమాలతో శ్రీమతి సమంతగా సందడి చేస్తుంది. తమిళంలో సెట్స్‌పై మూడు చిత్రాలున్నాయి. ప్రాధాన్యం గల పాత్రల్లోనే ప్రయాణం సాగిస్తున్న సమంత అక్కినేనివారింట కోడలిగా ఎంపికలో మరింతగా ఆచితూచి వ్యవహరించాల్సివుంటుంది. ఆ విషయాన్ని తనే స్వయంగా చెప్తుకుంటున్నది కూడా. చేతిలో ఉన్న సినిమాలతో సగం డైరీ నింపేసింది. మిగతా సగాన్ని ఇంకెంత బాగా నింపగలదో చూద్దాం.



**మొదట కుటుంబం,**
**ఆ తరువాతే ఎవరయినా...**
**తల్లిదండ్రులు జీవించే దైవాలు,**
**పిల్లలు వారి ఆస్తి.**
-రజనీకాంత్, నటుడు




తిరగబోతూ చట్టున ఆగిపోయాడు స్వామి సత్యానంద. ఆయన చూపులు యువరాణి కంఠసీమమీద నిలిచాయి. వెలలేని రత్నహారాల మధ్య యువరాణి మెడలో దిష్టితాడులా కన్పిస్తోంది నల్లపూసలమాల ఒకటి. స్వామీజీ నుదురు ముడిపడింది.

నిజానికది సాధారణ పూసలదండకాదు. కొన్నాళ్ళ క్రిందట బొబ్బిలినుంచి తిరిగివస్తూండగా ఆ రాత్రి తమ కారులో ప్రయాణించిన యోగి మణిసిద్ధుడు రక్షాకవచంగా సంజనాకు ఒసగిన జపమాల. అప్పటి నుండి ఆ మాలను ధరిస్తూనే ఉంది.

"అవివాహితలు నల్లపూసలు ధరించకూడదుగదా. పైగా మీకు సంప్రాప్తం కానున్న వైధవ్యయోగాన్ని తప్పించే కార్యక్రమం ఇది. ఈ దండను తీసేయి తల్లీ" అంటూ హితవు పలికారు సత్యానంద.

"క్షమించండి స్వామీ. ఇది నల్లపూసలదండ కాదు. ఒక యోగీంద్రుడు రక్షాకవచంగా ఇచ్చిన తులసి జపమాల. దీన్ని తీసేయలేను" అంది.

"స్వానీ తీసి పక్కనుంచి తర్వాత ధరించవచ్చుగదా" అన్నాడు సత్యానంద.

"ఫరవాలేదు స్వామీ. ఇది నా గళసీమనే ఉండనీయండి" అంది.

"మీకు ఇంత గాఢనమ్మకం వుందని మాకు తెలియదుగదా. ఉంచండి" అని చెప్పి చందనపు కట్టెల చితివైపు నడిచాడు స్వామీజీ.

ఆ తర్వాత జరగాల్సిన తతంగం చకచకా ఆరంభమైంది. రాజా విష్ణుచంద్ర గజపతిమహదేవ్ గొడుగు నీడన ఒక పక్కగా చైర్లో కూర్చుని చూడసాగాడు.

ముందుగా - యువరాణికి ప్రతీకగా చీరచుట్టి పెళ్ళిచేసినఖడ్గాన్ని అలాగే తెచ్చి చందనపు కట్టెల మీద కంబళిమీద ఉంచారు. దానిపక్కనే యువరాణీని పరుండజేశారు. ఆ చితిలోపలే ఉంది వధింపబడిన వరుడు మేకపోతు కళేబరం. యువరాణిమీద పూలు పసుపుకుంకుమలు అక్షితలు చల్లారు.

ఆ చితికి ఎదురుగా వరుసగా నిలబడి పెద్దగా ముక్తకంఠంతో ఏవో మంత్రాలు చదవటం ఆరంభించారు స్వామీజీ శిష్యులు. తాంత్రిక క్రతులు ప్రయోగంలో మూడవదైన చివరి ఘట్టం ఆరంభమైంది.

ఫెళ్ళున తిరిగి వాద్యఘోష ఆరంభమైంది.

నపుంసక స్త్రీలు గుండెలు అవిసేలా తిరిగి బోరున విలపించసాగారు. ఇదంతా ఏమిటో చూస్తున్నవాళ్ళ కేమీ అర్థంగావటం లేదు.

అసలేం జరుగుతోందక్కడ. యువరాణిని చితి ఎక్కించారేమిటి? సజీవంగా దహనం చేయబోతున్నారా? అదీ రాజావారు అక్కడుండగానే.

ఏం జరగబోతోందో అర్థంగాక ఊపిరిబిగబట్టి వీక్షిస్తున్నారంతా. యువరాణికి సమీపంలోనే పరిచారికలు సిద్ధంగా నిలబడివున్నారు. తాంత్రిక క్రతువు సుమారు అర్ధగంట సాగింది.

ఏదో పెద్ద జాతర జరుగుతున్నట్టుగా లయ విన్యాసంతో అంతసేపూ వాద్యఘోష వినిపిస్తూనే ఉంది. అంతలో స్వామి సత్యానంద సైగ చేయగానే నౌకరు ఒకడు దివిటీ వెలిగించాడు. దాన్ని తీసుకెళ్ళి సాధారణ కట్టెలమీద డమ్మీ శవాలనుంచిన చితులు రెంటికీ వాడు నిప్పంటించాడు.

యువరాణి ఉన్న చందన కట్టెల చితికి అటు ఇటు పదడుగుల దూరంలో రెండు చితులూ భగభగ మంటలతో దగ్ధంకానారంభించాయి.

శిష్యులు ఆరుగురూ పెద్దగా మంత్రాలు చదువుతూనే ఉన్నారు. ఫెళ్ళున వాద్యఘోషమిన్నంటుతోంది. ఊపిరిబిగబట్టి ఉత్కంఠభరితులయి అంతా చూస్తున్నారు. యువరాణి చితిమీద అలా పడుకునే ఉంది. ఎవరికీ ఏమీ అర్థంగావటం లేదు.

ఇంతలో మరో విశేషం చూపరుల కంటపడి ఉలిక్కిపడేలాచేసింది. విభ్రాంతిచెంది రెప్పవేయటం మర్చిపోయి అలా చూస్తూండిపోయారు.

భగభగ మంటలతో తగలబడుతున్న చితి అగ్నికీలలు ఉన్నట్టుండి పైకి లేవటం ఆరంభించాయి. అవి ప్రాణం ఉన్నట్టు నిటారుగా పైకిలేస్తూ తాడులా పెనవేసుకొంటున్నాయి. సందిట లావున ధ్వజస్థంభాల్లా పైకి లేస్తున్నాయి.

ఒకటికాదు రెండుకాదు క్రమంగా అవి పన్నెండు అడుగుల ఎత్తుకు లేచాయి. చందనం చితికి ఇరువంకలా లేచిన అగ్నిస్తంభాలను చూసి అవాక్కయ్యారంతా. అదే సమయంలో స్వామి సత్యానంద గొంతు ఖంగున మ్రోగింది. "యువరాణీవారిని చితిని నుంచి దించండి. త్వరగా ఇటు తీసుకురండి" అంటూ.

ఆ మాటకోసమే ఎదురుచూస్తున్నట్టు పక్కనున్న పరిచారికలు యువరాణిని చితిని నుంచి కిందకు దించి వెంటనే పక్కకు తీసుకొచ్చేశారు. అలా తీసుకొస్తూండగానే అగ్నిస్థంభాలు రెండూ హరివిల్లులా చందనం కట్టెల చితివైపు వంగాయి.

చితికి నిప్పంటించాయి. మరుక్షణం చితి అంటుకొని మంటలు వ్యాపించనారంభించాయి. చందనం చితి అంటుకోగానే అగ్నిస్థంభాలు అదృశ్యమయ్యాయి. ఇవతలకు రాగానే యువరాణికి ఎందుకో అనుమానం వచ్చి తడవి చూసుకుంది.

బంగారు ఆభరణాలన్నీ భద్రంగా ఉన్నాయి. కాని మణిసిద్ధుడు ఇచ్చిన తులసిమాల లేదు. అదిరిపడి చితివైపు చూసింది. అంతవరకు తను పడుకున్న కంబళిమీద తెగిపడివుంది అది. అప్పటికే కంబళి అగ్నికి ఆహుతవుతోంది.

"మైగాడ్! మాల... తులసిమాల" అని అరుస్తూ చితివైపు పరుగెత్తబోతుంటే పరిచారికలు బలవంతంగా ఆపారు. "ఏమైనది? ఎందుకా కంగారు?" దగ్గరకు వస్తూ అడిగాడు స్వామి సత్యానంద.

"తులసిమాల... చితిమీద కాలిపోతోంది స్వామీ" దుఃఖాన్ని ఆపుకుంటూ చెప్పింది యువరాణి.

"అరెరె. ఎంతపని జరిగింది" అని నొచ్చుకుంటూ చితివంక చూశాడు సత్యానంద.

అగ్నిస్థంభాలు అదృశ్యమై మూడు చితులూ దగ్ధమవుతున్నాయి. చిటపటలాడి నీలిరంగు కాంతులు విరజిమ్ముతూ చితిలో తులసిమాలదగ్ధమైపోతోంది.

"అయ్యో! నేను చెప్తే విన్నావుకావు.తీసి పక్కనుంచి తర్వాత ధరించమంటిని వినలేదు. పాత తులసిమాల కదా.తెగి జారివుంటుంది.అయిందేదో అయింది బాధపడకు తల్లీ. ఏ గ్రహదోషం నిన్నంటకుండా పూజలో ఉంచిన శక్తివంతమైన స్ఫటికమాల నీకిస్తాను. నిశ్చింతగా ఉండు" అని ఓదార్చాడు. **ఇంకా ఉంది**

# ఫర్ U

## మెదడుకు శక్తి

ఎంతటి జిజ్ఞాసవంతులకయినా వయస్సు పెరుగుతున్నకొద్దీ జ్ఞాపకశక్తి తగ్గడం సహజం.

కొందరిలో మతిమరుపు చాలా ఎక్కువ కావచ్చు కూడా. వయస్సు పెరిగేటప్పుడు జ్ఞాపకశక్తి తగ్గకుండా వుండాలంటే ముందునుంచే ఆహార విషయాల్లో జాగ్రత్తలు పాటించాలి.

కాలీఫ్లవర్, ఆకుకూరలు, బ్రొకోలి వంటివి మతిమరుపును అడ్డుకోవడంలో ఉపకరిస్తాయి. బెర్రీ పండ్లు మెదడును చురుగ్గా ఉంచుతాయి.

మొలకెత్తిన విత్తనాలు వీలయినంత ఎక్కువగా తింటుంటే ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా లభించడమే కాకుండా, మెదడుకు కావాల్సినంత శక్తిని ఇస్తాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వడంతోపాటు జ్ఞాపకశక్తికి దోహదపడతాయని నిపుణులు పేర్కొంటున్నారు. ◆

## గొంతులో గరగర

చల్లని గాలుల్లో కలిగే సమస్యల్లో గొంతులో మంట ప్రధానంగా వుంటుంది.గొంతు మంటకు ఎన్నో కారణాలుంటాయి. ఎలర్జీ, బ్యాక్టీరియా, కలుషిత గాలి వంటివి ఇందుకు దారితీస్తాయి. గొంతులో మంట ఉండి, మింగడానికి ఇబ్బందిగా ఉన్నప్పుడు మెత్తని అరటిపండు తినడానికి సులువుగా వుంటుంది.

వీటిలోని విటమిన్లు, మినరల్స్ గొంతునొప్పి, మంటలను తగ్గించడంలో ఉపకరిస్తాయి.

గోరువెచ్చని నీటిలో కొద్దిగా నిమ్మరసం, తేనె వేసి కలుపుకుని తాగితే ఉపశమనంగా ఉంటుంది.

టీలో అల్లం, మిరియాలు వేసి, కొంచెం ఘాటుగా తయారుచేసుకుని తాగినా మంట తగ్గుతుంది. లవంగం బుగ్గలో ఉంచుకుని నెమ్మదిగా చప్పరిస్తుంటే ఫలితం ఉంటుంది. ◆

## బి.పి. నియంత్రణ

రక్తపోటునియంత్రణకోసం మాత్ర వేసుకుంటే సరిపోతుందనుకోకూడదు. ఆహార నియమాలది బి.పి. నియంత్రణలో కీలకపాత్ర వుంటుందని విస్మరించకూడదు. ముఖ్యంగా ఉప్పులేని ఆహారం బాగా నియంత్రిస్తుందని తాజా పరిశోధనల్లో మరోమారు రుజువయింది. తక్కువ కొవ్వు వుండే పప్పు దినుసులు, చేపలు, గింజలు వంటివి చాలా తక్కువ ఉప్పువేసుకుని తినాలి. ఈ విధంగా కొన్నాళ్ళపాటు జాగ్రత్త వహిస్తే బి.పిలో క్రమంగా తగ్గుదల కనపడుతుంది.

బి.పి. ఉన్నవాళ్ళు ఆహార నియమాలను తప్పనిసరిగా అనుసరించాలని నిపుణులు సూచిస్తున్నారు. ◆



Courtesy : FEMINA

Quality is important, not quantity. Qualitative education is better than quantitative education

## వ్యాయామాలు

ఇంతకు ముందయితే పిల్లలు ఆరుబయట హాయిగా ఆడుకునేవారు. కాబట్టి వారికి ఇతరత్రా వ్యాయామాలతో పని ఉండేది కాదు. కానీ, ఇప్పటి పరిస్థితి మారిపోయింది. ఆటల స్థానే డిజిటల్ ప్రపంచంలో మునిగి తేలుతున్నారు కాబట్టి, వారికి వ్యాయామాలు చేయాల్సిన అవసరం పెరిగింది.

ఎటువంటి శారీరక చురుకుదనం లేకుండా కూర్చోవడం ఎంతమాత్రం మంచిది కాదంటున్నారు నిపుణులు. చిన్నతనంలో శారీరకంగా చురుగ్గాఉన్న వాళ్ళు పెద్దయ్యాక శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఉంటారనేది నిపుణుల అభిప్రాయం.


యవ్వనదశలో ఎక్కువగా వ్యాయామంచేసేవాళ్ళు వృత్తిపరంగా కూడా విజయం సాధిస్తారని నిపుణులు పేర్కొంటున్నారు. ◆

## ఇవి వద్దు

ఆస్తమాగలవారు ఈ సీజన్స్‌లో తమ అలవాట్లను జాగ్రత్తగా మలుచుకోవాలి. లేనట్లయితే కొన్ని రకాల అలవాట్లు వ్యాధిని మరింతగా పెంచుతాయి. దోమలు పోవడానికి వెలిగించే కాయిల్స్, అగరబత్తీల పొగ వీరికి పడదు.ఎక్కువ భయం, కోపం, అతి సంతోషం వంటి భావోద్వేగాలు సైతం ఆస్తమాను ఎక్కువ చేస్తాయన్న అవగాహన అవసరం.

అత్యధిక గాఢతగల రసాయనాలకు దూరంగా వుండాలి.గోళ్ళకువేసే రంగు మొదలుకుని హెయిర్‌డై,సెంటు వాసనలువంటివి సైతం వీరికి పడకపోవచ్చు. చల్లని గాలిలో వ్యాయామాలు అస్సలు చెయ్యకూడదు.

ఎవరికి పడనివి వారు గుర్తించి,ఆ మేరకు అలవాట్లు మార్చుకుంటుంటే నియంత్రణలో వుంటుంది.



కామెడీ కథ

# సాహో వాసంతీ

“మన పెళ్ళయ్యి నిన్నటికి సరిగ్గా పది సంవత్సరాలు.అంటే నూటాఇరవై నెలలు”

“నాలుగు వందల ఎనభై వారాలు. రోజుల్లో చెప్పాలంటే మూడు వేల ఆరువందల యాభై రోజులన్న మాట. ఇవ్వాళ మూడువేల ఆరువందల యాభై ఒకటో రోజు” తను చెప్పదలుచుకున్నది చెప్పి, భర్త సమాధానం కోసం ఎంతో ఆసక్తిగా ఆయనవంకే చూస్తూ కూర్చుంది వాసంతి.

“గంటల్లోకీ, నిముషాల్లోకీకూడా మార్చిచెప్పవే”

“అలాగే... క్షణాల్లోకి కూడా మార్చి క్షణంలో చెప్తా ఉండండి” అంటూనే సెల్ఫోన్లో కాలిక్యులేటర్ నొక్కింది వాసంతి.

“ఎనభై ఏడువేల ఆరువందల గంటలండీ. యాభై రెండు లక్షల యాభై ఆరు వేల నిమిషాలు. సెకండ్లు కూడా చెప్పమన్నారుగా. ఒక్క క్షణం ఉండండి.

“ఆ... ముప్పై ఒక్క కోట్ల యాభై మూడు లక్షల అరవైవేల క్షణాలు” చెప్పి సెల్ పక్కన పెట్టింది.

“అమ్మో... ఆపైన చెప్పిన అరవై వేల సెకండ్లూ తీసేసినా (తరుగు) ముప్పై కోట్ల యాభై మూడు లక్షల క్షణాలు నిన్ను భరించానంటే వాసంతీ” వీలయినంత ఆశ్చర్యపోతూ అన్నాడు శ్రీనివాస్.

“అయ్యో... అరవై వేల క్షణాలు తీసేస్తారా! మీకు కాలం విలువ తెలీదులాగుంది. అన్ని క్షణాలంటే మాటలా ఏమండీ! సుమారు మండలం రోజులు మరి!” బుగ్గలు నొక్కుకుంటూ అన్నది వాసంతి.

“ఇప్పటికైనా నేను నిజాయితీపరుడ్నని ఒప్పుకో. ఎంతలేదన్నా మంగళసూత్రం కట్టిన మరుక్షణం నుండీ నువ్వు నన్ను వేధించావనటం సబబు కాదుగా. ఏ మాటకామాటే చెప్పుకోవాలి మరి.

పెళ్ళయ్యాక అటు మూడు నిద్రలు, ఇటు మూడు నిద్రలు కలిపి ఆరురోజులు, వెన్నంటివచ్చిన ఆషాఢం ముప్పైరోజులూ, కొత్తల్లో కాస్త కనికరించటమో, మరేదో (కొసరు) అలా మరో నాలుగు రోజులు కలిపి తీసేశానంతే” చూస్తున్నట్లు నటిస్తున్న వార పత్రికను మూసేస్తూ అన్నాడు శ్రీనివాస్.

“నా వేధింపుల సంగతి మళ్ళీ మాట్లాడుకుందాం గానీ మీరు, మీవాళ్ళు మావాళ్ళని వేధించి వేధించి తీసుకున్న కట్నం ఎంతండీ... నలభైవేలా, నలభై అయిదా” వచ్చే నవ్వుని బలవంతంగా ఆపుకుంటూ అడిగింది వాసంతి.

“ఆ... నలభయ్యా... అరవయ్యా... ఇంకా నయం. మేం అడిగింది ముప్పై వేలయితేనూ!” అన్నాడు శ్రీనివాస్.

“ముప్పయ్యా..మీవాళ్ళు అడిగింది ముప్పయ్యా!”

“అవునే... అవును ముప్పయ్యే...”

“ఏంటి మీరు మరీ అంత చీపా అన్నట్లు ముప్పయ్యా,ముప్పయ్యా అని మూతిమూడువంకర్లు తిప్పుతూ ఒకటికి మూడుసార్లు అంటున్నావ్”

“భలేవారే... మీరు చీపని నేనెప్పుడూ అనుకోలేదు. అనుకోలేను కూడా. అయినా పది సంవత్సరాల క్రితం ముప్పై వేలంటే ఈ రోజుల్లో ఎంతలేదన్నా నాలుగులక్షల పైమాటే” అని ఫక్కున నవ్వేసింది పాపం నవ్వు ఆపుకోలేక వాసంతి.

“మావాళ్ళు అడిగింది ముప్పై అయినా మీవాళ్ళు గీచిగీచి బేరం ఆడి వాళ్ళతో, వీళ్ళతో రాయబారాలు

## పెనుమాక నాగేశ్వరరావు

జరిపి చివరికి ఇరవైఏడువేలకి ఒప్పించారు. "ఆ సంగతి నీకుతెలీదేమో"పౌరుషంగా అన్నాడు శ్రీనివాస్.

"మీరు నచ్చారు. ఇక కట్నం గురించి నేనేం పట్టించుకోలేదు అంతే" అని ఓరకంట భర్త ముఖారవిందాన్ని తిలకించింది. మందస్మిత వదనానికి కాస్తంత గంభీరత పులుముకున్నట్లు తోచింది భర్త ముఖం.

"అయినా ఇప్పటి లెక్కలప్రకారం మూడు లక్షల తక్కువేం కాదు"

"అవునే నీకు తోచనప్పుడల్లా కట్నం ప్రసక్తితీసుకువస్తావ్. ఇప్పటి ప్రకారం, ఇప్పటి ప్రకారం అంటూ లెక్కలు గట్టి చెప్తావ్. ఏమిటి నీ ఉద్దేశ్యం. ఇప్పుడయితే నాకు మూడు లక్షలు ఇస్తారనేనా?"

"ఇప్పుడు మీకు మూడేమిటి ఆరిస్తారు"

"అవునా... ఏమిటీ వెటకారమా"

"అదేంకాదు. రెండుకాళ్ళప్పుడే మూడు లక్షలయితే మూడు కాళ్ళప్పుడు ఆరన్నా ఇవ్వద్దా ఏమిటీ?" అని కిసుక్కున నవ్వేసింది.

> పేదరికం అనేది స్వయంకృతం కాదు. స్వేచ్ఛగా ఎదిగేందుకు అవకాశం కల్పిస్తే ఎవరైనా మర్రి వృక్షమవగలరు. -మహమ్మద్ యూనస్, బంగ్లాదేశ్ ఆర్థికవేత్త



"ఓయ్... నువ్వయితే ఉక్రోషంకొద్దీనో, అసూయకొద్దీనో యాభైల్లో పడ్డారు, యాభైల్లో పడ్డారు అంటూ ఆడిపోసుకుంటావుగానీ బయటికి వెళ్తే మన వయసు నలభైల్లోనే తెలుసా" గర్వం వినిపించింది భర్తమాటల్లో వాసంతికి. మూతి బిగించి అద్దం తెచ్చి చూపించింది భర్తకి. "తెల్లబడ్డ జుట్టు చూసుకోమనేగా? అంత వెటకారం అక్కర్లా. ఎందుకంటే ఈ రోజుల్లో పెళ్ళి పీటల మీద కూర్చుంటున్నవాళ్ళే రంగులద్దుకుని జీలకర్రా బెల్లం పెట్టుకుంటున్నారు. ఈమాత్రం నెరుపుకు వెరవక్కర్లేదు"

"తలమాయటం గురించికాదు నేనంటున్నది"

వాసంతిమాటలు పూర్తి అయ్యీ కాకముందే అంతెత్తున ఎగిరిపడుతూ "ఓయ్ ఏంటా మాటలు, తలనెరవడానికి, మాయడానికి తేడాఉందని తెలిసి మాట్లాడుతున్నావా? తెలియక మాట్లాడుతున్నావా? జాగ్రత్తగానోరు, ఒళ్ళు అదుపులో పెట్టుకో చెప్తున్నా" అని ఆయాసపడ్డాడు కాసేపు.

"ఊర్కినే ఆయాస (హైరానా) పడిపోకండి. ఆ రెండింటికీ, తేడా నాకు తెలీదు. నెరవటం గురించే నాకు తెలుసు" అనునయంగా చెప్పింది వాసంతి.

భార్య మాటలు శ్రీనివాసుకు కొంత ఉపశమనం కలిగించినాయి. ఊరడిల్లాడు. తేరుకుని తెప్పరిల్లాడు. "తలవంచి తాళి కట్టించుకున్నావు గుర్తుపెట్టుకో"

"పెళ్ళిచూపులప్పుడే మీరు తలవంచి నన్ను చూశారు, అదీ గుర్తుపెట్టుకోండి"

"నేను కుర్చీలో కూర్చున్నాను. నువ్వు నేలమీద చాప వేసుకుని కూర్చున్నావు. ఎవడైనా తలవంచేగా చూడాల్సింది?" అన్నాడు శ్రీనివాస్.

"అందుకోసమే అసలు ఆడపిల్లని అలా కూర్చోబెట్టేది అది తెలుసుకోండి. మీ తల (మెడలు) వంచటం పెళ్ళిచూపుల నాటి నుంచే మొదలవ్వాలని ఆ ఏర్పాటు" అంది వాసంతి.

"నీ సొంత తెలివితేటలు ఆపవే" సినిమా ఫక్కీలో అన్నాడు శ్రీనివాస్.

"ఉన్నమాటంటే ఉలుకే మరి" అంది వాసంతి.

"ఇవన్నీసరేగానీ మళ్ళీమర్చిపోతాను.నువ్వుకాపురానికి వచ్చేటప్పుడు ఒక్కొక్కటి అయిదుకిలోలచొప్పున అయిదురకాల స్వీట్లుతెమ్మంటే మీవాళ్ళు మూడు రకాలే తెచ్చారుట ఎందుకని" కోపంగా అడిగాడు.

"ఆ రెండు రకాలు తగ్గించబట్టే మీకు యాభై దాటినా షుగరూ,గట్రా రాకుండా ఉంది గుర్తుపెట్టుకోండి" అంది వాసంతి.

"ఏమితెలివి! ఏమి తెలివి! పుట్టింటి వాళ్ళ మీద పురుగు పడనీయదు మహాతల్లి" గొణిగినట్లుగా అన్నాడు శ్రీనివాస్.

"ఏం...మెట్టినింటి వాళ్ళమీద మాత్రం ఈగ వాలనిస్తున్నానా! మొన్నటికి మొన్న మీ గోపాలరావు మామయ్య వచ్చి మిమ్మల్నందర్నీ ఏవేవో అనేస్తుంటే నేను కదూ సుత్తిమెత్తగా ఆయన నోరు మూయించింది?" నిలదీసినట్లు అడిగింది భర్తని వాసంతి.

"అందుకేగా మూడువేలు తక్కువైనా ముచ్చటపడి మూడుముళ్ళూ వేసిందీ" భయంభయంగా భార్య వంక చూస్తూ మెల్లగా అన్నాడు శ్రీనివాస్.

"అదిగో అక్కడే వస్తుంది మీకు, నాకు. ముష్టి మూడువేలని పెళ్ళయ్యి పదేళ్ళయినా మర్చిపోకుండా దెప్పుతున్నారంటే మీరు ఎంత డబ్బుమనుషులో అర్థమవుతున్నదండీ" జీరబోయిన గొంతుతో అనగలిగింది వాసంతి.

"నన్ను డబ్బుమనిషి అనటానికి నీకు నోరెట్లా వచ్చిందే వాసంతీ... నేను డబ్బుమనిషినని నా దగ్గర కాదు మీ రెండో అన్న దగ్గర అని చూడు ఏమవుతుందో" పౌరుషంగా అన్నాడు శ్రీనివాస్.

"రెండో అన్నదగ్గరా!"అనేసి అంతలోనే అందులో ఏదో తిరకాసు ఉందని అర్థం చేసుకుంది వాసంతి. ఆ రహస్యమేదో భర్తదగ్గర్నుంచే రాబట్టాలని నిర్ణయించుకుంది.

"ఏం జరిగిందేమిటీ" లాలనగా అడిగింది.

"ఇప్పుడా విషయాలన్నీ ఎందుకులే"

"కాదులే... ఊర్కినే అడుగుతున్నా... అయినా మనిద్దరిమధ్యా రహస్యాలేమిటీ"

"ఈ విషయం మనిద్దరిమధ్యనే ఉండాలి మరి"

## ఏకంగా మూడు

శాండల్‌వుడ్‌లో ఆల్రెడీ యూటర్న్ తీసుకున్న శ్రద్ధాశ్రీనాథ్ టాలీవుడ్ టర్నింగ్‌కు రెడీ అయిపోయింది. ఒకటీ, రెండూ కాదు, ఏకంగా మూడు ప్రాజెక్టులకు సంతకాలు చేసేసింది.

'నిన్ను వదిలి నేను పోలేను'లో తెలుగులో కెరీర్ ఆరంభంలోనే హోమ్ మేకర్‌గా నటించడం విశేషం. తన పాత్ర ప్రాధాన్యం, స్క్రిప్టు- అన్నీ బ్రహ్మాండంగా నచ్చేయడంతో వెనుతిరగలేదు. ఆ వెంటనే మరో రెండు ఆఫర్లకు సై అన్నది శ్రద్ధా శ్రీనాథ్.



"అబ్బే నేనెవర్తో అంటానండీ!"

తెల్లవారితే పెళ్ళనగా మీ రెండోఅన్న మాఆఫీసుకు వచ్చి మూడువేల రూపాయలు ఎంత ప్రయత్నించినా దొరకలేదనీ, మీ నాన్న తెగ బాధపడిపోతున్నాడని వాపోయాడే. వాడిపోయిన వాడిముఖం చూసి... కాదు కాదు కళకళలాడే నీ ముఖంగుర్తుచేసుకుని మాకొలీగ్ దగ్గర అప్పుచేసి మరీ ఇచ్చి పంపానే. ఆ అప్పు వడ్డీతో కలిపి నాలుగువేలా రెండువందల యాభైరూపాయలు అతగాడికి కట్టేశాను తెలుసా?"

విషయం విన్న వాసంతి 'అమ్మా అన్నయ్యా! మా ఆయన దగ్గరే టోకరావేసి మూడు వేలు కొట్టేశావా... చెప్తా... నీ దగ్గర ఆరువేలు కాజేస్తా చూడు' మనసులోనే అనుకున్నది వాసంతి.

ఇంటిగుట్టు (అదీ పుట్టింటిది) బయటపెట్టటం ఏమాత్రం మంచిది కాదనుకున్న వాసంతి భర్త దగ్గర మాత్రం గుంభనంగా ఉండిపోయింది. అంతలోనే తెలివితెచ్చుకుని "ఏవండీ నిజంగా మీకు నేనంత నచ్చానా అండీ" అంటూ రాగాలు తీసింది.

"నచ్చబట్టేగా రహస్యంగా డబ్బు ఎదురిచ్చి మరీ చేసుకున్నాను!" అని భార్యను దగ్గరకు తీసుకున్నాడు శ్రీనివాస్.

అతని ఒడిలో ఒదిగిపోతూ మురిసిపోయిన వాసంతి తనదైన శైలిలో భర్తను మురిపించింది.

"వాసంతీ ఈ విషయం మీ అన్నదగ్గర ప్రస్తావించకు. బాగుండదు, బాధపడతాడు పాపం. నేనెవ్వరికీ చెప్పనని మాటిచ్చాను. నీకసలే తెలియనీయద్దన్నాడు కూడా" అన్నాడు శ్రీనివాస్.

"ఛ ఛ... నేనెందుకు అంటాను... భలేవారే" అని భర్తతో అన్న వాసంతి లోపల మాత్రం 'అన్నా చూడు నీవు నా భర్త దగ్గర అబద్ధం చెప్పి తీసుకున్న మూడువేలకు మరో పదివేలు కలిపి... పదమూడు వేలు వసూలు చేస్తాను" అని ప్రతిజ్ఞ చేసుకుంది.

"ఆ రోజుల్లో మూడువేలంటే ఇప్పుడెంత వాసంతీ" అడిగాడు శ్రీనివాస్.

తడబడిన వాసంతి వెంటనేతేరుకుని "ఆహా... మీ బుర్రే బుర్రండి... ఆ ఎంత ఈ పదేళ్ళకి బ్యాంకు వడ్డీ కలుపుకున్నా మహా అయితే ఎనిమిది వేలవుతుందేమో"

"బ్యాంకువడ్డీ ఎలా కుదురుతుందిలే... బ్యాంకులో అప్పు తీసుకుంటే తిరిగి కట్టాలని ఎవరు అనుకుంటున్నారుగానీ! ఒకవేళ నాబోటివాడెవడైనా తిరిగి కట్టేద్దామనుకున్నా ఏ సర్కారువారో మాఫీచేసి పుణ్యం (పాపం!) మూటకట్టుకుంటుంటేనూ!

"అబ్బే అయినవాళ్ళ దగ్గర అలా లెక్కలేం వేసుకుంటాంలెండి" అంది వాసంతి.

"తీసుకుంటాం అని కాదు ఇందాకటి నుంచి నువ్వు వేస్తున్న లెక్కల్లో కలపటానికిలే" అని పెద్దగా నవ్వేశాడు శ్రీనివాస్.భర్త గురి చూసి వదిలిన డైలాగ్‌కు విస్తుపోవటం వాసంతివంతయింది.

ఎక్కువ సమయం వృథా చేయలేదు వాసంతి. మర్నాడే భర్త ఆఫీసుకు వెళ్ళగానే అన్నకు ఫోను చేసింది. డబ్బుల విషయమే ప్రస్తావించలేదు. చాలా తెలివిగా "అన్నయ్యా నువ్వు నా పెళ్ళికి ముందురోజు మీ బావగార్ని కలిశావా?" అని మాత్రమే అడిగింది.

"అమ్మావాసంతీ ఆ విషయాలన్నీ ఇప్పుడెందుకు... వచ్చేవారం నేను మీ ఊరువద్దామనుకుంటున్నాను. అప్పుడన్నీ వివరంగా మాట్లాడుకుందాం. సరేనా... నేనిప్పుడు కొంచెం బిజీగా ఉన్నాను. ఉంటాను" అని ఫోనుపెట్టేశాడు వాసంతి అన్న రవి.

అన్న పడ్డ కంగారు చూసి నవ్వుకుంది వాసంతి. తన పెళ్ళికిముందు అల్లరిచిల్లరగా తిరిగిన అన్నయ్య, ఇప్పుడు స్థితిపరుడయ్యాడు.

తానూ అతన్ని ఉడికించాలని అనేసింది.

హఠాత్తుగా ఊడిపడ్డాడు రవి.

అతని ఆకస్మికరాక వాసంతిని, శ్రీనివాస్‌ని కూడా సంతోషపరిచింది. ఉభయకుశలోపరి అయినతర్వాత భోజనాలు వగైరాలన్నీ పూర్తిచేశారు.

"చెల్లాయ్... నీ పెళ్ళప్పుడే నీకు ఓ ఉంగరం చేయించాలనుకున్నాను. కుదర్లేదు. ఇప్పటికి వీలుబడింది. అప్పటికీ ఇప్పటికీ బంగారం ధర దాదాపు ఆరురెట్లు పెరిగింది.

అప్పుడు మూడు వేలతో వచ్చే రింగు ఇప్పుడు పదిహేడు వేలయిందమ్మా. అయినా ఫరవాలేదు. తీసుకో" అంటూ చెల్లికి అందించాడు రవి.

"నేను ఊర్కే అన్నాను అన్నయ్యా. నువ్వేంటి" అంటూనే ఆనందంగా అందుకుంది వాసంతి. సెలవులేని కారణంగా వెంటనే తిరిగి వెళ్ళిపోయాడు రవి.

ఆఫీసుకు వెళ్ళబోతూ "మొత్తానికి నా బాకీ వసూలు చేశావన్నమాట" భార్యవంక చూస్తూ అన్నాడు శ్రీనివాస్.

"తమ్ముడు తమ్ముడే, పేకాట పేకాటే అంటే ఇదేనండీ" రహస్యం చెప్పినట్లు చెప్పిన వాసంతి తనకు తనే 'సాహో వాసంతీ' అనుకుని భుజాలు చరుచుకుంది.

మరుసటి నెలలో రవి నుంచి ఫోను వచ్చింది. వాళ్ళ అమ్మాయి పుష్పవతి అయిందని చెప్పి చెల్లెల్ని, బావగార్ని ఆహ్వానించాడు రవి.

వెళ్తూ వెళ్తూ రవి తనకి ఇచ్చిన రింగునే మేనకోడలికి కానుకగా తీసుకుని బయలుదేరింది. "వాసంతి వాళ్ళిచ్చింది వాళ్ళకే ఇవ్వటం బాగుండదు వాసంతీ" అని చెప్పి ఒప్పించలేకపోయాడు శ్రీనివాస్.

"మీకుతెలీదు. మీరూర్కోండి నేచూసుకుంటాగా అవన్నీ. మా అన్నయ్య మా వదినకు తెలీకుండా నాకు రింగు తెచ్చి ఉంటాడు. కాబట్టి మీరు భయపడకండి. మా అన్నయ్య ఈ విషయంలో తేలుకుట్టిన దొంగ. అంతే" చెప్పింది వాసంతి.

'ఈ ఆడోళ్ళు మనకి అర్థం కారు. వాళ్ళన్నీ 'అర్థం' చేసుకోగలరు' అనుకున్నాడు శ్రీనివాస్.

తనుకూడా మనసులో 'సాహో వాసంతీ' అని అనుకోకుండా ఉండలేకపోయాడు. S

**నీవు ఇతరులకు ఎంత ఉపకారం చేయగలవో అంతా చేయి. ఆ ఉపకారమును ఎన్ని విధాల చేయగలవో అన్ని విధాలా చెయ్యి. ఎన్నిసార్లు చేయగలవో అన్నిసార్లు చెయ్యి. ఎంతమందికి చేయగలవో అంతమందికీ చెయ్యి.**






# సిరిమల్లె పూవ్వల్లె నవ్వు

ప. అ. సిరిమల్లె పూవ్వల్లె నవ్వు
చిన్నారి పాపల్లె నవ్వు
చిరకాలముండాలి నీ నవ్వు
చిగురిస్తూ ఉండాలి నా నవ్వు ॥సిరిమల్లె॥

చ. చిరుగాలి తరగల్లె మెలమెల్లగా
సెలయేటి నురుగల్లె తెలతెల్లగా ॥2॥
చిననాటి కలలల్లె తియతియ్యగా
ఎన్నెన్నో రాగాలు రవళించగా ॥సిరిమల్లె॥

చ. నీ పెదవిపై నవ్వులే కెంపుగా
నీ కనులతో నవ్వు తెలిమెరుపుగా
చెక్కిళ్ళపై నవ్వు నునుసిగ్గుగా ॥2॥
పరువాన్ని ఉడికించి ఉరికించగా ॥సిరిమల్లె॥

చ. నీ నవ్వు నా బ్రతుకు వెలిగించగా
ఆ వెలుగులో నేను పయనించగా ॥2॥
ఆ. వెలుగుతూ వుంటాను నీ దివ్వెగా ॥2॥
నే మిగిలి వుంటాను తొలి నవ్వుగా... తొలినవ్వుగా ॥సిరిమల్లె॥

సంగీతం చక్రవర్తి గానం బాలు, జానకి

'మీ ఆలోచనలను ఎప్పటికప్పుడు రాసి వుంచుకుంటారా?' అని అభిమానులు ఆత్రేయను అడిగితే-
'నా ఆలోచనలు రాతల్లో కాదు - తల్లోనే వుంటాయి' అని ఆయన సమాధానం.




# ఇరుసులేని బండి

## పాడిపంటలు

ప. అ. ఇరుసులేని బండి ఈశ్వరుని బండి చిరతలే లేనిది
చిన్నోడి బండి ఆc తొట్టిలో ఉన్నాడు జగమొండి
వాడి దూకుడికి ఆగలేరు తప్పుకోండి
ఆ. ఇరుసులేని బండి ఈశ్వరుని బండి
చిరతలే లేనిది చిన్నోడి బండి

చ. అ. వయసులో ఉన్నది దూకుడున్నది
దాన్ని ఎగదోసే చిన్నది పక్కనున్నది
ఆ. చిన్నదాని చేతిలో చిరతలున్నవి
ఎంత చెలరేగినా నీకు హద్దులున్నవి
అ. హద్దులన్ని సద్దులేని ముద్దులతో చెరిగిపోతవి
ఆ. తందానా తాననాన తందనాన
అ. తందానా తాననాన తందనాన ॥ఇరుసు॥

చ. ఆ. ఎగిరెగిరి పడుతున్న కోడెగిత్తలు అవి
ఏనాడు మోయాలి మోపెడంతలు
అ. ఎత్తుపల్లం చూస్తేనే ఇన్ని గంతులు
మనది మెత్తనైన దారైతే ఏల పంతాలు
ఆ. పగ్గాలు లేనివాడు పంతాలు గెలవలేడు
అ. ద సరి... గరిసనిద... ద ద ద...
ఆ. స నిసరిసని దప పపప ॥ఇరుసు॥

చ. ఆ. పచ్చని వరిచేను పరువంలో వున్నది
అ. పులక పులకలో వలపు గిలిగింత ఉన్నది
వలపుపంట ఎప్పుడని కలలు గంటున్నది
ఆ. సంకురేత్రి పండుగకే సంబరాలు కాసుకున్నవి హోయ్ ॥ఇరుసు॥

సంగీతం కె.వి.మహదేవన్ గానం బాలు, పి.సుశీల

# నాన్‌వెజ్ వెరైటీలు

మాంసాహారప్రియులు ఎప్పటికప్పుడు కొత్త కొత్త రుచులు అన్వేషిస్తుంటారు. అటువంటివారికోసం కొన్ని మాంసాహార వంటకాల తయారీవిధానాలు.



Courtesy : UPPERCRUST

## రొయ్యలు, పాలకూర

**కావాల్సిన పదార్థాలు :** అరకిలో మధ్యస్థమైన సైజ్ గల రొయ్యలు, పాలకూరకట్ట, ఒక టొమేటో, ఏడు ఎండుమిరపకాయలు, ఒక టీస్పూన్ వేయించిన ధనియాలు, అరటీస్పూన్ జీలకర్ర, చింతపండు గుజ్జు, అరటీస్పూన్ పసుపు, అరచెక్క కొబ్బరి తురుము, ఒక టీస్పూన్ అల్లం, రెండు, మూడు వెల్లుల్లిరెబ్బలు, ఒక ఎండుమిరపకాయ, కరివేపాకు, రెండు టీస్పూన్లు మినపప్పు.

**తయారుచేసే విధానం :** రొయ్యలు శుభ్రంచేసి, పసుపు, ఉప్పు కలిపి పక్కన ఉంచుకోవాలి. పాలకూర కడిగి, ఆకులు ఒలుచుకోవాలి. సన్నగా తరగాలి. కాడలు విడిగా కట్ చేసుకోవాలి. కొబ్బరి తురుము, ఎండు మిరపకాయలు, ధనియాలు, జీలకర్ర, పసుపు, చింతపండుగుజ్జు గ్రైండ్‌చేసి పక్కన ఉంచుకోవాలి. పచ్చివాసనపోయేదాకా మసాలా ఉడికించాలి. పాలకూర కలిపి ఉడికించాలి. టొమేటో ముక్కలు కలిపి, ఇంకొంతసేపు ఉడకనివ్వాలి. నాన బెట్టిన రొయ్యలు వేసి ఉడికించాలి.

విడిగా ప్యాన్‌లో నూనె వేడిచేసి వెల్లుల్లిముక్కలు, ఆవాలు, మినపప్పు, కరివేపాకు, ఎండుమిరపకాయ వేసి చిటపటలాడాక రొయ్యల మిశ్రమంలో కలపాలి. అన్నం, చపాతీలకు మంచి కాంబినేషన్.

## మకెరెల్ ఫిష్‌ఫ్రై

**కావాల్సిన పదార్థాలు :** ఐదువందల గ్రాములు మకెరెల్ (చిన్నరకం చేపలు), మూడు టేబుల్ స్పూన్లు బియ్యం పిండి, ఒక టీస్పూన్ పసుపు, రెండు టేబుల్ స్పూన్లు కారం, ఒక టేబుల్ స్పూన్ చింతపండురసం, రుచికి ఉప్పు, చేపలు వేయించడానికి నూనె.

**తయారుచేసే విధానం :** ఒక పాత్రలో బియ్యంపిండి, పసుపు, కారం, ఉప్పు, చింతపండురసం కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని చేపలకు పట్టించి, ఓ గంట నానబెట్టాలి. ప్యాన్‌లో రెండు టేబుల్ స్పూన్లు నూనె వేడిచేసి సన్నని సెగపై ఉంచి చేపలు వేసి ఐదునిమిషాలు ఉడికించాలి. రెండోవైపునకు తిప్పి మరో ఐదునిమిషాలు ఉడికించాలి. వేడిగా తినేయాలి.



## కింగ్ ఫిష్ ఫ్రై

**కావాల్సిన పదార్థాలు :** మూడు మందంగాగల చేప ముక్కలు, ఒక టేబుల్ స్పూన్ కారం, రెండు టేబుల్ స్పూన్లు బియ్యంపిండి, ఒక టీస్పూన్ పసుపు, ఒక టేబుల్ స్పూన్ అల్లం, వెల్లుల్లిపేస్ట్, రుచికి ఉప్పు, వేయించడానికి నూనె, గుప్పెడు కొత్తిమీర.

**తయారుచేసే విధానం :** చేపముక్కలు శుభ్రంచేసుకుని ఆరనివ్వాలి. పాత్రలో అన్ని పొడులు, ఉప్పు, చింతపండురసం, అల్లం-వెల్లుల్లి పేస్ట్ కలుపుకుని, ఈ మిశ్రమాన్ని ముక్కలకు పట్టించి, నాననివ్వాలి. నాన్ స్టిక్ ప్యాన్ వేడిచేసి నూనెపోసి, కాగాక చేప ముక్కలు వేసి సన్నని సెగపై రెండువైపులా వేయించి తీసేసి, తరిగిన కొత్తిమీరతో అలంకరించి, వడ్డించాలి.

## లేడీ ఫిష్ కర్రీ

**కావాల్సిన పదార్థాలు :** మూడు వందల గ్రాములు లేడీ ఫిష్, ఒక టేబుల్ స్పూన్ కారం, ఒక టేబుల్ స్పూన్ అల్లం-వెల్లుల్లి పేస్ట్, ఒక టీస్పూన్ నిమ్మరసం, ఒక టేబుల్ స్పూన్ రవ్వ, అరటీస్పూన్ పసుపు, ఉప్పు, వేయించడానికి నూనె.

**తయారుచేసే విధానం :** చేపలు శుభ్రంచేసి ఒక పాత్రలో వేసి, కారం, బియ్యంపిండి, పసుపు, తగినంత ఉప్పు, అల్లం-వెల్లుల్లి పేస్ట్, నిమ్మరసం, ఒకటి, రెండు టేబుల్‌స్పూన్లు నీరు కలిపి చేపలకు పట్టించాలి. అరగంట నాననివ్వాలి.

ప్లేట్‌లో రవ్వ పరిచి, చేపలకు రెండువైపులా పట్టించాలి. ప్యాన్ వేడిచేసి ఒకటి, రెండు టేబుల్ స్పూన్లు నూనెవేసి, చేపలను మధ్యస్థంగాగల సెగపై

## మటన్ ఘీ రోస్ట్

**కావాల్సిన పదార్థాలు :** ఒక కిలో మటన్, నాలుగు టేబుల్ స్పూన్లు నెయ్యి, రెండు టేబుల్ స్పూన్లు అల్లం-వెల్లుల్లి పేస్ట్, ఒక టేబుల్ స్పూన్ రిఫైండ్ ఆయిల్, ఉప్పు, అరటీస్పూన్ పసుపు, ఒక టేబుల్ స్పూన్ ధనియాలపొడి, ఒక ఉల్లిపాయ.

**పేస్ట్‌కోసం :** పదిహేను ఎండుమిరపకాయలు, రెండు ఉల్లిపాయలు, టీస్పూన్ జీలకర్ర, ఆరు లవంగాలు,



రెండువైపులా, రవ్వ బ్రౌన్‌కలర్ వచ్చేదాకా వేయించాలి. వేడిగా వడ్డించాలి.


ఐదు యాలకులు, రెండు దాల్చినచెక్కముక్కలు, ఒక టేబుల్ స్పూన్ మిరియాలు, అరటీస్పూన్ ఆవాలు, అరటీస్పూన్ మెంతులు, రెండు టేబుల్ స్పూన్లు అల్లంముక్కలు, ఎనిమిది వెల్లుల్లిరెబ్బలు, ఒక టేబుల్ స్పూన్ చింపపండుగుజ్జు,

**తయారుచేసే విధానం :** ప్యాన్‌లో మూడు కప్పులు నీరుపోసి పేస్ట్‌కోసం ఉద్దేశించినపదార్థాలన్నీ కలుపుకుని తొంభైశాతం నీరు ఆవిరయ్యేదాకా ఉడికించాలి. మసాలా దినుసులన్నీ బాగా ఉడుకుతాయి.



ఆరాక బ్లెండ్ చేసుకోవాలి. అడుగులోతుగాగల ప్యాన్ తీసుకుని రెండు టేబుల్‌స్పూన్లు నెయ్యి, ఒక టేబుల్ స్పూన్ నూనెవేసి అల్లం-వెల్లుల్లి పేస్ట్ వేయించాలి. రెండు నిమిషాలకు ఉల్లిపాయముక్కలు వేసుకోవాలి. ఉల్లిపాయ ముక్కలు బ్రౌన్‌కలర్‌లోకి వచ్చాక, మటన్ ముక్కలు వేసి ఇంకో ఐదునిమిషాలు వేయించాలి.

పసుపు, ఉప్పు, ధనియాలపొడి కలిపి, మటన్ గోల్డెన్ బ్రౌన్‌కలర్‌లోకి వచ్చేవరకు వేయించాలి. కప్పు నీరు కలిపి, మధ్యస్థంగాగల సెగపై ఉంచాలి. మటన్ మూడొంతులు ఉడికాక, రుబ్బిన మసాలా



## మీన్ పులి మంచి

**కావాల్సిన పదార్థాలు :** 500 గ్రాములు మకెరెల్ (చిన్న చేపలు), రెండు ఉల్లిపాయలు, మూడు పచ్చిమిరపకాయలు, ఏడు వెల్లుల్లిరేకలు, అరంగుళం అల్లంముక్క, పావుటీస్పూన్ మెంతులు,

టీస్పూన్ పసుపు, అరటీస్పూన్ జీలకర్ర, పావుటీస్పూన్ ఆవాలు, రెండు టీస్పూన్లు ధనియాలు, పది ఎండు మిరపకాయలు, రెండు టేబుల్ స్పూన్లు చింతపండు రసం, రుచికి ఉప్పు, కరివేపాకు, రెండు టీస్పూన్లు నూనె, నాలుగు మిరియాలు, మూడు కప్పులు నీరు, కొత్తిమీర.

**తయారుచేసే విధానం :** చేపలు శుభ్రంచేసి కడగాలి. ఉప్పు, కరివేపాకు, ఆవాలు, కొత్తిమీర, పచ్చిమిరపకాయలు మినహా మిగతా పదార్థాలన్నీ గ్రైండ్ చేసుకోవాలి. వెడల్పాటి మూతిగల పాత్ర తీసుకుని రుబ్బిన పేస్ట్, ఉప్పు, మూడు కప్పుల నీరు కలిపి మరిగించాలి.

పచ్చిమిరపకాయలు నిలువుగా తరిగి, చేపలతో పాటు గ్రేవీలో వేసి మధ్యస్తంగా వుండే సెగపై పదిహేను నిమిషాలు ఉడికించాలి.

చింతపండురసం కలిపి, సన్నని సెగపై పదినిమిషాలు ఉంచాలి. విడిగా మరో ప్యాన్‌లో రెండు టీస్పూన్లు నూనె వేసి కరివేపాకు, ఆవాలు వేసి వేయించి, చేపలకూరలో కలపాలి. సిమ్‌లో మరో ఐదునిమిషాలు ఉడికించాలి. కొత్తిమీరతో అలంకరించాలి. అన్నానికి మంచి కాంబినేషన్.

మిశ్రమం, మిగతా నెయ్యి కలపాలి. సన్నని సెగపై మటన్‌లోకి ఫోర్క్ దిగేదాకా ఉడి కించాలి. అవసరం ఐతే మరోటేబుల్‌స్పూన్ నెయ్యి కలుపుకోవచ్చు.

## కోరి రొట్టి

**కావాల్సిన పదార్థాలు :** ఒక కిలో చికెన్ ముక్కలు, రెండు టేబుల్‌స్పూన్లు నూనె, నాలుగు ఉల్లి పాయలు, ముప్పావు కప్పు కొబ్బరితురుము, అరటీస్పూన్ పసుపు, ఒక టేబుల్ స్పూన్ ధనియాలు, ఒక టీస్పూన్ మిరియాలు, అరటీస్పూన్ మెంతులు, ఒక టీస్పూన్ జీలకర్ర, ఐదు వెల్లుల్లిరేకలు, పన్నెండు ఎండుమిరపకాయలు, ముప్పావు కప్పు పల్చని తాజా కొబ్బరి పాలు, అరకప్పు చిక్కని కొబ్బరిపాలు, రుచికి ఉప్పు, కరివేపాకు, రెండు టీస్పూన్లు ఆవాలు.

**తయారుచేసే విధానం :** ప్యాన్‌లో రెండు టేబుల్ స్పూన్లు నూనె వేడిచేసి, ఆవాలు, కొన్ని వెల్లుల్లి ముక్కలు, కరివేపాకు వేసి చిటపటలాడాక కొన్ని ఉల్లిపాయ ముక్కలు వేసి, మూడు నిమిషాలు వేగనివ్వాలి. ధనియాలు, మిరియాలు, మెంతులు, జీలకర్ర, ఎండుమిరపకాయలు, కొంచెం కొబ్బరితురుము, కొద్దిగా చింతపండు, పసుపువేసి కొద్దిసేపు వేయించి, చల్లారాక గ్రైండ్ చేసుకోవాలి.

విడిగా నూనె వేడిచేసి ఆవాలు, మిగతా వెల్లుల్లి, కరివేపాకు వేసి కొద్ది సెకన్లు వేయించి, మిగిలిన ఉల్లిపాయలు వేసి గోల్డెన్ బ్రౌన్‌కలర్ వచ్చేదాకా వేయించాలి.పసుపు,రుబ్బిన మిశ్రమంవేసి, తర్వాత పల్చని పాలు పోసి కొద్దిసేపు ఉడికించాలి.

చికెన్ ముక్కలు, ఉప్పు వేసి ఐదునిమిషాలు ఉడికించి,సిమ్‌లోఉంచి ముక్కలు మెత్తబడేదాకాఉంచాలి. చిక్కని కొబ్బరి పాలుపోసి బాగా కలయబెట్టి,స్టవ్ కట్టేసి కొద్దిసేపు ఉంచాలి. రోటీ, అన్నానికి మంచి కాంబినేషన్.

ఎమ్.మనస్విని

# నేనెవరో తెలుసా!

మేము గాంధేయవాదులం అని చెప్పుకునే వారు చాలామంది కనిపిస్తారు. వారు స్వాతంత్ర్య సమర సమయంలోనూ, ఆతర్వాత వున్నారు. గాంధీజీ టోపీ పెట్టుకుని గాంధేయవాదులం అయ్యామని చెప్పుకుని దేశాన్ని పాలించినవారు లేకపోలేదు. నిజానికి గాంధీజీ తన జీవితకాలంలో టోపీ పెట్టుకుని కనిపించిన సమయం చాలా తక్కువ.

చివరికి ఆయన సిద్ధాంతం మొత్తాన్ని ఒక టోపీ కిందికి కుదించేసిన తన అనుచరులను చూసిన తర్వాతే కాంగ్రెస్‌ని మూసివేయటం మంచిదన్నాడు. కాంగ్రెస్ ఒక సంస్థ, దేశ స్వాతంత్ర్య సాధనకోసం ఏర్పడిన సంస్థ. ఆగష్టు 15, 1947 తర్వాత ఆ సంస్థ అవసరం దేశానికి లేదు.

రాజకీయ పార్టీ పెట్టదలచుకుంటే మరొకటి ప్రారంభించుకోండి అని గాంధీజీ సలహా ఇచ్చాడు. స్వాతంత్ర్యం వచ్చి, అధికారం అందుకుంటున్న వేళ ఈ ముసలాయన మాటలు ఎవరు వింటారు! విన లేదు. ప్రమాణ స్వీకారాన్ని హడావుడిగా చేశారు.

5.1.2018 సంచికలో ప్రచురించబడిన 'నేనెవరో తెలుసా!' శీర్షిక సమాధానాలు :
1. వాసుదేవ ఫడ్కే 2. రామోషి.
విజేత : బులుసు మాధవి,
W/o. బి.ఎ.ఎస్.ప్రసాద్, డోర్ నెం. 3-170
రాజేశ్వరీ కాన్వెంట్ వద్ద, చాగల్లు
పశ్చిమ గోదావరి జిల్లా 534 342

గాంధీమాత్రం తాను నమ్మిన సిద్ధాంతంకోసం దేశ విభజన నేపథ్యంలో జరుగుతున్న మతపరమైన మారణకాండను అడ్డుకునేందుకు నౌకాలీలో తన వంతు ప్రయత్నం తాను చేశాడు.

ఢిల్లీ వీధుల్లోను తిరిగాడు. అలా గాంధీజీ చెపుతున్న ప్రతి మాటకు, చేపడుతున్న చర్యలకు ప్రత్యక్ష సాక్షిగా, ఆయన వెంటే చివరిరోజువరకు అసలు సిసలు గాంధేయవాదిగా నిలబడింది ఒక మహిళ.

అర్హతరీత్యా ఆమె వైద్యురాలు. గాంధీకి వ్యక్తిగత వైద్యురాలు. ఆయనకీ, ఆయన కుటుంబం మొత్తానికి వైద్యసేవలు అందించింది ఆ మహిళావైద్యురాలే. గాంధీజీ తత్వాన్ని సంపూర్ణంగా వంటపట్టించుకున్న వనిత ఆమె.

చివరిరోజువరకు గాంధీ మార్గంలోనే నడిచింది. గాంధీ పాటించకపోయినా, పాటించమని తన అనుచరులకు చెప్పినవాటిని కూడా పాటించిన వ్యక్తిఆమె. మంత్రిగా పనిచేసినా, మరే బాధ్యత నిర్వహించినా ఆమె సేవలు గాంధేయ మార్గంలోనే వుండేవి.

ఏ అంశాన్నైనా గాంధీ కోణంలోనుండి చూడాలనేది ఆమె. గాంధీ మార్గంలో ఆలోచిస్తే అసలు సమస్యలు సమస్యలుగా నిలవవు. ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. గాంధేయ మార్గాన్ని వదిలినందునే దేశంలో ఇన్ని రకాల సమస్యలు వస్తున్నాయన్నది ఆమె అభిప్రాయం.

కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసినా ఆమెకు అంతగా సంతృప్తి లేదు. తన మంత్రివర్గ సహచరులు, పైస్థాయి నాయకులు గాంధేయ విలువలకు తిలోదకాలిచ్చారన్నది ఆమె బాధ.

ఆ విషయం బహిరంగంగానే ప్రకటించి, తాను గాంధీజీతో కలిసి తిరిగిన వాతావరణం ఢిల్లీలో కనిపించటంలేదు కాబట్టి గాంధీజీ భావనలు ఇంకా ప్రతినిత్యం ప్రతిధ్వనించే గాంధీ ఆశ్రమంలోనే వుంటానంటూ సబర్మతీ ఆశ్రమంకి వెళ్ళిపోయింది.

ఆమె పుట్టింది నేడు పాకిస్తాన్‌లో వున్న గ్రామంలో. మెడిసిన్ చదివేందుకు ఢిల్లీ వచ్చింది. అప్పటికే ఆమె అన్న గాంధీకి వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. మెడిసిన్ పూర్తిచేసిన ఆమె వార్ధాలో వున్న ఆశ్రమంలో అన్నను చూసేందుకు వెళ్ళింది.

అన్నతోపాటు గాంధీని చూసింది. మొదటి క్షణంలోనే గాంధీ పద్ధతి ఆమెను ఆకర్షించింది. గాంధీజీకి వీరాభిమానిగా మారింది.

వార్ధాలో ఆమె అడుగుపెట్టిన సమయంలో అక్కడ కలరా ప్రబలింది. రోగులు ఎక్కడివారక్కడ మరణిస్తున్నారు. కొత్తగా వైద్య పట్టా పుచ్చుకున్న ఆ యువతి రోగుల సేవలను ఒంటి చేతితో చేపట్టింది.

చికిత్సచేసి ఎందరినో రక్షించింది. ఆమె సేవలు అందించిన తీరు గాంధీకి నచ్చింది.అటువంటి కార్యకర్తలనే తాము కోరుకుంటున్నానని గాంధీజీ అనే సరికి ఆమె పొంగిపోయింది.

అప్పటివరకు గాంధీజీ ఆరోగ్య అంశాలు పర్యవేక్షిస్తున్న డా॥ బి.సి.రాయ్ ఇక తన అవసరంలేదని ఆ యువ డాక్టర్‌ని వ్యక్తిగత వైద్యురాలిగా నియమించుకోవచ్చని గాంధీజీగారికి సూచించటంతో 1940లో ఆమె గాంధీజీకి డాక్టర్ అయింది.

మధ్యలో ఎమ్.డి. చెయ్యటానికి వెళ్ళినా ఆ ఉన్నత డిగ్రీ అందుకుని తిరిగి సేవాగ్రామ్‌కి వచ్చింది. ఆ సమయంలోనే క్విట్ ఇండియా ఉద్యమం వస్తే అందులో పాల్గొని జైలుకు వెళ్ళింది.

జైలునుండి బయటకు వచ్చిన ఆమె వార్ధాలో చిన్న డిస్పెన్సరీ తెరిచింది.అది క్రమంగా కస్తూర్‌బా హాస్పిటల్‌గా ఎదిగింది. ఆపైన అది మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌గా రూపుదిద్దుకుంది. ఆమె మెడికల్ కాలేజీని నిర్వహిస్తున్న సమయంలో ఆ మెడికల్ కాలేజీలో ప్రవేశం కావాలంటే గాంధేయ విధానానికి కట్టుబడి వుంటానన్న వాగ్దాన పత్రం తప్పనిసరిగా ఇవ్వాలన్నది నిబంధన.

మెడిసిన్ కోర్స్‌ను ముగించేలోగా గాంధీజీ సూత్రాలు, విధానాలకు సంబంధించిన ఒక కోర్స్ పూర్తిచేయాలి. ఆ కోర్స్ పూర్తిచెయ్యనిదే మెడికల్ డిగ్రీ ఇచ్చేది కాదు. వైద్యుడు నిస్వార్థ సేవచేసి తీరాలన్నది ఆమె మాట.వైద్యం వ్యాపారంగా మారితే సమాజం దెబ్బతింటుందన్న ఆమె మాటలోని వాస్తవం నేటి కార్పోరేట్ ఆసుపత్రులను చూస్తుంటే అర్థమవుతుంది. గాంధీజీ హత్యకు కొందరు కుట్రపన్నుతున్నారన్న అనుమానం తొలిగా కలిగింది ఆమెకే.

వార్ధాలోనే ఆయన్ని హతమార్చే యత్నంచేశారన్నది ఆమె మాట. ఆ విషయంలో పలువురిని హెచ్చరించింది. చివరికి 1948లో గాంధీజీ హత్య అనంతరం, ఆ హత్యపై విచారణకు నియమించిన కపూర్ కమిషన్ ముందు హాజరై 1944లోనే పంచాగ్ని అనే చోట నాథూరామ్ గాడ్సే కత్తి తీసుకుని గాంధీమీదికి దూకిన విషయం సవివరంగా వర్ణించింది.

ఆ రోజునే బ్రిటీష్‌వారు స్పందించి ఆ కుట్రదారులను పట్టుకుని శిక్షించి వుంటే గాంధీజీ బతికి వుండేవారని రోధించింది ఆమె. స్వతంత్ర భారత ప్రభుత్వం ఏర్పడింది.రాజ్యాంగ రచన జరిగింది.

ఆ సమయంలో ఆమె రాజకీయాలకు దూరంగా క్షయవ్యాధిగ్రస్తులకోసం శానిటోరియం నిర్మాణం, నిర్వహణ బాధ్యతలు చేపట్టింది. గాంధీజీ స్మారక క్షయ నివారణ సంఘానికి అధ్యక్షురాలిగా వ్యవహరించింది. తొలి సారస్వత ఎన్నికల తర్వాత నెహ్రూ మంత్రివర్గంలో చేరి ఆరోగ్యశాఖను నిర్వహించింది.

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు పోస్ట్‌కార్డ్‌పై రాసి స్వాతి చిరునామాకు **20 జనవరి 2018 తేదీలోగా పంపించండి.** కరెక్టు సమాధానాలు రాసినవారిలో లాటరీ పద్ధతి ద్వారా ఒకరిని విజేతగా ఎంపిక చేసి ₹ 500/- నగదు బహుమతిని అందజేస్తాం.

ఆ తర్వాత లాల్‌బహదూర్‌శాస్త్రి, ఇందిరాగాంధీ మంత్రి వర్గాలలోకూడా ఆరోగ్య శాఖను నిర్వహించింది. ఆ సమయంలోనే మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌ని ప్రారంభింది ఆమె. ఇందిరాగాంధీ విధానాలు, ఆమె ప్రభుత్వంలోని అవినీతిని ప్రశ్నించటంతో విభేదాలు మొదలై కాంగ్రెస్‌లోనుండి బయటకు వచ్చింది.

ఆ తర్వాత అత్యవసర పరిస్థితిని వ్యతిరేకించింది ఆమె. జనతా పార్టీలో చేరి కీలకపాత్ర పోషించింది. 1980లో జనతా పార్టీ ప్రభుత్వ పతనం, ఇందిరా గాంధీ తిరిగి అధికారంలోకి రావటంతో ఆమె రాజకీయాలకు దూరంగా జరిగింది.

అక్కడినుండి సేవాగ్రామ్‌లోని గాంధీజీ ఆశ్రమానికి చేరింది. శేష జీవితమంతా ఆశ్రమంలోనే గడుపుతూ తన తొంభై ఐదవ ఏట 2000లో మరణించింది. గాంధీజీ చెప్పిన బ్రహ్మచర్య సూత్రం ఆమె పాటించింది.

ఆమె వివాహం చేసుకోకుండా తన పూర్తి కాలం సేవలను ప్రజలకు, గాంధేయ విధానాలకు అంకితంచేసి, అసలుసిసలు గాంధేయవాదిగా తన జీవితాన్ని ముగించింది. ఇంతకీ...

*1. ఆ గాంధేయవాద మహిళా నేత పేరేమిటి?*

*2. గాంధీజీ కార్యదర్శిగా పనిచేసిన ఆమె సోదరుడు ఎవరు?*

Cell : *81860 00039* www.themoneyworkshop.com


సురేష్ పద్మనాభన్



ప్రతిఒక్కరూ తమ విలువను పెంచుకుంటూ పైకి ఎదగాలి. అందుకే మీ విలువను పెంచుకునే ధైర్యంతో కూడిన నిర్ణయాన్ని తీసుకోండి. మీరు మీ ఉత్పత్తి ధర పెంచటమేకాక నాణ్యతను కూడా పెంచితే కొనుగోలుదారులు తమ డబ్బుకు తగిన వస్తువు లభించిందని సంతోషపడతారు.

## ఇది చదివినవారికి డబ్బు వశమవుతుంది

### There is no rule for trying




ఇది తెలివైన కీర దోసకాయ కథ. అనగనగా ఒక గ్రామంలో అనేక కీరదోసకాయలుండేవి. వాటిలో ఒక దోసకాయ మిగిలిన దోసకాయల కన్నా తెలివైనది, చురుకైనది. ఆ దోసకాయ తెలివిగా చెప్పే అంశాలు వినేందుకు రోజూ సాయంత్రం మిగిలిన దోసకాయలన్నీ దాని చుట్టూ చేరేవి. ఒకరోజున ఆ తెలివిగల దోసకాయ మిగిలినవాటికి విలువ ఎలా పెంచుకోవాలో, విలువనుఎలా నిర్ణయించుకోవాలో బోధించింది.

పొలంమీద వున్న దోసకాయకు ఎవరూ విలువఇవ్వరు. ప్రతిఒక్కరూ 'ఆ ఉందిలే' అన్నట్టు చూసివెళతారు. లేదా ఉచితంగా దొరుకుతుంది కదా అని ఇలా తుంచి అలా విసిరివేస్తారు. లేదా సగం తిని సగం అవతల పారేస్తారు. అయితే అదే దోసకాయ పొలంలోనుండి మార్కెట్‌కి చేరేసరికి దాని విలువ పెరుగుతుంది.

ఇప్పుడు అక్కడ అది ఉచితంగా లభించదు. కిలోలలెక్కన విలువ వుంటుంది. వాటికి. ఒక్కొక్క కాయ ఒక రూపాయి వరకు పలకవచ్చు.

ఈ దోసకాయలను ఒక బండివాడు కొంటాడు. దాని తొక్కుతీసి, ముక్కలుచేసి అమ్మటం మొదలు పెడతాడు. ఇప్పుడు ఒక్కొక్క ముక్క ఖరీదురూపాయి అవుతుంది. ముక్కలకు ఉప్పు, కారం రాసేసరికి కాయ ముక్కలన్నీ కలిపి మూడు నుండి అయిదు రూపాయల విలువ చేస్తాయి.

అదే ముక్కలను ఏ బస్‌స్టాండ్‌లోనో లేక రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్‌లోనో అమ్మటంమొదలుపెట్టేసరికి వాటి విలువ మరింతగా పెరుగుతుంది.

ఆదోసకాయనే ఒకహోటల్‌వాడు కొన్నాడనుకోండి. దోసకాయ ముక్కలను అందంగా తరిగి ప్లేట్‌లో పెట్టి సలాడ్‌గా అమ్ముతాడు. అప్పుడు ఆ దోసకాయ విలువ ఇరవై రూపాయలవుతుంది.

అదే ఆ హోటల్ ఫైవ్‌స్టార్ హోటల్ అయితే దోస కాయలను మరింత అందంగా వెండిపళ్ళెంలో పెట్టి అందిస్తారు. అక్కడ దాని ఖరీదు రెండు వందల రూపాయలవుతుంది. దోసకాయ ఒకటే.

కాని దాని విలువ ఎలా పెరిగిందో చూడండి. బయటకు వెళ్ళేకొద్దీ తమ విలువ అలా పెరిగే విధానం గురించి తెలివిగల దోసకాయ చెప్పటంతో మిగిలిన దోసకాయలకు ఆశ్చర్యం కలిగింది.

ఒక దోసకాయ దాని విలువను పెంచుకుంటుంటే, మనుషులమై వుండి, ఎన్నో వనరులు అందుబాటులో వున్న మనం మన విలువను పెంచుకోలేమా? మీ ఉత్పత్తులు లేదా సేవలకు మీరు నిర్ణయించుకుంటున్న విలువల్ని గమనించండి. మీరుచాలాకాలం మీవిలువను పెంచుకోలేక ఒకే ధర దగ్గర స్థిరపడిపోయారా? మీరు మీ ధరను పెంచుకోటానికి భయపడుతున్నారా?

ధరపెంచితే పోటీ తట్టుకుని నిలబడలేమనే భయంతో ధరను పెంచుకోవటం లేదా? తక్కువ ధరకు వస్తువుల్ని అమ్మటం, మీ వస్తువుల్నిమార్కెట్‌లో విస్తృతంగా అమ్ముకునేలా చేసే మార్గం కాదు. తక్కువధరకు వస్తువులందిస్తున్నంతమాత్రాన ప్రజలు వేలంవెర్రిగా వెంటపడి కొంటారనుకోండి.

మీ ఉత్పత్తులకు లేదా మీరు అందించే సేవలకు ధరల్ని పెంచాలని అనుకుంటారు. కాని ధర పెంచాలనే నిర్ణయం తీసుకునే సమయం వచ్చేసరికి మీ మనసు భయాందోళనలతో నిండిపోయి ధర పెంచే నిర్ణయం తీసుకోలేరు.

ధర పెంచితే వచ్చే అన్నిరకాల ఇబ్బందుల్ని తలచుకుని మీ మెదడు వణికి పోతుంది. ధర పెంచితే కొనుగోలుదారులు దూరమవుతారు.

అధిక ధర అని ప్రజలు కొనరేమో! కొనుగోలుదారులు ఇతర షాపులకు వెళతారేమో! ఇవి సాధారణంగా కలిగే సందేహాలు. పెరిగిపోతున్న ముడి సరుకుధర, ఉత్పత్తికి అవసరమైన ఇతర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయని గగ్గోలు పెడతారు.

వస్తువులు లేదా సేవల విలువలు మార్కెట్ ధరల మీద కాక మనసులో మీరు తీసుకోలేని నిర్ణయం మీద ఆధారపడతాయి. మీరు మీ సేవలను చౌకగా అమ్మటానికి నిర్ణయించుకుంటే అది మీ సమస్య.

కాని ప్రతిఒక్కరూ తమ విలువను పెంచుకుంటూ పైకి ఎదగాలి. అందుకే మీ విలువను పెంచుకునే ధైర్యంతో కూడిన నిర్ణయాన్ని తీసుకోండి.

మీరు మీ ఉత్పత్తి ధర పెంచటమేకాక నాణ్యతను కూడా పెంచితే కొనుగోలుదారులు తమ డబ్బుకు తగిన వస్తువు లభించిందని సంతోషపడతారు.

(వచ్చేవారం వస్తా)

## సీరియల్

ఇంతలో లీ హడావిడిగా ప్రద్యుమన్ దగ్గరికి వచ్చాడు. "మేక్ యువర్ సెల్ఫ్ కంఫర్టబుల్. మీకు ఇష్టమైన డ్రింక్ తాగుతూ ఎంజాయ్ చెయ్యండి.

నేను ఇప్పుడే వస్తాను" అని చెప్పి మళ్ళీ హడావిడిగా వెళ్ళిపోయాడు లీ.

ప్రద్యుమన్ హాట్‌డ్రింక్స్ జోలికిపోకుండా సాఫ్ట్‌డ్రింక్ తాగుతూ చుట్టూ గమనిస్తున్నాడు. వాళ్ళలో చాలామంది మిలిట్రీ అధికారులు ప్రద్యుమన్‌కు బాగా తెలుసు.

వాళ్ళంతా రోజూ అతని ఇంగ్లీష్ క్లాసులకు అటెండ్ అవుతున్నారు.

అప్పుడే ఒక యువకుడు ప్రద్యుమన్ దగ్గరికి వచ్చి తనని తాను పరిచయం చేసుకున్నాడు. అతని పేరు ప్రకాశ్. ఇండియన్ ఎంబసిలో పనిచేస్తున్నాడు. ఎందుకో కారణం తెలియదు కాని అతన్ని చూస్తే ఏమాత్రం సదభిప్రాయం కలగలేదు ప్రద్యుమన్‌కు. పైకి కనిపిస్తున్నంత మంచివాడు కాడనిపిస్తుంది.

"మీరు ఇటీవలే ఇంగ్లీష్ ట్యూటర్‌గా వచ్చారని లీ చెప్పాడు" అన్నాడు ప్రకాశ్.

"అవును. మీకు లీతో బాగా పరిచయం ఉన్నట్టే ఉందే" అన్నాడు ప్రద్యుమన్.

"అవును. మిలట్రీ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న చాలామంది అధికారులతో నాకు సత్సంబంధాలు ఉన్నాయి. అందరూ నన్ను ఎంతో గౌరవంతో చూస్తారు.

### జరిగిన కథ (8)

గౌతమ్ చెప్పిన పనిచేసేందుకు సుకా అంగీకరిస్తాడు. అందుకోసం ఇంజనీర్స్ ఛాంబర్స్‌లోకి వెళ్ళి డిపార్ట్‌మెంట్ ఇంటర్నల్ ఫైల్ కోసం వెతికి అతి రహస్యంగా ఫోటోలు తీసి డ్రాగన్ రెస్టారెంట్‌కి చేరుకుంటాడు.

రెస్టారెంట్‌లో ఎవ్వరూ కూర్చోని చోట కూర్చుని సుకా దగ్గరికివచ్చిన గౌతమ్ తనకు కావలసిన మేటర్‌ని కలెక్ట్ చేసుకుంటాడు.

సుకా వెళ్ళిన మరో పదినిమిషాలకి తనని ఎవ్వరూ గమనించడం లేదని నిర్ధారణ చేసుకున్నాక రెస్టారెంట్ నుండి బయటపడతాడు గౌతమ్. సుకా తన భార్య చికిత్స పొందుతున్న హాస్పిటల్‌కి వెళ్ళి గౌతమ్ ఇచ్చిన డబ్బుల్ని జమ చేస్తాడు.

అనుకోకుండా ప్రద్యుమన్ ఇంటికి లీ వస్తాడు. రోజూ సాయంత్రం ఇంగ్లీష్ క్లాసులకి వచ్చే లీ ఈ రోజు ఇంత తొందరగా ఎందుకు వచ్చాడని ఆలోచనలో పడతాడు ప్రద్యుమన్. ఇక జరగబోయేది చదవండి.



# జై భారత్

చిత్ర వెంకటేష్



సందర్భం వచ్చిందికనుక ఒక విషయం చెప్తాను. ఇంకా కొద్ది క్షణంలో ప్రఖ్యాత డ్యాన్సర్ మోనికా బెల్లీ డ్యాన్స్ మొదలుకాబోతుంది.

ఆమె ఒక షోకు పదిలక్షలు తీసుకుంటుంది. నేనే ఆమె డ్యాన్స్‌ను ఏర్పాటుచేశాను. అనుకోకుండా రెండు రోజులకు ముందు ఆమె బీజింగ్ వచ్చింది. ఇక్కడ ఒక హోటల్‌లో ప్రోగ్రాం ఇచ్చి తిరిగి లండన్ వెళ్ళిపోవాలనుకుంది. నేను వెళ్ళి ఆమెను కాంటాక్ట్ చేశాను. ఈ ప్రోగ్రామ్ ఇవ్వటానికి కష్టపడి ఒప్పించాను" అన్నాడు ప్రకాశ్.

అతని మాటలకు నవ్వి వూరుకున్నాడు ప్రద్యుమన్. అంతటితో ప్రకాశ్ అతన్ని విడిచిపెట్టలేదు. ప్రద్యుమన్‌కు ఏదైనా కష్టంవస్తే తనని సంప్రదించమని చెప్పాడు. "ఇక్కడ ఉన్న భారతీయులందరి గురించి మాకు తెలుసు. వాళ్ళ వివరాలన్నీ భారత ప్రభుత్వం మాకు పంపిస్తుంది. వాళ్ళకు ఏదైనా సమస్య వస్తే మేము వెళ్ళి ఆదుకుంటాం. ఇక్కడ సంబంధిత ప్రభుత్వ అధికారులతో మాట్లాడతాం. ఆర్థికసమస్య వస్తే మాకు చాతనయినంతవరకు సహాయం చేస్తాం. ఒకవేళ సాధ్యంకాకపోతే మా ఖర్చుతో ఇండియా పంపిస్తాం" అన్నాడు ప్రకాశ్.

ప్రద్యుమన్ ఏదో మాట్లాడబోయాడు. అప్పుడే ఒక్కసారిగా లైట్లు ఆరిపోయాయి. హాలంతా చీకటిలో మునిగిపోయింది. ఇంతలో డయస్‌మీద ఒక స్పాట్‌లైటు దేదీప్యమానంగా వెలిగింది. గుండ్రంగా డయస్‌చుట్టూ తిరుగుతూ రౌండ్ కొట్టింది.

ఆ వెలుగులో మెరుపులా ప్రత్యక్షమైంది ఒక అందమైన అమ్మాయి. ఆమె ప్రఖ్యాత బెల్లీ డ్యాన్సర్ మోనికా. తన నడుంను, వక్షోజాలను లయబద్ధంగా ఆడిస్తూ అరగంటసేపు నాట్యం చేసింది.

అందరూ పరిసరాలు మరచిపోయి ఆమె డ్యాన్స్‌ను చూస్తూవుండిపోయారు. డ్యాన్స్ అయినతరువాత డయస్‌మీద మళ్ళీ లైట్లు వెలిగాయి. మోనికా ఎంతవేగంగా మెరుపులా డయస్ మీదకొచ్చిందో అదే మెరుపు వేగంతో మాయమైపోయింది. హాలులో మళ్ళీ లైట్లు వెలిగాయి. అందరూ ట్రాన్స్‌లోంచి బయటపడినట్టు తేరుకున్నారు. వాస్తవ ప్రపంచంలోకి వచ్చారు. అందరితో పాటు ప్రద్యుమన్‌కు కూడా డ్యాన్స్ చాలా నచ్చింది.

డ్యాన్స్ ప్రోగ్రామ్ అయినతరువాత ఒక గంటసేపు పార్టీ జరిగింది. ఆ పార్టీ లీ ఎందుకు ఇస్తున్నాడో ప్రద్యుమన్‌కు తెలియదు. లీ కూడా చెప్పలేదు. పార్టీ ముగిసేసరికి రాత్రి పదకొండుగంటలైంది. ఎక్కడికో వెళ్ళిన లీ కూడా రావటంతో ప్రద్యుమన్ క్వార్టర్స్‌కు బయలుదేరాడు. అతను ఇంటికి చేరుకునేసరికి పన్నెండు అయింది.

ప్రకాశ్ ఎలాగైనా బ్లాక్ కోబ్రా బ్లూప్రింట్ సంపాదించమని మరిమరి చెప్తాడు. కాని ఎలాసంపాదించాలో గౌతమ్‌కు అర్థంకాలేదు. బాగా ఆలోచించిన తరువాత అతనికి ఒక ఆలోచన వచ్చింది.

సుకాను కాంటాక్ట్ చెయ్యాలని నిశ్చయించుకున్నాడు. పోయినసారి కలుసుకున్నప్పుడు అవసరమైతే మళ్ళీ ఫోన్ చేస్తానని చూచాయిగా సుకాకు చెప్పాడు. ఆ విషయం గుర్తుకువచ్చింది. ఉత్సాహంగా లేచి సుకాకు కాల్ చేశాడు. మామూలు కోడ్ వర్డ్ చెప్పటం పూర్తయినతరువాత అన్నాడు గౌతమ్- ఈ రోజు సాయంత్రం ఆరుగంటలకు డ్రాగన్ రెస్టారెంటుకు రమ్మని ఇంకో అసైన్‌మెంట్ ఉందనిచెప్పాడు. తప్పకుండా వస్తానని చెప్పాడు సుకా.


ఆ రోజు సాయంత్రం పెందళాడే డ్రాగన్ రెస్టారెంట్ చేరుకున్నాడు గౌతమ్. రెస్టారెంటులో పెద్దగా జనం లేరు. అక్కడక్కడ కొంతమంది కూర్చుని మెల్లగా మాట్లాడుకుంటున్నారు. సరిగ్గా ఆరుగంటలకు సుకా వచ్చి అతనికి ఎదురుగా కూర్చున్నాడు.

వెంటనే అసలు విషయానికి వచ్చాడు గౌతమ్. ప్రకాశ్ ఎలాగైనా బ్లాక్ కోబ్రా బ్లూప్రింట్ సంపాదించమని మరీమరీ చెప్పాడు. సుకా సహాయం లేకుండా ఆ బ్లూప్రింట్ సంపాదించటం సాధ్యంకాదు. అందుకే సుకా సహాయం తీసుకోవాలని అనుకున్నాడు.

ఉపోద్ఘాతం లేకుండా అసలు విషయం చెప్పాడు గౌతమ్. అది వినగానే కొంచెం భయపడ్డాడు సుకా. వెంటనే ఏం మాట్లాడలేదు అతను. ఏదో ఆలోచిస్తున్నట్టు మౌనంగా ఉండిపోయాడు. అతను ఏం ఆలోచిస్తున్నాడో గౌతమ్ ఊహించాడు.

మొదటిసారి దేశద్రోహం చేసినందుకు ఇప్పటికీ మనస్సులో బాధపడుతున్నాడు సుకా. మళ్ళీ ఇంకోసారి అనేసరికి సహజంగానే కొంచెం భయపడుతున్నాడు. "ఎప్పటిలోపు కావాలి" అన్నాడు సుకా కొంచెం తేరుకుని.

"ఎంత తొందరగా ముగిస్తే అంత మంచిది. పని పూర్తికాగానే నాకు కాల్ చెయ్యి. మళ్ళీ మనం ఇక్కడే



క్రికెట్ సిరీస్ గెలవటంకన్నా పెళ్ళిచేసుకోవటం అన్నింటికన్నా ముఖ్యమనిపించింది.
-విరాట్ కోహ్లీ, క్రికెటర్

కలుసుకుందాం" అన్నాడు గౌతమ్. ఐదు నిమిషాల తర్వాత సుకా వెళ్ళిపోయాడు. ఆ మరునాటి రోజు మామూలుగా ఆఫీసుకు వెళ్ళాడు సుకా. గేటుదగ్గర రొటీన్ చెకింగ్ అయినతరువాత తన క్యాబిన్ చేరుకున్నాడు. తన ఎదురుగా ఉన్న ఆఫీసర్ ఛాంబర్స్‌వైపు చూశాడు.

ఛాంబర్ తలుపులు మూసివున్నాయి. ఇంకా ఆఫీసర్ రాలేదు. ఆ గదిలోనే గౌతమ్ అడిగిన బ్లూప్రింట్ ఉంది. అది ఇప్పుడు ఆఫీసర్ టేబుల్ డ్రాయర్‌లో ఉంది. మామూలుగా అది సేఫ్‌లో ఉంటుంది. కాని రెండురోజులకు ముందు చీఫ్ ఇంజినీర్ దాన్ని సేఫ్ లోంచి తీసి చూశారు.

పని అయినతరువాత సేఫ్‌లో పెట్టటానికిబదులు డ్రాయర్‌లో పెట్టారు. ఇప్పుడు లోపలికి వెళ్ళటం మంచిదికాదు. ఆఫీసర్ లేనప్పుడు ఛాంబర్‌వైపు ఎవరూ వెళ్ళకూడదు. అందుకే సమయంకోసం ఎదురు చూస్తూ కూర్చున్నాడు.

పావుగంట తరువాత ఆఫీసర్ వచ్చి తిన్నగా తన ఛాంబర్స్‌లోకి వెళ్ళి కూర్చున్నాడు. లంచ్ సమయం వరకు ఆఫీసర్ తన ఛాంబర్స్ నుంచి బయటకు రాలేదు. తరువాత ఎంప్లాయీస్‌తో కలిసి క్యాంటీన్ వైపు వెళ్ళాడు. ఇదే మంచి సమయం అనుకుని సుకా ఆఫీసర్ ఛాంబర్స్‌లోకి వెళ్ళాడు.

అదృష్టవశాత్తూ బ్లూ ప్రింట్ డ్రాయర్‌లోనే ఉంది. వెంటనే తన స్మార్ట్ ఫోన్‌తో దాన్ని ఫోటో తీశాడు. తరువాత బ్లూ ప్రింట్‌ను యథాస్థానంలో పెట్టి తన సీటులోకి వచ్చి కూర్చున్నాడు.

సమయం అర్ధరాత్రి దాటి పదినిమిషాలైంది. బీజింగ్ నగరం పూర్తిగా నిద్రావస్థలో ఉంది. అలాంటి సమయంలో ఒక కారు మిలిట్రీ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్‌కు కొంత దూరంలో ఆగింది. అందులోంచి గౌతమ్ దిగాడు. చీకటిలో నక్కుతూ మెల్లగా బిల్డింగ్ వెనుకవైపుకు చేరుకున్నాడు.

అతని భుజంమీద ఒక ఎయిర్ బ్యాగ్ ఉంది. అందులో హుక్ బిగించిన తాడును తీసి బలంగా గోడమీదకు విసిరేశాడు. కాంపౌండ్ వాల్‌ను గట్టిగా పట్టుకుంది హుక్.

తాడును గట్టిగా పట్టుకుని వాల్‌పైకి చేరుకున్నాడు గౌతమ్. చుట్టూ ఒకసారి సర్వే చేశాడు. అంతా నిశ్శబ్దంగా, నిస్తేజంగా ఉంది. ఎదురుగా చీకటిలో నాలుగు భవనాలు కనిపిస్తున్నాయి. వాటిలో తనకు కావల్సిన బిల్డింగ్ ఏదో అతనికి తెలుసు.

సుకా తెచ్చిన బ్లూ ప్రింట్‌ను అతను బాగా స్టడీ చేశాడు. తను వెళ్ళవలసిన బిల్డింగ్ ఏదో తెలుసుకున్నాడు. మెల్లగా లోపలికి దూకాడు.

కాళ్ళకు రబ్బర్ సోల్ బూట్లు వేసుకోవటంవల్ల కొంచెంకూడా చప్పుడు కాలేదు. చుట్టూ జాగ్రత్తగా గమనిస్తూ ముందుకు సాగాడు. రెండు బిల్డింగ్స్ దాటి మూడో బిల్డింగ్ చేరుకున్నాడు. అది సుకా పనిచేస్తున్న ఆఫీసు బిల్డింగ్. ఆ బిల్డింగ్‌కు దూరంగా కొంచెం దూరంలో వెలుగు కనిపించింది.

గౌతమ్ చీకటిలో నక్కుతూ ఆ వెలుగువైపు వెళ్ళాడు. ఎదురుగా కొంతదూరంలో ఒకపెద్ద ఇనుప తలుపులు కనిపించాయి. దాదాపు పన్నెండు అడుగుల ఎత్తు ఉంటాయి ఆ తలుపులు.

ఆశ్చర్యంగా తలుపుల దగ్గర ఒక సెంట్రీ కూడా లేదు. పైగా గేట్లు సన్నగా తెరిచివున్నాయి. గౌతమ్ గేటు దగ్గరికి చేరుకుని లోపలికి చూశాడు. అల్లంత దూరంలో పెద్ద గోడౌన్‌లాంటి కట్టడం కనిపించింది. మామూలు గోడౌన్‌లా లేదు అది.

రెండు పెద్ద ఫుట్‌బాల్ గ్రౌండ్ అంత విశాలంగా ఉంది. ఆశ్చర్యంగా ఆ గోడౌన్ తలుపులు తెరిచి వున్నాయి. లోపల ఇద్దరు సెక్యూరిటీ గార్డ్స్ ఏదో వాహనందగ్గర నిల్చుని మాట్లాడుకుంటున్నారు. చుట్టూ చీకటి వ్యాపించివుంది. అందుకే ఆ వాహనం ఏమిటో గౌతమ్‌కు కనిపించలేదు.

ఆసక్తితో ముందుకు వెళ్ళి చూశాడు. అప్పుడే గోడౌన్‌లో లైట్లు వెలిగాయి. గౌతమ్ అటూ ఇటూ చూశాడు. పక్కన ఒకచోట నేలమీద గుట్టలా పోసిన ఇనప సామానుల చెత్త కనిపించింది. చప్పున దాని వెనుక వెళ్ళిదాక్కున్నాడు.

వాహనం దగ్గర ఉన్న సెక్యూరిటీ గార్డ్స్ ఏదో మాట్లాడుకుంటూ అవతలకు వెళ్ళిపోయారు. వాళ్ళు పూర్తిగా వెళ్ళిపోయేంతవరకు చూసి తరువాత మెల్లగా లేచి ఆ వాహనం దగ్గరికి వెళ్ళాడు. దానిమీద ఉన్న అక్షరాలు చూసి అతనికి ముచ్చెమటలు పోశాయి.

ఇలాంటి వాహనాల గురించి ఇంటర్నెట్‌లో చదివాడు. ఫోటోలు చూశాడు. కాని ప్రత్యక్షంగా ఎప్పుడూ చూసే అవకాశం రాలేదు. కాని ఇప్పుడు అనుకోకుండా చూసే అవకాశం కలిగింది.

షాక్ విస్మయం గౌతమ్‌ను కలిసికట్టుగా కుదిపేశాయి. ఒక్క క్షణంపాటు అచేతనంగా ఉండిపోయాడు. తరువాత తేరుకుని తన సెల్‌ఫోన్‌తో ఆ విమానం ఫోటోలు తీశాడు. తరువాత ఎవరూ చూడకుండా ఎలా లోపలికి వచ్చాడో అలా నిశ్శబ్దంగా బయటకు వెళ్ళిపోయాడు.

ఇక్కడ గౌతమ్ విమానం ఫోటోలు తీస్తున్న సమయంలో అక్కడ ఎంబసిలో తన ఛాంబర్స్‌లో కూర్చున్న ప్రకాశ్ ఒక నెంబర్‌కు డయల్ చేశాడు. అది మావ్ నెంబర్.

"మా ఏజంట్ గురించి నన్ను చాలాసార్లు అడిగారు. కాని, అప్పుడు నేను చెప్పలేదు. ఇప్పుడు చెపుతున్నాను. కాని నా నోటితో కాదు. అతనికి సంబంధించిన చిన్న ఇన్ఫర్మేషన్ ఇస్తున్నాను.

ఈ సమయంలో అతను మీరెంతో రహస్యంగా

## ఎక్కువ తింటే ఎక్కువ వ్యాయామాలు

సన్నగా, పొడవుగా నిగనిగలాడే అందాలతో అలరారే కృతీసనన్ నచ్చిందల్లా లాగించేస్తుందంటే నమ్మకం కుదరకపోవచ్చుకాని, ఇది నిజం. ఈ సంగతిని తనే స్వయంగా చెప్తోంది.

"నచ్చిందల్లా తినేసి తర్వాత వ్యాయామాలతో కరిగించేస్తుంటా. బటర్ చికెన్ నుంచి దాల్‌మఖానీ దాకా ఏవి నచ్చినా తినేస్తా. అలాగే పాస్తాలు,పిజ్జాలు కూడా. తక్కువగా తింటే మామూలుగా చేసే వ్యాయామాలు, ఎక్కువ తింటే ఎక్కువ వ్యాయామాలు- ఇదీ నేను అనుసరించే సిద్ధాంతం.

ఒకే రకమైన వ్యాయామాలు నాకు అస్సలు నచ్చవు. జిమ్‌లో వర్కవుట్లతోపాటు డ్యాన్స్, పిలెట్స్ కూడా చేస్తాము. ప్రతిరోజూ పలానా అంటూ డైట్ ప్లాన్ ఏదీ లేదు. ఏది తిన్నా వేళప్రకారం తింటాను. ఆరోగ్యంగా ఉండేలా చూసుకుంటా" అంటూ వివరించింది.



తయారుచేస్తున్న బ్లాక్ కోబ్రా విమానందగ్గరఉన్నాడు. దాని ఫోటోలు తీసి మా అంబాసిడర్‌కు అందచేస్తాడు. ఈలోగా మీరు అతన్ని పట్టుకుంటే మీకే మంచిది. తరువాత నన్ను నిందించి ప్రయోజనం ఉండదు. బై'' అని నవ్వుతూ రిసీవర్ పెట్టేశాడు ప్రకాశ్.

తన ఛాంబర్స్‌లో అటూ ఇటూ పచార్లు చేస్తున్నాడు మావ్. అతని మొహం అస్తమిస్తున్న సూర్యుడిలా ఎర్రగా ఉంది. ఆ గదిలో ఒక మూలగా ఇద్దరు సెక్యూరిటీ గార్డ్స్, ఒక టెక్నీషియన్ నిలబడి వున్నారు. ఇద్దరి మొహం సున్నం కొట్టినట్టు తెల్లగా ఉన్నాయి. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అని ఆ ముగ్గురూ తల్లడిల్లిపోతున్నారు.

ప్రకాశ్ మావ్‌కు కాల్ చేసినప్పుడు మావ్ ఆఫీసులో లేడు. షాంగాయ్‌లో ఉన్నాడు. తన చుట్టాలింటిలో జరుగుతున్న ఫంక్షన్‌కి వెళ్ళాడు.

శుభకార్యం అయిన తరువాత వెంటనే హెడ్ క్వార్టర్స్ వచ్చెయ్యాలని అనుకున్నాడు. కాని చుట్టాలు మరి బలవంతం చెయ్యటంతో ఇంకో రోజు ఉండిపోవలసి వచ్చింది. అప్పుడే అతనికి ప్రకాశ్ నుంచి కాల్ వచ్చింది.

> నాది విలువలతో
> కూడిన రాజకీయం...
> నిబద్ధతతో కూడిన జీవితం.
> -వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, వై.కా.పా. నేత



అతను చెప్పిన సమాచారం వినగానే మావ్ ఒక్కసారిగా అదిరిపాటుకు లోనయ్యాడు. తను వింటున్నది కలా నిజమా అన్న మీమాంసలో పడిపోయాడు. ఇంతకాలం ఎవరికోసమైతే వెతుకుతున్నాడో ఆ మనిషి గురించి తెలిసింది.

ఒకవైపు ఆశ్చర్యం, ఇంకోవైపు సంతోషం అతన్ని ఉక్కిరిబిక్కిరి చేసింది. ఆశ్చర్యం ఇండియన్ ఏజెంట్ గురించి సమాచారం తెలుస్తున్నందుకు సంతోషం, ఆ ఏజెంట్ ఎవరో ప్రత్యక్షంగా సీసీ కెమెరాలో చూడబోతున్నందుకు ఆశ్చర్యం.

రెండురోజులు ఎంజాయ్ చేసినతరువాత మావ్ బీజింగ్ చేరుకున్నాడు. ఎయిర్ పోర్ట్‌నుంచి తిన్నగా ఇంటికి వెళ్ళలేదు. నేరుగా ఆఫీసుకు వచ్చాడు.

వెంటనే సిసి కెమెరా ఫుటేజ్ చూడటం మొదలు పెట్టాడు. అంతా రికార్డ్ అయింది. కాని రెండురోజులకు ముందు ప్రకాశ్ కాల్ చేసిన టైంనుంచి మరుసటి ఉదయంవరకు కెమెరాలో ఫుటేజ్ లేదు. ఎవరో బలవంతంగా డిలీట్ చేసినట్టు బ్లాంక్‌గా ఉంది.

వెంటనే సెక్యూరిటీ గార్డ్‌లను టెక్నీషియన్స్‌ను పిలిపించాడు. సెక్యూరిటీ గార్డ్స్ తమకేం తెలియదని చెప్పారు. ఆ రెండు రోజులు నైట్ డ్యూటీ తాము సక్రమంగా చేశామని చెప్పారు.

మెయిన్‌గేటుదగ్గర నుంచి ఒక్క క్షణంకూడా కదలలేదని గట్టిగా చెప్పారు. తరువాత మావ్ టెక్నీషియన్‌ను ఇంటరాగేట్ చేశాడు. తనకేం తెలియదని దాదాపు ఏడ్చినంత పనిచేశాడు టెక్నీషియన్. ఇలా లాభం లేదనుకుని మావ్ స్వయంగా సీసీ కెమెరా వైర్లను పరీక్షించాడు. ఒకచోట వైర్ కొంచెం తెగింది. అది ఎప్పుడు తెగిందో తెలియదు. కాని ప్రకాశ్ కాల్ చేసినప్పటినుంచి మరునాడు ఉదయం వరకుమాత్రం సీసీ కెమెరాలు పనిచెయ్యలేదు. అది నిజం.

ప్రతిరోజూ సీసీ కెమెరా బాగోగులు చూడటం టెక్నీషియన్ బాధ్యత. ఒకవేళ వైర్ ఎక్కడైనా తెగినా, లూజ్‌గా ఉన్నా వెంటనే వాటిని సరిచెయ్యటం అతని పని. అంతేకాని, ఎట్టి పరిస్థితిల్లోనూ కెమెరాలు పని చెయ్యకుండా ఉండటానికి వీలులేదు.

ఇంతకాలం ఇలాగే జరుగుతూవచ్చింది. కాని రెండు రోజులకు ముందు ఏదో అవాంతరం వచ్చినట్టు కెమెరాలు పనిచెయ్యకుండా పోయాయి. దీనికి కారకుడు ఖచ్చితంగా టెక్నీషియన్. అవి మామూలుగా పనిచెయ్యలేదా లేక కావాలని ఎవరైనా వైర్‌ను కట్‌చేశారా ఇంకా తెలియలేదు. తాము రాత్రంతా కాపలా ఉన్నామని గార్డ్స్ చెపుతున్నారు.

కాని దానికి ఆధారాలు, రుజువులు వాళ్ళ దగ్గర లేవు. అలాగే వాళ్ళు అబద్ధం చెబుతున్నారని అనుకోవటానికి మావ్ దగ్గర కారణం కనిపించటం లేదు. అందుకే వాళ్ళిద్దరికి శిక్షపడకపోవచ్చు. కాని టెక్నీషియన్‌కు మాత్రం శిక్ష తప్పదు.

అదికాదు మావ్ ఆలోచిస్తుంది, ఇంతకాలం బ్లాక్ కోబ్రా గురించి ఎవరికీ తెలియదని అనుకున్నాడు.ముఖ్యంగా భారతీయులకు. కాని ఈ మధ్యనే అతనికి ఇంటెలిజెన్స్ రిపోర్ట్స్ వచ్చాయి.

ఇండియన్ ఏజంట్లు బీజింగ్‌లో రహస్యంగా ఆపరేట్ చేస్తున్నారని తెలిసింది. అది నిజమే అని పింగ్ పాంగ్ చూచాయిగా మావ్‌కు చెప్పాడు.

ఆ విషయం ఇండియన్ ఎంబసిలో పనిచేస్తున్న ఇన్‌ఫార్మర్ చెప్పాడని చెప్పాడు. ఆ ఇన్‌ఫార్మర్ ఒకవేళ ప్రకాశ్‌కాదు కదా. అదే నిజమైతే అతను ఇద్దరితో రహస్యంగా ఆపరేట్ చేస్తున్నాడు.

తన పబ్బం గడుపుకుంటున్నాడని తెలుస్తోంది. పైగా పింగ్‌పాంగ్ కూడా దారుణంగా హత్య చెయ్యబడ్డాడు. ఇది తప్పకుండా ఇండియన్ ఏజెంట్ల పని అయివుంటుంది. వేరేవాళ్ళకు ఒక చైనీస్ ఏజెంట్‌ను చంపవలసిన అవసరంకాని, ధైర్యంకాని ఉండదు.

ఆ ఏజంట్ ఎవరో తెలుసుకునే అవకాశం చేజారిపోయింది. అఫ్‌కోర్స్ ప్రకాశ్‌ను అడిగితే చెపుతాడు. కాని ఇంకా చాలా డబ్బు అడుగుతాడు.

ఇప్పటికే అతనికి చాలా డబ్బు ఇచ్చి చేతులు కాల్చుకున్నాడు మావ్. ఇంకో రూపాయి ఇవ్వటానికి అతనికి మనస్కరించటంలేదు. అందుకే ఆ ఏజెంట్ ఎవరో తనే స్వయంగాపరిశోధించి తెలుసుకోవాలి.



## అస్సలు వదలా

ఈమధ్య గ్లామర్ హద్దుల్ని విస్తృతంగా దాటేసిన రకుల్‌ప్రీత్‌సింగ్ మంచి అవకాశం ఏది వచ్చినా అస్సలు 'నో' అన్నమాటే చెప్పనంటున్నది.

ఎడాపెడా విరామం లేకుండా వరసబెట్టి సినిమాలు చేసేస్తున్నది. 'ఎక్కడా లేనంత పోటీగల సినీ పరిశ్రమలో ఓ అవకాశం నన్ను వెతుక్కుంటూ వచ్చిందంటే దాన్ని ఎందుకు వదులుకోవాలి.

కాబట్టి కథ నచ్చినా, కలసి పనిచేయాల్సిన సినీ బృందం నచ్చినా వీలైనంతవరకు దాన్ని అందిపుచ్చుకోవడానికే ప్రయత్నిస్తాను. ప్రేమకథల అవకాశం అయితే అసలే వదులుకోను" అంటూ ఫ్రాంక్‌గా చెప్పింది రకుల్‌ప్రీత్‌సింగ్.

మావ్ తన ఆలోచనలకు బ్రేక్‌వేసి టెలిఫోన్‌లో ఎవరితోనో మాట్లాడాడు. ఒక క్షణం తరువాత ఇద్దరు మిలిట్రీ జవాన్లు వచ్చి టెక్నీషియన్‌ను పట్టుకుని అవతలకు తీసుకుపోయారు. అప్పుడు మావ్ పర్సనల్ సెల్ చప్పుడు చేసింది.

"నేను డైరెక్టర్‌ను మాట్లాడుతున్నాను. మీరు వెంటనే హెడ్‌క్వార్టర్స్‌కు రండి" అని ఇంకో మాటకు అవకాశం ఇవ్వకుండా లైన్ కట్‌చేశాడు డైరెక్టర్.

వెంటనే తన జీపులో మిలిట్రీ హెడ్ క్వార్టర్స్‌చేరుకున్నాడు. జీపును పార్కింగ్ స్పేస్‌లో పార్క్‌చేసి లోపలికి వెళ్ళాడు. లోపల యూరోపియన్ స్టైల్‌లో పెద్ద కారిడార్ దానికి రెండువైపుల వరుసగా గదులు ఉన్నాయి. ప్రతి గదిలో ఎంప్లాయీస్ కంప్యూటర్స్ ముందు కూర్చుని దీక్షగా పనిచేసుకుంటున్నారు.

అంత రాత్రి అయినా హడావిడిమాత్రం తగ్గలేదు. అయినా నిశ్శబ్దంగా పిన్‌డ్రాప్ సైలెన్స్‌గా ఉంది.

మావ్ వరుసగా గదులు దాటుకుంటూ వెళ్ళి ఒక గదిముందు ఆగాడు.

అక్కడ కాపలా ఉన్న మిలిట్రీ జవాను అతన్ని చూసి మర్యాదగా తలుపులు తీసి పట్టుకున్నాడు.

ఆ గది పూర్తిగా ఎయిర్ కండిషన్డ్ చెయ్యబడింది. పైగా సౌండ్‌ప్రూఫ్. లోపల బాంబులు పేలినా, తుపాకులు కాల్చినా బయటకు కొంచెం కూడా వినిపించదు. ఆ గదిలో నలుగురు పొలిట్‌బ్యూరో సభ్యులు కూర్చునివున్నారు. వాళ్ళకు కొంచెం దూరంలో మావ్ సుపీరియన్ ఆఫీసర్ డైరెక్టర్ కూర్చున్నాడు.

మామూలుగా ప్రతి చిన్నసమస్య చర్చించటానికి పొలిట్‌బ్యూరో సభ్యులు సమావేశం కారు. ముఖ్యమైన విషయం ఉంటే తప్ప. మావ్ అందరికీ మిలిట్రీ పద్ధతిలో సెల్యూట్ చేసి తనకు కేటాయించిన కుర్చీలో కూర్చున్నాడు.

"బ్లాక్ కోబ్రా ప్రాజెక్ట్ ఎంతవరకు వచ్చింది మావ్" అడిగాడు డైరెక్టర్.

"అంతా పూర్తయింది కాని ఇంకా ట్రయల్ రన్‌లో ఉంది. ప్రాక్టికల్‌గా చూసినప్పుడు విమానంలో కొన్ని లోపాలు కనిపించాయి. వాటిని సరిచెయ్యటానికి ప్రయత్నిస్తున్నారు. ట్రయల్ రన్ విజయవంతమైతే అలాంటి విమానాలను మనం పెద్దఎత్తున తయారు చేసుకోవచ్చు. దాంతో మనకు ప్రపంచంలో తిరుగు ఉండదు" అన్నాడు మావ్.

"ఈ ప్రాజెక్ట్‌గురించి వేరే ఎవరికైనా తెలుసా"

"నాకు తెలిసినంతవరకు బయటవాళ్ళకు ఎవరికీ తెలియదు. ఒకవేళ తెలిసివుంటే నా దృష్టికి వచ్చేది. రాలేదు కనుక ఎవరికీ తెలియదని అనుకుంటున్నాను. దానికి నేను గ్యారంటీ"

"మీలాగా నేను పొలిట్‌బ్యూరో సభ్యులు కూడా అనుకున్నాం. కాని అది నిజంకాదని మాకు రిపోర్ట్ వచ్చింది. ఈ ప్రాజెక్ట్‌గురించి చూచాయిగా భారత్‌కు తెలిసిందని మా అనుమానం. వాళ్ళు రహస్యంగా తమ ఏజంట్లను పంపించారని ఇంటెలిజెన్స్ రిపోర్ట్స్ చెపుతున్నాయి. ఈ విషయం మీకు తెలుసా"

మావ్ ఆశ్చర్యంగా చూశాడు.

"సారీ కామ్రేడ్, ఈ విషయం ఇంకా నా దృష్టిలోకి రాలేదు. అందుకే ఈ విషయంలో నేను మీకేం చెప్పలేను" అన్నాడు మావ్ తలవంచుకుని.

మొదటిసారి అతని కెరీర్‌లో సుపీరియర్ ఆఫీసర్ ముందు తలవంచుకున్నాడు.

"ఈ సమాచారం నూటికి నూరుపాళ్ళు నిజమని నేను దర్యాప్తు చేసి తెలుసుకున్నాను. అందుకే మన వాళ్ళను అలర్ట్ చేశాను. ఇండియన్ ఏజంట్స్ ఎక్కడ ఉన్నా వెతికిపట్టుకోమని ఆదేశించాను. కొన్ని రోజులలో వాళ్ళగురించి తప్పకుండా వివరాలు తెలుస్తాయి. కాని ఇప్పుడు సమస్య అదికాదు.

భారత్ ఇటీవలే ఒక అండర్ కవర్ ఏజంటును బీజింగ్ పంపించింది.అతని పేరు తెలియదు.ఎలా ఉంటాడో తెలియదు. ఏ పేరుతో ఆపరేట్ చేస్తున్నాడో అంత కంటే తెలియదు. కాని చాలా తెలివైనవాడని, గొప్ప దేశభక్తుడని మాత్రం తెలుసు. తన దేశంకోసం ప్రాణాలను అవలీలగా ధారపోసే మనిషిఅతను.చాలా రోజులకు ముందు అతను బీజింగ్ చేరుకున్నాడని మారు ఐడెంటిటీతో తిరుగుతున్నాడని తెలిసింది.

అతను ఏదైనా ఉద్యోగం చేస్తున్నాడో లేదోమాత్రం తెలియదు. అతని నిజస్వరూపం ఎంబసివాళ్ళకు తెలిసివుండవచ్చు. ఈ విషయాలు తెలుసుకోవటానికి మన ఏజంట్లు ప్రయత్నిస్తున్నారు.

అతని గురించి ఖచ్చితంగా ఎవరికి తెలుసో ముందు తెలుసుకోవాలి. తరువాత అతనిద్వారా మనం టార్గెట్‌ను చేరుకోవాలి" అన్నాడు డైరెక్టర్.

"ఈ సమాచారం ఎవరిచ్చారు" అడిగాడు మావ్.

"ఇండియన్ ఎంబసిలో మన ఇన్‌ఫార్మర్"

"అతనికి ఎలా తెలిసింది"

"నాలుగురోజులకు ముందు మన ఇన్‌ఫార్మర్ ఏదో ముఖ్యమైన పనివుండి అంబాసిడర్ ఛాంబర్స్‌లోకి వెళ్ళాడు. ఒక ముఖ్యమైన ఫైలుమీద ఆయన సంతకం పెట్టాల్సివుంది. కాని సమయానికి అంబాసిడర్ గదిలో లేడు.బాత్రూమ్‌లో ఉన్నాడు.

అప్పుడే టేబుల్‌మీద ఉన్న ఒక ఎర్రరంగు ఫైలు అతన్ని ఆకర్షించింది. దానిమీద టాప్ సీక్రెట్ ఫార్ అంబాసిడర్ ఐస్ ఓన్లీ అని మార్కర్ పెన్నుతో రాసివుంది. సహజంగానే ఆసక్తితో ఆ ఫైలు తెరిచాడు. అందులో రెండు మూడు డాక్యుమెంట్స్ మాత్రం ఉన్నాయి. ఆ డాక్యుమెంట్ అన్ని మిలిట్రీ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ సిన్హా పంపించాడు.

మన ఇన్‌ఫార్మర్ వెంటనే ఆ డాక్యుమెంట్స్‌ను తన సెల్‌ఫోన్‌తో ఫోటోలు తీశాడు. అతను ఈ పని పూర్తి చేసినవెంటనే అంబాసిడర్ బాత్రూమ్‌లోంచి బయటకు వచ్చాడు"

"అదృష్టవశాత్తూ అంబాసిడర్‌కు ఏమాత్రం అనుమానం రాలేదు. మన ఇన్‌ఫార్మర్‌మాత్రం ఫైలుమీద సంతకం తీసుకుని వెళ్ళిపోయాడు. తరువాత మన ఇన్‌ఫార్మర్ వాటిని ప్రింట్ అవుట్ తీసి చదివాడు. అందులో ఉన్న సమాచారం చదవగానే అతని మైండ్ ఒక్కసారిగా బ్లాంక్ అయిపోయింది. వెంటనే ఈ విషయాన్ని నాకు కాల్‌చేసి చెప్పాడు" అన్నాడు డైరెక్టర్.

**ఇంకా ఉంది**



**ఐ.టి. ఉద్యోగంలోకి కొత్తగా ప్రవేశించేవారి జీతాలు కావాలనే తక్కువగా నిర్ణయిస్తూ, సీనియర్లు తమ జీతాలు పెంచుకుంటున్నారు.**

-మోహన్‌దాస్‌పాయ్, ఇన్ఫోసిస్ మాజీ ఆర్థిక చీఫ్



# నవ్వేందుకో నక్షత్రం



## అత్తలూరి విజయలక్ష్మి

వనస్థలిపురం నుంచి సెక్రెటేరియేట్‌కి వెళ్ళే స్పెషల్ బస్ వచ్చి ఆగింది కాలనీలో. క్యూలో నిలబడిన ఉద్యోగస్తులు అందరూ వరసగా బస్సెక్కారు.కాలనీలోనే దాదాపుసీట్లన్నీ నిండిపోతాయి.

జానకీరామ్ ముందువైపు నుంచి బస్సెక్కి వికలాంగులకోసం కేటాయించిన సీటులో కూర్చున్నాడు. అతని పక్కన సాధారణంగా ఒక సెమి వికలాంగుడు అంటే ఎడం చేయి వంకర తిరిగి ఉండే ఒకతను కూర్చుంటాడు.

అతను మాత్రం జానకీరామ్‌తో దోవపొడుగూనా ఏవో కబుర్లు చెబుతుంటాడు. నవ్వుతూనే ఉంటాడు. అతని నవ్వులో తనపట్ల అసహ్యం కానీ, అయిష్టంకానీ కనిపించదు అందుకే అతని నవ్వంటే జానకీరామ్‌కి ఇష్టం. కానీ ఇవాళ అతను రాలేదు సీటు ఖాళీగా ఉంది.నిజానికి జానకిరామ్ వికలాంగుడుకాదు.

అవయవాలన్నీ సక్రమంగానే ఉన్నాయి. కానీ, వికలాంగుడిని చూసినట్టే జనంఅతడిని చూస్తుంటారు. కారణం జానకీరామ్ నల్లగా ఉంటాడు, పొట్టిగా ఉంటాడు, సన్నగా కూడా ఉంటాడు. సన్నంలో మామూలు సన్నం కాదు పుల్లలా, ఎంతో కాలంగా తిండిలేని వాడిలా శుష్కించిపోయి ఉంటాడు. నలుపులో కూడా మామూలు నలుపుకాదు కారు నలుపు. ఇంతమందిని ఇంత చక్కగా పుట్టించిన దేవుడు తననిమాత్రం ఎందుకింత వికారంగా పుట్టించాడు అని తరచూ బాధపడుతుండడం అతను ఎదుగుతున్నకొద్దీ జరుగుతూనే ఉంది. అందుకే అతను మగవాళ్ళవైపు వెళ్ళడు... ఆడవాళ్ళవైపే వస్తాడు. తనని తాను వికలాంగుడిగా భావించుకుని వికలాంగుల కోసం కేటాయించిన సీట్లో కూర్చుంటాడు. అతనికి గాఢమైన నమ్మకం ఏంటంటే ఆడవాళ్ళెవరూ తనని పొరపాటున కూడా చూడరు. అందుకే అతను సీనియర్ సిటిజన్ కాకపోయినా, వికలాంగుడు కాకపోయినా వాళ్ళకి కేటాయించిన సీటులో దర్జాగా కూర్చున్నా ఎవరూ ఎందుకిలా కూర్చున్నావని అడగరు.

ఇది లేడీస్ సీటు లేవయ్యా అంటూ దబాయించరు. మొత్తం సీట్లు నిండిపోయి ఆ ఒక్కసీటు ఖాళీగా ఉన్నా నిలబడతారు కానీ ఎవరూ కూర్చోరు. కనీసం అతనివైపు కూడా చూడరు. చూస్తే కడుపులో తిప్పేస్తుందని భయం కావచ్చనుకుంటాడు.

తన ముందు నుంచే ఎంతోమంది అమ్మాయిలు, ప్రౌఢలు నడిచివెళ్ళి పక్క సీట్లలోనో వెనక సీట్లోనో కూర్చున్నా అతని వైపు మాత్రంఎవరూ చూడకపోవడం ఒక్కోసారి ఆనందంగానే అనిపిస్తుంది. ఒక్కోసారి దుఃఖం కూడా వస్తుంది.

కారణం జానకిరామ్ వయసు ముప్పై నాలుగేళ్ళు. అంత వయసు వచ్చినా అతని జీవితంలోకి ఇంతవరకు ఏ అమ్మాయి ప్రవేశించలేదు. అతని మనసులోకి అంతకన్నా ప్రవేశించలేదు.

అతనికి ఇద్దరక్కలున్నారు. వాళ్ళిద్దరూ చామన చాయగా,బాగానే ఉంటారు. వాళ్ళిద్దరూ డిగ్రీ దాకా చదువుకుని పెళ్ళిళ్ళు చేసుకుని వెళ్ళిపోయారు. ఉన్నంతకాలం తమ్ముడితో ఏమాత్రం ప్రేమగా ఉండకపోగా నల్లోడా అని పిలుస్తూ ఉండేవాళ్ళు.

తల్లికి కూడా తనకి అలాంటి కొడుకు పుట్టాడని దుఃఖం, చిరాకు ఉన్నా అది పైకి కనిపించనివ్వదు. అలా అని జానకిరామ్‌ని ప్రేమగా చూడలేదు.

కాబట్టి జానకిరామ్‌కి ప్రేమంటే తెలియదు. అతనితో ఎవరూ ప్రేమగా ఉండరు. ప్రేమ యొక్క రంగు, రుచి, వాసన, ఆకారం ఏవీ అతనికి తెలియవు. కానీ, తనకేదో కావాలన్న ఆరాటం, తపన ఉన్నాయి.అదిప్రేమ అనీ,ఆ ప్రేమకోసం అతనిగుండె కొట్టుకుంటోందని ఈ మధ్యే తెలుస్తోంది.

అందుకే అతను బస్సెక్కి కూర్చున్న దగ్గర్నించీ తన వెనకాల ఎక్కుతున్న అమ్మాయిల పాదాలవైపే ఆశగాచూస్తూ ఉంటాడు.ఏదో ఒక పాదం తనపక్కకి రాకపోతుందా అనుకుంటూ ఆశగా, ఆరాటంగా. దేవుడు తనని అలా కురూపిగా పుట్టించినందుకు దేవుడంటే కొంచెం కోపం... అలా అని దేవుడిని పూజించకుండా ఉండడు.

జానకిరామ్ మేధావి. ఎమ్.కామ్‌లో గోల్డ్ మెడల్ సంపాదించుకున్నాడు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన వెంటనే అతనికి ఏ జి ఆఫీసులో ఆడిటర్‌గా ఉద్యోగం వచ్చింది. అతని స్వరం గుడిలో గంట మోగినట్టు ఉంటుంది ఎవరితో మాట్లాడడు కానీ, మాట్లాడితే అతనిస్వరం చాటునుంచి అయినా వినాలనిపిస్తుంది, అతని మనసు చాలా మంచిది, సున్నితమైంది. ప్రతి చిన్న విషయానికీ ఎక్కువగా స్పందిస్తుంటాడు. అందుకే అతను రచయిత అయ్యాడు.

జానకిరామ్ రచనా వ్యాసంగం మొదలు పెట్టి ఏడెనిమిదేళ్ళు అయింది. ప్రారంభంలో చాలాకథలు తిరిగివచ్చినా, నెమ్మదిగా ఆంధ్రదేశంలోని దాదాపు



### భలే... భలే...

కన్నడ కిరాక్‌పార్టీ ఫేమ్ రష్మికామండన్నా కెరీర్ పరుగు అందుకుంటున్నటైమ్‌లో ఎంచక్కా పెళ్ళికి ప్లాన్‌చేసేసింది. ప్రేమించిన నిర్మాత, రచయిత అయిన రక్షిత్‌శెట్టితో నిశ్చితార్థం కూడా అయిపోయింది. కెరీర్‌కు పెళ్ళి అడ్డు కాదనడానికి తానే ఉదాహరణ అన్నట్లు క్రేజీక్రేజీగా సినిమాలకు సంతకాలు చేసేస్తున్నది.

అటు కన్నడంలోనూ, ఇటు తెలుగులోనూ కొత్త సినిమాలకు సిద్ధం అవుతోంది.కన్నడంలో 'అంజనీ పుత్ర' చిత్రంచేశాక గ్లామర్‌పాళ్ళు బాగా ఒలికించిందేమో ఆఫర్లు తెగవస్తున్నాయట. మరి, పెళ్ళయ్యాక ఇంత గ్లామర్ వీలు చిక్కుతుందా?

అన్ని మాస, వారపత్రికల్లో అతని కథలు ప్రచురింపబడుతున్నాయి. ఈమధ్యే రెండు నవలలకి బహుమతి కూడా వచ్చింది. అప్పటి నుంచీ మంచి రచయితగా పేరు పొందాడు.

ప్రస్తుతం మరో రెండు వారపత్రికల్లో అతని సీరియల్స్ ప్రారంభం అయ్యాయి. జానకిరామ్ భుజానికి ఎప్పుడూ ఒక నల్లని లెదర్ బ్యాగ్ ఉంటుంది.

అందులో అతని టిఫిను క్యారేజీ, వాటర్ బాటిల్ కాక, తను రాసిన కథల తాలూకు కాగితాలో, అచ్చయిన పత్రికలో ఉంటాయి.

అతనికి జీవితంలో ఒకే ఒక్క ఫ్రెండ్ ఉన్నాడు. చిన్నప్పటినుంచీ పక్కపక్క ఇళ్ళల్లో ఉండడంచేత పక్కింటి రామా రావుగారి అబ్బాయి వినోద్ జానకిరామ్‌తో కొంచెం స్నేహంగా ఉంటాడు.

అతను ఇంజనీరు. తండ్రి డొనేషన్ కట్టి కొడుకుని ఎలాగైనా ఇంజనీరుని చేయాలనుకోడంచేత అతను ఇంజనీరు అయ్యాడు కానీ, మామూలుగా అతని తెలివితేటల ప్రకారం అయితే ఇంటర్ దాటడమే కష్టం. వినోద్ హైటెక్ సిటీలో ఏదో మంచి కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. నల్లగా ఉన్న జానకిరామ్‌తో అతనొక్కడే మాట్లాడతాడు. అదికూడా తన మిగతా స్నేహితులు లేనప్పుడే జానకి రామ్‌తో కలిసి ఇంటికి దగ్గరగా ఉండే ఇరానీహోటల్‌లో చాయ్ తాగుతూ కాసేపు కబుర్లు చెప్తాడు.

ఆ కబుర్లలో ఎక్కువగా తన గర్ల్‌ఫ్రెండ్స్ గురించిన విషయాలే ఉంటాయి. అవి వింటుంటే జానకిరామ్ గుండె కోస్తున్నట్టు ఉంటుంది. ఈ జీవితానికి భార్య, ప్రేయసి లేకపోయినా కనీ సం స్నేహితురాలు కూడా లభించదా? స్నేహానికి కూడా అందం కావాలా అనిపిస్తుంది అతనికి.

ఆ రోజు గురువారం, ఒక వారపత్రిక ప్రతి గురువారం విడుదల అవుతుంది మార్కెట్లోకి. అందులో జానకిరామ్ రాసిన అపురూపమైన ప్రేమ కథ సీరియల్‌గా మొదలై ఆవేళ్టికి మూడో వారం.

ముందురోజే కాంప్లిమెంటరీకాపీ అందింది జానకిరామ్‌కి పోస్ట్‌లో. రోజూలాగే ఆ వారపత్రిక బ్యాగ్‌లో పెట్టుకుని ఆఫీసుకిబయలుదేరాడు. కాలనీలో రోజూలాగే బస్సాగింది. అందరూ ఎక్కారు.

జానకీరామ్ కూడా ఎక్కి తన సీటులో కూర్చుని వంకరచేతి వ్యక్తికోసం చూశాడు.అతను ఆ వేళకూడా రాలేదు. అప్రయత్నంగానే చీర కుచ్చెళ్ళు పరచుకున్న పాదాలు, లెగ్గింగ్స్ వేసుకున్న లేత అరిటాకులాంటి పాదాలకోసం అతని కళ్ళు ఆరాటంగా చూశాయి.

అన్ని కూడా తనని దాటి వెళ్ళడంతో బాధగా నిట్టూర్చి బ్యాగులోంచి పత్రిక తీసుకుని తిరగేయసాగాడు. బస్సు బయలుదేరింది. రెండు ఫర్లాంగులు వెళ్ళగానే సడన్‌గా ఆగిపోడంతో వారపత్రికలోంచి తలబైటపెట్టి కిటికీలోంచి తొంగిచూశాడు.

బస్సుకి ఎదురుగా ఒక పాతికేళ్ళ అమ్మాయి పరిగెత్తుకుంటూ వస్తూ చేయి ఊపింది. డ్రైవర్ బస్సాపాడు. ఆమె థాంక్స్ అంకుల్ అంటూ డ్రైవర్‌కి ధన్యవాదాలు తెలియచేస్తూ బస్సెక్కింది.

తెల్లని చుడీదార్ వేసుకుని, అధునాతనంగా ఉన్న ఆ అమ్మాయి విశాలమైన కళ్ళతో బస్సు కలయచూసి ఎక్కడా సీటు లేకపోవడంతో జానకిరామ్ కూర్చున్న సీటువైపు కదిలింది.

రోజూలాగే ఆమె మొహంలోకి చూసే ధైర్యంలేని జానకిరామ్ ఆమె పాదాలవైపు చూస్తున్నాడు. ఆ పాదాలు తన సీటువైపు వస్తుండడంతో అతని గుండె దడదడా కొట్టుకోడం మొదలుపెట్టింది.



# ఎన్ని కోరికలో

హుషారుకు మారుపేరులా, ఎప్పుడూ ముఖంపై నవ్వుల కాంతులతో కనపడే కేథరిన్ థ్రెస్సాకు ఓ ప్రత్యేక వైఖరి, దృక్పథం ఉన్నాయని సాధారణంగా చాలామంది భావిస్తుంటారు. అయితే తనలో అలాంటివేం లేవంటున్నది కేథరిన్ థ్రెస్సా.

"నా చుట్టూ ఉన్నవారిని, సందర్భాన్నిబట్టి నా దృక్పథం ఉంటుంది. అంతేకాని, నేనింతే అని గిరి గీసుకునే యాటిట్యూడ్ నాలో లేదు. కేథరిన్‌నటిగా బహుముఖ ప్రజ్ఞాశీలి అనిపించుకోవాలన్నది నా లక్ష్యం. అందుకే ప్రతి పాత్రా వైవిధ్యంగా ఉండాలని కోరుకుంటుంటా. రొటీన్ పాత్రలు నాకు నచ్చవ్. డబుల్, త్రిబుల్ పాత్రల్లో నటించాలన్న కోరిక ఉంది" అంటున్నది. కోరికలే గుర్రాలైతే...?



ఆమె దగ్గరగా వచ్చి 'ఎక్స్‌క్యూజ్ మీ' అంటూ అతని పక్కన కూర్చుంది. జానకిరామ్ గుండెజల్లు మంది. అణువణువూ జలదరించింది.

జీవితంలో మొదటిసారి ఒకమ్మాయి అదికూడా చక్కటి అమ్మాయి తన పక్కన కూర్చోడంతో అతని మతిపోయినట్టే అనిపిస్తోంది. అది కలేమో అని ఆమె చూడకుండా కుడిచేతి చూపుడువేలు, బొటనవేలితో ఎడమ అరచేయిలో గిల్లుకున్నాడు. నొప్పి తగిలింది. అంటే కలకాదు...

ఆహా ఏమదృష్టం... తన జన్మ ధన్యమైంది. చాలు ఈమాత్రం ఆనందం చాలు... తన పక్కన ఒక స్త్రీ అది కూడా యవ్వనంలో ఉన్న అమ్మాయి కూర్చుంది. ముప్పైనాలుగేళ్ళ జీవితంలో తల్లి తప్ప అతన్నిస్వంత అక్కలు కూడా ఏనాడూ ముట్టుకోలేదు.

అలాంటిది ఇవాళ అందమైన అమ్మాయి పక్కన కూర్చుంది. ఆమె మెడచుట్టూ వేసుకున్న మెత్తటి చున్నీ గాలికి అడపా, దడపా అతని చెంపల్ని తాకి వెళ్తోంది. కిటికీలోంచి ఎండ పడుతున్నా అది వెన్నెల్లా అనిపిస్తోంది.

కాలం ఇక్కడే ఆగిపోతే ఎంత బాగుండు అనిపిస్తోంది. బస్సు దిల్‌సుక్‌నగర్ దాటింది. అతనిచేతిలో వార పత్రికవైపు చూసి "ఎక్స్‌క్యూజ్‌మీ ఒక సారి చూడచ్చా" అడిగింది ఆమె.

ఉలిక్కిపడ్డాడు...ఆమె తనని పల కరించిందా?... తడబడుతూ అప నమ్మకంగా ఆమెవైపు చూశాడు.

"ఒక్కసారి చూడచ్చా" మళ్ళీ అడిగింది.

అప్రయత్నంగా చేతిలో ఉన్న పత్రిక ఆమెకిచ్చాడు. ఆమె పేజీలు తిరగేస్తోంది. తన సీరియల్ చదువుతుంది. రాసింది తనే అని ఆమెకి తెలుస్తోంది. ఎలా? ఎలా తెలుస్తుంది? ఆమె అది చదివాక తనతో అంటుంది.

'ఈ సీరియల్ చాలా బాగుంది' అని.అప్పుడు చెప్పేయాలి నేనేరాశాను అని. ఆమె ఆనందంతో, ఆశ్చర్యంతో తనవైపు చూస్తుంది. తన మొహంలోకి సూటిగా, ప్రేమగా చూస్తుంది.

"మీరు రాశారా" అని అడుగుతుంది.

అవునండి తను గర్వంగా చెప్తాడు.

అబ్బ ఎంత బాగా రాశారండి. నిజంగా ప్రేమలో దివ్యత్వాన్ని చూపిస్తున్నారు.ఒకమగవాడు ఈరోజుల్లో ఆడపిల్లలని ఇంత పవిత్రంగా ప్రేమిస్తాడా?

అసలిలా జరుగుతుందా? మగాళ్ళంతా స్వార్థ పరులు కదండి. అవసరంకోసం ప్రేమ నటిస్తారు. నాకసలు ప్రేమలో నమ్మకంలేదండి.

ప్రేమించినట్టునటించి ఆడదాన్ని వంచించడమేగా మగాళ్ళకి అలవాటు. ఇంత నిజాయితీగా, ఇంత పవిత్రంగా ప్రేమించే మగవాళ్ళు నిజ జీవితంలో ఉంటారంటారా? ఆమె కళ్ళల్లో ఆశ్చర్యం.

"ఉంటారు... ఉన్నారు..."

"ఎక్కడ? మీకు తెలుసా అలాంటివారు?"

"తెలుసు..."

"అలాగా ఆయన పేరేంటి? ఎక్కడుంటారు? నేనోసారి కల వచ్చా?" ఆత్రంగా అడుగుతోంది.

"తప్పకుండా కలవచ్చు..." జానకిరామ్ పెదాల మీద చిరునవ్వు..

"ఎలా? ఎక్కడ? ఆయన పేరేంటి?"

"జానకిరామ్...ఆ సీరియల్ రాస్తున్న జానకిరామ్... ఆ జానకిరామ్ నేనే... నేనే పవిత్రంగా ప్రేమించ గలను. నా ప్రేమకోసం ఎంతటి త్యాగం అయినా చేయగలను"

"మీరా? నిశ్చేష్టురాలై చూస్తున్న ఆమె కళ్ళల్లో నీళ్ళు... నో, నో ఆనందబాష్పాలు... నేనెంత అదృష్ట వంతురాలిని మీలాంటి గొప్పవ్యక్తిని కలుసుకున్నాను"

బస్సు కుదుపుకి ఊహల్లోంచి బైటపడ్డాడు.

బస్సు చాదర్‌ఘాట్ సర్కిల్ దగ్గర సిగ్నల్ పడ డంతో ఆగిపోయింది. ముందూ, వెనకా చాలా వాహ నాలు... జానకిరామ్ ఆ అమ్మాయివైపు చూశాడు.

ఆమె మొహంలో చికాకు నింపుకుని, జానకి రామ్ మీదుగా కిటికీ అవతలకి చూస్తోంది. ఆమె చేతిలో వారపత్రిక పొడుగ్గా, గుండ్రంగా చుట్టి ఉంది. "ఛట్ ఈ సర్కిల్ దగ్గర ఎప్పుడూ ఇంతే... అం దుకే నాకీ బస్సులో రావడం అంటే చిరాకు... నా ఖర్మగాలి ఇవాళ లిఫ్ట్ మిస్ అయాను బస్సులో రావాల్సివచ్చింది"స్వగతంగా అనుకుంటోందో తనతో చెబుతోందో అర్థంకాలేదు జానకిరామ్‌కి.

ఏదన్నా మాట్లాడాలనిపించింది. సీరియల్ చది విందా? పత్రిక అలా చుట్టేస్తోందేంటి? సీరియల్ నచ్చిందా అని అడగాలా? లిఫ్ట్ ఎవరిస్తారు రోజూ అని అడగాలా?గొంతు సవరించుకున్నాడు.నాలుగు సార్లు 'జై ఆంజనేయా' అనుకున్నాడు.

నెమ్మదిగా అడగబోయాడు.

ఆమె గభాల్న తన చేతిలో వారపత్రిక అతని ఒడిలో పడేసి "ఈ ట్రాఫిక్ ఇప్పుడే క్లియర్ అయ్యేలా లేదు దిగి ఆటోలో వెళ్తాను" అంటూ గభాల్న లేచి ముందుకి వెళ్ళిపోయింది.

తెల్లబోయిన అతను తేరుకుని చూసేసరికి బస్సు దిగి, వాహనాల మధ్య నుంచి తూనీగలా జారిపోతున్న ఆమె కనిపించింది. తన చేతకానితనానికి, తన పిరికితనానికి మొదటిసారిగా అతనికి తనమీదతనకే కోపం వచ్చింది. మరికాసేపట్లో బస్సు కదిలింది.

ఆ రోజంతా జానకిరామ్ మనసునిండా ఆమె నిండిపోయి, అతనికి మనశ్శాంతి లేకుండా చేసింది. ఆమెకి తనంటేఅసహ్యంకలగలేదా? ఎలాకూర్చుంది తన పక్కన.

వారపత్రిక తీసుకుని తన సీరియల్ చదివిందా? ఆ సీరియల్ తనేరాశాడని తనెందుకు చెప్పలేక పోయాడు. చెప్పి ఉంటే ఆమె తనతో చాలాసేపు మాట్లాడేదేమో... అలా మాట్లాడుతూ సెక్రెటేరియెట్ దాకా వచ్చేదేమో... మధ్యలో దిగిపోయిందంటే బోర్ కొట్టి ఉంటుంది. తనో ఇడియట్.. ధైర్యంచేసి పలక రించి కబుర్లుచెప్పిఉంటే ఆమెకి బోర్‌కొట్టేదికాదుగా.

దాదాపు నలభై నిమిషాలు ఆమె



**సోనియాగాంధీ మార్గంలోనే నేను కూడా నా కొడుకు స్టాలిన్‌కి పార్టీ అప్పగించి రాజకీయాలకు దూరమవుతా.**

-కరుణానిధి, డి.ఎమ్.కె. అధినేత

తన పక్కన కూర్చుంది. చల్లగాలి మాత్రమే తెలిసిన తనకి ఇంతకాలానికి పిల్లగాలిలో చల్లదనం,తీయదనం, వెచ్చదనం తెలిశాయి. ఎంత చక్కటి అనుభూతి... ఈ అనుభూతి శాశ్వతం కావాలంటే తనేం చేయాలి? ఆమె తన పక్కన కూర్చోగానే మాటలు మొదలు పెట్టి ఉంటే ఈపాటికి ఇద్దరూ ఫోన్ నెంబర్లు తీసుకు నేంత స్నేహితులైపోయి ఉండేవారు.

తన గొంతు చాలా బాగుంటుంది కదా... ఆడపిల్లలకి మగవాళ్ళ స్వరం గంభీరంగా ఉంటేనే ఇష్టం. మగవాళ్ళపట్ల వాళ్ళకుండే కోరికల్లో అతని పర్సనాలిటీ, మంచితనం ఉద్యోగం, స్వరం, ఇవి కూడా పరిగణనలోకి తీసుకుంటారు.

తనకి ఆడపిల్లలు కోరుకునే లక్షణాల్లో రూపం ఒక్కటేగా లేనిది... చదువుంది మంచి స్థిరమైన ఉద్యోగం ఉంది, గంభీరమైన స్వరం ఉంది... అన్నిటికీ మించి ప్రేమించే మనసుంది.

రోజా ఫోన్‌లో తను కనీసం పది నిమిషాలు మాట్లాడినా తన స్వరానికి ఆమె తప్పక మోహితురాలయ్యేది. తన మాటల్లో నిజాయితీ అర్థమైపోయేది. ఆమె చాలా మంచిది. ఆమెకి అందమంటే కేవలం బాహ్యాసౌందర్యం కాదు అంతఃసౌందర్యం ఉండాలి అనే నమ్మకం కాబోలు... అందుకే అలా వచ్చి సంకోచించకుండా తన పక్కన కూర్చుంది.

ఆ రాత్రంతా నిద్రపట్టలేదు ఆమే, ఆమె ఆమె... మర్నాడు ఆఫీస్ టైమ్ కోసం ఉత్కంఠగా చూశాడు. తొమ్మిది నలభై ఐదుకల్లా బస్‌స్టాప్‌కి వెళ్ళాడు.

ఇవాళ కూడా వంకరచేయివాడు రాకుండా ఉంటే ఆమె తన పక్కన కూర్చుంటుంది. తప్పకుండా ఆమె ఇవాళ కూడా ఈ బస్‌లోనే వస్తుంది.

బాబా తన ప్రార్థన విన్నాడు. తనకో స్నేహితురాలినిచ్చాడు. అంతేగా... ఎవరి స్నేహం అయినా ముందు నిశ్శబ్దంగా ప్రారంభం అవుతుంది. నిన్న మౌనంగా మాట్లాడుకున్న తామిద్దరూ ఇవాళ పలకరించుకుంటారు. రేపు కబుర్లు చెప్పుకుంటారు.

ఎల్లుండి కలిసి కాఫీ తాగుతారు. ఆ తరవాత... ఆ తరవాత... అతని పెదాలమీద తెరలు తెరలుగా నవ్వు... గుండె నిండా అలలు, అలలుగా ఆనందపు ప్రవాహం... బస్సొచ్చింది. ఎక్కాడు... అందరూ ఎక్కారు. బస్సు కదిలే టైమ్ అయింది. అతని కళ్ళు ఆడవాళ్ళ పాదాలవైపే ఉన్నాయి. అన్ని పాదాలు వచ్చాయి... ఆ రెండు పాదాలు రాలేదు. బస్సు కదుల్తోంది. దేవుడా ఆమె రావాలి... ప్లీజ్ డ్రైవర్‌కి చెప్పాలి ఇంకో అయిదు నిమిషాలు వెయిట్ చేయమని.

వస్తుంది తప్పకుండా వస్తుంది. నిశ్శబ్దం... ఈ నిశ్శబ్ద పరిచయం త్వరలో మువ్వలసవ్వడిలా మారుతుంది. శ్రావ్యంగా, ఆహ్లాదంగా, అందమైన ప్రేమ గీతంలా... బస్సు కదిలింది. అతను నిరాశగా సీటులో వెనక్కి వాలాడు.

కొంచెం ముందుకివెళ్ళిన బస్సు సడన్‌గా ఆగింది. అతను ఆశగా, ఆరాటంగా నిటారుగా కూర్చుని కళ్ళు తెరిచాడు. థాంక్స్ అన్నా వంకరచేయి వ్యక్తి పళ్ళికిలిస్తూ డ్రైవర్‌కి ధన్యవాదాలు చెబుతూ జానకి రామ్ పక్కన కూర్చున్నాడు. "బాగున్నారా సార్... ఈ నడమ నా హెల్త్ పాడయింది సార్ అందుకే వస్తలేను... లీవ్‌లో ఉన్న... ఇప్పుడు జర మంచిగైన..."

అతని మాటలు కంపరంగా అనిపిస్తున్నాయి... అతని నవ్వు మరింత చికాగ్గా, అసహ్యంగా అనిపిస్తోంది. తన పక్కన కూర్చున్న అతన్ని దూరంగా, తన కంటికి కనిపించనంత దూరంగా తోసేయాలనిపించింది. అతని వంకరచేయి, అతని రూపం జుగుప్సగా అనిపిస్తోంది. చివ్వున మొహం తిప్పుకుని కిటికీ లోంచి బైటకి చూడసాగాడు.

జానకిరామ్ కళ్ళనుంచి రెండు కన్నీటి బొట్లు అతని చేతిమీద పడ్డాయి. "సార్ మీరు రాసిన ప్రేమ సీరియల్ మస్తుగుందంటగద..."

జానకిరామ్ చివ్వున తలతిప్పి అతనివైపుచూశాడు "ఏం సీరియల్?"

"గదేసార్ ఎవరి థర్స్ డే వస్తుందిగద వీక్లీల"

"మీరు చదివారా?"

"నేనా? నాకు తెలుగు చదవనీకే రాదు సార్... మనమంత హిందీ... మా సిస్టర్ చదివిందంట..."

"మీ... మీ సిస్టరా?" తెల్లబోతూ చూశాడు.

"నేను ఆవిడకి తెలుసా..."

"సార్ మీరేమ్నీ అనుకోనంటే ఒక సంగతి సార్. నిన్న ఈ సీటులో మీ పక్కన కూర్చున్నామె నా సిస్టర్. ఆమెకి మీ కతలంటే చానా ఇష్టం... మా సిస్టర్ బిటెక్ చదివి, హైటెక్ సిటీలో జాబ్ చేస్తుంది.

ఆమె బుక్స్ బాగా చదువుతది. ఆమెకి మీ సంగతి చెప్పి మీరు నాకు తెలుసని చెప్పిన... ఒక్కసారి పరిచయం చేయమని నన్నడిగింది. మీరు కతలు రాస్తరన్న సంగతి ఎవరికీ చెప్పద్దని నాకు చెప్పిన్రు కదా... అందుకే పరిచయం చేయను గానీ, మీకు తెల్వకుండా మిమ్మల్ని కల్వమని నేనే నిన్న ఈ బస్‌ల ఎక్కించిన"

గుడ్లప్పగించి వింటున్న జానకిరామ్‌కి అతని మాటలు చెవుల్లో వీణ మీటుతున్నంత శ్రావ్యంగా వినిపించసాగాయి.

తలమీద నుంచి పాదాలదాకా అమృతంచుక్కలు, చుక్కలుగా పడుతున్నట్టు, ఓ మలయమారుతం గాయపడిన హృదయాన్ని తాకి చల్లారుస్తున్నట్టు...

"మా సిస్టర్‌కి మీ కతలన్నీ ఇష్టం సార్... గదేందో ప్రేమకత రాస్తున్నరంట...

చాలా బాగుందన్న ఒక్క సారి నాకు ఈ రైటర్‌ని చూపించు అని రిక్వెస్ట్ చేసింది.

మీ సీరియల్ సదువుకుంటగా బుక్‌గట్లనే గుండెల మీద పెట్టుకుని పంటది.గదేందే అంటే మంచి,మంచి కలలొస్తయి అంటది. నిన్న మిమ్ములను కలిసినందుకు చాలా చాలా హ్యాపీ అయింది సార్"

జానకిరామ్ గుండెమీద ఎవరో గులాబీరేకులు గంపలతో కుమ్మరిస్తున్నట్టు.... ఆకాశం నుంచి పట్టపగలే కొన్నిలక్షల నక్షత్రాలు మెరుపులపూలు కురిపిస్తున్నట్టుగా నవ్వుతూ ఒడిలో రాలిపడుతున్నట్టు...

ఆహా ఎంత కమ్మటి మాట...

తనని కూడా ఇష్టపడేవాళ్ళున్నారా? అదికూడా ఆడపిల్ల...

అందమైన ఆడపిల్ల... చాలు ఈ జన్మకిది చాలు... ఎక్కడో చదివిన వాక్యం జీవితంలో ఒక్క సారన్నా ప్రేమించని, ప్రేమించబడని వ్యక్తి జీవితం వ్యర్థం...

ఇప్పుడు తన జీవితం వ్యర్థం కాదు... ధన్యం..తను ధన్యజీవి.

## ఎ.బాలసుబ్రహ్మణ్యన్

సిఈఒ-ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ మ్యూచువల్ ఫండ్

### మనీ టిప్స్

"నిస్సంశయుంగా స్టాక్స్ ఎంపికనేది చాలా కష్టమైన వ్యవహారం. నోట్లరద్దు, జిఎస్‌టి అమలు వల్ల ఈమధ్య మార్పులు వచ్చిన మాట నిజం.

ఐతే రాను రాను మార్కెట్లపై అనుకూలప్రభావమే ఉంటున్నది. తక్కువ వడ్డీరేట్లు, ద్రవ్యోల్బణం తగ్గడం, స్థిరమైన ఈక్విటీ మార్కెట్, ఏడో సెవెన్త్ పేకమిషన్, పే అవుట్లు, రాష్ట్ర ప్రభుత్వాల వెచ్చింపులు పెరగడం వంటి అనేక కారణాల వల్ల ప్రజల చేతుల్లో డబ్బులు ఎక్కువ ఉంటున్నాయి.

కాబట్టి జాగ్రత్తగా పెట్టుబడులు పెట్టాల్సినవసరం ఉంది. మారిన భారతీయ మార్కెట్ల స్థితిగతులను అధ్యయనం చేస్తూ నిర్ణయాలు తీసుకోవాలి.



వ్యవసాయంలో ఉత్పాదకత పెరిగినా ధరల పతనం రైతులను సంక్షోభంలోకి నెడుతున్నది.
-ఎస్.మహేంద్ర దేవ్, ఆర్థికవేత్త





# కథ నచ్చితేనే ఏదైనా

'ఫిదా' తర్వాత సినీప్రియుల కబుర్లలో సాయి పల్లవి ప్రస్తావన అదేపనిగా దొర్లుతున్నది.

ఈ కేరళ పిల్ల ప్రేక్షకుల్ని అంతగా ఫిదా చేసేసింది. తెలంగాణాయాసలో జబర్దస్తగా మాట్లాడేసి 'ఔరా' అనిపించిందీ డాక్టర్ ప్లస్ యాక్టర్. 'మిడిల్‌క్లాస్ అబ్బాయి'లోనూ అదరగొట్టేసింది. ఆమెతో ఇంటర్వ్యూ.

**మెడిసిన్ చదివే మీకు చిత్రసీమపై ఆసక్తి ఎలా కలిగింది?**

స్వతహాగా నాకు డ్యాన్స్ అంటే ఇష్టం. ట్వెల్త్‌క్లాస్ పూర్తయ్యాక ఈటీ.వీ. డ్యాన్స్ షోకు ఎంపికయ్యా.

అప్పుడు నాన్న అస్సలు ఒప్పుకోలేదు. చదువు తర్వాతే ఏదైనా అన్నారు. తర్వాత ప్రభుదేవాతో కలిసి మరో షో చేశాను.

ఆ తర్వాతే సినిమాలపట్ల ఆసక్తి కలిగింది. నాలోని ఆసక్తిని గమనించిన నాన్న వద్దంటూ పదేపదే హెచ్చరించేవారు. ఇక్కడ వుంటే సినిమాలకు ట్రై చేస్తానని భయపడ్డారేమో.

జార్జియా పంపించి అక్కడ మెడిసిన్‌లో చేర్చారు.

**ఐనా, మీరు సినిమాకే ఓటేశారా?**

లేదు. డ్యాన్స్‌ప్రోగ్రామ్స్ కూడా మానేసి చదువుపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించాను. మెడిసిన్ ఫైనల్ ఇయర్‌కు వచ్చేశాక, సడెన్‌గా దర్శకుడు అల్ఫోన్సో అని పరిచయంచేసుకుంటూ ఫోన్ వచ్చింది. సినిమా చేయాలని అడిగితే, ఏదో. ఎవరో సరదాగా ఆటపట్టిస్తున్నారని భావించాను.

తర్వాత నమ్మాననుకోండి. సెలవుల్లో నటిస్తానని మాటిచ్చి, చేశాను. నాన్నను అందరూ మొత్తానికి ఒప్పించారు.అలా 'ప్రేమమ్'సినిమాచేసేశా.

**'ఫిదా' సినిమా కెరీర్‌ను మలుపు తిప్పేసిందేమో?**

(నవ్వేస్తూ) అవును. భానుమతిగా మారిపోయాను.భయపడుతూనే తెలంగాణా యాసతో డబ్బింగ్ చెప్పాను. తొలిరోజు ప్రేక్షకుల నడుమ కూర్చుని సినిమా చూస్తున్నప్పుడు వాళ్ళెలా స్పందిస్తారో అని భయంవేసింది. బాగా ఆదరించారు.

**ఇంతకుముందు తెలుగుతెలుసా?**

సినిమాల్లోకి రాకముందు జార్జియాలో నాతోపాటు ఇద్దరు తెలుగు అమ్మాయిలు మెడిసిన్ చదివారు. వాళ్ళు మాట్లాడుకుంటుంటే తెలుగు చాలాసార్లు విన్నాను. ఎందుకనో చాలా కష్టం అనుకునేదాన్ని.

**మీ కుటుంబ నేపథ్యం?**

మా ఊరు కేరళ. తమిళనాడు సరిహద్దుల్లోని కోటగిరిదగ్గర చిన్న గ్రామం. అమ్మ రాధారాణి. నాన్న సెంతమారై కస్టమ్స్ అధికారి. మేము కవల పిల్లలం. నాకంటే చిన్నది పూజ.

**మీది తెలుగు పేరు కదా! ఎలా?**

మా అమ్మా పుట్టపర్తి సాయిబాబా





భక్తురాలు. అందుకే నా పేరును 'సాయి పల్లవి' అని పెట్టింది.

**వ్యక్తిగతంగా కూడా భానుమతి మాదిరే ఉంటారా?**

లేదు. చాలా కామ్‌గా వుంటాను. సినిమా తర్వాత పాత్ర ప్రభావం వదల్లేదేమో ఇంట్లోకూడా గట్టిగా మాట్లాడేస్తున్నా. నన్నుచూసి అంతా ఆశ్చర్యపోతున్నారు. నా ఫ్రెండ్స్‌కూడా పాత సాయి పల్లవిని కాదంటున్నారు.

**అంత బాగా తెలుగు ఎలా నేర్చుకోగలిగారు?**

'ఫిదా' కోసమే తెలుగు నేర్చుకున్నాను. నిజానికి తెలుగు అంత బాగా ఏమీ రాలేదు కాని, సినిమాలో డైలాగులన్నీ బాగానేర్చేశా.

చాలాపదాలు అర్థంకూడా తెలియకుండానే నేర్చేశా.

**మీదృష్టిలో ఫ్యాషన్ అంటే ఏంటి?**

ఫ్యాషన్ అంటే నాకు సౌకర్యంగా వుండేది. ఏం ధరించినా అది కంఫర్ట్‌గా వుండాలి. డిజైనర్ గౌను ధరించినా సౌకర్యంగా లేనప్పుడు బాగోదు.

అదే సౌకర్యంగా వుంటే సాదాసీదా డ్రెస్ అయినా బావుంటుంది. అలాగే, అందంగా వుండాలంటే మేకప్ అవసరంలేదు. నేను 'ఫిదా'లో మేకప్ లేకుండా నటించాను కదా.

**సౌందర్య పరిరక్షణకు, ఫిట్‌నెస్‌కు ఏం చేస్తుంటారు?**

నేను వెజిటేరియన్‌ను.కాబట్టి సగం కొవ్వు పదార్థాలు ఇక్కడే కట్ అయిపోతుంటాయి. యోగాచేస్తాను. అయితే క్రమంతప్పకుండా కాదు.

బరువు పెరుగుతున్నట్లు అనిపిస్తే తగ్గడానికి యోగా బాగా ఉపయోగపడుతుంది. మెడిటేషన్ ప్రతిరోజూ చేస్తుంటా. మనస్సు ప్రశాంతంగా వుంటే, శరీరమూ బావున్నట్లు వుంటుంది. రెండు, మూడేళ్ళలో నేను సిక్ అయింది లేదు.

**అవునూ, బుగ్గలు కందిపోయినట్లుగా మొటిమలున్నాయని ఎప్పుడైనా ఫీలయ్యారా?**

చిన్నప్పుడు కొంచెం ఇబ్బందిపడిన మాట నిజం. ఇప్పుడదేం లేదు. ఆత్మ విశ్వాసం వుంటే, అందం ఉన్నట్లేనని నేను భావిస్తాను.

**రెమ్యునరేషన్ విషయంలో ఖచ్చితంగా ఉంటుంటారా?**

పనినిబట్టి ప్రతిఫలం కోరుకోవడంలో తప్పుఉందని నేననుకోను. సినిమానుబట్టే రెమ్యునరేషన్ అడుగుతాను. నిర్మాతలకు ఎంత ఇవ్వాలో తెలుసు కాబట్టి నేను ప్రత్యేకంగా నోరు తెరిచి అడగాల్సిన అవసరంలేదు.



**సినీఎంపికలో మీ ప్రాధాన్యాలేంటి?**

ముందు కథ నచ్చాలి. ఆఫర్లు వచ్చాయి కదా అని నేను ఏవిపడితే అవి చెయ్యలేను.

అలాగే కథ నచ్చకపోయినా పెద్ద హీరోలున్నారని చెయ్యలేను. కథ బావున్నప్పుడు చిన్న హీరోలా, పెద్దహీరోలా? అన్నది అస్సలు చూడను.

**మీరు ఇష్టపడే ఆహారం ఏంటి?**

నేను ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా వుంటాను. తెలుగు వంటకాల్లో పచ్చిపులుసు, మజ్జిగ పులుసు బాగా నచ్చాయి.

**నటి కావాలనుకునే వారికి మీరిచ్చే సలహా ఏంటి?**

జయాపజయాలన్నవి తాత్కాలికం. చేయాల్సిందల్లా హార్డ్‌వర్క్. పనిని ఎంజాయ్‌చేయాలి. డ్యాన్సర్లు నాట్యం చేస్తుంటే చూడడానికి సులువుగా ఉన్నట్లు కనపడుతుంది.

కాని చేసిచూస్తే అదెంతకష్టమో అర్థం అవుతుంది అంటూ ముగించింది సాయిపల్లవి.

**అయినపూరి సుజాత**

# అ ఆ ఇ ఈ



"నా చిన్నప్పుడు మా ఇంట్లో ఒక కుక్క ఉండేది. దాని పేరు టామీ" చెప్తున్నాడు రమేష్. నోరు పని చేస్తుంటే చెవులకి వినిపిస్తున్న శబ్దాలు అంతగా భయపెట్టటం లేదు. అందుకే అవసరం లేకపోయినా ఏదో ఒకటి మాట్లాడుతూనే ఉన్నాడు.

తల ఊపుతూ వెనుక నడుస్తోంది టైగర్.

అతను అలా ఎంతసేపు కబుర్లు చెప్తూ నడిచాడో అతనికే తెలియదు. మధ్యమధ్య అరుస్తున్న టైగర్ అరుపులు అతను పట్టించుకోలేదు.

## పుట్టగంటి గోపీకృష్ణ

ఎప్పటికో వచ్చింది అతనికి ఓ అనుమానం.టైం చూసుకున్నాడు. బయలుదేరి రెండు గంటలవు తోంది. వెనక్కితిరిగి గంటవుతోంది. మరి ఊర్లోకి వచ్చివుండాలి కదా!... ఇంకా ఈ దట్టమైన అడవిలో ఉన్నానేంటి? దారి తప్పానా? ఆ మాట అనుకోగానే అతని గుండె ఒకసారి లయ తప్పింది.

మళ్ళీవెనక్కితిరిగివచ్చినదారిననడవటంమొదలు పెట్టాడు. ఈసారి నడకలో ఉత్సాహం లేదు. భయం ఉంది. తెలియని బెంగ ఉంది. మరో గంట గడిచింది. ఇంకా ఇంకా దట్టమైన అడవిలోకి వెళ్తున్నారుతప్ప ఊర్లోకి వస్తున్న ఛాయలు కనపడటంలేదు.

భయంతోపాటు ఆపకుండా గంటలతరబడి నడవటంతో అలసట కూడా మొదలయింది. ఇక నడవలేక ఒకచోట కూలబడిపోయాడు.

టైగర్ కూడా అతని పక్కన కూర్చుంది. మళ్ళీ ఒకసారి టైం చూసుకున్నాడు అతను. అర్ధరాత్రి రెండయింది. చెట్టుకు ఆనుకుని కళ్ళు మూసుకున్నాడు.

వెంటనే నిద్రపట్టింది. మరోగంట తరువాత విచిత్రంగా వినిపిస్తున్న శబ్దానికి మెలకువ వచ్చింది రమేష్‌కి. ఉలిక్కిపడి లేచి కూర్చున్నాడు రమేష్. ఎప్పుడు పడుకుందో కానీ టైగర్ కూడా లేచి కూర్చుంది.

'రక్... రక్...'మని రిథమిక్‌గా వినిపిస్తున్న శబ్దాలుఏమిటోఅతనికిఅర్థంకాలేదు.కొద్దిసేపు ఆలోచించాక అర్థమైంది అది మనుషులు గొడ్డలితో చెట్లను నరుకుతున్న శబ్దం అని.

వాళ్ళు ఎవరో, ఇంతరాత్రిపూట చెట్లను ఎందుకు నరుకుతున్నారో ఆలోచించ లేదు అతను. వాళ్ళదగ్గరకు వెళ్తే తనకు అడవిబయటకు వెళ్ళేదారి దొరుకు

### జరిగిన కథ (21)

రామ్మూర్తి కూతురైన సౌందర్యకే కాదు నేను నచ్చాల్సింది ఆమె తల్లిదండ్రులకుకూడా నచ్చాలని ఆదిత్యతో చెబుతాడు రమేష్.

కిరణ్ మందుకొట్టి కాంతారావు ఇంటికి వస్తాడు. గౌరిమీద ప్రేమతో ఆమెకో ముద్దుపెట్టే స్తాడు కిరణ్. సౌందర్యను కలుస్తాడు రమేష్. మా నాన్నని ఒక్క కోడిపందెంలో గెలిపిస్తే నన్ను నీకిచ్చి పెళ్ళిచేస్తాడని చెబుతుంది సౌందర్య.

ఈశిక చెప్పిన విధంగా మృదుల ఓ గదిలోకి వెళ్ళింది.అక్కడ దొంగచాటుగా అరిసెలు తింటున్న రమేష్ కనపడతాడు. పక్కన వున్న గదిలో ఏదో చప్పుడైతే చప్పున ఆ గదిలోకి పరిగెడుతారు మృదుల, రమేష్.

మురారీని కిందపడేసి అతని మూతి నాకుతుంటుంది టైగర్. మృదులని ముట్టుకునే సరికి కళ్ళముందు మెరుపులు మెరిసినట్లవుతుంది.టైగర్ మీద రమేష్‌కి ఒక్కసారిగా సదభిప్రాయం కలుగుతుంది. తర్వాత చదవండి.



తుందన్న ఒకేఒక కోరికతో ఇంకేమీ ఆలోచించకుండా ముందుకు నడిచాడు.

అప్పటికీ టైగర్ మొరుగుతూనే ఉంది అటు వెళ్ళొద్దన్నట్లు. అయినా అతనికి అర్థంకాలేదు. శబ్దం వస్తున్నవైపు నడుస్తూ ముందుకు వెళ్ళాడు.

ఆ ప్రదేశానికి దగ్గరవుతున్నకొద్దీ అక్కడ కాగడాల వెలుతురు కూడా ఉందని అర్థమవుతోంది.

అతను ఇంకాస్త ముందుకు వెళ్ళేటప్పటికి చెట్లు నరుకుతున్నవాళ్ళకి కూడా ఎవరో వస్తున్నారని అర్థమయింది. అందరూ తమ పని ఒక్కసారిగా ఆపేయటంతో అక్కడంతా నిశ్శబ్దం ఆవరించింది.

అయినా రమేష్ ముందుకే నడిచాడు. అతన్ని ఆపటానికి విఫలయత్నం చేసిన టైగర్ తనుమాత్రం ముందుకు రాకుండా ఆగిపోయింది.

సరాసరి గొడ్డలి పట్టుకుని చెట్టును నరుకుతున్న ఒక దృఢకాయుడిదగ్గరకు నడిచి "హలో..."

అతనుఏంటన్నట్లు కనుబొమలు ఎగరేశాడు.

"ఏం చేస్తున్నావ్?"

అతను సమాధానం చెప్పలేదు.

"చెట్లుకొడుతున్నావా? తప్పు కదూ!... అసలే అడవులు తగ్గిపోయి వానలు పడటంలేదు. మరోపక్క ఓజోన్ పొరకూడా కరిగిపోతోందంట. అలాంటిది ఇలా చెట్లు కొట్టటం పద్ధతేనా?"

అతనేమీ మాట్లాడలేదు. "సరే! నీగోల నాకెందుకు? నక్కలదొడ్డికి దారెటు?" అతను సమాధానం చెప్పకుండా దూరంగా ఉన్న టెంటువైపు చూశాడు.

అందులో ఉన్న దినమణికి బయట జరుగుతున్నది ఎవరు చెప్పారోగానీ నిద్ర లేచివచ్చాడు. సరాసరి రమేష్ దగ్గరకు వచ్చి ఎదురుగా నిలబడ్డాడు.

"ఎవరు నువ్వు?" అడిగాడు దినమణి తన బుర్ర మీసాలను దువ్వుకుంటూ. అతను వీరప్పన్ ఫాన్ కావటంతో అలా మీసాలు పెంచాడు.

"నా పేరు రమేష్. అదిసరే! నేనడిగినదానికి సమాధానం చెప్పు. నక్కలదొడ్డికి దారెటు?" అతనిగుబురు మీసాలను పట్టించుకోకుండా మళ్ళీ అడిగాడు రమేష్.

"ఏ డిపార్ట్‌మెంట్?" ఇతను పోలీసు మనిషని మనసులో ఫిక్సయిన దినమణి అడిగాడు.

"టెస్టింగ్ డిపార్ట్‌మెంట్..."

"అలాంటిపేరు ఎప్పుడూ వినలేదే?"

"నువ్వువినలేదేమో!అన్నికంపెనీల్లో ఉంటుంది"

"ఏం కంపెనీ మీది?"

"రెడ్ సాండల్ ఎక్స్‌పోర్ట్స్..."

ఉలిక్కిపడ్డాడు దినమణి. ఇతను మామూలు పోలీసు కాదు, ప్రత్యేకంగా ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టటానికి నియమించబడ్డ స్పెషల్ స్క్వాడ్ అని నిర్ధారించుకున్నాడు "ఎక్కడ ఉంటుంది మీ కంపెనీ?"

"దేశంలో అన్ని నగరాల్లో ఉంది"

"అందులో నువ్వేం చేస్తావ్?"

"మా టెస్టింగ్ డిపార్ట్‌మెంట్‌మీద చాలా జోకులు ఉన్నాయ్. తనకేం కావాలో తెలియనివాడు క్లైంటు. వాడికి అవసరంలేనిది అంటగట్టే వాడు మార్కెటింగ్ మేనేజర్. దానిని టైములోపల క్లయింటుకు అందచేయాలని ఆతృతపడేవాడు డెవలపర్.

పనంతా అయ్యాక మళ్ళీ మొదలుపెట్టమని చెప్పే వాడ్ని టెస్టర్ అంటారు"

దినమణికి అతను చెప్పింది ఏమీ అర్థం కాలేదు. అందుకే తన లైను మార్చి మరో విధంగా అడిగాడు. "నువ్విక్కడికి ఎందుకు వచ్చావ్?"

"కుక్కని వదలటానికి వచ్చాను"

"కుక్కని వదలటానికి పదిమైళ్ళు వచ్చావా?"

"అవునా?... పదిమైళ్ళు వచ్చానా?... ఏమో వచ్చానేమో?..." అయోమయంగా చెప్పాడు రమేష్.

"సరే! కుక్క ఏదీ?"

"ఇక్కడే ఉండాలే..." అని అటూ ఇటూ చూశాడు రమేష్. టైగర్ ఎక్కడా కనపడలేదు. తెలియదన్నట్లు భుజాలెగరేశాడు.

"ఇక్కడ జరుగుతున్న పనేంటో తెలుసా?"

"చెట్లు కొట్టుకుంటున్నారు?"

"ఇవి ఏం చెట్లో తెలుసా?"

"నాకేం తెలుసు?"

## కొత్త ఏడాదీ...కొత్త రూపం...

పరిశ్రమలో ఓ పద్ధతిగా నటించాలన్న నిర్ణయం పాపం లావణ్య త్రిపాఠికి కొంచెం కూడా కలిసిరానే లేదు. ఎన్నో ఆశలు పెట్టుకుని చేసిన కొద్ది సినిమాలూ కుదేలైపోయాయి. ఆమధ్య తమిళంలో చేసిన 'మాయావన్' సినిమాను తెలుగులో డబ్‌చేసి విడుదల చేశారు. అయితే ఏదీ జరగలేదు.

దీంతో పాత ఏడాదిలో డీలాపడిపోయిన లావణ్య కొత్త ఏడాదికోసం సరికొత్త అవతారాన్ని ప్రాజెక్ట్ చేస్తోంది. బీచ్ ఒడ్డున టాప్‌లెస్‌గా కూర్చుని పోజులిచ్చిన ప్రైవేట్ ఫోటో పోస్ట్ చేసింది. మొత్తంమీద తమిళంలో ఓ ప్రాజెక్టు దక్కించుకోగలిగింది.

తెలుగులోనూ రెండు సినిమాలకు సంతకాలు చేసింది. అందాలకు హద్దులు చెరిపేసింది కాబట్టి కొత్తఏడాది కలిసివస్తుందని భావించాలా...



"రెడ్ సాండల్... అంటే ఇదే"

"ఇలాంటి వ్యాపారంలో వచ్చిన డబ్బులు పెట్టే నేమో మా బాస్ రెడ్‌సాండల్ కంపెనీ పెట్టాడు. మీరు కూడా ఒక కంపెనీ పెడితే నన్ను పిలవండి. మీతో అసోసియేట్ అవుతాను" అన్నాడు రమేష్.

"నీతోపాటు ఎంతమంది ఉన్నారు?"

"మా కంపెనీలో మొత్తం వేలమంది ఉంటారు"

"ఇప్పుడు ఇక్కడ ఎంతమంది ఉన్నారు?"

"ఇక్కడ ఎవరున్నారు? నేనే పండుగకు అని తెలిసినవాళ్ళ ఇంటికి వచ్చాను. మీరు దారిచెప్తే వెళ్ళిపోతాను"

"ఎక్కడకి వెళ్తావ్?" తన టెంటువైపు నడుస్తూ అన్నాడు దినమణి.

"నక్కలదొడ్డికి వెళ్తాను..." తనుకూడా నడుస్తూ చెప్పాడు రమేష్.

"ఐ.సీ..." సాలోచనగా అని, "నక్కలదొడ్డిలో ఎవరెవరున్నారు?" అడిగాడు దినమణి.

"నేనూ, మురారీ, సౌందర్య, మృదులా..."

ఇదొక పోలీస్ ఫోర్స్ అనీ... అతను స్కాట్‌చెయ్యటానికి ముందు వచ్చాడని కన్ఫర్మ్ చేసుకున్నాడు దినమణి. ఈలోపు ఇద్దరూ దినమణి టెంటులోకి నడిచారు. "విప్పు..." అన్నాడు దినమణి.

అర్థంకానట్టు చూశాడు రమేష్. "బట్టలు విప్పు" ఓ గోచీగుడ్డ అతని మొహం మీద పడేలా విసురుతూ అన్నాడు దినమణి.

"ఏం ఎగతాళిగా ఉందా? నేను బట్టలు విప్పటం ఏమిటి?" అన్నాడు రమేష్. ఒక కత్తితీశాడు దినమణి. "నేను చెప్పిన పని చెయ్యటంలో ఆలస్యం చేస్తే ఒక కాలు నరుకుతాను" అన్నాడు.

ఏడుపు మొహంపెట్టాడు రమేష్. "కాలునరికితే ఎలా? నొప్పి పుట్టదూ"

"అందుకే గోచీకట్టుకో... ఏ నొప్పీ ఉండదు" తప్పక అతను చెప్పినట్లే తన బట్టలువిప్పి గోచీ కట్టుకున్నాడు రమేష్. "ఈ గొడ్డలి తీసుకో..." ఒక గొడ్డలి అతని చేతికి ఇస్తూ అన్నాడు దినమణి.

అతను చెప్పినట్లే చేశాడు రమేష్.

"ఇక వెళ్ళి నువ్వుకూడా చెట్లుకొట్టు"

"నక్కలదొడ్డికి దారి..."

"ముందు చెట్లుకొట్టు, తరువాత దారిచెప్తాను"

నీరసంగా బయటకు వెళ్ళిపోయాడు రమేష్.

ఒక అనుచరుడు వచ్చి దినమణి పక్క నిలబడి, "అదేందన్నా పగోడిని ప్రాణాలతో వదిలిపెట్టావు." అన్నాడు.

"ప్రాణాలు తీసేముందు కాస్త పని చేయించుకుందామనీ..." నవ్వుతూ చెప్పాడు దినమణి.

"అసలే పని నెమ్మదిగా సాగుతోంది. ఒక మనిషి ఎక్కువైనా అయినట్లేగా వెళ్తూవెళ్తూ వాడి ప్రాణాలు తీసివెళ్దాం" టెంటు బయట చెట్లు కొడుతున్న ధ్వని మళ్ళీ మొదలైంది.

తెల్లగా తెల్లారింది. పండుగ రోజు కావటంతో లక్ష్మి ఎప్పుడో లేచి పనులు మొదలుపెట్టింది.

ఇంటిల్లిపాదీ తలస్నానాలు చెయ్యటానికి వీలుగా పెద్దపెద్ద కాగుల్లో నీళ్ళు వేడిచేయిస్తోంది. ఈషిక, సౌందర్య ఇంకా లేవలేదు. రాత్రంతా ఆనందంతో సరిగ్గా నిద్రపట్టని మురారి లేచి బయటకువచ్చి వేపచెట్టుకింద నిలబడ్డాడు.

క్రితంరోజు అదే వేపచెట్టు కొమ్మ విరవలేక నడుం విరగగొట్టుకున్న విధం గుర్తుకొచ్చింది.

తలెత్తి చూశాడు. అందని ద్రాక్షలా ఎత్తుగా వేపకొమ్మలు కనిపించాయి. ఒక్క ఎగురు ఎగిరాడు. నిన్న అందని కొమ్మ ఇవాళ అవలీలగా అందింది. గుప్పిటనిండా వేపమండలతో నేలమీద వాలాడు.

"వావ్..." అంది మృదుల. తను ఎప్పుడు లేచిందో కానీ ఫ్రెష్‌గా కనిపిస్తోంది.

"నిన్న చేయలేని పని ఒక్కరోజులో అవలీలగా చేశారే? అదీ నిచ్చెన లేకుండా?" అంది.

"అదే ప్రేమబలం... ఒళ్ళంతా తేలికయినట్లుంది. లోకాన్ని ఎదిరించాలనుంది. కొండల్ని పిండికొట్టగలననిపిస్తోంది..."

అంతలో అటు వచ్చిన లక్ష్మి అతని మాటలు సగంవిని, "ఏవో కొట్టటం ఎందుకు? ఈ కుంకుడుకాయలుకొట్టు.నాక్కాస్త పనితప్పుతుంది..."అంది.

నవ్వుతూ, "నాకివ్వండి ఆంటీ... నేను కొట్టిస్తాను" అని ఆ పని తను తీసుకుంది మృదుల.

చేతిలోని వేపమండ ఆకులు తెంచి, పుల్లని నోట్లో పెట్టుకుని పరపరా నమలటం మొదలుపెట్టాడు.

"చేదుగా లేదా?" గుండ్రాయితో కుంకుళ్ళు కొడుతూ అడిగింది మృదుల.

"తియ్యగా ఉంది"

నవ్వింది మృదుల. "ఎక్కడన్నా వేపపుల్ల తియ్యగా ఉంటుందా?"

"మెరుపులు మెరిసే చెలి చెంతనుండగా వేపే తియ్యగ ఉండదా?..." అని పాట పాడాడు.

"ఊరుకుందురూ... మెరుపులేంటి? మెరవటం ఏంటి?" ఏమీ తెలియనట్లు అంది మృదుల.

"నిజంగా నీకు రాత్రి మెరుపులు కనపడలేదు కదూ..." అన్నాడు మురారి.

"లేదు"

"రాత్రిపూట కాబట్టి మెరుపులు కనిపించాయి. పగలెలా కనిపిస్తాయో?... చూడాలని ఉంది. ఒక్కసారి అంటుకుని చూసేదా?"

"సిగ్గులేదూ! ఇంతమంది ముందు అంటుకునేదేంటి?" సిగ్గుపడుతూ అంది.ఇంతలో ఈషిక కూడా నిద్రలేచి బయటకు వచ్చింది.

సరాసరి మృదుల దగ్గరకువస్తూ "ఏంటి ఇంత ఉదయాన్నే సరసాలు మొదలుపెట్టారు?" అంది.

"ప్రేమకి రాత్రేమిటి? పగలేమిటి?" అన్నాడు మురారి.

"మురారీ! ఒళ్ళెలా ఉంది? నిన్నటిదాకా నా వెంటపడ్డావ్! ఇప్పుడు సడన్‌గా మృదులతో ప్రేమ అంటున్నావ్"

"అంటే!... నువ్వంటే ఇష్టంలేదని

నా ఓటర్లతో మీటింగ్‌ల ద్వారానే కాదు, నా అభివృద్ధి కార్యక్రమాల ద్వారా కూడా సంభాషిస్తుంటాను.

-నవీన్ పట్నాయక్, సి.ఎమ్. ఒడిషా



కాదూ. కానీ, అంత స్పష్టంగా సంకేతం కనిపిస్తుంటే ఎలా కాదంటాను?" నసుగుతూ సంజాయిషీ ఇచ్చుకున్నాడు మురారి.

"మీ తాత ఏడీ? ఆయన్నే అడుగుతాను... ఇలా ఆడపిల్లలతో ఆడుకోవటం ఏమిటో?" కోపం నటిస్తూ అంది ఈషిక.

"మళ్ళీ ఆయన వచ్చి బ్రెయిన్ వాష్‌చేస్తే నీ వెనుకే పడతాడులే..." అంది మృదుల.

"ఛీ... ఛీ... అలా చెయ్యను"

సౌందర్యకూడా నిద్రలేచి అక్కడకు వచ్చింది. "ఏంట్రోయ్! ఉదయాన్నే ఏదో ప్రామిస్ చేస్తున్నావేమిటి?" అంటూ.

"తరువాత చెప్తాలే? ఇంతకీ ఇప్పుడా నిద్ర లేచేది?" అన్నాడు మురారి.

"ఇంటికి వచ్చినపుడయినా లేటుగా లేవకపోతే ఇంకెప్పుడు లేస్తాను?"

"రమేష్ ఏడీ? కనపడటంలేదు?" అడిగాడు మురారి.

"నేనూ అదే చూస్తున్నాను. మీకు కూడా తెలియదా?" అంది సౌందర్య.

అందరూ తెలియదన్నట్లు తల అడ్డంగా ఊపారు. పనిలో తలమునకలయి ఉన్న లక్ష్మిని కదిలించారు అందరూ 'రమేష్ ఎక్కడకెళ్ళాడని?'

"ఏమోనమ్మా! నాకూ కనపడలేదు. టైగర్ కూడా లేదంటే ఇద్దరూ కలిసి ఎక్కడికో వెళ్ళుంటారు"

"ఇద్దరు తాతలు కూడా కనపడటంలేదు..." అన్నాడు మురారి.

"వాళ్ళు ఉదయాన్నే లేచి బయటకు వెళ్ళారు. ఈ రమేష్ కూడా వాళ్ళతో వెళ్ళాడేమో" చంకలో పుంజుతో బైటకు నడుస్తూ చెప్పాడు రామ్మూర్తి.

"ఇతనివన్నీ వయసుకుమించిన స్నేహాలే! నిన్న నాన్నతో వెళ్ళాడు. ఇవాళ తాతతో వెళ్ళాడు. నాతో తిరిగేది ఎప్పుడో?" అనుకుంటూ రొటీన్‌లో పడిపోయింది సౌందర్య.

రామ్మూర్తి ఇంట్లోనుండి బయటకు వెళ్తుంటే ఆదిత్య ఇంట్లోకి వస్తూ కనిపించాడు.

"మీరు..." అన్నాడు రామ్మూర్తి అతనెవరో వెంటనే గుర్తురాక.

"నేను వ్యాఘ్రంతోపాటు ఇక్కడకు వచ్చానండి. మీ ఇంట్లోవున్న ఈషికగారిని కలవటానికి వచ్చాను" అన్నాడు.

"అలానా!...లోపలకు వెళ్ళు. అన్నట్లు నిన్న కాంతారావుతోఉన్న కుర్రాడు మీతోపాటే వచ్చాడంట కదూ! కత్తిలాంటి కుర్రాడయ్యా! మంచి విద్య ఉంది"

ఆయన ఏ విద్యగురించి మాట్లాడుతున్నాడో అర్థంకాకపోయినా, "అవునండీ!... వాడి చేతిలో మంచి విద్య ఉంది" అని ఒప్పుకున్నాడు.

"అతన్ని ఈరోజు నాకు అప్పచెప్పకూడదూ"

అత్త సొమ్ము అల్లుడు దానంచేసినట్లు ఒప్పేసుకున్నాడు ఆదిత్య.

"మీరు అడగటం, కాదనటం కూడానా, అలాగే తీసుకెళ్ళండి. ఇందులో ఇంతగా ఆడగవలసింది ఏముంది?"

రామ్మూర్తి వ్యాఘ్రం ఇంటివైపు నడిస్తే ఆదిత్య రామ్మూర్తి ఇంట్లోకి నడిచాడు. క్రితం రాత్రి ఏమి జరిగిందో వెంటనే ఈషిక ఫోనులో అతనికి వివరించింది. అందుకే అంత ధైర్యంగా అతను ఆ ఇంటికి వచ్చాడు. ముందుగా అతన్ని చూసింది ఈషిక.

ఆనందంగా ఎదురువెళ్ళి అతని చెయ్యిపట్టుకుని లోపలకు తీసుకువచ్చింది.

వీరు ఇంట్లోకి వెళ్తుంటే ఎదురువచ్చింది సౌందర్య. ఆదిత్యని ఎక్కడోచూసినట్లనిపించి "మిమ్మల్ని నేను ఎక్కడో చూశాను..." అంది సౌందర్య.

"మాల్‌దగ్గర..." చెప్పాడు ఆదిత్య.

"ఆ!... గుర్తువచ్చింది. మొదటిసారి రమేష్‌ని చూసిన రోజు, ఆ మాల్‌దగ్గర మీరు కూడా ఉన్నారు కదూ!..." అంది సౌందర్య.

నవ్వుతూ అవునన్నట్లు తల ఊపాడు ఆదిత్య.

"రమేష్ మీకు ఫ్రెండా?"

ఎటూకాకుండా తల ఊపి, "రమేష్ ఏడి?" అని అడిగాడు ఆదిత్య.

"అదే తెలియదు. ఉదయంనుండీ కనపడటం లేదు. ఎటు వెళ్ళాడో మరి..."

"రా నాయనా, రా!!... సమయానికి వచ్చావు. కాసిని గారెలు తినివెళ్ళు..." అతనెవరో తెలియకపోయినా ఆనందంగా ఆహ్వానించింది లక్ష్మి. ఈషికకీ, ఆదిత్యకీ చెరొక ప్లేటులో గారెలుపెట్టి ఇచ్చింది.

మురారి వేపచెట్టుకింద మృదులతో కబుర్లు చెప్తున్నాడు. కబుర్లు ఎన్నయినా చెప్తోందికానీ, అతన్ని తనను అంటుకోనివ్వకుండా జాగ్రత్తపడుతోంది మృదుల. లేకపోతే మెరుపులు ఎందుకు మెరవటం లేదన్న అనుమానం మురారికి రావచ్చు.



పశ్చిమబెంగాల్‌లో అసలు సిసలు సెక్యూలరిజమ్ అమలయ్యేలా చూస్తాను. అన్ని మతాలకు సమదూరంలో ఉంటాను. -మమతా బెనర్జీ, సి.ఎమ్. పశ్చిమబెంగాల్

పైగా ఆ మెరుపులు మెరిపించే మెషిన్‌బ్యాటరీ డిశ్చార్జ్ అయిపోయింది. లక్ష్మి మురారీని కూడా గారెలు తినటానికి రమ్మని పిలిచింది. కానీ అతను మాత్రం "తర్వాత తింటాలే అమ్మా!..." అన్నాడు.

మృదుల, లక్ష్మి ఇద్దరూ ఆశ్చర్యపోయారు. ఏదైనా తినటానికి మురారి నిరాకరించటం అన్నది ఇదే మొదటిసారి. "మురారీ! నువ్వేనా? గారెలు వద్దంటుంది..." అడిగింది మృదుల.

"నీవు ఎదురుగా ఉంటే ఆకలిదప్పులు తెలియటం లేదు" అన్నాడు మురారి.

అతన్ని అంటుకోకూడదన్న నియమం పక్కనపెట్టి ముంచుకొచ్చిన ప్రేమతో అతని నుదుటిమీద ముద్దు పెట్టుకుంది మృదుల. రెండు నిమిషాలతరువాత గుర్తుకొచ్చింది మురారికి. "అవునూ మెరుపులు మెరిశాయా?" అని అడిగాడు.

"నాకు కనపడవుగా?" కవర్ చేసుకుంది మృదుల. "అయినా కళ్ళుమూసుకుంటే ఎలా కనపడతాయి" అనికూడా అంది.



## ఎంతటి జాగ్రత్త!

ఏవైనా పుకార్లు షికార్లు చేస్తాయన్న భయమో, లేక సిగ్గు, మొహమాటమో తెలియదుకాని జాహ్నవి కపూర్ పబ్లిక్ ఇంటరాక్షన్‌కు వీలయినంత దూరంగా ఉంటున్నది. పరిశ్రమలో అనుభవాలతో పండిపోయిన అమ్మ శ్రీదేవి సూచనలేమో అది మానులతో సైతం ఫోటోలు,కబుర్లకు 'నో'అని చెప్పకనే చెప్పేస్తున్నది.

ధడక్ సినిమా సహనటుడు ఇషాన్‌తో డిన్నర్‌కు వెళ్ళిన జాహ్నవి ఎవరో వచ్చి సెల్ఫీ అడిగితే కనీసం వెనుతిరిగి ముఖంకూడా చూడకుండా, ఒక్క మాటయినా మాట్లాడకుండా గబగబా అక్కడనుండి లేచి వెళ్ళి కారెక్కేసిందట. ముందుముందు ఇటువంటి సంఘటనలు తప్పవు కదా?

## చిన్ననాటి ఫాసినేషన్

మలయాళం చిత్రంతో సినీ ప్రయాణం ప్రారంభించిన నటాషాదోషి తెలుగులో 'జైసింహా' అంటున్నది. "మా అమ్మ మలయాళీ. మా నాన్న గుజ్జూ. నేను పుట్టింది, పెరిగింది ముంబయ్‌లో.

నటన అనేది నాలో చిన్నతనం నుంచి గల ఫాసినేషన్. హిందీ సీరియల్స్‌లో బాలనటిని. ఆ తర్వాత మిస్‌టాలెంటెడ్‌గా మిస్ కేరళలో ఎంపికయ్యా. ఇప్పటికే రెండు మలయాళ సినిమాల్లో నటించాను.

దర్శకుడు కె.ఎస్.రవికుమార్ నా ఫోటోలు చూసి లుక్‌టెస్ట్‌కు పిలిచారు. విదేశాల నుంచి వచ్చిన అమ్మాయి పాత్ర. బాలకృష్ణగారు బాగా స్ట్రిక్ట్ అని మొదట్లో అంతా నన్ను భయపెట్టారు. కాని ఆయన చాలా ఈజీ గోయింగ్. నాకెంతో ప్రోత్సాహాన్ని అందించారు" అంటూ వివరించింది.



'అదీ నిజమే!...' అనుకున్నాడు మురారి.

ఈషికతో కబుర్లు చెప్తున్న ఆదిత్యని ఉలిక్కిపడేటట్లు చేస్తూ అతని ఫోన్‌మోగింది. తన తండ్రి రంగారావు ఫోన్‌చేస్తున్నాడని గ్రహించి ఎత్తాడు ఆదిత్య.

"పండుగపూట ఇంటికి రాకుండా ఏంచేస్తున్నావ్?" అడిగాడు రంగారావు.

"నక్కలదొడ్డిలో ఉన్నాను"

"అక్కడేం చేస్తున్నావ్? ఆ వ్యాఘ్రంగాడు తీసుకువెళ్ళాడా? అలా వాడి ఊరికి వెళ్ళేబదులు మన ఊరికే రావచ్చుకదా!..."

"క్లయింటు పనిమీద వచ్చానులే నాన్నా!..."

"సరే! నువ్వు ఏదో అమ్మాయిని ప్రేమించానన్నావ్? ఆ విషయం ఎంతవరకూ వచ్చిందీ?"

"ఆ రిజల్ట్ తెలియటానికి కూడా నేను ఇక్కడ ఉండటం అవసరం"

"ఇంకా రిజల్ట్ కూడా తెలియదా? ఇంత స్లో మనిషివి నా కడుపున ఎలా పుట్టావురా..."

ఇంతలో లక్ష్మి "చెట్నీ సరిపోయిందా?..." అంటూ వచ్చింది అక్కడికి.

"పోనీ! ఆ అమ్మాయితో ఇప్పటికైనా మాట్లాడావా?" అన్నాడు. "ఇప్పుడే మాట్లాడదామనుకుంటున్నాను. నువ్వు ఫోన్ చేశావ్..."

"ఏ పనీ తెమల్చవు. నీ ఎదురుగా ఎవరున్నారు?" అన్నాడు.

"ఈషిక ఉంది" తన పేరు చెప్పవద్దని సైగలుచేస్తున్న ఈషికని పట్టించుకోకుండా చెప్పాడు.

"ఆ అమ్మాయితో ఒకసారి మాట్లాడానుగా! మళ్ళీ మాట్లాడను. నీ ఎదురుగా ఇంకెవరున్నారో చెప్పు"

"లక్ష్మిగారని ప్లేటులో చట్నీ వేస్తున్నారు"

"ఆవిడకి ఫోను ఇవ్వు"

"మా నాన్నగారండీ! మీతో మాట్లాడతాడంట" అని ఫోన్ ఇచ్చాడు ఆదిత్య.

"నమస్కారం చెల్లెమ్మా...."

"నమస్కారం అన్నయ్యగారూ..."

"నీ ఎదురుగా కూర్చున్న తిక్కవెధవ నా కొడుకేనమ్మా..." అన్నాడు రంగారావు.

"అలాగా అన్నయ్యగారూ!... చూడటానికి చక్కగా ఉన్నాడు. ఈ తిక్కరోగమేమిటో? పోనీ మంచి డాక్టరుకు చూపించకపోయారా?"

"నువ్వు పొరపాటుగా అర్థంచేసుకున్నావమ్మా! నా మాటల ఉద్దేశం మా వాడికి మెంటలని కాదు, కాస్త తేడాగాడని" కంగారుగా చెప్పాడు రంగారావు.

"అలా అయితే అబ్బాయిని ప్రత్యేకంగా అనుకునేదేముంది? అందరూ తేడాగాళ్ళే... మీరుమాత్రం ఎంత తేడా కాకపోతే ముక్కూ మొహం తెలియని నాతో ఇలా మాట్లాడతారా?"

"అమ్మాయ్! నన్ను పట్టుకుని ఎంత మాట అన్నావ్? ఇంతవరకూ ఎవరూ నన్ను తేడాగాడనే సాహసం చెయ్యలేదు తెలుసా?"

"ఇప్పుడు మాత్రం మీ తేడా గురించి మీరు చెప్పబట్టిగానీ లేకపోతే నాకుమాత్రం ఏమి తెలిసేది?"



మా నాన్న (దీరూభాయ్ అంబానీ) పేరును నిలబెడతా... ఆయన లాగానే కిందిస్థాయినుండి మొదలు పెట్టి మరో కొత్త వ్యాపారరాజ్యం నిర్మిస్తా. -అనిల్ అంబానీ, వ్యాపారవేత్త

జుట్టు పీక్కోబుద్ధయింది రంగారావుకి. ఎప్పుడూ తను ఫోన్‌చేసినపుడు ఎదుటివాడు ఇరిటేట్ అవ్వాల్సిందే కానీ, ఇలా తననే ఇరిటేట్‌చేసేవాళ్ళు మొదటిసారి ఎదురయ్యారాయనకి. "ఈ చర్చ పక్కనపెట్టి మా అబ్బాయి గురించి చెప్పేది వినమ్మా..."

"చెప్పండి అన్నయ్యగారూ..."

"వాడు తేడాగాడన్న మాట నీ మనసులోనుండి కొట్టెయ్! అబ్బాయి అందంగానే ఉంటాడు..."

"అది నిజం. మా అమ్మాయికి పెళ్ళి కుదిరిందికానీ, లేకపోతే మీతో వియ్యంకోసం అడిగివుండేవాళ్ళం"

"వాడు చక్కగానే ఉంటాడు. గుణం కూడా మంచిదే! కాకపోతే పెళ్ళే చేసుకోడు. అదేమంటే ఒక్కొక్కసారి ఒక్కొక్క కారణం చెప్తాడు"

లక్ష్మి ఫోన్‌తీసుకుని బైటకు నడిచింది. "అన్నయ్యగారూ! ఇప్పుడు మీ అబ్బాయి ఈషిక అని మాకు తెలిసినవాళ్ళ అమ్మాయి ముందు కూర్చునివున్నాడు. వాళ్ళ వాలకం చూస్తుంటే ఇద్దరూ ఇష్టపడుతున్నట్లే ఉన్నారు..." గుసగుసగా చెప్పింది.

"ఆ అమ్మాయి మీ ఇంట్లో ఎందుకు ఉంది?"

"ఆ అమ్మాయి తాతగారూ, మా మామగారూ చిన్ననాటి స్నేహితులు. ఆ అమ్మాయిని మా అబ్బాయికి ఇద్దామని వాళ్ళ ప్రయత్నం. కానీ పిల్లలఅభిప్రాయాలు వేరుగాఉన్నాయి.

మా అబ్బాయికూడా రాత్రే నాతో చెప్పాడు. తనకి ఆ ఈషికని చేసుకోవటం ఇష్టంలేదనీ, ఆ అమ్మాయితోపాటు వచ్చిన మృదుల అనే అమ్మాయిని చేసుకోవటం వాడికి ఇష్టం అని చెప్పాడు"

"ఈ అమ్మాయి వాళ్ళ తాతపేరు ఏమిటన్నావ్?" అని అడిగాడు.

"వినాయకరావు"

"మీ మామగారి పేరు?"

"వరసిద్ధి"

"మావాడు మీ ఇంట్లో ఉన్నాడా? ఇంకా నేనెవరో అనుకుంటున్నాను. నేనమ్మా కుక్కలదొడ్డి రంగారావుని"

"అయ్యో! మీరా... మీరు ఇనమలూరు ఈశ్వర్రావు గారి అబ్బాయి రంగారావుగారు కదూ!... ఆదిత్య మీ అబ్బాయని మాకు తెలియదు..."

"ఇప్పుడు తెలిసిందికదమ్మా! ఎటూ మీఅమ్మాయి పెళ్ళి, అబ్బాయి పెళ్ళి కూడా కుదిరినట్లేకాబట్టి కాస్త అదే చేత్తో మావాడి పనికూడా మీ చేతులమీదే పూర్తిచేయించండమ్మా..."

"ఇక ఆ పని నాకొదిలేయండి అన్నయ్యగారూ!" అంది లక్ష్మి. తరువాత ఫోన్ కట్‌చేసి ఆదిత్యకి ఇచ్చింది లక్ష్మి.

ఆప్యాయంగా కబుర్లు చెప్పుకుంటున్న ఆదిత్యనీ, ఈషికనీ చూసి "ఈ పెద్దాళ్ళు ఎక్కడకు వెళ్ళారో... ఇంకా రాలేదు. రాగానే మాట్లాడాలి" అనుకుని తృప్తిగా బయటకు నడిచింది.

**ఇంకా ఉంది**



Courtesy : HEALTH & NUTRITION

# స్పైస్ లైఫ్

భారతీయ వంటకాలలో సుగంధ దినుసుల వాడకం ఏనాటినుండో ఉంది. ఇవి పదార్థాలకు మంచి వాసనను, రుచిని మాత్రమే కాదు, పోషకాలనూ అందిస్తాయి.

జలుబు, ఇన్ఫ్లుయెంజా వంటి వాటినుంచి కాపాడడంతో,వెచ్చదనాన్నిచ్చి రోగనిరోధక వ్యవస్థను పరిరక్షించడంలో ఎంతగానో ఉపకరిస్తాయి. సాధారణంగా ప్రతిరోజూ వాడే సుగంధ దినుసులలో ఔషధ గుణాలుసైతం వుంటాయి.

**అల్లం :** ఎక్కువగా వాడే దినుసు ఇది. రోజులో కొద్దిసార్లు అల్లంటీ తాగడంవల్ల జలుబు, ఫ్లూ వంటివి రావు. అల్లంలో వేడిని ఉత్పత్తిచేసే జింజెరాల్స్ అనే నూనెలు వుంటాయి. ఈ యాంటీ ఇన్ఫ్లమేటరీ జింజెరాల్స్, అల్లంలోవుండే షాగాల్స్ అనే పదార్థం గొంతు మంట నుంచి తక్షణం ఉపశమనాన్ని కలిగిస్తాయి.

జలుబుకు తొలిదశలో కారణం అయ్యే 'రినో వైరస్'ను నశింపజేస్తాయి కూడా. ఆహారంలో అల్లంను భాగం చేయడంవల్ల శరీరం వెచ్చగా వుంటుంది. జీర్ణశక్తికి కూడా సాయపడుతుంది.

**లవంగాలు :** జలుబుకు పరిష్కారంగా లవంగాలను ఏనాటి నుంచో సహజ చిట్కాగా ఉపయోగిస్తున్నారు. లవంగాలు, దాల్చినచెక్క, యాలకులు వేసి తయారుచేసిన టీ అనేక ట్రిక్స్ చేయగలదు.

లవంగాలు లేదా లవంగ నూనె వేసి కాచిన నీటి ఆవిరి పట్టడంవల్ల శ్వాస సమస్యలు తొలగిపోతాయి. గొంతులోగల కళ్ళెను తొలగించడంద్వారా, దగ్గు నుంచి ఉపశమనం కలిగించడంలో కూడా లవంగాలు బాగా పనిచేస్తాయి అనటంలో సందేహం లేదు.

**మిరియాలు :** ఘాటుగా వుండే మిరియాల్లో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్లు, యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలుంటాయి. దగ్గు, జలుబులకు మిరియాలు సహజ చికిత్స. తేనె కలుపుకుని మిరియాలు తీసుకోవడంవల్ల శ్లేష్మం తొలగిపోయి శ్వాసప్రక్రియ సజావుగా వుంటుంది.

పావు టీస్పూన్ తేనె, చిటికెడు మిరియాలపొడి కలుపుకుని తీసుకోవాలి. ప్రతి ఉదయం ఇలా చెయ్యడంవల్ల దగ్గు తగ్గిపోతుంది. అలాగే గొంతులో వుండే మంట తగ్గుతుంది.

**దాల్చినచెక్క :** దీన్ని 'వింటర్ స్పైస్'గా పేర్కొంటారు. శరీరం అంతా మైక్రోసర్క్యులేషన్ జరిపి, శరీరాన్ని వెచ్చగా వుంచడంతోపాటు చర్మం ఉపరితలంపైకి ముఖ్యమైన సప్లిమెంట్లను రవాణా చేయడంలో ఎంతగానో సహకరిస్తుంది.

మెటాబాలిజాన్ని మెరుగుపరిచి, ఇన్ఫెక్షన్లకు రోగనిరోధకశక్తి స్పందనను మెరుగుపరుస్తుంది.

**పసుపు :** పసుపు రోగనిరోధక వ్యవస్థను బలోపేతంచేస్తుంది.పసుపులోని 'కర్క్యుమిన్' పదార్థం శారీరక ఉష్ణోగ్రతను పెంచడంలో సహకరిస్తుంది.

ఆస్తమాగలవారు ఆహారంలో పసుపు జతపరచడం వల్ల శీతాకాలంలో శ్వాస సంబంధిత సమస్యలు ఎదుర్కోవడానికి సహకరిస్తుంది. ఇది యాంటీసెప్టిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ స్పైస్.

కాబట్టి దగ్గు,జలుబులను ఎదుర్కోవడంలో సహకరిస్తుంది. ముఖ్యంగా పొడిగా, నొప్పితోగల దగ్గుకు మంచి పరిష్కారం. అదనపు రోగనిరోధకశక్తికోసం స్మూథీలలో ఓ టీస్పూన్ పసుపు కలుపుకోవాలి.

**మిరప :** మిరపలోని 'క్యాప్సైసిన్'అనే పదార్థం శరీరంపై హీటింగ్ ప్రభావాన్నిచూపి, వెచ్చని పరిరక్షణ ఇస్తుంది. విటమిన్ సి అధికంగా వుంటుంది.

వీటన్నింటినీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడంవల్ల ఇన్ని ప్రయోజనాలు దక్కుతాయి. ఇది ఈ సీజన్‌కు మరింత మేలైనవి.



# కదిలే బొమ్మల కబుర్లు

## ఏ తేడాలూ లేవు

ఏదైనా విషయాన్ని తేడాగా ప్రశ్నిస్తే రాధికా ఆప్టే దానికి ఖచ్చితంగా రిటార్డ్ ఇచ్చేస్తుంటుంది. అటువంటి సందర్భం మరోసారి పొడచూపింది.



ఈ మధ్య సహనటి సోనమ్‌కపూర్‌తో ఏవైనా గిల్లికజ్జాలు వచ్చాయా? అన్న ప్రశ్నకు రాధిక ఆప్టే ఎందుకనో రుసరుసలాడింది.

"'పద్మాన్'లో మేము కలిసి నటించే సన్నివేశాలు పెద్దగా లేవు. సోనమ్ వెరీ లవ్లీ.

అద్భుతమైన తార. తనలోని స్పిరిట్ నాకు ఎంతో నచ్చుతుంది. అయినా సమస్యలుంటాయని ఎందుకనుకుంటారు.

సినిమా తప్పకుండా విజయం సాధించగలదని భావిస్తున్నాను" అని చెప్పింది. ◆



## అవన్నీ సహజం

చాలామంది మాదిరే ఆదిలో శ్రద్ధాకపూర్ సినిమాలు పెద్దగా ఆడలేదు. సినీ వారసత్వం ఉన్నప్పటికీ ఆటుపోట్లు ఎదుర్కోకతప్పలేదు.

'ఆషికీ-2' తర్వాత అమ్మడి దశ తిరిగి వరుస విజయాలు అందుకుంటూ వస్తోంది.ఇంతలోనే మళ్ళీ వైఫల్యాల అనుభవం తప్పలేదు.

అనేక అంచనాలతో వచ్చిన 'ఓకే జాను','హాఫ్ గర్ల్ ఫ్రెండ్', 'హసీనా పార్కర్లు' పెద్దగా వర్కవుట్‌కాలేదు.సైనానెహ్వాల్ బయోపిక్‌కోసం మళ్ళీ ఆశల అంచనాలతో సాగుతోంది.

తెలుగువారి ముందుకు వస్తోంది. హెచ్చుతగ్గుల గురించి అడిగితే-

"కొన్నిఅంచనాలు అందుకోలేకపోవచ్చు. నా సినిమాలు ఆడినా, ఆడకపోయినా ప్రేక్షకుల ప్రేమ నాపట్ల తగ్గలేదు. జీవితం అన్నాక ఎత్తుపల్లాలు సహజమే కదా" అంటూ తేల్చేసింది. ◆

## ఆచరణలో కష్టం

వ్యక్తిగతం వేరు, వృత్తిగతం వేరు.రెండింటినీ కలపలేం అంటూ చాలామంది నటీనటులుచెప్పే మాటలతో బూరెబుగ్గల రాశీఖన్నా ఏకీభవించడం లేదు. రెండింటినీ వేర్వేరుగా చూడడం చాలా కష్టమనేది ఆమె అభిప్రాయం.

"ఉదయాన్నే షూటింగ్‌కువెళ్ళడం, సాయంత్రం ఇంటికి వచ్చేసి వాటన్నింటినీ మర్చిపోవడం అనేవి చెప్పుకోవడానికి, వినడానికి బావుండవచ్చు. కాని, ఆచరణలో ఇవన్నీ కష్టం. సినీ షూటింగ్‌లో అనేకం జరుగుతుంటాయి.

మంచి సన్నివేశంచేసి సాయంత్రానికి మర్చిపోవడం, సమస్య ఎదురైతే ఏంజరగనట్లు బయట పడడం ఇవన్నీఆచరణలో సాధ్యపడనిసత్యాలు" అని ఫ్రాంక్‌గా చెప్పుకొచ్చింది. ◆



## పేరు తేవాలి

'గురు'సినిమాలో జీవించిన రితికాసింగ్ నటనతో దుమ్ముదులిపేసింది. 'గురు' ఒరిజినల్ చిత్రంలోనూ మంచిపేరుతెచ్చుకున్న ఈపంజాబీ పిల్ల 'గురు' తర్వాత ఆచితూచి అడుగులువేస్తున్నది. నిజజీవితంలోనూ బాక్సర్ అయిన తనకు ప్రపంచస్థాయిలో దేశానికి బాక్సింగ్‌లో మంచి పేరు తీసుకురావాలన్న కోరిక ఉందంటున్నది.

"అందుకే వచ్చిన ప్రతి అవకాశాన్నీ ఒప్పుకోవడం లేదు. మంచి పాత్రలు, కథలు అయితేనే నటిస్తా" అంటున్న రితికాసింగ్ మరో తెలుగు సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నది. ◆



## ఏమా రూపం

'మేము వయస్సుకు వచ్చాం'లో సింపుల్‌గా, స్వీట్‌గా కనపడిన నితి ట్రైలర్‌కు బావుందంటూ మార్కులు పడినా ఆఫర్లకోటా పెద్దగా తెరవలేక పోయింది.ఏదోఒకటో, అరా సినిమాలకే పరిమితం అయింది కాని, పేరైతే పెద్దగా ఫేమ్‌కాలేదు.

దీంతో తన ఓల్డ్ స్కూల్ అయిన హిందీ సీరియల్స్‌వైపుకే మళ్ళీ మొగ్గుచూపుతున్నది. రియాలిటీ షోలలోనూ పాల్గొంటున్నది.

ఇవన్నీసరే- ఈమధ్య బికినీలతో సోషల్ మీడియాలో ఇచ్చిన నితి హాటెస్ట్ పోజులు చూసినవారు 'ఔరా' అంటున్నారు. మరి జనాల కళ్ళలో పడాలంటే ఏదో ఒకటి చెయ్యాలి కదా! ◆



## ఎవరూ మార్చనిది

అందాల పోటీలో నెగ్గిన శోభిత ధూళిపాళ మోడలింగ్‌నుంచి వెండితెరకువచ్చేసి బాలీవుడ్‌లో ఓ రెండు సినిమాలు చేసి, మిగతా భాషలకు రెడీ అయింది. చేసిన బాలీవుడ్ సినిమాలగురించి ప్రస్తావిస్తే, సినీ పోకడలపై తన గళాన్ని విస్తృతంగా విప్పింది.

"చాలామంది నటీనటులు, ఫిల్మ్ మేకర్స్ కమర్షియల్ హిందీ సినిమాల గురించి విమర్శిస్తుంటారు. కాని, ఎందరుమార్చడానికి సిద్ధంగా వుంటారు. తమ బ్రాండ్‌ను, పాపులారిటీని పెంచని సినిమాల్లో భాగం కావడానికి ఎవరు మాత్రం ఇష్టపడతారు.

ఓ వ్యక్తిగా ఫేమ్, డబ్బు, పవర్, ఆకాంక్ష నాకు లేదు. నా లక్ష్యం అంటూ బౌండ్ కాలేదు.నేను గెలవలేని ఆటలకు నేను సిద్ధంగా లేను" అంటూ ఏవేవో కబుర్లు చెప్పుకొచ్చింది. ◆





## సత్తా చాటుకున్నా

బోల్డన్ని అంచనాలు వేసుకున్న 'జగ్గా జాసూస్' నిరాశపరిచినా 'టైగర్ జిందా హై' కత్రినాకైఫ్‌కు పాత ఏడాదికి భారీ వసూళ్ళతో వీడ్కోలు చెప్పింది.

ఈ ఆనందంతో కత్రిన కొత్త ఏడాదికి హుషారుగా స్వాగతం చెప్పింది.

"నన్ను ఓ శక్తివంతమైన పాత్రలో ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. పాత్రకు ప్రాధాన్యం ఉండాలే కాని హీరో ఓరియంటెడ్ చిత్రాల్లో నటించికూడా సత్తా చాటుకోవచ్చు"అంటున్న కత్రినాకైఫ్ ప్రస్తుతం షారూక్, అమీర్‌ఖాన్‌ల సరసన నటిస్తున్నది. ◆





## గ్లామర్ సిగ్నల్స్

మొట్టమొదటి ఇమేజ్‌ను వదిలించుకోవాలంటే అందుకు తగిన కసరత్తులు తప్పవు. రీతూ వర్మ ఇప్పుడదే పనిలో పడింది.మొదట్లో అలా అలా చిన్న పాత్రలతో కెరీర్ ఆరంభించిన రీతూ పెళ్ళిచూపులతో బాగా ఫేమ్ అయింది.

అయితే, అన్ని చిత్రాల్లోనూ అలాగే నిండుగా, సింపుల్‌గా కనిపిస్తానంటే కుదరదు కదా.తాను గ్లామ ర్‌కూ సిద్ధమేనంటూ ఫొటో స్టిల్స్‌తో సిగ్నల్స్ ఇవ్వడాన్ని మొదలుపెట్టింది. గ్లామర్, హాట్‌లుక్స్ విషయంలో తానూ తీసిపోనంటూ నెటిజన్లకు విందుచేస్తున్నరీతూ తెరపై విశాలంగా ఆవిష్కృతం కావాల్సి ఉంది. మూడు తమిళ సినిమాలు చేతిలో ఉన్నాయి కదా- చూద్దాం. ◆

## పెదవి ముద్దుల ముచ్చట

సెకండ్ ఇన్నింగ్స్‌లో అమలాపాల్ వ్యవహారం కాస్తంత బోల్డ్‌గానే ఉందని చెప్పుకోవాలి. ఈ 'మైనా' బొమ్మ మాటలు బాగా నేర్చేసింది. ఆ మధ్య 'తిరుట్టు పయలే 2'లో నడుము అందాలు అద్భుతంగా ప్రదర్శించేసి, పైగా 'నా నడుము ఇంత సెన్సేషన్ సృష్టిస్తుందనుకోలా' అంటూ ఓ కామెంట్ విసిరింది. ఇప్పుడేమో ముద్దు సీన్ల ముచ్చట్లు చెప్తోంది.

"లిప్‌లాక్ సన్నివేశాలు చేయడానికి నాకేం ఇబ్బందులు లేవు.ఇతర సన్నివేశాలకోసం ఎంత కృషిచేస్తానో లిప్ సీన్లు పండించడానికీ అంతే కృషి చేస్తాను. ఈ సన్నివేశాల్లో లిప్‌స్టిక్‌లు వేసుకుంటే బావుండదనేది నా అభిప్రాయం. నేనయితే సదరు సన్నివేశాలకు లిప్‌స్టిక్ వాడను" అని చెప్పింది. సరేలే...

## ఎలా ఆడుతున్నాయి?

- 'ఒక్కక్షణం' సినిమా డిజాస్టర్‌గా మిగిలింది. అంత మంచి డైరెక్టర్. అంత మంచి కథ అయినా కూడా సరైన స్టార్ కాస్ట్ సెట్ కాక సినిమా ఇంటికెళ్ళి పోయింది. పదినుంచి పదిహేను కోట్ల రూపాయల సినిమా అనుకుంటే రెండున్నర కోట్లు మాత్రం వసూలు చేసింది. ఇటు నిర్మాత, అటు బయ్యర్లు పూర్తిగా మునిగినట్లే.
- ఇక గతవారం విడుదలైన మరో సినిమా 'టూ కంట్రీస్'ది కూడా ఇదే పరిస్థితి. దాదాపు పెట్టిన పెట్టుబడి అంతా గోడకు పెట్టిన సున్నం అయిపోయింది.
- 'ఎమ్‌సిఎ'సినిమా మెల్లగా బ్రేక్ ఈవెనైంది.నైజాం, వైజాగ్ ఏరియాలు మంచిలాభాలు తెచ్చాయి. 'హలో' సినిమా మంచి టాక్ తెచ్చుకున్నా కాస్ట్ ఫెయిల్యూర్ అయింది. ◆



# చివరి రోజుల్లో...

చరిత్రగతిని మార్చివేసే సంఘటనలు అప్పుడప్పుడు జరుగుతుంటాయి. కాని వాటి గురించి చరిత్ర పుస్తకాలలో వుండదు. భారతదేశపు చరిత్రలో మొఘలాయిల పాలన ఒక భాగం.

అయితే అందులో కొంతమందిగురించి అతిగా పొగడ్తలతో, కొందరి క్రూరత్వాన్ని అస్సలు వివరించకుండా, మరి కొందరి పేరు అసలు ప్రస్తావనకు కూడా రాకుండా రాసిన పుస్తకాలను చదివించారు మన చరిత్రకారులు.

అందులో వారి ఉద్దేశ్యం ఏమిటో తెలియదు. ఆ వక్రీకరణ వెనకున్న కారణాలు ఎప్పటికైనా బయట పడతాయో లేదో కూడా తెలియదు. కాని స్వతంత్ర భారతదేశానికి చెందిన పలుతరాలు మొఘలాయి పాలకుల వారసులలో విభిన్న వ్యక్తిత్వంగలవాడు.

సర్వమతాలలోని సారం అర్థంచేసుకుని, ఆ విధంగా జీవించాలని ప్రజలకు చెప్పదలచుకున్నవాడు దారా షుకో. కాని అతని పేరుకూడా మనకు తెలియకుండా మరుగునపడింది. షాజహాన్ తర్వాత సింహాసనం ఎక్కవలసినవాడు దారా షుకో.

తండ్రిచేత వారసుడిగా ప్రకటించబడినవాడు దారా షుకో.అతను ఢిల్లీ సింహాసనం అధిష్ఠించివుంటే భారతదేశం చరిత్ర భిన్నంగా వుండేదేమో! కాని దురదృష్టం వెంటాడింది.వారసుడిని కడతేర్చి సింహాసనం సొంతంచేసుకున్నాడు ఔరంగజేబు.ముస్లిమ్, హిందువుల మధ్యఘర్షణ వాతావరణం పెరిగింది.

షాజహాన్‌కి పెద్దకొడుకు దారా షుకో. దారికి నంతమందిని పెళ్ళాడే మొఘలాయి వంశస్తుల సాంప్రదాయానికి విరుద్ధంగా ఒకే ఒక్కసారి పెళ్ళాడి ఆమెతోనే సంసార జీవితంగడిపినవాడు దారాషుకో.

సింహాసన వారసుడికి అవసరమైన సైనిక శిక్షణతోపాటుగా తనకు బాగా నచ్చిన సంగీతం, నృత్యం, పెయింటింగ్‌లు నేర్చుకున్నాడు. సంస్కృతాన్ని అధ్యయనం చేశాడు. ఉపనిషత్తులను చదివాడు.

1657లో ఉపనిషత్తులను పర్షియన్‌భాషలోకి అనువదించి ముస్లిమ్ పండితులు ప్రతి ఒక్కరూ చదవాల్సిన అవసరముంది. ఖురాన్‌లో ప్రస్తావించబడిన కితాబ్-అల్-మకనున్(అంతుచిక్కని పుస్తకం)అనేది మరేదో కాదని ఈ ఉపనిషత్తులేనని తన అనువాద పీఠికలో ధైర్యంగా రాశాడు.

సుఫి,వేదాంత బోధనలను కలిపి అర్థంచేసుకోవాలన్నాడు. సిక్కుల ఏడవ గురువు గురు హరిరాయ్‌తో స్నేహపూర్వక వాతావరణం నిర్మించే యత్నంచేశాడు. ఇస్లామ్, హిందూ మతాలు రెండింటికీ వున్న బంధం, ఒకే భాషగురించి పరిశోధనలు చేశాడు.

1642లో దారా షుకో తన వారసుడు అంటూ షాజహాన్ అధికారిక ప్రకటనచేశాడు.నాటినుండి దారా షుకోని పలు ప్రాంతాలకు పాలకుడిగా షాజహాన్ ప్రకటించటం మొదలుపెట్టాడు. అలా పదిహేనేళ్ళ కాలంలో దారా షుకోకి బాధ్యతలు పెరిగాయి.



దారా షుకో (1615-1659)

**తనకు బాగా నచ్చి సంగీతం, నృత్యం, పెయింటింగ్‌లు నేర్చుకున్నాడు. సంస్కృతాన్ని అధ్యయనం చేశాడు. ఉపనిషత్తులను చదివాడు. 1657లో ఉపనిషత్తులను పర్షియన్ భాషలోకి అనువదించి ముస్లిమ్ పండితులు చదవాల్సిన అవసరముంది. ఖురాన్‌లో ప్రస్తావించబడిన కితాబ్-అల్-మకనున్ (అంతుచిక్కని పుస్తకం) అనేది మరేదో కాదని ఈ ఉపనిషత్తులేనని తన అనువాద పీఠికలో ధైర్యంగా రాశాడు.**

ఇక సింహాసనం సొంతమవుతుందనుకుంటున్న తరుణంలో షాజహాన్ ఆరోగ్యం పాడైంది. తండ్రి ఆరోగ్యం సరిగా లేదని తెలియగానే కొడుకుల్లో పోటీ మొదలైంది. షాజహాన్ కోలుకుని పెద్దకొడుకుకి అండగా నిలిచినా ఆగ్రాకి సమీపంలోని సమూఘర్‌లో జరిగిన యుద్ధంలో ఔరంగజేబు చేతిలో ఓడిపోయి పలాయనం చిత్తగించాడు దారా షుకో.

గుజరాత్ ప్రాంతంలోని కథియవార్ నవాబు సహాయం తీసుకుని తిరిగి సైనిక బలాలను సమకూర్చుకుని సోదరుడు ఔరంగజేబు మీదకి దాడికి ప్రయత్నించాడు. కాని అజ్మీర్ సమీపంలో జరిగిన యుద్ధంలోనూ ఔరంగజేబు గెలిచాడు. దారా షుకో మరోసారి యుద్ధరంగంనుండి పారిపోవాల్సివచ్చింది. ఈసారి సింధు ప్రాంతానికి వెళ్ళాడు.

అక్కడ పాలకుడుగా వున్న మాలిక్ జివాన్‌ని ఆశ్రయం కోరాడు. గతంలో తన తండ్రి మాలిక్ జివాన్‌ని సంహరించాలని పలుమార్లు ప్రయత్నించినప్పుడు దారా షుకో ఆ ప్రయత్నాలను అడ్డుకున్నాడు. ఆ విషయం తెలుసు కాబట్టి మాలిక్ జివాన్ తనను కాపాడతాడనుకున్నాడు. ఆ కృతజ్ఞుడు దారా షుకోని బంధించి ఔరంగజేబు సైనికులకు అప్పగించాడు.

దారా షుకోని ఇనుపతీగెలతో బంధించి, ఒక అపరిశుభ్ర ఏనుగుమీద ఢిల్లీ తెచ్చి, ఢిల్లీ వీధుల్లో సంకెళ్ళువేసి నడిపించాడు. మత పెద్దలు, సామాన్య ప్రజల్లో దారా షుకోకి మంచి పేరుంది.కాబట్టి అతను బతికివుంటే ఎప్పటికైనా తిరుగుబాటు చెయ్యగలడని భావించాడు ఔరంగజేబు.

ఇస్లామ్ మతానికి ద్రోహిగా దారా షుకోని ప్రకటించాడు. సంస్కృతం నేర్పటం, ఉపనిషత్తులు అనువదించటంవంటివన్నీ ఇస్లామ్ వ్యతిరేక చర్యలని, దీనివలన దేశంలో అల్లకల్లోలం వచ్చే ప్రమాదముంది కాబట్టి అతను బతికి వుండటానికి వీలులేదని ఔరంగజేబు నిర్ణయించాడు.

దారా షుకో తల నరికి తన చెంతపడేయమని నలుగురిని పంపించాడు ఔరంగజేబు. ఆ నలుగురు హఠాత్తుగా బందీగా వున్న దారా షుకో మీద దాడిచేసి బహిరంగంగానే శిరచ్ఛేదనంచేసి ఔరంగజేబు పాదాల దగ్గరపడేశారు.

ఆ తలను నిశితంగా చూసి,తన అన్నదేనని నిర్ధారించుకున్న తర్వాత ఒక చేతిలోని కత్తితో మరిన్ని పోట్లు పొడిచాడు ఔరంగజేబు.ఆ ఛిద్రమైన తలను ఒక పెట్టెలోపెట్టి ఆగ్రా పంపించాడు. అక్కడ బందీగా వున్న తన తండ్రి షాజహాన్‌కి భోజనంపెట్టే పళ్ళెంలో ఆ తలను వుంచి, దానిమీద ముఖమల్ గుడ్డ కప్పి, ఔరంగజేబు చక్రవర్తి సగౌరవంగా పంపుతున్న కానుకగా అందించమని సైనికులకు చెప్పాడు.

చక్రవర్తి ఆజ్ఞను వారు తు.చ. తప్పక పాటించారు. తన కొడుకు ఔరంగజేబు మనసు మారి తనకు బహుమతి పంపాడన్న సంతోషంతో షాజహాన్ ఆ పళ్ళెంమీదున్న గుడ్డ తొలగించి ఛిద్రమైన దారా షుకో తల చూసి బిగ్గరగా అరుస్తూ పిచ్చెక్కినట్టుగా తయారై రక్తం వచ్చేవరకు గడ్డాన్ని పీక్కున్నాడు.

మరోవైపు ఔరంగజేబు తన సోదరుడి మొండాన్ని సేకరించి, దానికి ఎటువంటి జ్ఞాపిక మిగలటానికి వీలులేదని ఉత్తర్వులు వేశాడు. ఆ మొండాన్ని తీసుకు వెళ్ళి హుమాయున్ సమాధివున్న ప్రాంగణంలో ఏదో ఒక మూల సమాధిచేసి అది మరెవరూ గుర్తుపట్టటానికి వీలులేని విధంగా దున్నించాడు.

అలా షాజహాన్‌కి అతని అందచందాల భార్య ముంతాజ్ మహల్‌కి పుట్టిన అందగాడు దారా షుకో. ఢిల్లీ సింహాసనాన్ని ఏలాల్సిన చక్రవర్తి. చివరి రెండు సంవత్సరాలు తల దాచుకునేందుకు సరైన చోటు దొరక్క, పిల్లలను వెంటతీసుకుని, బిక్కుబిక్కుమంటూ, ఆ రాజు, ఈ నవాబును శరణు వేడుకుంటూ జీవించాల్సి వచ్చింది.

# ఈ శీర్షిక మీదే

## ఉత్తమ ప్రశ్న - సమాధానం

* బి.మాన్‌సింగ్‌నాయక్, కారంపూడి
పెద్దలు 'నిదానమే ప్రదానం' అని ఎందుకు అంటారు?
వాళ్ళు 'తొందరగా నడవలేరు' కాబట్టి.

* పి.యోబు, ముదునూరు
బ్యాగు?
'బ్యాడ్'ను, 'గుడ్'ను దాచేది.

* ఎమ్.కృష్ణ, కాకినాడ
స్త్రీల గళం పెంచేది?
మంగళసూత్రం.

* పి.యోబు, ముదునూరు
మనిషి కొలతలు?
'ఆరు అడుగుల' మనిషి 'జానెడు' పొట్ట కోసం 'వేల' మైళ్ళు వలసపోవడం.

* డి.వి.చంద్రశేఖర్, కర్నూలు
మానవులు అందరికీ కామన్‌గా వుండే దృష్టిలోపం?
దేవుడు కనిపించకపోవడం.

* పి.వి.రమణకుమార్, చిలకలూరిపేట
శోభనానికి ముహూర్తమెందుకు?
లెక్క కోసం.

* బి.మాన్‌సింగ్‌నాయక్, కారంపూడి
అబద్ధం వెంటనే తెలిసిపోతుంది ఎందుకని?
అబద్ధంలో అద్దం వుంది కాబట్టి.

* పి.యోబు, ముదునూరు
వింత?

**ఉత్తమ ప్రశ్నకు ₹500 ప్రతి ప్రశ్నకు ₹ 300 బహుమతి**

* ఎ.అశోక్‌కుమార్, హైదరాబాద్
ఇద్దరి దగ్గర 'కీ' ఉండే లాక్?
లిప్‌లాక్.

* చప్ప నాగేశ్వరరావు, కాగాం
ఎన్నికలలో అర్థం కాని విషయం?
అంతా కోడ్ ప్రకారమే జరుగుతుంది, కోట్లు మాత్రం ఖర్చు అయిపోతాయి.

* డి.వి.చంద్రశేఖర్, కర్నూలు
అతిజాగ్రత్తపరుడు?
'డిష్'యాంటినాకి కూడా కవర్ వేసేవాడు.

మనిషిలోని 'అస్థిపంజరం' చిక్కుకుంటే, మనిషి 'ఆస్తిపంజరం'లో చిక్కుకోవడం.

* ఎల్.శ్రీరామ అనంత్, మార్టేరు
హ్యా'దయ'ములో వున్న మంచి గుణం?
'దయ'.

# B హ్యాపీ

వారపత్రిక చూస్తున్నారు భార్యాభర్తలు కలిసి. ఈ పుస్తకంలో వున్న ఫోటోలలో అమ్మాయిలెవరైనా నాకన్నా అందంగా వున్నారా అని అడిగింది భార్య. లేదు డార్లింగ్... నీకన్నా అందమైన ముఖాలను నేనింతవరకు చూడలేదు... అన్నాడు భర్త.

అందుకే డియర్ నువ్వంటే నాకు ఇష్టం... నిజం చెపుతావు అంది ఆనందంగా ఆమె. నిజమా... పాడా... పిరికితనం సణిగాడు భర్త.

హాస్పిటల్ వెయిటింగ్ రూమ్‌లో వేచివున్నవాళ్ళలో ఒక అమ్మాయి ఏడుస్తోంది. పక్కనే వున్న అబ్బాయి ఎందుకేడుస్తున్నావు అని అడిగితే "డాక్టర్ బ్లడ్ టెస్ట్ అవసరం అన్నారు. వేలు కోస్తారేమోనని భయంవేసి ఏడుస్తున్నా" అని చెప్పగానే ఆ అబ్బాయి మరింత బిగ్గరగా ఏడుపు అందుకున్నాడు.

అది చూసిన అమ్మాయి "నువ్వు ఎందుకు ఏడుస్తున్నావు" అని అడిగితే "ఎందుకా... నేను యూరిన్ టెస్ట్‌కి వచ్చా మరి..." అని ఏడుపు స్థాయి పెంచాడు కుర్రాడు.

రాజశేఖరం చాలా దిగాలుగా కూర్చున్నాడు. నిన్నా మొన్నటివరకు ఎంతో హుషారుగా రాజకీయాలలో తిరిగిన ఆయనకు హఠాత్తుగా ఏమయిందో తెలియక పలకరింపులకు వచ్చారు మిత్రులు.

కొద్దిసేపు ముచ్చట్ల తర్వాత అర్థమైంది వాళ్ళకు ఇక మరోసారి పార్టీ ఫిరాయింపుకు కొత్తగా ఒక్క పార్టీ కూడా లేక అలా దిగులుతో కూర్చున్నాడని.

రోబోల ఎగ్జిబిషన్ జరుగుతుంది. ఇంట్లో పనులన్నీ చేసిపెట్టగల రోబో, కారు చౌక అంటూ సేల్స్‌మెన్ తను రోబోల గురించి చాలా గొప్పగా వివరిస్తున్నాడు. బ్రహ్మాండంగా అమ్మకాలు ఉంటాయి అనుకుంటే



ఆడవారంతా విని వెళుతున్నారేగాని ఒక్కరూ కొనక పోవటం ఆశ్చర్యం వేసి, చివరికి ఒక ఆమెను అడిగాడు ఎందుకు కొనరని. అవన్నీ చేసేందుకు మా ఆయన వున్నాడండీ మాకు అంటూ వెళ్ళిపోయింది ఆమె.

శ్రీకాంత్ అతను ప్రేమించిన కుమారి నాలుగేళ్ళు ప్రేమలో గడిపి పెళ్ళిచేసుకోవాలి అని నిర్ణయించుకున్నారు. పెళ్ళికి ముందు ఇద్దరం మనసువిప్పి మాట్లాడుకోవటం మంచిదన్నది కుమారి.

సరేనని శ్రీకాంత్ తన మనసు పూర్తిగా విప్పాడు. ఆ తర్వాత ఆ ఇద్దరూ ఎవరి దారిని వారు మరెవరినో పెళ్ళిచేసుకున్నారు.

## ఈ కార్టూన్ మీదే




ఏ పరిస్థితులలో ఉన్నా నీ కర్తవ్యం నీకు గుర్తుంటే జరగవలసిన పనులు అవే జరిగిపోతాయి.




SWATI SAPARIVARA PATRIKA PRINTED AT ANIL SWATI PRESS AUTONAGAR VIJAYAWADA
RNI 38008 /1984 REGD NO.VJ / 025 / 2018-20 L.NO.